ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

ANDHRA PRADESH
LEGISLATIVE COUNCIL DEBATES

అధికార నివేదిక

# OFFICIAL REPORT

శుక్రవారం, మార్చి 28, 2008
నాలుగవ సమావేశము, సంపుటము 4 నంబరు 5
సర్వజిత్ నామ సంవత్సర ఫాల్గుణ బ. 6.

**FRISDAY, THE 28th MARCH, 2008**

**FOURTH SESSION, VOLUME 4, NO.5**

**8 CHAITRA, 1930 SE**

* * * * *

శాసన పరిషత్తు సచివాలయము
పబ్లిక్ గార్డెన్స్,
హైదరాబాద్ – 500 004.

**LEGISLATURE SECRETARIAT,
PUBLIC GARDENS,
HYDERABAD - 500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| ఛైర్మన్ | : | డా. ఎ. చక్రపాణి |
| డెప్యూటీ ఛైర్మన్ | : | శ్రీ మహ్మద్ జానీ |
| ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ వాసిరెడ్డి. వరద రామారావు |
| | | శ్రీ బి. కమలాకర రావు |
| | | డా. రాయపాటి శ్రీనివాస్ |
| | | డా. మసాల పద్మజ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ కె. గోపాల కృష్ణయ్య |
| అదనపు కార్యదర్శి | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎన్ అంజయ్య |
| | | శ్రీ డి. శివరావు |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎం.వి.వి. సత్యానందం |
| | | శ్రీ పి. సీతారాములు |
| | | శ్రీ కె.ఎ. నరసింహరాజు |
| | | శ్రీ డి. నర్సింహులు |
| | | శ్రీ పి. సత్యనారాయణ |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ కె. సుభాష్ చంద్రబోస్ |
| | | శ్రీ డి. సత్యనారాయణ |
| | | శ్రీ ఎ. రాంరెడ్డి |
| | | శ్రీ టి. రాంచందర్ |
| | | శ్రీమతి వి. గిరిజాసుందరి |
| | | శ్రీ ఎస్. జయరాం |
| | | శ్రీ కె. సత్యనారాయణరావు |
| | | శ్రీ కె. జగన్నాధరావు |
| | | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |
| | | శ్రీమతి ఎ. సాయి లక్ష్మి |
| | | శ్రీ ఎం. నాగూరామ్ |
| | | శ్రీమతి పి. సుబ్బమ్మ |
| | | శ్రీమతి ఎస్.ఎ. జ్యోతి |
| | | శ్రీ జి. వెంకట కృష్ణ |
| | | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు |
| | | శ్రీ జి.ఎల్. నరసింహరావు |
| | | శ్రీమతి వి. ప్రభ |
| | | శ్రీమతి వై. వెంకట రమణమ్మ |
| మార్షల్ | : | శ్రీ కె . సత్యనారాయణ రావు |
| చీఫ్ రిపోర్టర్ | : | ఎన్ . స్వతంత్ర కుమార్ |

* * * * *

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు
## అధికార నివేదిక
## శుక్ర వారం, మార్చి 28, 2008

### విషయ సూచిక


1. ప్రకటన ః

   విషయం: శ్రీ డి. శ్రీనివాస్, ఉన్నత విద్యామంత్రి బదులు శ్రీ ఆర్. చెంగారెడ్డి జవాబులు ఇవ్వడం గురించి.

2. నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానాలు ః
3. సాంఘిక సంక్షేమం, వెనుకబడిన తరగతుల వారి సంక్షేమ విధాన వివరణ పత్రంపై చర్చ ః
4. ప్రభుత్వ బిల్లులు ః

   విషయం: i) 2008, ఆంధ్రప్రదేశ్ వేతనములు, పింఛను చెల్లింపు, అనర్హతల తొలగింపు (సవరణ) బిల్లు.

   (శాసనసభ ఆమోదించిన విధంగా)

   ii) 2008, ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కమిషన్ బిల్లు.

   (శాసనసభఆమోదించిన విధంగా)

   iii) 2008, ఆంధ్రప్రదేశ్ విశ్వవిద్యాలయాల (సవరణ) బిల్లు.

   (శాసనసభఆమోదించిన విధంగా)

   iv) 2008, ఆంధ్రప్రదేశ్ అసైన్డు భూముల (బదలాయింపుల నిషేధం)బిల్లు.

   (శాసనసభఆమోదించిన విధంగా)

   v) 2008, పారిశ్రామిక వివాదాల (ఆంధ్రప్రదేశ్ సవరణ)బిల్లు.

   (శాసనసభఆమోదించిన విధంగా)

   vi) 2008, హైదరాబాదు మహానగరాభివద్ధి సంస్థ బిల్లు.

   (శాసనసభఆమోదించిన విధంగా)

   vii) 2008, హైదరాబాదు మహానగరాభివద్ధి సంస్థ(సవరణ) బిల్లు.

   (శాసనసభఆమోదించిన విధంగా)

   viii) 2008, ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను (సవరణ) బిల్లు.

   (శాసనసభఆమోదించిన విధంగా)

   xi) 2008, ఆంధ్రప్రదేశ్ వృత్తులు, వ్యాపారములు, ఆజీవికలు, ఉద్యోగములపై పన్ను (సవరణ) బిల్లు.

   (శాసనసభఆమోదించిన విధంగా)

   (ఆమోదించబడినవి)

5. అనుబంధము ః


* * * * *

**ఆంధ్ర ప్రదేశ్ శాసన పరిషత్**
**శుక్రవారం, తేది 28 మార్చి, 2008**
**నాలుగవ సమావేశపు 23 వ రోజు**

.......

**(సభ ఉదయం 10.00 గంటలకు సమావేశమైనది. మిస్టర్ ఛైర్మన్ అధ్యక్ష స్థానములో ఉన్నారు).**

* * *

ప్రకటన

**(శ్రీ డి . శ్రీనివాస్, హయ్యర్ ఎడ్యుకేషన్ మినిష్టర్ గారి బదులు శ్రీ ఆర్ .చెంగారెడ్డి, లా మినిష్టర్ జవాబులు ఇవ్వడం గురించి)**

MR.CHAIRMAN : I am to announce to the House that I have received the communication from the Hon' ble Chief Minister that questions pertaining to Sri D. Srinivas, Minister for Higher Education will be answered by Sri R. Chenga Reddy, Minister for Law, Courts and Technical Education up to 29-03-08.

నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు వాగ్రూప సమాధానాలు

ప్రశ్న నెంబరు : 201 (1152)

సర్వశ్రీ వెంకట శివారెడ్డి ముండ్ల,
పల్లె రఘునాథరెడ్డి,
శ్రీమతి మసాల పద్మజ:

గౌరవనీయులైన ఉన్నత విద్యా శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

(అ) రాయలసీమలోని వెనుకబడిన ప్రాంతాలైన అనంతపూరు లేదా తిరుపతి వద్ద ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్సు లేదా ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంటులలో ఏదో ఒక దానిని నెలకొల్పే ప్రతిపాదన ఏదైనా వున్నదా;

(ఆ) 36 క్రొత్త ఇనిస్టిట్యూట్లను నెలకొల్పాలని 11వ ఆర్థిక సంఘం వద్ద ఒక ప్రతిపాదన ఉన్న దృష్ట్యా పై ప్రతిపాదనలు అమలయ్యేలా ప్రభుత్వం కృషి చేస్తుందా?

**లా కోర్టు మరియు టెక్నికల్ ఎడ్యుకేషన్ శాఖా మంత్రి (శ్రీ ఆర్ .చెంగారెడ్డి)**

అ) తిరుపతి వద్ద ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్సు ఎడ్యుకేషన్ అండ్ రీసర్చి ఏర్పాటు చేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించింది.

ఆ) అవునండి.

## రాయలసీమ ప్రాంతంలో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఏర్పాటు

శ్రీ ముండ్ల వెంకట శివా రెడ్డి : అధ్యక్షా, సుమారు రాష్ట్ర జనాభాలో 1/5 వ వంతు, విస్తీర్ణంలో 1/4వ వంతు కల్గిన రాయలసీమ ప్రాంతం ఎంతో వెనుకబడిన ప్రాంతం, ఆ ప్రాంతంలో Central Government 11th Finance Commissionలో 36 Institutes ఇవ్వబోతుంది కాబట్టి అక్కడ ఒక ప్రపోజల్ పెట్టగలిగితే మంచిదని అడగడం జరిగింది. దానికి మంత్రి గారు already ప్రపోజల్ ఇచ్చామని చెప్పడం జరిగింది. కాబట్టి దానిమీద ఇక్కడ సభ్యులు రాయలసీమ ప్రాంతం నుండి సుమారు పదహేను మంది మండలిలో వున్నారు. కాబట్టి దాని మీద ఏదైనా ఒక తీర్మానం resolution pass చేస్తే ఖచ్చితంగా ఇది ఉపయోగకరంగా ఉంటుంది. ఇంతకు ముందు మంత్రి గారు కాసు వెంకట కృష్ణా రెడ్డి గారి సమక్షంలో కర్నూలు లో కూడా డి.ఆర్.సి.లో ఒక resolution పాస్ చేయడం జరిగింది. Indian Institute of Science రాయలసీమ రీజియన్‌లో పెట్టాలి. ఇప్పటికే జలాల పంపిణీలో అయితేనేమి, ఉద్యోగాలలో అయితేనేమి, రాయలసీమ ప్రాంతానికి అన్యాయం జరిగిందనే మాట వాస్తవం . Indian Institute of Science రూ. 500.00 కోట్లతో పెట్టడం జరగబోతుంది. ఇక్కడ రాయలసీమలో కూడా ఉంటే బాగుంటుందనే ఉద్దేశంతో ఈరోజు మీ ద్వారా ఈ resolution move చేయవలస్సిందిగా కోరుతున్నాను.

శ్రీ పల్లె రఘునాధరెడ్డి: సార్, మెదక్‌లో ఒక Indian Institute of Technology ఇచ్చారు. వైజాగ్ గురించి Indian Institute of Management ప్రతిపాదనలు పంపించారు. అది కూడా ఇచ్చే ఆలోచన చేస్తున్నారు. తెలంగాణకు ప్రాతినిధ్యం ఇచ్చారు. కొస్తా, ఆంధ్రాను అక్కడ సర్కారుకు ఇచ్చారు. రాయలసీమ ఏమి పాపం చేసింది? తప్పకుండా అత్యంత ప్రతిష్టాత్మకమైన Indian Institute of Science ఏర్పాటు చేయాలి. ఏదో ఎడ్యుకేషన్ రీసర్చ్ అన్నారు. Indian Institute of Scienceను కూడా ప్రతిపాదన చేయవలసిందిగా మంత్రి గారిని తమ ద్వారా కోరుతున్నారు. రెండవది 11th Finance Commission ప్రతిపాదనలో Central Universityని కూడా ఇస్తామని వారు ప్రతిపాదన చేశారు. తప్పకుండా రాయలసీమలోని వెనుకబడిన ప్రాంతమైన అనంతపూర్‌లోగాని, కర్నూలు లోగాని ఒక సెంట్రల్ యూనివర్శిటీ ప్రతిపాదన చేయాలి. అదే విధంగా School of Planning and Architecture ను కూడా వాళ్లు ఇస్తామని అంటున్నారు. అది కూడా వెనుకబడిన ప్రాంతమైన అనంతపూర్‌లోగాని, కర్నూలులోగాని ఇవ్వాలి. అదే విధంగా నవోదయ విద్యాలయాలు, డిగ్రీ కళాశాలలు 6000 ఇస్తామన్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని డిగ్రీ కళాశాలల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపించింది? ఆ ప్రతిపాదనల వివరాలను చెప్పవలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఆర్. చెంగారెడ్డి: అధ్యక్షా, Indian Institute of Management for Research Science and Research ఏదైతే గౌరవ సభ్యులు అడిగారో విశాఖపట్నం తరువాత తిరుపతి, ఇవన్ని, ఈ ప్రపోజల్స్ అన్ని కూడా Government of Indiaకు గౌరవ ముఖ్యమంత్రి గారు లెటర్ కూడా వ్రాయటం జరిగింది. 11th Plan Documentలో కూడా వీటిని గురించి కేంద్ర ప్రభుత్వం వారు లిస్టుకూడా ఇవ్వడం జరిగింది. అందులో మన ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యంగా మన ఆంధ్రప్రదేశ్ పెద్దది కాబట్టి చాలా వరకు ఇప్పుడు కన్‌సిడర్ చేశారు. మరి గౌరవ సభ్యులు చెప్పినట్లు మెదక్‌లో Indian Institute of Technology, తరువాత ఈ New Schools for Planning and Architecture, Vijayawadaలోకూడా, ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలో ఏర్పాటు చేయడం జరుగుతుంది. మొత్తం మన ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి ముఖ్యమంత్రి గారు వారి లెటర్ తేది. 11.01.2007లో లెటర్ కూడా వ్రాశారు. ఆ లెటరును ఇప్పుడు చదువమంటే కూడా నేను చదివి వినిపిస్తాను సభ్యులకు. ''India has become one of the fastest growing economy in the world.

It is emerging as an important global players in Information Technology, Telecommunication, in addition to the establishment of large industries where the area is required qualitative expansion of management education. More Management Educational institutions are required to be set up in this direction in addition to the existing ones. Government of Andhra Pradesh is committed towards higher education by promoting new educational institutions to cope up with the emerging domestic challenges in the higher education. Being the 5th largest state in the Country, A.P. is highly suited for establishment of needy educational institutions. I am of the opinion that one more Indian Institute of Management should be set up in Andhra Pradesh. Visakhapatnam will be an ideally suited for this purpose as it is one of the 4 major cities of industrial centres in India. Major industries in public and private sectors such as Visakhapatnam Steel Plant, Hindustan Ship Yards, Hindustan Zinc and so on. I therefore, request that the Indian Institute of Management should be established in Visakhapatnam to develop managerial skills and support the A.P. region in the Country''.ఈ విధంగా లెటరు కూడా వ్రాసి చేయడం కూడా జరిగింది. ఇందులో గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఇచ్చిన ఈ 11th Plan Documentలో కూడా ''Hence, the Government have submitted its proposal to set up an Indian Institute of Management in Vizag in Andhra Pradesh Region and Indian Institute of Science and Research at Tirupathi in Rayalaseema Region,'' అని కూడా చెప్పడం జరిగింది. దీని కోసం ప్రయత్నం కూడా చేస్తున్నాం . ఇంకా ఫైనల్‌గా వారు కొన్ని ఇచ్చేది కూడా వుందని చెప్పడం జరిగింది. మీ అందరికి కూడా తెలుసు. మన గౌరవ ముఖ్య మంత్రి, రాజశేఖరరెడ్డి గారు ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన తరువాత మీకందరికి తెలుసు Educational Institutionsలో ప్రతి జిల్లాకు ఒక యూనివర్శిటీ పెట్టాలని కొన్ని Reputed Universities అన్ని కూడా ఇప్పుడు జార్జిటెక్ యూనివర్శిటీ ఆఫ్ మాచర్ల, మహబూబ్‌నగర్‌లో పెట్టడం జరుగుతూ ఉంది. The Symbiosis Institute of Management అది కూడా మహ బూబ్‌నగర్‌లో పెట్టడం జరుగుతుంది. Manoj Institute of Management, Birla Institute of Science & Technology అది కూడా హైదరాబాదులో పెట్టడం జరుగుతుంది. ఈ విధంగా Educational Institutions వీలైనంత వరకు భారత దేశంలో, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేసి ఆంధ్ర ప్రదేశ్‌ను నెంబరు వన్‌గా చేయాలనేటటువంటి కాంక్ష మన గౌరవ ముఖ్యమంత్రి గారికి వుంది. వాటిని గురించి కూడా ప్రయత్నం చేయడం జరుగుతుంది. మీరు సెంట్రల్ యూనివర్శిటీస్ అని అన్నారు. వాటి కోసం కూడా ప్రయత్నం చేయడం అనేది జరుగుతుందని చెప్పి ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

ఉ. 10.10

శ్రీ ఎం. వెంకట శివారెడ్డి : ఆల్‌రెడీ 36 ఇనిస్టిట్యూషన్లు 11వ ఫైనాన్సు కమిషన్ ఇవ్వడానికి అవకాశం ఉంది. 18 సర్వీస్ కమిషన్ రికమెండ్ చేసింది. కాబట్టి 18 సెంట్రల్ యూనివర్సిటీస్ వస్తున్నాయి. 6 IIITs, 6 IIMs, 6 IISciences అవి తిరుపతైనా, కర్నూలైనా, అనంతపూరైనా ఫరవా లేదు. ఖచ్చితంగా మీ ఆధ్వ ర్యంలో ఇవ్వాలి. అందుకు ఒక రిజల్యూషన్ పాస్ చేస్తే బాగుంటుంది.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి : సెంట్రల్ యూనివర్సిటి కర్నూలు గాని, అనంతపూర్ గాని ఎక్కడ పెడతారో చెప్పలేదు. ప్రతిపాదన పంపిస్తారా? నవోదయ విశ్వవిద్యాలయాలకు, కొన్ని డిగ్రీ కాలేజీలకు పర్మిషన్ ఇస్తామని అన్నారు 11వ ప్లానింగ్ కమిషన్. మన ప్రభుత్వం నుంచి ఎన్ని ప్రతిపాదనలు పంపించారు? మీరు రిజల్యూ షన్ పాస్ చేసి పంపిస్తే బాగుంటుంది. హైదరాబాదు చుట్టుపక్కలనే అన్నీ పెడుతున్నారు. ఒక రిజల్యూషన్ పాస్ చేసి పంపించాలని కోరుతున్నాను.

శ్రీ జి. తిప్పేస్వామి : అధ్యక్షా, భారతదేశంలోనే అనంతపురం జిల్లా బాగా వెనుకబడిన జిల్లా. ఈ సభలో ఎవరూ కూడా అనంతపురానికి ఏమిచ్చినా కాదనరు. ముఖ్యమంత్రి గారు కూడా సభలోకి వచ్చారు, చాలా సంతోషం. ఈ హౌసులో అనంతపురాన్ని బాగా అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో ఉన్న వారిలో రాజశేఖర రెడ్డి గారు మొదటివారు. మొన్న బడ్జెటుపైన మాట్లాడుతూ అనంతపురాన్ని బాగా అభివృద్ధి చేయాలని, అనంతపురం రాష్ట్రంలోనే బాగా వెనకబడి వుందని ముఖ్యమంత్రి గారే స్వయంగా చెప్పారు. నేను చెప్పేది, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్సెస్‌ని అనంతపురంలో పెట్టడానికి మిగతా జిల్లాల వారు కూడా ఒప్పుకుంటారు. డిఫరెన్సు లేదు. ఇక్కడ నుంచి ఇంటర్నేషనల్ ఏర్‌పోర్టు ఎంత దూరంలో ఉందో మాకు బెంగుళూరు కూడా సుమారు అంతే దూరంలో ఉంది. 79 కిలోమీటర్లు మా బోర్డరు. ఇటువంటి సందర్భంలో మీరు రిజల్యూషన్ పాస్ చేసి, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్సెస్ అనంతపురంలో పెట్టడానికి యునానిమస్‌గా రిజల్యూషన్ పాస్ చేయాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ వి. బాల సుబ్రహ్మణ్యం : అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు వచ్చేరు, సంతోషం. నెల్లూరు ఐడియల్ ప్లేస్. చాలా పరిశ్రమలు అభివృద్ధి చెందుతున్నాయి. పోర్టు వచ్చింది. తిరుపతికి, మద్రాసుకు ఏర్‌పోర్టులకు దగ్గరగా ఉంది. కోస్టల్ ఏరియాలకు, రాయలసీమకు కూడా దగ్గరగా ఉంది. ఏ విధంగా చూసినా నెల్లూరు ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్సెస్‌కు అనుకూలమైనది. ముఖ్యమంత్రి గారు కూడా ఇక్కడ ఉన్నారు కాబట్టి మా కోరికను కూడా మేము వ్యక్తం చేస్తున్నాము. నెల్లూరుకు ఒక యూనివర్సిటీ కూడా లేదు.

శ్రీ చుక్కా రామయ్య : అధ్యక్షా, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్సెస్ పెట్టడం అవసరమే గాని, అందులో బేసిక్ సబ్జెక్టు మీద రీసెర్చి జరుగుతుంది. కాబట్టి కొన్ని యూనివర్సిటీస్ అయినప్పటికీ, యూనిటరీ టైప్ ఆఫ్ యూనివర్సిటీస్‌ని డెవలప్ చేస్తేనే రీసెర్చి అవకాశాలు పెరుగుతాయి. ఈ మూడు ప్రాంతాలూ మూడు యూనిటరీ యూనివర్సిటీలను డెవలప్ చేసి, బేసిక్ సైన్సెస్ మీద రీసెర్చి చేయడం మీద కాన్‌సెంట్రేట్ చేస్తే, మనం అడుగుతున్న ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్సెస్‌కు ఉపయోగపడుతుందని ప్రభుత్వం ఆలోచిస్తుందా అని అడగదలచుకున్నాను.

శ్రీ తిరుమల శ్రీనివాసులు : కర్నూలు జిల్లాలో ఏర్‌పోర్టు ఇచ్చారు. యూనివర్సిటీ ఇచ్చారు. దానికి ముఖ్యమంత్రి గారికి అభినందనలు తెలియజేస్తున్నాను. కాని మిగతా అన్ని వ్యవహారాలలో కర్నూలు వెనకబడి ఉంది. అధ్యక్షా, మీరు కూడా కర్నూలు వాసి. మీకు కూడా తెలుసు. ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్సెస్ రాలేదు. ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంటు రాలేదు. ఎస్‌ఇజడ్ రాలేదు. స్టేట్ గవర్నమెంట్ తరపున గాని, సెంట్రల్ గవర్నమెంటు తరపున గాని ఒక్కటీ రాలేదు. The lowest literacy is in Kurnool district. 3 to 4 Mandals are the lowest in the country. ఇలాంటి బ్యాక్‌వర్డు డిస్ట్రిక్ట్ గురించి ఎవరూ మాట్లాడలేదు. అనంతపురం, చిత్తూరు గురించి మాట్లాడుతున్నారు. రాయలసీమలో కర్నూలు వెనకబడి ఉంది. I am not an advocate I am not advocating for any particular region or a particular place. But on seeing the demands of the people, I am constrained to ask something new being elected from that area. I have a duty to perform అధ్యక్షులు కూడా మా జిల్లా వారే. The Indian Institute of Science should be located in Kurnool instead of Anantapur or Chittoor or any other place. Thank you.

శ్రీ ఆర్. చెంగారెడ్డి : నేను ముందే గౌరవ సభ్యులకు చెప్పాను. గౌరవ ముఖ్యమంత్రి గారు పదవీ బాధ్యతలు స్వీకరించాక ఆంధ్రప్రదేశ్‌లో విద్యాభివృద్ధికి ఎన్నో పథకాలు, స్కీమ్సు ఏర్పాటు చేయడం జరిగింది. లిస్టు కూడా చదివేను. సింబాసిస్ గాని, వర్సి గాని, బిర్లా ఇనిస్టిట్యూట్ గాని, ఐఐఐటి గాని, ఐఐటి మెదక్

గాని, విశాఖపట్నం, తిరుపతి లలో నెలకొల్పడానికి ముఖ్యమంత్రి గారు కేంద్రానికి లేఖ రాశారు. వీలైనంత వరకూ అన్ని ప్రాంతాలకు విద్య విషయంలో సమానంగా అవకాశం కల్పించడం జరుగుతుంది. ఆంధ్రప్రదేశ్‌ను భారతదేశంలోనే నెంబర్ వన్‌గా విద్యలో అవకాశాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి గారున్నారు. ప్రతి జిల్లాకు ఒక యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నారంటే, ఇది గతంలో ఎప్పుడైనా జరిగిందా? కలలో కూడా విన్నారా? సెంట్రల్ యూనివర్సిటీ, యుజిసి 11వ ప్లాను డాక్యుమెంటులో పెట్టారు. అవి ఎక్కడ కవర్ కాలేదో, ఎక్కడ వరల్డ్ క్లాస్ స్టాండర్డ్సు ఉంటాయో అక్కడ ఏర్పాటు చేయడం జరిగింది. దానికి కూడా ప్రయత్నం చేస్తాము. ఏ మాత్రం వెనక్కి పోయే ప్రశ్న లేదు.

## స్వయం ఉపాధి పథకం క్రింద ఋణాలపై వడ్డీ మాఫీ

ప్రశ్న నెం.202(664)

శ్రీ కె.ఆర్. అమోస్

గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ. మంజూరు చేసిన రుణం మొత్తంతో పాటు స్వయం ఉపాధి పథకం కింద రుణాలు పొందిన ఎస్‌సి/ఎస్‌టి/బిసి, మైనారిటీల సంఖ్య ఎంత; దానిపై అయిన వడ్డీ ఎంత;

ఆ. సదరు రుణాలపై వడ్డీని మాఫీ చేయాలనే ప్రతిపాదన ఏదైనా వుందా;

ఇ. అయితే, అసలు మొత్తాన్ని రాబట్టేందుకు ప్రతిపాదించిన విధానం ఏమిటి?

సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ పి. సుభాష్ చంద్రబోస్) :

అ . వివిధ సంక్షేమ కార్పొరేషన్లకు సంబంధించి వడ్డీతో చెల్లించవలసిన రుణాలు ఈ క్రింది విధంగా వున్నాయి:

(రూ. కోట్లలో)

| వరుస సంఖ్య | కార్పొరేషన్ | లబ్ధిదారుల సంఖ్య | చెల్లించవలసిన ఎంఎం రుణాలు | జాతీయ కార్పొరేషన్లకు చెల్లించవలసిన రుణాలు | చెల్లించవలసిన వెరసి మొత్తం |
|---|---|---|---|---|---|
| 1. | ఎస్‌సి కార్పొరేషన్ | 17,80,842 | 692.20 | 484.62 | 1176.82 |
| 2. | ట్రైకార్ | 13,36,379 | 99.53 | 45.47 | 145.00 |
| 3. | బిసి కార్పొరేషన్ | 10,28,974 | 224.17 | 68.57 | 292.74 |
| 4. | మైనార్టీల కార్పొరేషన్ | 1,96,174 | 125.83 | 49.36 | 175.19 |
| 5. | మహిళా కార్పొరేషన్ | 33,715 | 24.75 | -- | 24.75 |
| 6. | వికలాంగుల కార్పొరేషన్ | 8,598 | 2.74 | 3.22 | 5.96 |
| | మొత్తం | 43,84,682 | 1169.22 | 652.24 | 1820.46 |

ఆ. అవునండీ. మాఫీ పథకం కింద ప్రతి లబ్ధిదారునికి రూ.1.00 లక్ష మించకుండా వడ్డీతో బాటు రుణాలు వర్తింపు చేయడమయింది.

ఇ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ కె.ఆర్. అమోస్ : అధ్యక్షా, మీ ద్వారా రెండు క్లారిఫికేషన్స్ అడుగుతాను. చాలా సంతోషం. అసలు పోయింది, వడ్డీని ఎంతమందికి వైవ్ చేశారో చెప్పలేదు. ముఖ్యమంత్రి గారు కూడా ఇక్కడే ఉన్నారు. మంచి అనౌన్సుమెంటు అవుతుందని అనుకుంటున్నాను. అసలు మొత్తాన్ని రాబట్టే మార్గాలు ఏమిటని అడిగితే, does not arise అన్నారు. అసలు మొత్తాన్ని కూడా రికవర్ చేయడం లేదా?

ఉ. 10.20

శ్రీ పిల్లి సుభాష్‌చంద్రబోస్ : అధ్యక్షా, ఈ చారిత్రాత్మకమైన నిర్ణయాన్ని మన ముఖ్యమంత్రి గారు చేశారు. ఈ ప్రశ్న వేసే సమయానికే వడ్డీలు మాఫీ చేయాలన్నది గౌరవ సభ్యుల కోరిక. మన ముఖ్యమంత్రి గారు వడ్డీ తోబాటు అసలు కూడా రద్దు చేసి 43,84,687 మందికి ఇచ్చారు. ఇంత వరకు ఇటువంటి ఆలోచన ఎవరూ చేయలేదు. మన రాష్ట్రంలో ఉన్న షెడ్యూల్డ్ కులాలు, జాతులు, వెనుకబడిన తరగతులవారు, మైనారిటీలు, మహిళలు, వికలాంగులకు దాదాపు రూ.1690 కోట్లు రద్దు చేసి ఒక చక్కని నిర్ణయం చేయడం వల్ల ఈ రోజు రాష్ట్రంలో ఉన్న బలహీన వర్గాల వారు ఎంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇటవంటి చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకొన్న గౌరవ ముఖ్యమంత్రి గార్కి, రాష్ట్రంలో ఉన్న బలహీన వర్గాలు, దళితులందరి తరఫున నా ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

**జి.సి.సి వారికి అటవీ ఉత్పత్తుల కొనుగోలు**

ప్రశ్న నెం. 203 (1261)

సర్వశ్రీ చుక్కా రామయ్య, దాచూరి రామిరెడ్డి, ఎం.వి.ఎస్. శర్మ, కచ్చా జార్జి విక్టర్:

గౌరవనీయులైన గిరిజన సంక్షేమ, ఆర్.ఐ.డి.ఏ. శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) గిరిజన సహకార సంస్థ, గిరిజనుల నుండి బంక, తేనె, చింతపండు, చిల్లగింజ, ఇతరం అటవీ ఉత్పత్తులను ఎంత ధరకు కొనుగోలు చేస్తున్నది.

ఆ) అటవీ ఉత్పత్తుల సేకంణ పైనే జీవిస్తున్నట్టి గిరిజనులందరికీ గిరి కార్డులను జారీ చేయడమయిందా;

ఇ) గిరిజన సహకార సంస్థ ఎరుకల తెగ నుండి రాలిపోయిన పెట్రుకలను కొనుగోలు చేయకపోవడానికి గల కారణాలేమిటి?

గిరిజన సంక్షేమ, ఆర్.ఐ.డి.ఏ. శాఖ మంత్రి (శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్)

అ) గిరిజనులకు గిరిజన సహకార సంస్థ చెల్లిస్తున్న కొనుగోలు ధరల వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

31.1.2008 నాటి అటవీ ఫలసాయ సరుకు కొనుగోలు ధరలు

| సరకు పేరు | కేజీ ఒక్కింటికి ధర రూ.లలో |
|---|---|
| కరయ బంక గ్రేడ్ 1 | 140.00 |
| కరయ బంక గ్రేడ్ 2 | 100.00 |
| కరయ బంక గ్రేడ్ 3 | 75.00 |
| కొండ గోగు బంక గ్రేడ్ 1 | 120.00 |
| కొండ గోగు బంక గ్రేడ్ 2 | 80.00 |
| కొండ గోగు బంక గ్రేడ్ 3 | 60.00 |
| అందుగ బంక గ్రేడ్ 1 | 40.00 |
| అందుగ బంక గ్రేడ్ 2 | 30.00 |
| తిరుమాన్ బంక గ్రేడ్ 1 | 80.00 |
| తిరుమాన్ బంక గ్రేడ్ 2 | 60.00 |
| తిరుమాన్ బంక గ్రేడ్ 3 | 50.00 |
| కారెంగ మొగ్గ | 12.00 |
| తేనె మైనం | 100.00 |
| సర్పగ్రంధి వేళ్లు | 60.00 |
| తేనె | 80.00 |
| నరహుమిడి బెరడు | 20.00 |
| మారేడు గెడ్డలు | 40.00 |
| కొండ చీపుళ్లు | 8.00 నుండి 17.00 వరకు |
| పూతిక చీపుళ్లు | 12.00 |
| షీకాయ | 8.00 |
| కుంకుళ్లు | 10.00 |
| ముషిడి గింజలు | 15.00 |
| చిల్ల గింజలు (ఇండుగ పిక్కలు) | 9.00 |
| కరక్కాయలు | 4.00 |
| నల్లజీడి గింజలు | 5.00 |
| ఎండు ఉసిరి | 17.00 |
| కాగు పప్పుడ | 10.00 |
| ఇప్ప పప్పు | 7.00 |
| అడ్డాకు | 3.50 |
| ఇప్ప పరక | 11.00 |
| పిక్క చింతపండు | 8.50 |
| చింత పిక్కలు | 4.00 |
| పిక్క తీసిన చింతపండు | 16.00 |
| వేప గింజలు | 2.25 |

ఆ) గిరిజన సహకార సంస్థ బంక సేకరిస్తున్న గిరిజనులకు మాత్రమే ఇది వరకే గిరి కార్డులను జారీ చేసింది. బంకతో సమానంగా ఇతర సరకులకు కూడా ఈ కార్డులను జారీ చేయడానికి ప్రణాళిక రూపొందిస్తున్నది.
ఇ) గిరిజన సహకార సంస్థ సేకరించడానికి అనుమతించిన 25 ఎం.ఎఫ్.పి సరకులలో రాలిపోయిన వెంట్రుకలు అనే సరకు లేదు.

★★★

శ్రీ చుక్కా రామయ్య : అధ్యక్షా, రెండవ భాగానికి, కొన్ని ప్రాంతాలలో గిరికార్డు ఇవ్వలేదు. అది మీ దృష్టికి వచ్చిందా? కావాలంటే పేర్లు చెపుతాను. కొన్ని ప్రాంతాలకు మాత్రమే గిరికార్డు ఇవ్వలేదు. వెంట్రుకలు టి.టి.డి. వారు రూ. 1200లకు తీసుకొంటున్నారు. అదే సదుపాయం మనం కల్పిస్తే ఎరుకలకు ఉపయోగ పడే అవకాశం ఉంటుందని తెలియజేస్తున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ : అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగిన విషయం, రాష్ట్రంలో ఒక్క గమ్ కరయ సేకరణకు మాత్రమే ఇటువంటివి సేకరించే గిరిజనులను గుర్తించి వారికి గిరికార్డు ఇవ్వడం జరిగింది. ఏజన్సీ ప్రాంతంలో ఎక్కడైతే గమ్ కరాయ సేకరిస్తున్నామో ఇప్పటి వరకు సుమారు 50వేల మంది గమ్ కరయా సేకరి స్తున్న వారికి గిరికార్డు ఇవ్వడం జరిగింది. దీని ఉద్దేశ్యమేమంటే, ఈ గమ్ కరయా ఎవరైతే సేకరిస్తున్నారో, వాళ్లే సేకరిస్తున్నారా లేకు ఇంకెవరైనా సేకరిస్తున్నారా అని తెలియడానికి వారికి 99లో కార్డులు ఇవ్వడం జరి గింది. వారే ఈ గమ్ కరయా సేకరించుకొనే విధంగా ఈ నిర్ణయం తీసుకొని ఇవ్వడం జరిగింది. మిగతా అటవీ ఉత్పత్తులకు ఈ గిరి కార్డులను జారీ చేయడం జరగలేదు ఆ అవసరం కల్పించలేదు. ఇక ముందు వారికి కూడా ఈ కార్డులు ఇవ్వాలనే ఆలోచన జి.సి.సి.కి ఉంది. దాని కోసం ఒక ప్రణాళిక సిద్ధం చేస్తోంది. కొన్ని ఏరియాల్లో గిరి కార్డులు ఇవ్వలేదని అంటున్నారు. మీరు స్పెసిఫిక్‌గా చెపితే వారికి కూడా తప్పకుండా ఇస్తాము.

శ్రీ చుక్కా.రామయ్య: కడపలోని సిద్ధవటంలో ఇవ్వలేదు.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ : తప్పకుండా నేను ఎగ్జామిన్ చేయించి వారికి గిరికార్డులు ఇవ్వడం జరుగు తుంది. రాలిపోయిన వెంట్రుకల గురించి మీరు అన్నారు. జి.సి.సి. మైనర్ ఫారెస్ట్ ప్రొడ్యూస్‌ని సేకరించడా నికే జి.సి.సి. ఏర్పాటు చేయడం జరిగింది. ఈ అంశం అందులో రాదు. కాబట్టి అటువంటి ఆలోచన లేదు. అది వేరే విధంగా చేస్తే బాగుంటుంది. ఇందులో చేర్చడం కష్టమే.

శ్రీమతి డా. కోలా రాజ్యలక్ష్మి : అధ్యక్షా, అటవీ ప్రాంతంలో జిగురు కలక్ట్ చేసే దగ్గర, ఆ ప్లాంట్‌కి గ్రోత్ హార్మోన్ కనుక ఇచ్చినట్లైతే ఫస్ట్ గ్రేడ్ జిగురు వచ్చి రూ.140 లు వచ్చే పరిస్థితి ఉంటుంది. ఈ పద్ధతి రాజ స్థాన్, మహారాష్ట్ర వారు చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఇంత వరకు మంచి జిగురు ప్రొడ్యూస్ చేయడానికి ఏమైనా చర్యలు తీసుకొంటున్నారా? ఇటీవల జిసిసి శాఖ మిగిలిన వారికి కూడా ఈ ఫారెస్ట్ ప్రొడ్యూస్ గిరిజనులు అమ్ముకోవచ్చని ఆర్డర్ పాస్ చేసినట్లు చెప్పారు. అది ఎంతవరకు నిజం?

శ్రీ కె. సర్వేశ్వరరావు : అధ్యక్షా, గిరిజన ప్రజలు అడవుల నుండి సేకరించిన ఫలసాయాల్లో రేట్లలో వ్యత్యాసం ఉంది. దళారుల వల్ల గిరిజనులు మోసపోతున్నారని గిరిజన కార్పోరేషన్ ఎర్పాటు చేస్తే, దీని నుండి కూడా గిరిజన ప్రజలు మోసపోతున్నారు. కొండ చీపుర్లు రూ.8 నుండి 17 వరకు చెపుతున్నారు. కానీ జి.సి.సి. వారు రూ.8 లకే కొంటున్నారు. బయట మార్కెట్‌లో రూ. 20 నుండి 25 వరకు అమ్ముతున్నారు. చింతపండు రూ.12ల నుండి రూ. 14 వరకు బయట ఉంటే, జి.సి.సి. వారు రూ.8 లకు కొంటున్నారు. ఈ

జి.సి.సి. వ్యవస్థ రేట్లు పెంచే అవకాశం ఎమైనా ఉందా? దళారుల నుండి కాపాడడానికి ఎటువంటి నిర్ణయాలు తీసుకొంటున్నారు?

డా. కె. నాగేశ్వర్ : మంత్రి గారు ఇచ్చిన సమాధానంలోనే ఇప్పుడు పిక్క తీసిన చింతపండు రూ.16 లకు ఇచ్చామని అన్నారు. వినియోగదారులు అందుకు అనేక రెట్లు రేటు చెల్లిస్తున్నారు. వినియోగదారులు దోపిడీకి గురౌతున్నారు. మధ్యదళారుల వ్యవస్థ నివారించి అటు గిరిజనులకు లాభం కలిగే విధంగా గిరిజన శాఖ అలాగే సివిల్ సప్లైస్ శాఖ కో-ఆర్డినేట్ చేసుకొని చేస్తున్నారు. మైనర్ ప్రొడ్యూస్‌కి వ్యాల్యూ అడిషన్ ఇవ్వడం ద్వారా గిరిజనులకు ఎక్కువ ఆదాయం వచ్చే అవకాశం ఉంటుందని తెలియజేస్తున్నాను. విశాఖ ప్రాంతంలో కాఫీ గింజలు గిరిజనులు ఉత్పత్తి చేస్తున్నారు. కానీ కాఫీ పరిశ్రమలేదు. శ్రీకాకుళం జిల్లా పలాస ప్రాంతంలో పనస ఉత్పత్తి అవుతోంది. కానీ మీల్ మేకర్ ఇండస్ట్రీ బొంబాయిలో ఉంది. మైనర్ ఫారెస్ట్ ప్రొడ్యూస్‌కానీ ఇతర ప్రొడ్యూస్ కానీ అక్కడ వ్యాల్యూ అడీషన్ కలిగించడం ద్వారా గిరిజనులకు అదనపు ఆదాయాన్ని, ఉపాధిని కల్పించే ఏర్పాట్లు ప్రభుత్వం ఏమైనా చేస్తుందా?

ఉ. 10.30

శ్రీ యం.వి.యస్.శర్మ:- అధ్యక్షా, జి.సి.సి సేల్స్‌మెన్ ప్రతి డిపోకి ఒకరు ఉండాలి . ఇప్పుడు మొత్తం ఎన్ని డిపోలలో సేల్స్‌మెన్ వేకెన్సీలు ఖాళీగా ఉన్నాయి? వాటివల్ల గిరిజనులకు డిఆర్ డిపోలు రెగ్యులర్‌గా తెరువనందువల్ల వాళ్లకు రేషన్ అందక, అలాగే పర్చేజెస్ రెగ్యులర్‌గా జరుగక ఉన్న ఇబ్బందుల్ని అధిగమించడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమిటి? సేల్స్‌మెన్ ఖాళీలను ఎప్పటిలోగా భర్తీ చేస్తారు?

శ్రీ డి.యస్.రెడ్యా నాయక్:- అధ్యక్షా, ఈ చెట్లకు ఏదైతే హార్మోన్లు ఇస్తే బాగుంటుందని సలహా వచ్చిందో దాన్ని తప్పనిసరిగా పరిశీలిస్తాం . అదే విధంగా గిరిజన ప్రాంతాలలో ఈ యొక్క గిరిజనులే కాకుండా అక్కడ ఉన్నటువంటి గిరిజన మహిళలు మాత్రమే ఈ కార్యక్రమం చేస్తున్నారు తప్ప బయటినుంచి వచ్చి ఎవ్వరు కూడా కనుగొని గానీ లేదా సేకరించడం వంటి కార్యక్రమాలు మాత్రం జరుగడంలేదు. ఇకపోతే గౌరవ సభ్యులు చెప్పినట్లు ఏదో గిట్టుబాటు రేటును జి.సి.సి ఇవ్వడం లేదు, బయట ఇంకా ఎక్కువ రేటు ఉంది, జి.సి.సి దోపిడీ చేస్తుందనే భావన చెప్పారు అది కరెక్ట్ కాదు, చాలా సత్య దూరం . జి.సి.సి పని చేస్తున్నదే గిరిజనులకు గిట్టుబాటు రేటు ఇవ్వడానికి . అందుకోసం ఇప్పటి వరకు జి.సి.సి లాభం లేకుండా ఆ జి.సి.సి లో పనిచేస్తున్నటువంటి ఉద్యోగుల జీత భత్యాలు కూడా ప్రభుత్వమే చెల్లించి వారికి లాభ నష్టం లేకుండా ప్రొక్యూర్‌మెంట్ చేసి గిరిజనులకు గిట్టుబాటు రేటు ఇచ్చే విధంగా చేస్తున్నది . ఇతర పొరుగు రాష్ట్రాలతో గనుక పోల్చి చూసినట్లయితే జి.సి.సి చెల్లిస్తున్నటువంటి ధరలు ఎక్కువగా ఉన్నాయి . అసలు ఈ యొక్క రేటు ఎట్లా నిర్ధారణ అవుతుందంటే ప్రతి ఏటా మైనర్ ఫారెస్టు ప్రొడ్యూస్ సేకరణ సీజన్ మొదలవుతున్నప్పుడు జి.సి.సి సేకరించినటువంటి వస్తువులకు టెండర్లను పిలువడం జరుగుతుంది . ఆ టెండర్ల పట్ల టోకు వ్యాపారస్థులు టెండరు వేసి ఇచ్చినటువంటి రేటును దృష్టిలో పెట్టుకొని అప్పటికి ఉన్నటువంటి రేటును, టెండరు వేసినటువంటి రేటును ఆధారం చేసుకొని సాధారణంగా రేటు నిర్ణయం చేయడం జరుగుతుంది . ఒకవేళ ఉదాహారణకు *చింతపండుకు పది రూపాయల రేటు టోకు వ్యాపారస్థులు గనుక నిర్ణయిస్తే ఆఫీసు ఖర్చులు అంటే జీతాలు కాకుండా మిగతా ఖర్చులు ఏవైతే ఉన్నాయో తీసివేసి అందులో ఒక రూపాయి ఖర్చు కనుక పోతే మిగతాది తొమ్మిది రూపాయలుగా నిర్ణయం చేసి లేదా ఆ రేటును బట్టి ఆ ఖర్చును తీసి వేసి వచ్చే సంవత్సరానికి రేటు నిర్ణయం చేస్తూ మేం సేకరణ చేయడం జరుగుతుంది . అందుకోసం ఎప్పుడు కూడా ఎందులో గిట్టుబాటు రేటు రావడానికి అవకాశమే లేదు . ఉదాహారణకు*

*చెప్పాలంటే చింతపండు ఇప్పటికే జనవరిలో ఈ సంవత్సరం సేకరణ స్టార్ట్ అయింది, కానీ ఇంకా గత సంవత్సరం 12 వేల మెట్రిక్ టన్నులకంటే చింతపండు అమ్ముడు పోకుండా మన దగ్గర నిల్వ ఉంది .  నిజంగా మార్కెట్‌లో* మంచి రేటు ఉంటే వాళ్లు వచ్చి తీసుకోవడానికి అవకాశం ఉంది .  మనం కొన్న రేటు ఈ ఖర్చులు కలిసి వచ్చే పరిస్థితి కూడా లేనటువంటి అవకాశం ఉంది .  కాబట్టి జి.సి.సి అమ్మినటువంటి రేటులో ఈ ఖర్చులు పోను మిగతా వాళ్లకు ఈ యొక్క గిరిజనులకు సేకరణ ధర అందే విధంగా ఈ యొక్క కార్యక్రమం చేస్తున్నాం .  అంతేకాక గిరిజనుల యొక్క విన్నపాలను దృష్టిలో పెట్టుకొని, డిమాండ్లను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం కూడా అప్పుడప్పుడు రేట్లు పెంచాలంటే నష్టమయినా సరే ఆ రేట్లు ప్రభుత్వ ఆదేశాల మేరకు కూడా జి.సి.సి ఆ రేట్లను బట్టి కొనటానికి పని చేస్తుంది .  జి.సి.సి ఎప్పుడు కూడా ఒక సర్వీస్ మోటోతో పని చేస్తుంది తప్ప లాభం సంపాదించాలన్నటువంటి ఆలోచనతో  ఏ మాత్రం కూడా పని చేయడం లేదని నేను తెలియజేస్తున్నాను .  అదే విధంగా  వ్యాల్యూ యాడెడ్ విషయం గురించి చెబుతాను అధ్యక్షా, జి.సి.సి గత నాలుగు ఏళ్లలో మార్కెటింగ్ పెద్ద ఎత్తున చేయడానికి  ప్రయత్నం చేస్తున్నది . ఉదాహరణకు సబ్బులు, సీకాయపొడి, రాజ్‌మా అదే విధంగా చీపుర్లు వంటి పద్నాలుగు రకాల ఉత్పత్తులను 45 ప్యాకేజీలుగా రూపొందించి బహిరంగ మార్కెట్ ద్వారా మేం చేపట్టడం జరిగింది .  2003-04లో  రూ.4 కోట్ల 44 లక్షలు ఉంటే 2006-07లో సుమారు రూ.11 కోట్ల రూపాయలకు ఈ వ్యాల్యూ యాడెడ్ కార్యక్రమం ఆ విధంగా పెంచడం జరిగిందని  గౌరవ సభ్యులకు సవినయంగా మనవి చేస్తున్నాను .  అయిదు రకాల ఉత్పత్తులకు వ్యాల్యూ యాడెడ్ ఉత్పత్తులుగా అంటే ఉదాహరణకు ఆర్గానిక్ సీకాయపొడి గానీ, కుంకుడు గుజ్జు, ఉసిరిపొడి, తేనె, కలబంద గానీ  వేప మరియు పసుపు సబ్బులను అమెరికా, ఆస్ట్రేలియా, మలేసియా వంటి దేశాలకు అమ్మి ఈ నాలుగు ఏళ్లలో 8  కోట్ల రూపాయల ఎగుమతులు చేయడం జరిగింది.  అదే విధంగా సోయాను కూడా మేం ఖరీదు చేసి మేము దాని ద్వారా సోయా పాలను తయారు చేసి హాస్టళ్లకు, ఆశ్రమ పాఠశాలలకు కూడా సరఫరా చేయడం జరుగుతుంది .  ఇకపోతే డీ.ఆర్ డిపో గురించి గౌరవ సభ్యులు చెప్పారు ఖాళీలు ఉన్నాయి కాబట్టే 103 డీ.ఆర్.డిపోలను అక్కడ ఉన్నటువంటి మహిళా సంఘాలకు ఇచ్చి నడుపుతున్నాం మరి ఎక్కడా ఖాళీ లేకుండా అక్కడ ఉన్నటువంటి గిరిజనులకు మారుమూల ప్రాంతాల్లో ఉండే గిరిజనులకు వాళ్ల నిత్యావసర వస్తువులు కానీ రోజువారీ అవసరమైనటువంటి వస్తువులు కానీ తీసుకువెళ్లి ఆ విధంగా వాళ్లకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా కార్యక్రమం చేస్తున్నాం .  ఇంకా ఈ యొక్క డీ.ఆర్ డిపోలకు మరి భవనాలు కూడా ఏర్పాటు చేయాలి.  మారుమూల ప్రాంతాలలో భవనాలు దొరుకక తీసుకుపోయిన సరుకు కూడా దెబ్బతినే అవకాశం ఉంది, నష్టపోయే అవకాశం ఉంది, ఆ వస్తువులు కనుక వాళ్లకిస్తే ఇంకో విధమైన ఇన్‌వెస్ట్‌మెంటు ఉంటదనే ఉద్దేశ్యంతో ఇప్పటికీ 350 డీ.ఆర్.డిపోలకు 94 గిడ్డంగులు కట్టడానికి అదే విధంగా 419 డిపోల మరమ్మత్తులకు 11 కోట్ల 54 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది .  అది ఋణంగా తీసుకోవడం జరిగిందని మీకు తెలియజేస్తున్నాను . ఇదే కాకుండా గిరిజనులు సేకరించినటువంటి చింతపండు లాంటి సరుకు ఏదైతే ఉందో అది మనం ఇంతవరకు గతంలో ప్రయివేటు గిడ్డంగులలో నిలువ  ఉంచడం వలన వాటికి కిరాయిలు ఎక్కువ అయిపోయి వీళ్లకు సరైన గిట్టుబాటు రేటు రావడం లేదనే ఉద్దేశ్యంతో ఈ సంవత్సరం 4 కోట్ల 2 లక్షల రూపాయలు మంజూరు చేసి విశాఖపట్నం, అనంతపురంలో  శీతల గిడ్డంగుల నిర్మాణం కూడా  చేపట్టడం జరిగిందని నేను మనవి చేస్తున్నాను .  ఈ విధంగా అన్ని రకాలుగా అవసరమున్నటువంటి చర్యలు తీసుకొని ప్రతి డీ.ఆర్.డిపో నష్టపోకుండా లాభం వచ్చే విధంగా అటు గిరిజనులకు సేవ చేసే విధంగా ఉండాలి, లీకేజీ ఉండకూడదనే ఉద్దేశ్యంతో  మేం ఈ యొక్క పనులు చేస్తున్నాం .

శ్రీ కె. సర్వేశ్వరరావు:-అధ్యక్షా, ఇప్పుడు మంత్రివర్యులవారు మహిళా సంఘాల ద్వారా పర్చేజింగు చేస్తున్నామన్నారు వాళ్లకు కృతజ్ఞతలు సార్ .  అయితే ఇప్పుడు ఎగ్జాంపుల్ తీసుకుంటే తేనె అని కొంటున్నాం

సార్ జి.సి.సి వాళ్లు రూ.70 నుంచి 80 రూపాయల వరకు కొంటున్నారు కానీ వాళ్లు అమ్మడమేమో రూ.180/- కి అమ్ముతున్నారు. ఎంతో వ్యత్యాసం ఉంది . అలాగే కరక్కాయ గురించి చెప్పాలంటే ఒక గిరిజనుడు ఉదయం నుంచి సాయంత్రం వరకు తిరిగితే నాలుగు కేజీల నుంచి అయిదు కేజీల వరకు సేకరిస్తారు సార్, దాని రేటు నాలుగు రూపాయలు ఉంది . అంటే అయిదు కేజీలు అమ్మితే అది ఇరవై రూపాయలు ఉంది ఇది గిట్టుబాటు ధర అంటారా సార్? అలాగే జి.సి.సి డిపోలలో కూడా ఇరవై కేజీలు మన రాజశేఖర్‌రెడ్డి గారి ప్రభుత్వం రెండు రూపాయలకు కిలో బియ్యం చొప్పున ఇస్తుంది, ధన్యవాదాలు సార్ . అయితే ఆ జి.సి.సి డిపోలలో కూడా ఇరవై కేజీలు ఒక పేదవాడు వెళ్లి కొనుక్కుంటే ఆ తూకంలో 18 కేజీలు, 19 కేజీలు మాత్రమే వస్తుంది, అందులో రెండు కేజీలు మోసం జరుగుతుంది . ఇప్పుడు ఇచ్చే రేట్లలో కూడా మనం గిరిజనులను ఆదుకోవాలనే మంచి ఉద్దేశ్యంతో ఈ జి.సి.సిని పెట్టి వాళ్ల నుంచి దోచుకుంటున్నటే గిట్టుబాటు ధర ఇవ్వకపోతే. ఈ రోజు చీపుర్లు ఇరవై రూపాయలు పెట్టి మనం కొనుక్కుంటుంటే, ఎనిమిది రూపాయలు జి.సి.సి ద్వారా కొంటున్నాం . చింతపండు ఎనిమిది రూపాయలకు జి.సి.సి కొంటుంటే పన్నెండు పదమూడు రూపాయలకు బయటి మార్కెట్ అమ్ముతుంది . మనం దళారులనుంచి కాపాడుతున్నట్లు ఎలా అవుతుంది సార్ ?

ఉ.10.40

## వసతి గృహాలలో బూటకపు పేర్ల నమోదు

ప్రశ్న 204(1149)

శ్రీ జి.తిప్పేస్వామి:

గౌ. సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారా?

అ) ఎస్‌సి,ఎస్‌టి, బిసి హాస్టళ్లలో బోగస్ ఎన్‌రోల్‌మెంటు వున్న విషయం ప్రభుత్వానికి తెలుసా?

ఆ) దానిని నివారించడానికి తల్లిదండ్రులు లేదా గ్రామస్తులు సభ్యులుగా ఉండే స్థానిక కమిటీలను నియమించడానికి ఏవేని ప్రతిపాదనలు వున్నాయా?

ఇ) అయితే, అందుకు సంబంధించిన వివరాలు ఏమిటి?

సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి( శ్రీ పిల్లి సుభాస్ చంద్ర బోసు) :

అ) లేదండీ.

ఆ) లేదండీ. తల్లిదండ్రులతో స్థానిక కమిటీలను ఇప్పటికే ఏర్పాటు చేయడమైంది.

ఇ) 9-11-1998 తేదీ గల సాంఘిక సంక్షేమ(విద్యా1) శాఖ జీవోఎమ్ఎస్ నెం . 139 ద్వారా ప్రభుత్వ హాస్టళ్ల పని తీరును పర్యవేక్షించడానికి, సమీక్షించడానికి ఈ కమిటీలో హెడ్మాస్టరు, సర్పంచ్, ఒక స్థానిక ఎన్‌జీవో (డ్వాక్రా లేదా సిఎంఇషైల నుండి) ఒక ప్రతినిధి, హాస్టలులో వున్న పిల్లల తల్లిదండ్రుల నుండి ఇద్దరు ప్రతినిధులను సభ్యులుగా ఉండే ఒక స్థానిక కమిటీని నియమిస్తూ ఉత్త ర్వులను జారీ చేయడమైంది.

6-8-1993 తేది సాంఘిక సంక్షేమ (క్యూ1) శాఖ జీవో ఎమ్ఎస్ నెం . 191 ద్వారా, ఆ ప్రాంతంలోని ప్రభుత్వ హాస్టళ్లలో అడ్మిషన్లకు సంబంధించి, హాస్టళ్ల సాధారణ పనితీరు పర్యవేక్షణ కోసం నియోజకవర్గ స్థాయిలో స్థానిక ప్రజా ప్రతినిధులతోను, సంబంధిత అధికారులతోను హాస్టలు సలహా కమిటీలను ఏర్పాటు చేయడానికి ఉత్తరువులను కూడా జారీ చేయడమైంది. దరిమిలా, పర్యవేక్షణ, అటెండెన్సుల కోసం బయో మెట్రిక్ వ్యవస్థను నియోగించే అంశాన్ని ప్రభుత్వం చురుకుగా పరిశీలిస్తున్నది.

శ్రీ జి. తిప్పే స్వామి: అధ్యక్షా. ఇది చాలా ఇంపార్టెంటు విషయమండీ. ఇది హాస్టల్సుకు సంబంధించిన విషయం . గత 50-60 సంవత్సరాలుగా ఏ రాష్ట్రంలోనూ, ఏ ముఖ్యమంత్రీ కూడా ఒకే సంవత్సరం , బిసిల కోసం 300 హాస్టల్సు ఏ సంవత్సరం కూడా మంజూరు చేయడం జరగలేదు అధ్యక్షా. అటువంటిది ఈ రోజు మన ఆంధ్ర ప్రదేశ్‌లో బాలికల కోసం 300 బిసి హాస్టల్సు మంజూరు చేసిన దానికి ముఖ్యమంత్రి గారికి ప్రత్యేకమైనటువంటి, అభినందనలు, ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మంత్రి గారు బోగస్ ఎన్రోల్‌మెంటు లేదన్నారు. ఇది కొంతవరకు సత్యదూరం. ఎందుకంటే నేను కూడా బిసి లెజిస్లేటివ్ వెల్ఫేర్ కమిటీలో సభ్యుడిగా ఉన్నాను. చాలా జిల్లాలలో చాలా హాస్టల్సు తనిఖీ చేసినపుడు అక్కడ హాస్టలు అధికారి బాగా ధైర్యవంతుడు అయితే 50% బోగస్ ఎన్రోల్‌మెంటు ఉంటుంది. ధైర్యం తక్కువ ఉంటే 25% అయినా ఉంటుంది. పెద్ద అవినీతిపరుడికి ధైర్యం ఉంటుంది. నూరు మందికి 25 మంది బోగస్ ఎన్రోల్‌మెంటుతో ఈ రోజు ప్రభుత్వ ధనాన్ని కాజేస్తున్నారు అక్కడున్న అధికారులు . ఇటువంటి వాటిలో 1995 లో హాస్టలు కమిటీలను పెట్టామని మంత్రి గారు చెప్పారు. హాస్టలు కమిటీల అడ్రసు లేదు. అందరు సభ్యులకు తెలుసు. ఎక్కడా కూడా ఆ కమిటీల ఆనవాళ్లు లేవు. నేను కోరేది, దీనిని ఆన్‌లైనులో పెట్టాలి. ఈ రోజు లక్షల కొలదీ ఇందిరమ్మ గృహాల లబ్ధిదారులను ఆన్‌లైన్లో ఏ విధంగా పెట్టారో ఆ విధంగా ఈ కొద్ది మందినీ ఆన్‌లైన్లో పెట్టడం తప్పు లేదు అధ్యక్షా.

రెండవది, హాస్టలు కమిటీ ఏర్పాటు చేయాలి. సామాజిక సేవాదృక్పధం కలిగిన వారితో సర్పంచి, ఎంపిటిసి మెంబరు, విఎవో, హెడ్మాస్టరు మొదలైన వారితో ఒక హాస్టలు కమిటీ ఏర్పాటు చేయాలి. ఈ హాస్టలు కమిటీ అనేది కేవలం పేపర్లకే పరిమితమై, కేవలం వార్డెనుకు, డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ ఆఫీసరుకు మాత్రమే తెలుసు. మిగతా వారికి తెలియదు. కొన్ని కోట్ల రూపాయలు ప్రభుత్వ ధనం దుర్వినియోగం చేయబడుతోంది. కాబట్టి హాస్టలు కమిటీ అన్నది పది మందికీ తెలిసే విధంగా వేయాలి. ప్రతి నెల ఆఫీసర్లు ఏ విధంగా రెవ్యూ చేస్తున్నారో ఆ విధంగా కమిటీ కూడా రెవ్యూ చేసి, ప్రభుత్వం నుంచి వచ్చే సౌలభ్యాలను ప్రతి విద్యార్థికి అందే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

శ్రీ బి. మోహనరెడ్డి : అధ్యక్షా, మొన్ననే ప్రభుత్వం సంక్షేమ హాస్టల్సును విజిట్ చేయమని గౌరవ శాసన సభ్యులకు, శాసన మండలి సభ్యులకు చెప్పింది. అక్కడకు వెళ్లినపుడు చూసినటువంటి అనుభవాలను సబ్జెక్టుకు రిలేటెడ్‌గా ఉంది కాబట్టి ఒక్క విషయం చెప్పడానికి అనుమతిస్తే చెబుతాను.

MR.CHAIRMAN: I will allow you.

శ్రీ జి. వెంకట రమణా రెడ్డి : గౌరవ మంత్రి గారు మాట్లాడుతూ అలాంటి బోగస్‌వి లేవని చెప్పారు. మేము ప్రాక్టికల్‌గా చాలా హాస్టల్సును సందర్శించినపుడు మండల హెడ్‌క్వార్టర్సులో హాస్టల్సులో విద్యార్థులు లేకపోతే, అడిగితే వీరంతా లోకల్ స్టూడెంట్సు వెళ్లిపోయారని చెబుతున్నారు. కాబట్టి చట్టంలో ఒక చిన్న మార్పు తేవాలి. లోకల్‌గా ఉన్న వాళ్లను పక్క మండలంలోకి వెయ్యాలి. ఎందుకంటే కేవలం తినడానికి, మళ్లీ

తిని ఇంటికి వెళ్లిపోవడంగా కాకుండా విద్యార్థికి నిజంగా విద్య రావాలంటే, ఆ విధంగా పక్క మండలంలో వేసిన ట్లయితే, అధికారులు సమాధానం చెప్పి తప్పించుకునే అవకాశం లేకుండా ఉంటుంది. గౌ. సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి గారితో నేను వెళ్లాను. అక్కడ మంత్రి గారు ఉన్నపుడు, విద్యార్థులను తీసుకురావడానికి వెళ్లి నపుడు రెండు గంటలు ఉన్నా కూడా వాళ్లు రాలేదు. అప్పటికప్పుడే మంత్రి గారు అధికారులను సస్పెండు చేశారు.

ఈ విధంగా పరిస్థితులు ఉన్నాయి కాబట్టి, ప్రభుత్వం సంక్షేమం పట్ల ఎంత చిత్తశుద్ధితో వ్యవహరిస్తు న్నప్పటికీ కూడా అక్కడున్న సంబంధిత అధికారులు ఆ దిశలో పని చేయడం లేదు కాబట్టి, దీనిపైన సమగ్ర మైన ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుని, అక్కడ ఉండే స్టూడెంట్సు సంఖ్యను కూడా బహిర్గతం చేయాలి. స్కూలులో ఉండే హాజరు పట్టీలకు, హాస్టలులో ఉండే హాజరు పట్టీలకు పొంతన చూసుకోవాలి.

MR.CHAIRMAN : Did you bring to the notice of the Government, what is your experience? Sri B.Mohan Reddy Garu I will allow you.

శ్రీ బి. వి. మోహనరెడ్డి : అధ్యక్షా, మొన్న హాస్టల్సుని చూశాము. డబ్బిచ్చి హాస్టల్సును ఎంకరేజ్ చేస్తున్నప్పటికీ, సీట్లు చాలా ఖాళీలు ఉన్నాయి. జూన్ జులైలలో అర్హత కలిగిన విద్యార్థులతో భర్తీ చేసిన తర్వాత ఖాళీలు ఉంటే, మిగతావారిని అర్హత లేని వారిని తీసుకోడానికి ఏదైనా సడలింపు చేస్తారా అని మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి : నేను కూడా బి.సి. కమిటీలో మెంబర్ని సార్. చర్చకు వచ్చేటప్పుడు నన్ను కూడా అనుమతించాలని కోరుతున్నాను.

శ్రీ ఎం. వెంకట శివారెడ్డి : అధ్యక్షా, దీని మీద చాలా ఆలోచించాలి. ముఖ్యమంత్రి గారు ఇక్కడ ఉన్నారు కాబట్టి, వారి దృష్టికి వస్తే, త్వరగా పరిష్కారం అవుతాయనే ఉద్దేశ్యంతో ఈ ప్రశ్న అడగటం జరుగు తోంది.

మినిస్టరు గారికి ఆల్‌రెడీ రిప్రజెంటేషను ఇచ్చాము. రాజంపేటలో వెల్ఫేర్ హాస్టలుకు పోవాలంటే, ఒక నది దాటిపోవాలి. తెప్ప మీద పోవాలి. ముగ్గురు అమ్మాయిలు చనిపోయారు. దానిని మార్చమని అడిగేము. ఇంతవరకూ దాని మీద రెస్పాన్సు లేదు. అలాగే బద్వేలులో రెండు హాస్టల్సులో ఒకే వార్డెను ఇన్‌ఛార్జిగా ఉన్నారు. పూర్తి స్థాయిలో బోగస్ జరుగుతోందని చెప్పడం జరిగింది. దాని మీద కూడ ఇంతవరకూ యాక్షను లేదు. అలాగే చాపాడు మండలంలో రేకుల షెడ్డు కింద రెండు హాస్టల్సు ఉన్నాయి. పది కిలోమీటర్ల దూరంలో ఉన్నాయి. వారి దుస్థితి చాలా ఘోరంగా ఉన్నదని చెప్పడం జరిగింది. ముఖ్యమంత్రి గారు ఇక్కడ ఉన్నారు కాబట్టి, కడప జిల్లాకు చెందినది కాబట్టి, తక్షణమే పరిష్కారం అవుతుందనే ఉద్దేశ్యంతో ఇది అడగటం జరుగుతోంది. లిస్టు చాలా ఉంది. దయచేసి, ముఖ్యమైన వాటి మీద కాన్‌సెంట్రేట్ చేయాల్సిందిగా మంత్రి గారిని అడుగుతున్నాను.

ఉ. 10.50

శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్: అధ్యక్షా, ఈ హాస్టల్స్ పని తీరు మీద ఇంత పెద్ద ఎత్తున గౌరవ సభ్యులందరు సలహాలు ఇస్తున్నందుకు చాలా సంతోషం. అటెండెన్స్ మీద ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం. హాస్టల్స్ అటెండెన్స్ as well as School attendance.

శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్: అధ్యక్షా, రెండు సార్లు మీటింగ్ అయ్యింది. ఇక్కడ గౌరవ కౌన్సిల్ సభ్యులతో కూడా మీటింగ్ అయ్యింది. శాసన సభ్యులతో నిన్ననే అయ్యింది. మీటింగ్ అని అడుగుతున్నారు గాని, వచ్చేవాళ్లు మాత్రం చాలా తక్కువ మంది వస్తున్నారు, అడిగిన వాళ్లు రాని సందర్భాలు కూడా ఉన్నాయి.

శ్రీ పి.సుబ్బారెడ్డి: ఒక్కసారి మీటింగ్ అయ్యింది సార్.

శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్: అధ్యక్షా, భోగస్ అడ్మిషన్స్ గురించి అడుగుతున్నారు. దీనిమీద పర్యవేక్షణ చాలా ఎక్కువగానే చేస్తున్నాం. మొన్న అక్టోబర్-2008లో కూడా, అన్నీ హాస్టల్స్ తనిఖీ చేసి ఏ.యస్.డబ్ల్యులను రిపోర్టులు ఇవ్వమని అడిగాం. వెబ్ సైట్‌లో కూడా దీనిని పొందుపరచడం జరిగింది. www.csw.ap.gov.in వెబ్ సైట్‌లో ఈ సంక్షేమానికి సంబంధించిన అన్నీ వివరాలు కూడా పెట్టడం జరిగింది. కాని వాళ్లు బిల్స్ పే చేసేటప్పుడు కూడా Schools attendance as well as Hostels attendance, రెండూ కూడా మరో సారి సరిచూసుకున్న తరువాత మాత్రమే, వారికి బిల్స్ పే చేయడం జరుగుతుంది. అలాగే, లోకల్ హాస్టల్స్‌లో బాలికల ప్రవేశానికి అర్హత కల్పించబడింది. బాలురకు మాత్రం 5 కిలోమీటర్లకు మించి దురంలో ఉన్నవారిని మాత్రమే, బాలుర హాస్టల్స్ లో అడ్మిషన్ ఇస్తున్నాము.

అదేవిధంగా, 296 హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ పోస్టులు ఖాళీలున్నాయి. ఈ సంవత్సరం 200 పోస్టులు ఫిలప్ చేసుకోమని గౌరవ ముఖ్యమంత్రిగారు ఆదేశాలు ఇచ్చారు. దానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నాం. రాజంపేటలో కూడా అక్కడ హాస్టల్ నిర్మాణానికి రూ.25 లక్షలు మంజూరు చేయడం జరిగింది. అన్ని వసతి గృహాలను కూడా ఒక ఫేజ్‌డ్ మేనర్‌లో, నిర్మాణం చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం కృషి చేస్తుంది. చాలా పరిశీలన చేస్తున్నాం. ఎక్కడ కూడా ఏ రకమైన malpractice జరగకుండా, పూర్తిగా పర్యవేక్షణలు జరుగుతున్నాయి.

అలాగే, అటెండెన్స్‌లో కూడా బోగస్ అనేది లేకుండా, పూర్తిగా కంట్రోల్ అయినాయి. ఇంకా ఎఫెక్టీవ్‌గా ఉండాలని, రాజ్యాంగం 73వ సవరణ ప్రకారం పంచాయితీ సంస్థలు మరింత అందుబాటులో ఉంటూ వీటిని పరిశీలించి, పర్యవేక్షణ చేసే అధికారం ఉంటుంది కాబట్టి, జిల్లా పరిషత్‌కి, మండల ప్రజా పరిషత్‌కి, స్థానిక సర్పంచ్‌లందరికీ అధికారాలు ఇస్తూ ఆదేశాలు జారీ చేయడంజరిగింది. అందుచేత మరింత ఎఫెక్టీవ్‌గా ఇంకనుండి ఈ సంక్షేమ హాస్టల్స్ పనిచేస్తాయనడంలో ఏవిధమైన సందేహం అవసరం లేదు.

అదేవిధంగా, ఈ కమిటీలను కూడా ఎఫెక్టీవ్‌గా పని చేయించడానికి, నిన్ననే అధికారులకు మరొకసారి ఆదేశాలు ఇచ్చాము. ప్రతీ హాస్టల్‌కు కూడా హెడ్ మాస్టర్ , స్థానిక ప్రజాప్రతినిధులు అందరినీ ఈ కమిటీలో మెంబర్స్‌గా ఉంచి, ఎఫెక్టీవ్‌గా పనిచేసేలాగా చూడండని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. దయచేసి గౌరవ సభ్యులందరూ, మీకు అవకాశం ఉన్నప్పుడల్లా తరచుగా తనిఖీలు చేసి ఎక్కడైనా లోటుపాట్లు ఉంటే మా దృష్టికి తీసుకురావలసినదిగా గౌరవ సభ్యులందరికీ మనవిచేస్తున్నాను.

శ్రీ యం.వెంకట శివారెడ్డి: రాజంపేట గురించి చెప్పండి సార్.

శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్ః అది నోట్ చేసుకున్నాను అండి, తప్పకుండా దాని మీద కూడా త్వరలో తగిన చర్యలు తీసుకుంటాము.

శ్రీ బి.మోహన్ రెడ్డిః సీట్లు ఖాళీలుంటే ఏమి చేస్తారు?

శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్ః అర్హులైన వారికి అడ్మిషన్ లేదు అనే సమస్య లేదండీ. అర్హతలేనివారికి అడ్మిషన్ ఇవ్వము, అర్హులైన ప్రతివక్కరికీ ఇస్తాము.

**ఘన వ్యర్థాల నిర్వహణ సంస్థ ఏర్పాటు**

ప్రశ్న నెం.205(1365)

శ్రీ రెడ్డివారి రెడ్డప్ప రెడ్డి:

గౌరవనీయులైన మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) ప్రభుత్వం గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారి అధ్యక్షతన ఏకీకృత ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణ బోర్డును ఏర్పాటు చేసిన విషయం వాస్తవమేనాః

ఆ) అయితే, 2000 మునిసిపలు ఘన వ్యర్థ పదార్థాల (నిర్వహణ, తరలింపు) నియమావళిని సమర్థవంతంగా అమలు చేయుటకు సదరు బోర్డు సమావేశాలు జరిగాయాః

ఇ) లేనట్లయితే, అందుకుగల కారణాలేమిటి?

మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు (శ్రీ కోనేరు రంగారావు):

అ) అవునండీ.

ఆ) లేదండీ.

ఇ) బోర్డు సమావేశాలు ముందుగానే నిర్ధారించడం జరిగింది. కాని, ఆ సమావేశాలు జరుగలేదు. అయితే, బోర్డు సమావేశం 29-03-2008 తేదీన జరగవలసి వుంది. అది జరుగుతుందని నేను గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

SRI R. REDDAPPA REDDY: The Board has been constituted under the Chairmanship of the Hon'ble Chief Minister. Because of the seriousness of the Solid Waste Management in the Municipality areas, around 11,000 tons of solid waste is generated with the corporation in Municipalities per day and only 5% is scientifically managed and the consequences are ground water surface water pollution and infectious diseases spread and all these things. We don't immediately appreciate taking long term consequences only the Board has been constituted and secondly the Urban Development Municipal Officials should take time of the Hon'ble Chief Minister to conduct a meeting for such an important issue. As far as the finance is concerned,

60% of the waste is generated in the Municipality Corporation and I don't think that Corporations are financially strong enough to do the Solid waste Management and as far as Municipalities are concerned the funds come and I would like the Hon'ble Minister to give the assurance regarding the allocation of funds for the Solid Waste Management and also the monitoring of the Solid Waste Management in the Corporations and the Municipalities.

శ్రీ కోనేరు రంగారావుః అధ్యక్షా, బోర్డు సమావేశాలు జరగలేదనే విషయం వాస్తవమే. కాని, ఈ Solid Waste Management మీద గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని, రెవ్యూ మీటింగ్స్ జరిపి, బోర్డుని constitute చేయడమే కాకుండా, అఫీషియల్ కమిటీని కూడా constitute చేశాము. ఈ Solid Waste Mnagement కి సంబంధించి, మన ప్రభుత్వం వచ్చిన తరువాతనే బోర్డును constitute చేయడం జరిగింది.

ఆదేవిధంగా, డోర్ టు డోర్ గార్బేజ్ కలెక్షన్ కూడా పెట్టడం. శానిటేషన్ విషయంలో కూడా చాలా జాగ్రత్త తీసుకొని, దీనిని సక్సెస్‌ఫుల్‌గా జరుపుతున్నాము. డంపింగ్ సెంటర్స్ కూడా ఏర్పాటు చేశాము. ప్రతిరోజు కూడా కలెక్షన్ జరుగుతుంది. అంతేకాకుండా మేము వచ్చిన తరువాత, నైట్ టైమ్‌లో కూడా స్వీపింగు పెట్టి, ఏవిధమైన శానిటేషన్ సమస్యలు లేకుండా, గౌరవ ముఖ్యమంత్రిగారు ఎప్పటికప్పుడు అజమాయిషీ చేయడం జరుగుతుంది.

అంతేకాదు, ప్రతీ రోజు ఉదయం నాలుగు గంటల టైమ్‌లో కమీషనర్‌తో, ఏమి చేస్తున్నారు, ఏవిధమైన కార్యక్రమాలు జరుగుతున్నాయని మాట్లాడేటువంటి ఒక నూతనమైన కార్యక్రమం ఈ నాలుగు సంవత్సరాలలో జరుగుతుంది. అంతా బాధ్యతగా చేస్తున్నాము. బోర్డు సమావేశం జరగలేదు. రేపు మాత్రం తప్పకుండా ఈ సమావేశం ముఖ్యమంత్రిగారికి వీలుపడకపోయినా, సంబంధిత మంత్రిగారు వైస్ ఛైర్మన్‌గా ఉన్నారు కాబట్టి, మినిస్టర్ గారి ఆద్వర్యంలో బోర్డు సమావేశం జరుపుతాము, సమీక్ష చేస్తాము.

నిధులకు కూడా ఏవిధమైన కొరత లేదు, అన్నీ విధాల ఏర్పాట్లు జరుగుతున్నాయి. దీని విషయంలో ఏమైనా సూచనలు చేసినట్లయితే, ఆ సూచనలను తప్పకుండా అనుసరిస్తాము. గ్రాంటు కూడా రూ.375 కోట్లు ఉన్నాయి, రూ.150 కోట్లు విడుదల చేయడం జరిగింది. మొత్తం నిధులు శానిటేషన్ కొరకు ఖర్చు పెట్టాలని ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈ డబ్బును డైవర్ట్ చేసి ఇతర యాక్టివిటీస్‌కి ఖర్చు పెట్టే సమస్యే లేదు.

అందుచేత, గౌరవ సభ్యులు రెడ్డెప్ప రెడ్డిగారికి నేను మనవి చేసేది ఏమిటంటే. We are assuring, తప్పకుండా, ఈ సమస్యను ఇప్పటికే చాలా చక్కగా పరిష్కారం చేశాము. భవిష్యత్తులో కూడా ఇంకా ఎక్కువ కాన్‌సంట్రేషన్ చేస్తాము. అంతేకాకుండా, కరెంట్ ఉత్పత్తి చేసే రెండు ప్లాంట్స్ కూడా ఏర్పాటు చేయడం జరిగింది. మరికొన్ని ప్లాంట్స్ పెట్టాలంటే దానికి తగిన గైడ్‌లైన్స్ గాని, దాని నిబంధనలకు అనుగుణంగా, ఎవరూ కూడా ముందుకు రావడంలేదు. అయితే, వారు ఉత్పత్తి చేసినటువంటిది, అవతల విద్యుత్ శాఖ, మరొకళ్లు కొనేది ఉంది గనుక వీరు పెట్టేటువంటి ఖర్చుకి, వారు ఉత్పత్తికి వారు ఇచ్చేటువంటి రేటుకి సరిగ్గా లేదనే ఉద్దేశంతో ఎవరు కూడా ముందుకు వచ్చి ఈ కార్యక్రమాన్ని నిర్వహించలేదు.

ఉ. 11.00

కానీ ఇప్పటి వరకు రెండు పెద్ద ఫ్యాక్టరీలు విజయవాడ మరియు హైదరాబాదు శాంతినగర్ నియోజక వర్గంలోనూ, ఇంకా ఇబ్బంది కలిగినట్లయితే మరియు ఇంకా కొంత మంది ముందుకు వచ్చినట్లయితే వారికి కూడా పర్మీషన్ ఇవ్వడానికి మాకు ఏ విధమైన అభ్యంతరం లేదు . ప్రభుత్వం మాత్రం గార్బేజ్ కలెక్షన్ విషయంలో చాలా successful గా ఏ విధమైన ఇబ్బందులు లేకుండా దాన్ని బయటకు పంపిస్తుంది అధ్యక్షా .

రెండవది పట్టణాలలో జబ్బులు వచ్చినప్పటికి కూడా గత నాలుగు సంవత్సరాలలో రెండు మూడు రకాల జబ్బులు వచ్చాయి, ఎవరో పల్లెటూళ్లలో జరిగినటువంటి పేషెంట్లు పట్టణాలకు ఆసుపత్రులు ఉన్నాయి అని వచ్చి ట్రీట్మెంటు చేయించుకోవడమే తప్ప పట్టణాలలో చాలా కొద్ది మంది face లు మాత్రమే identify చేయడం జరిగింది దానికి కారణం గార్బేజ్ కలెక్షన్ మీద డిపార్టుమెంటు చాలా గట్టిగా శ్రద్ధ తీసుకోవడం, గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ విషయంలో చాలా ముఖ్యమైన బాధ్యత తీసుకోవడం కూడా ప్రధానమైన కారణం అని గౌరవ సభ్యులు రెడ్డప్పరెడ్డి గారికి నేను మనవి చేస్తున్నాను .

MR.CHAIRMANI: Sri R. Reddappa Reddy Garu,

SRI R.REDDAPPA REDDY: Not only Collection sir, segregation and whether the Municipalities are taking into action to allot separate land for dumping and segregation and then management. How you dispose is also very important అందుట్లో ప్రైవేట్ పబ్లిక్ partnership లు disposals కు రెండు పెట్టామన్నారు . అవి private partnership లో వస్తున్నాయి . అవి ఇంకా ఎక్కువ చేస్తే both industry will develop as well as garbage disposal also will be proper. Collection is not only one aspect but management.

శ్రీ కె. నాగేశ్వర్:- అధ్యక్షా, ఈ డంపింగు చేస్తున్నప్పుడు హైదరాబాదులో మునిసిపల్ వేస్టును తీసుకువచ్చి జవహర్నగర్లో డంప్ చేస్తున్నారు . ముఖ్యమంత్రిగారు అక్కడ Birla Institute of Technology and Sciences లాంటి prestiegeous institute ఇచ్చారు . మేము దానికి మూడు కిలో మీటర్ల దూరంలో ఉంటాము . రోజూ భరించలేక పోతున్నాము అధ్యక్షా. డంపింగ్ చేసింది తీసుకు వచ్చి జనావాసాల మధ్యన వేస్తే మేం ఎలా బ్రతుకుతాం అధ్యక్షా ? రెండవది ట్రాన్స్కో వాళ్లు పవర్ కొనాలి అధ్యక్షా . ఇప్పుడు bio mass, solid waste, municipal waste నుంచి పవర్ తీసినప్పుడు ప్రొడక్షన్ కాస్టు పెరుగుతుంది . ట్రాన్స్కో వాళ్లు ఆ extra cost మేమెందుకు ఇవ్వాలి మునిసిపల్ డిపార్టుమెంటు వాళ్లు సబ్సిడీ ఇవ్వాలి అంటున్నారు . మరి మునిసిపల్ డిపార్టుమెంటు వారు సబ్సిడీ ఇస్తున్నారా? ట్రాన్సుకో వాళ్లు ఎక్కువ రేటుకైనా కొంటారా అని అడుగుతున్నాను .

శ్రీ కోనేరు రంగారావు:- అధ్యక్షా, మన గౌరవ సభ్యులు రెడ్డప్ప రెడ్డిగారు చెప్పినట్లు సాగ్రిగేషన్ జరుగుతుంది, ఎవరైనా ముందుకు వస్తే మాకు ఇవ్వడానికి ఏ విధమైన అభ్యంతరం లేదు అధ్యక్షా . చాలా మంది వచ్చారు, వారితో మేము negotiate చేశాము . ఆ విధంగా మీరు ముందుకు వచ్చి మేము తప్పకుండా కరెంటు ఉత్పత్తి చేసే ప్లాంట్సు పెడతామంటే వారికి ఇవ్వడానికి మాకు ఏ విధమైన అభ్యంతరం లేదు . వచ్చిన వాళ్లు చాలా మంది negotiate చేసి వెళ్లిపోయారు . అంతే కాని మేం చేయగలిగింది ఏం కాదు కదా? వారికి గిట్టుబాటు కావాలి కదా? కానీ నేను మీకు assure చేసేది ఏమిటంటే ఈ గార్బేజ్ వల్ల జరుగుతున్నటువంటి sanitation problems అనేవి మాత్రం గత నాలుగు సంవత్సరాలలో చాలా తక్కువ వచ్చాయి తప్ప ఏ విధమైన problems లేవు అని చెప్పి నేను మనవి చేస్తున్నాను . ప్రొఫెసర్ నాగేశ్వర్ గారు

చెప్పిన విషయంలో అలాంటిది ఏదైనా ఉంటే మేము ఆఫీసర్లను ఆదేశించి inspection చేసి అలాంటి ఇబ్బంది ఏదైనా ఉంటే తప్పకుండా దాన్ని shift చేయడానికి లేదా ఆ యొక్క ఇబ్బందిని నివారించడానికి తగిన చర్యలు తీసుకుంటామని తమరి ద్వారా మనవి చేస్తున్నాను .

**పంచాయతీ రోడ్ల మరమ్మత్తులు**

ప్రశ్న నెం . 207(1040)

సర్వశ్రీ పువ్వాడ నాగేశ్వరరావు, జల్లి విల్సన్, పోచిరెడ్డి సుబ్బారెడ్డి:

గౌరవనీయులైన పంచాయతీరాజ్ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ . రాష్ట్రంలో జిల్లా వారీగా పంచాయతీరాజ్ రోడ్ల పొడవు ఎంత;

ఆ . సరియైన నిర్వహణ ఆవశ్యకత ఉన్న చాలా రోడ్లు రవాణాకు అనుకూలంగా లేని విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా;

ఇ . అయితే, ఈ రోడ్ల మరమ్మతులు చేపట్టి, వాటిని రవాణాకు అనుకూలంగా చేయడం కోసం కావలసిన మొత్తాన్ని మంజూరు చేయడం కోసం తీసుకున్న చర్యలేమిటి?

**పంచాయతీరాజ్ శాఖ మంత్రి (శ్రీ జె.సి.దివాకర్ రెడ్డి)**

అ) వివరాలు సభా సమక్షంలో ఉంచడమయింది .

ఆ) అవునండీ

ఇ) రోడ్ల నిర్వహణ కోసం, గ్రామీణ రోడ్ల నిర్వహణ గ్రాంటు క్రింద రూ.114.00 కోట్లను కేటాయించడమయింది . తదనుసారంగా, జిల్లా స్థాయిలో స్థానిక అవసరాలను అనుసరించి రోడ్ల మరమ్మతులకు రూ.162.09 కోట్ల అంచనా వ్యయంతో 9211 పనులను మంజూరు చేయడమయింది.

అంతేగాక, మంజూరు చేసిన బిటి పునరుద్ధరణ పనులు ఈ క్రింది విధంగా ఉన్నాయి .

i) రూ.45.09 కోట్ల వ్యయంతో, ఆర్అర్ఎం గ్రాంటు క్రింద 296 పనులు

ii) రూ.222.94కోట్ల వ్యయంతో, 12వ ఆర్థిక సంఘం గ్రాంటు క్రింద 1539 పనులుచేపట్టడం అయింది .

శ్రీ పోచిరెడ్డి సుబ్బారెడ్డి:- అధ్యక్షా, మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను మరి ఈ మధ్యనే శాసన మండలిలో ఒక ప్రకటన రావడం జరిగింది . గ్రామీణ ప్రాంతాలలో ఉన్న అభివృద్ధి కార్యక్రమాల కోసం మండల స్థాయికి రూ .90 లక్షల గ్రాంటు ఇస్తారని అందులో నుండే వివిధ రకాల పనుల అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తామనే అంశం ఉంది . అందులో ఇది include అవుతాయా, దీనికి ప్రత్యేకంగా ఉందా, ఇప్పటికి మంజూరైన పనులు మంత్రిగారు చెప్పారు మీ ద్వారా నేను వారిని అడిగేది ఏమిటంటే ఇంకా

మంజూరు కావలసినవి మన దగ్గర పెండింగులో ఏమైనా ఉన్నాయా? దయచేసి చెప్పవలసిందిగా కోరుతున్నాను .

శ్రీ జె.సి.దివాకర్ రెడ్డి:-అధ్యక్షా, వారు అడిగిన విధంగా 90 లక్షల రూపాయలు ప్రతి మండలానికి ఇవ్వాలని మా ముఖ్యమంత్రిగారు నిర్ణయించడం జరిగింది . వాటికీ వీటికీ ఏం సంబంధం లేదండీ . అవి ప్రత్యేకంగా వచ్చిన నిధులు, వారు one time grant క్రింద ముఖ్యమంత్రిగారు ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్నారని మనవి చేస్తూ ఈ సందర్భంగా మీకు మనవి చేయాలండీ 7,527.74 కిలో మీటర్లు BT renewal చేయాల్సి వుంది . దీనికి మొత్తం 602 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుంది . ఇప్పటికే 3,769 కిలో మీటర్లు తీసుకోవడానికి ఆర్డర్సు ఇవ్వడం జరిగింది, టెండర్లు పిలుస్తున్నాం కానీ దురదృష్టవశాత్తూ ఈ మధ్యన కొంత R & B వారికి పంచాయతీ ,డిపార్టుమెంటు వారికి రేట్సులో కొద్దిగా డిఫరెన్సు ఉండటం వల్ల మాకు సరైన కంట్రాక్టు రాని పరిస్థితి ఏర్పడింది . ఆ విషయమే గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకుపోతే ఫిబ్రవరిలోనే వారు R & B కి ఏ రకమైన రేట్సు ఇస్తున్నామో, ఏ సదుపాయలైతే ఇచ్చామో వాటిని కూడా ఈ PRF కు వర్తింపచేయాలని ముఖ్యమంత్రిగారు నిర్ణయం తీసుకోవడం జరిగింది కాబట్టి పెండింగు వర్క్సు అన్నీ కూడా పూర్తి చేయడం జరుగుతుందని తమరి ద్వారా మనవి చేస్తున్నాను .

Q.No.206(1297) and 208(1310)

MR.CHAIRMAN:- question No.206 postponed at the request of the member

Next question No. 208 Mr.Rajeshwer Rao is not here. This question is postponed.

**రాజీవ్ అభ్యుదయ యోజన క్రింద బి.సిలపై వ్యయం**

ప్రశ్న నెం .209 (1292)

సర్వశ్రీ

దాడి వీరభద్రరావు

పల్లె రఘునాథరెడ్డి:-

బొమ్మిడి నారాయణరావు:-

గౌరవనీయులైన వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ . రాజీవ్ అభ్యుదయ యోజన పథకం క్రింద 10 లక్షల మంది వెనుకబడిన తరగతుల వారి సంక్షేమం కోసం రూ.1300 కోట్ల మొత్తాన్ని ఖర్చు చేయడమవుతుందని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విషయం వాస్తవమేనా;

ఆ . గత 31/2 సంవత్సరాలలో ఎంత మొత్తాన్ని, ఎంత మంది వెనుకబడిన తరగతుల వారికి ఖర్చు చేయడమయింది?

వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ యం . ముఖేష్ గౌడ్)

అ . అవునండీ

ఆ) 1. పట్టణ ప్రాంతాలలో ఈ పథకాన్ని బి.సికార్పోరేషను అమలు చేస్తున్నది . 2005-2006 నుండి 2007-2008 వరకు 3 సంవత్సరాల కాలానికి మొత్తం పెట్టుబడి వ్యయం రూ.44.05 కోట్లతో 33,906 మంది వెనుకబడిన తరగతుల చేతివృత్తుల వారికి సహాయాన్ని అందించడమయింది .

2. గ్రామీణ ప్రాంతాలలో ఈ పథకాన్ని గ్రామీణ పేదరిక నిర్మూలన సొసైటీ (ఎస్.ఇ.ఆర్.పి) అమలు చేస్తున్నది . 2005-06 నుండి 2007-08 వరకు గల 3 సంవత్సరాల కాలానికి రూ.1407.00 కోట్లతో మొత్తం వ్యయంతో 6,90,333 వెనుకబడిన తరగతుల చేతి వృత్తుల వారికి సహాయం అందించడమయింది .

ఉ. 11.10

శ్రీ పల్లె రఘునాథరెడ్డి: సార్, ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాజీవ్ అభ్యుదయ యోజన పథకం క్రింద రూ.1300.00 కోట్లతో పది లక్షల మందికి లబ్ది చేకూరుస్తాం ఐదు సంవత్సరాలలోపల అని చెప్పారు. కాని 2006-07వ సంవత్సరంలో 21,323 మందికి మాత్రమే లబ్ది చేకూర్చారు. రూ.4.93 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారు. 2007-08 వ సంవత్సరంలో 6,653 మందికి మత్రమే లబ్ది చేకూర్చారు. రూ. 1.63 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారు. ఇది సోషియో ఎకానామిక్ సర్వేలో 2007-08వ సంవత్సరంలో పేజి నెంబరు. 139లో particularగా చూపించారు. కాని మంత్రి గారు ఇచ్చిన సమాధానంలో మాత్రము 33,906 మంది అంటున్నారు. 2006-07వ సంవత్సరంలో ఎంత మంది లబ్దిదారులో కరెక్టుగా చెప్పాలి. 2007-08వ సంవత్సరంలో ఎంత ఖర్చు పెట్టారు? 2008-09వ సంవత్సరంనకు గాను ఇప్పటి వరకు ఎంత ఖర్చు పెట్టారు? ఇంకొకటి, దీంట్లో రూ. 44.05 కోట్లు అన్నారు. ఇది బి.సి. కార్పొరేషన్ మొత్తానికి ఇచ్చింది అయితే కాదు.దీంట్లో 20 శాతం అంటే రూ. 17.05 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారు. కాని ఇక్కడ మాత్రము రూ.44.05 కోట్లు అంటున్నారు. కాని ఇది పూర్తిగా అవాస్తవం . ఈ వాస్తవాలను మరి మంత్రి గారు కరెక్టుగా చెప్పాలని కోరుతూ, అదే విధంగా దీంట్లో మంత్రి వర్గ ఉప సంఘం, బి.సి. కార్పొరేషన్‌కు రూ. 120.00 కోట్లు కేటాయించమని చెబితే, ఎన్ని కోట్ల రూపాయలు కేటాయించారు? మా సమాచారం ప్రకారం రూ.15.00 కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించారు. ఈ రాష్ట్రంలో గీత, చేనేత, మత్స్య, మేదర, వడ్డెర, వడ్రంగి, కుమ్మరి, నాయిబ్రాహ్మణులు మొత్తం 1.35 కోట్ల మంది వున్నారు. వీళ్లందరికి ప్రభుత్వం ఇచ్చే ప్రకారం .02 శాతం కూడా అందడం లేదు. అందరికి న్యాయం చేసే ప్రయత్నం చేస్తారా? దీని మీద మంత్రిగారు స్పష్టంగా సమాధానం చెప్పవలిసిందిగా కోరుతున్నాను.

శ్రీ యం . ముఖేష్ గౌడ్: అధ్యక్షా, ఇది మన పట్టణ ప్రాంతాలలోనే గాకుండా, గ్రామీణ ప్రాంతంలో కూడా అమలు అవుతుందని ఇంతకు ముందే నేను చెప్పాను. యస్ఇఆర్పి క్రింద ఈ రాజీవ్ అభ్యుదయ యోజన పథకం గ్రామీణ ప్రాంతాలలో కూడా అమలు అవుతుంది. ఈ పట్టణ ప్రాంతాలలో 2005-06, 2006-07వ సంవత్సరాలకు గాను, 21,356 మంది లబ్దిదారులకు రూ.24.70 కోట్లతో ఆ పథకాలకు గాను ఇవ్వడం జరిగింది. 2007-08వ సంవత్సరానికి గాను12,550 మంది లబ్దిదారులకు గాను మొత్తం రూ. 13.35 కోట్లు. గ్రామీణ ప్రాంతాలకు, ఆ పథకాలకు గాను, 2005-06వ సంవత్సరానికి 1,98,750 గ్రామీణ ప్రాంతంలోని లబ్దిదారులకు ఖర్చు పెట్టిన మొత్తం రూ. 318.00 కోట్లు . 2006-07వ సంవత్సరానికి గాను 2,27,000 మంది లబ్దిదారులు వుంటే వారికి రూ. 454.00 కోట్లు. 2007-08వ సంవత్సరానికి 2,64,583 మంది లబ్దిదారులకు గాను మొత్తం రూ. 635.00 కోట్లు ఇవ్వడం జరిగింది. మొత్తం 6,90,333 మంది

లబ్దిదారులకు గాను ఖర్చు పెట్టినది మొత్తం గ్రామీణ ప్రాంతంలో మొత్తం రూ.1,407.00 కోట్లు అని సగౌరవంగా గౌరవ సభ్యులకు మీ ద్వారా తెలియజేసుకుంటున్నాను.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి: అధ్యక్షా, 2007-08వ సంవత్సరం సోషియో ఎకనామిక్ సర్వేలోని పేజి నెంబరు 139లో రూ. 1.63 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టినారని చెబితే, మంత్రిగారు అవాస్తవాలు చెబుతున్నారు. ఇది సోషియో ఎకనామిక్ సర్వేలోని పేజి నెం . 139లో స్పష్టంగా వుంది. దీంట్లో అంతా బోగస్. రూ.1300.00 కోట్లు అన్నారు. అది ఖర్చు పెట్టలేదు. పది లక్షల మంది లబ్దిదారులు అన్నారు, అది లేదు. ఏదో సబ్సిడి అన్నారు, అది కూడా లేదు. అంటే 70% బ్యాంకు ఇస్తుంది, ప్రభుత్వం 20%, ఆ 20% ప్రభుత్వం ఇచ్చేది అంతా కలిపినా కూడా రూ. 17.00 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టినారు. దీనిపైన ఎక్కువగా ఖర్చు పెట్టలేదు. దీనిపైన వివరణను గౌరవ మంత్రి గారు చెప్పవలసినది.

శ్రీ యం .ముఖేష్ గౌడ్: అధ్యక్షా, ఇది అయిపోయిన తరువాతనే మన బి.సి. వెల్ఫేర్ మీద సభలో చర్చ వున్నది. దానిమీద నేను అంతా వివరంగా చెబుతాను. ఏమి, ఏమి డీటైల్స్ కావలెనో అన్నింటిని కూడా నేను చెబుతాను. ఒక గంట తరువాత చర్చ వుంది. ఆ చర్చలో ఆయనకు కావలిసిన డీటైల్స్ అన్నింటిని వివరంగా చెబుతానని మనవి చేస్తున్నాను.

MR.CHAIRMAN : Mr.P. Raghunadha Reddy, It requests time also. Next hour he will give details. Let us wait.

**DEFECTIVE POWER SUPPLY NETWORK IN DISCOMS**

Q. No.210 (804) Sri B. Kamalaker Rao,

Will the Minister for Energy be pleased to state:

a) The District-wise number of persons who lost their lives due to electrocution caused by faulty network including hanging wires and slanting electric poles
b) Whether it is a fact that the amount sanctioned for repairs has not been fully utilized by the four DISCOMS;
c) The details of the amounts approved by the Electricity Regulatory Authority to till date from the year 2003-2004 together with the details of the amounts utilized by the four DISCOMs ; and
d) the measures being taken to see that basic guidelines with regard to safeguards are strictly followed by the four DISCOMS.

MINISTER FOR ENERGY, COAL AND MINORITIES WELFARE (SRI MOHAMMED ALI SHABBER).

a) Sir, the details are placed on the table of the House.(Statement-1 enclosed herewith) (అనుబంధం)
b) No Sir. the amounts spent by DISCOMS for repairs are more than the amounts approved by APERC.
c) The details are placed on the table of the House. (Statement-2 enclosed herewith) (అనుబంధం)
d) Several safety measures like erection of intermediate poles/rectification of leaning poles, stringing of loose lines, providing of stays and guy insulators, replacement of DTR neutral wire / earth wire, replacement of damaged

conductor etc. are being taken up regularly in campaign mode to avert electrical accidents by the DISCOMS.

MR.B.KAMALAKAR RAO: Sir, for me this has been one of the confidence answers given by the Minister. In fact he was to go to Delhi to attend the meeting. To honour the member's question, he cancelled the programme and came to give the answer I thank him through you Sir.

Q.No.206(1297)

MR. CHAIRMAN : The question No. 1297 is withdrawn.

Q.No.208(1310)

MR.CHAIRMAN: The question No. 1310 is deemed to have been answered.

**MERGER OF RURAL WATER SCHEME WITH URBAN WATER SCHEME**

Q.NO. 208(1310)

Sri D.Rajeshwar Rao.

Will the Hon'ble Minister for Rural Water Supply be pleased to state:

a) Whether there are any proposals to merge the Rural Water Scheme and Urban Water Scheme in the State and
   a. If so, the time by which they will be clubbed together.

HON'BLE MINISTER FOR PANCHAYAT RAJ AND RURAL DEVELOPMENT (MR.J.C.DIWAKAR REDDY).

a) No Sir,
b) Does not arise.

MR.CHAIRMAN: The House is adjourned for tea break for 10 minutes.

(The House then adjourned at 11.17 A.M for tea break)

ఉ . 11.40

(తేనీటి విరామం తర్వాత సభ తిరిగి ఉ. 11.42 గంటలకు ప్రారంభమైనది. గౌ. డెప్యూటీ ఛైర్మన్ అధ్యక్ష స్థానం వహించారు.)

**సాంఘిక సంక్షేమ వెనుకబడిన తరగతుల వారి సంక్షేమ విధాన వివరణ పత్రంపై చర్చ**

డా. మసాల పద్మజ : అధ్యక్షా, సంక్షేమం మీద ముఖ్యంగా ఎస్‌సి సంక్షేమం మీద మాట్లాడటానికి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. 2001 జనాభా లెక్కల ప్రకారం ఈ రాష్ట్రంలో ఎస్‌సిలకు చెందిన వాళ్లు 123.39 లక్షల మంది ఉన్నారు. అంటే రాష్ట్రం మొత్తం మీద 16.19% అన్న మాట. వీరిలో 82% గ్రామ ప్రాంతాలలో, మిగతా వారు పట్టణ ప్రాంతాలలో ఉన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఉన్న వారు దాదాపు 70% వ్యవసాయ కార్మికులుగా, 17% చిన్న, సన్నకారు వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్న వారు. పట్టణ ప్రాంతాలలో ఉన్న దళితులు అధికభాగం రిక్షా కార్మికులు గాను, తోపుడు పండ్లు లాగే వారు గాను, అసంఘటిత కార్మికులుగాను ఉండి జీవనం సాగిస్తున్నారు. అపరిశుభ్రమైన వృత్తులలో తరతరాలుగా

ఉంటూ పారిశుధ్యం, చర్మకార వృత్తులలో ఉన్నవారు దళిత వర్గాలకు చెందిన వారే. ఈ నాడు కొన్ని ప్రాంతాలలో, గ్రామీణ ప్రాంతాలలో ఇంకా అంటరానితనం పాటిస్తున్నారు. వాళ్ల మీద దౌర్జన్యాలు, దురాచారాలు కొనసాగుతున్నాయి. రాష్ట్రంలో అధికారం చేపట్టిన తర్వాత ఈ ప్రభుత్వానికి ఏటా రూ.10 వేల కోట్లకు పైగా ఆదాయం వస్తోంది. ఇంత ఆదాయం వచ్చినప్పటికీ ప్రతి సంవత్సరం బడ్జెటులో ఎస్‌సి సంక్షేమానికి ఘనంగా అంకెలు చూపించడం, ఖర్చులో భారీ కోత విధించడం పరిపాటి అయిపోయింది.

అధ్యక్షా, అధికారంలోకి వచ్చిన మొదటి మూడు సంవత్సరాలలో బడ్జెటు కేటాయింపులు చూస్తే, రూ. 1,113.88 కోట్ల మేర కోత విధించింది ఈ ప్రభుత్వం. కాగ్ నివేదిక ప్రకారం సంక్షేమ పద్దులో భారీ కోత విధించింది. గత రెండు సంవత్సరాలు చూస్తే 2005-06, 2006-07 సంవత్సరాలకు గాను దాదాపు రూ.403.42 కోట్ల మేర కోత విధించింది. దళితులు, గిరిజనులకు అమలు చేస్తున్న 10 పథకాలు 9 జిల్లాలలో క్షేత్ర స్థాయిలో కాగ్ అధ్యయనం చేసి, ఈ క్రింది విధంగా తెలియజేసింది.

దళితులు, గిరిజనుల ప్రతిభను ప్రోత్సహించడంలో సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖలు విఫలమయ్యాయి. కేంద్ర నిధులు అందుబాటులో ఉన్నప్పటికీ నిధులు ఖర్చు చేయకుండా ఖర్చు చేసినట్లు కేంద్రానికి నివేదికలు పంపించారు. ఎంతమంది చదువుకుంటున్నారో లెక్కలు లేవు. ప్రభుత్వ పథకాల అమలు విషయంలో సర్వే చేయడం లేదు. ఏం చేస్తున్నారో, నిధులు ఎక్కడికి పోతున్నాయో అనే సందేహం నేను కాదు కాగ్ నివేదికలోనే వెల్లడి చేశారు. హాస్టల్సులో కనీస మౌలిక సదుపాయాలు లేవు. గత కొంతకాలంగా ప్రతిపక్షాలు గగ్గోలు పెడుతూ వుంటే, ఈ సంవత్సరం బడ్జెటులో అయినా వాళ్లకు కొంత కేటాయింపులు చేసి, వసతులన్నీ కల్పిస్తామని అంటున్నారు. అవి ఎంత మేరకు అమలు అవుతాయో వేచి చూడాలి. అపరిశుభ్రమైన వృత్తులు, పనులు చేస్తున్న వారి పిల్లలకు స్కాలర్‌షిప్పులు అందించేందుకు ఉద్దేశించిన పథకాలలో నిధులు దాదాపు 73% పక్కదారి పట్టాయి. రూ. 1.57 కోట్లు విడుదల చేసినప్పటికీ వాటిని విద్యార్థులకు పంపిణీ చేయలేదు. కాని సాంఘిక సంక్షేమ శాఖ నిధులు జమ చేశారు. ఎస్‌సి, ఎస్‌టి విద్యార్థులకు పోస్టు మెట్రిక్ స్కాలర్‌షిప్పులలో జాప్యం జరిగి, 14% విద్యార్థులు నష్టపోయారు. అలాగే బుక్‌బ్యాంకు స్కీము కింద ఒక్కొక్క విద్యార్థికి 2006-07 సంవత్సరంలో లబ్ధి చేకూరలేదు. అసలు ఎన్ని కాలేజీలు ఉన్నాయి, ఎన్ని నిధులు అవసరమవుతాయనే లెక్కలే ప్రభుత్వం వద్ద లేవు. ఎస్‌సి సబ్‌ప్లాను కింద 16.2%, ఎస్‌టి ట్రైబల్ సబ్ ప్లాన్ కింద 6.6% రాజ్యాంగం నిధులు కేటాయించింది. వాటిని ఖర్చు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిది. కాని దానిని ఖర్చు చేయకుండా జీవో 26 ను విడుదల చేసి, ఇంతకుముందు నియోజకాభివృద్ధి పథకాలకు మళ్లించడం జరిగింది. దీనిపై అప్పట్లో ప్రతిపక్షాలు ఆందోళన చేసినపుడు జీవో 77 ను విడుదల చేసి, అపెక్సు బాడీ ఫాం చేశారు. ఉప ప్రణాళిక నిధుల ఖర్చు కోసం నోడల్ ఏజెన్సీని ఏర్పాటు చేయడం జరిగింది. దీని వల్ల ఎంతవరకూ ఉపయోగం ఉంటుందనేది వేచి చూడాలి. గతంలో కూడా సబ్‌ప్లాను కింద నిధులు, కేటాయింపుల గురించి ప్రస్తావన వచ్చింది. ప్రభుత్వ పథకాలు అన్ని వర్గాలకు లబ్ధి చేకూరేలా చేయడంలో దళితులు ఎంత మంది ఉన్నారో ఆ లెక్కలు అడగటం జరిగింది. ఇంతకు ముందు మినిస్టరు గారి సమాధానం కూడా ఆ విధంగానే ఉంది. సబ్‌ప్లాను కింద 2004-05 కు గాను ఎలొకేషన్ రూ.1,181 కోట్లు ఎక్స్‌పెండిచర్ రూ.871 కోట్లు ఉంటే 6.8% ఖర్చు చేశారు. అలాగే 2005-06 కి 3% ఖర్చు చేశారు. 20006-07 కి 11%. అంటే అంతకు ముందు 2 సంవత్సరాలు చాలా తక్కువ పర్సంటేజి ఖర్చు చేయడం జరిగింది. 2006-07 కి మాత్రమే 11% ఖర్చు చేయడం జరిగింది. ఈ విధంగా అన్ని వర్గాల వారికి లబ్ధి చేకూర్చే పథకాలలో దళితుల లెక్క వేరుగా తీసి లెక్క చూపించడం జరిగిందనే భావనకు రావలసి వస్తుంది. 2007-08 లో కూడా 11% నుంచి 3.6% తగ్గిపోయింది.

అధ్యక్షా, ఈ రోజు హాస్టల్సు పరిస్థితి, మెస్ ఛార్జీల పరిస్థితి చూడాలి. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. దాదాపు 300% రేట్సు పెరిగాయి. పెంచింది మాత్రం కేవలం 30% మాత్రమే పెంచారు. ప్రతి విద్యార్థికి 2,600 కిలో కేలరీస్ ఇచ్చి, పౌష్టికాహారం ఇచ్చే విధంగా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వా నిది. ఈ 30% పెంచిన నిధుల ద్వారా ఆ కేలరీస్ రావు. కాబట్టి రూ.1000 లకు పెంచవలసిన బాధ్యత ఉంది. ఎస్సి విద్యార్థులకు వార్షిక ఆదాయం పరిమితి లక్ష్యం రూ.1 లక్షకు పెంచారు. కాని 3 ఏళ్ల క్రితం కేంద్ర ప్రభుత్వం దీనిని అమలు చేయాలని ఆదేశించింది. కాని రాష్ట్ర ప్రభుత్వం తాత్సారం చేస్తూ, ఎన్నికల సంవత్సరం కాబట్టి, ఇప్పటి నుంచి ప్రవేశ పెడతామని చెబుతోంది.

ఉ. 11.50

దీని వల్ల ఎంత మంది విద్యార్థులు నష్టపోయారో గమనించాల్సిందిగా నేను ప్రభుత్వాన్ని కోరుతు న్నాను. సమీకృత వసతి గృహాల విషయానికి వస్తే, 2006-07 వ సంవత్సరంలో 120 హాస్టళ్లు ప్రారంభిస్తామ న్నారు. 2007-08 సంవత్సరంలో 240 హాస్టళ్లు ప్రారంభిస్తామని అన్నారు. ఎన్నికల సంవత్సరం సమీపిస్తుండ డంతో ఇప్పుడిప్పుడే,అక్కడక్కడ కొన్ని కొన్ని కడుతున్నారు. ఇవి ఎప్పటికి పూర్తి అవుతాయో తెలియని పరి స్థితి వచ్చింది. ఆంధ్ర ప్రదేశ్ స్టడీ సర్కిల్ లోవంద మంది విద్యార్థులను చేర్చుకొనే అవకాశం ఉంది. కానీ దాంట్లో 700 మందిని చేర్చుకొంటున్నారు. అడ్మిషన్స్ చేసుకొన్న తరువాత ఆ విధంగా నిధులు సమకూర్చడం లేదు. వంద మందికి సరిపోయే రూ.2.19కోట్లు కేటాయించి దీంట్లో ఖర్చు చేసింది కేవలం రూ.1.42 కోట్లని తెలియజేస్తున్నాను. ఎస్.సి. కార్పోరేషన్‌కి కేంద్రం నుండి ప్రతి సంవత్సరం సెంట్రల్ అసిస్టెన్స్, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి షేర్ క్యాపిటల్ నిధులు అందడము ఉంటుంది. 2007-08 సంవత్సరంలో ఎన్.సిఏ. క్రింద రూ. 90 కోట్లు అందాల్సి ఉండగా, కేంద్రం 31.77 కోట్లు అందించింది. ఆ మొత్తం నిధులు ఎస్.సి. కార్పోరేష న్‌కి ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం రూ.15.79 కోట్లు తన దగ్గర ఉంచుకొని రూ. 15.09 కోట్లు ఎస్.సి. కార్పోరేష న్‌కి అందించింది. షెడ్యూల్డ్ కులాల కోసం నిర్దేశించిన ఆర్థికాభివృద్ధి కార్యక్రమాలు కుంటు పడ్డాయి. కేంద్రం నుండి నిధులు రాబట్టడంలో కూడా ఈ ప్రభుత్వం విఫలమైంది. 2006-07 ఆర్థిక సంవత్సరంలో S.C., S.T., Officers for for Social Justice అనే దాంట్లో, దాదాపు రూ.20 వేల కోట్లు ప్రణాళిక బడ్జెట్‌లో దళితులకు రూ. 3200 కోట్లు కేటాయించాల్సి ఉంటే, ప్రభుత్వం రూ.1500 కోట్లు మాత్రమే కేటాయించింది. ఆ నిధుల్లో ఖర్చు చేయాల్సిన మొత్తం రూ.800 కోట్లు మాత్రమేనని ఫోరం ఆరోపణ చెసింది.

ఇందిరప్రభ క్రింద రూ. 500 కోట్లు కేటాయించడం జరిగిందని చెప్పారు. 2006-07 సంవత్సరంలో రూ.500కోట్లు కేటాయిస్తే, దీంట్లో రూ.123.19 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. 2007-08వ సంవత్స రంలో రూ. 500 కోట్లు కేటాయిస్తే, దాంట్లో రూ.85.89 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. గడచిన రెండు సంవత్సరాల్లో వెయ్యి కోట్లు కేటాయిస్తే రూ. 209.8 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు.అంటే కేటాయించిన నిధుల్లో ఇరవై శాతం మేరకు కూడా ఖర్చు చేయలేదు. ఎస్.సి. సంక్షేమం చేస్తామని చెప్పుకోవడం ఎంత వరకు సమంజసమో మీరే చెప్పాలి.

గవర్నమెంట్ వారు ఇచ్చిన పుస్తకంలోని పేజీ నెం.56లో చాలా మంది దళితులు వ్యవసాయంపై ఆధా రపడతారు. దాదాపు 16 లక్షల కుటుంబాలు వస్తాయని అంటున్నారు. 16 లక్షల కుటుంబాలు ఉంటే, వీరిలో ఎంత మందికి మీరు భూమి ఇచ్చారు. ప్రభుత్వం 7.87% వరకు ఇస్తున్నామని అంటున్నారు. 16 లక్షల కుటుంబాలకు ఎప్పటి లోపు భూములు ఇస్తారు? ఎంత మందికి లబ్ది చేకూరుస్తారు? ఎస్.ఇ.జడ్ ప్రాజెక్టుల పేరుతో భూములు తీసుకొంటున్నారు. ఎన్ని లక్షల ఎకరాలు మీరు తీసుకొంటున్నారు? నిర్వాశితుల్లో అధి కులు దళితులు. మీరు భూ సమస్య తేల్చకుండా ఎస్.సి.లకు న్యాయం చేస్తున్నామని చెప్పడం, ప్రభుత్వం

తనను తాను మోసం చేసుకోవడం తప్ప మరొకటి కాదు. ఇప్పటికైనా ఎస్.సి. సంక్షేమం పై శ్రద్ధ చూపాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

جناب ابراہیم بن عبداللہ مسقطی: چیرمین صاحب! میرا سوال ہے، میں اردو ہی میں بولوں گا۔ Translation آرہا ہے، آپ بےفکری سے سنئے۔ صاحب! بولنا یہ ہے آج پورے اخباروں میں یہ آیا ہے کہ محکمہ پولیس کے اندر تقریباً 17,000 نوکریاں دی جا رہی ہیں۔ بڑے رعب سے کانگریس حکومت یہ کہہ رہی ہے کہ ہمارے راج شیکھر ریڈی صاحب مسلمانوں کو چار فیصد تحفظات دے رہے ہیں۔ لیکن اس کے اندر خود لکھا ہوا ہے کہ آپ مسلمانوں کو ایک فیصد بھی تحفظات نہیں دے رہے ہیں۔ تو یہ کہاں کا انصاف ہے؟ ہمارے ساتھ یہ دھوکہ دہی آخر کب تک چلے گی؟ ووٹ لینے کے واسطے ہم کو لالچ دیا جا رہا ہے۔ آج ہمارے لئے percentage کا غیر ضروری اعلان کرنے کی ضرورت کیا ہے؟

శ్రీ తిరుమల శ్రీనివాసులు : అధ్యక్షా, వెనుకబడిన తరగతుల బడ్జెట్ పైన మాట్లాడుతాను. Backward Classes total Budget 1995-96 నుంచి 2003-04 వరకు 1794 crores అయింది. 2003-04 నుండి 2007-08 వరకు రూ.1559 కోట్లు. 2008-09 లో రూ. 896 కోట్లు. పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్స్ 1995-96 నుండి 2004 వరకు రూ. 476 కోట్లు. 204-05వ సంవత్సరంలో రూ.514 కోట్లు. 2007-08లో రూ.341 కోట్లు. The Government has followed అలాగే ఈ పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్స్ కూడా ఇవ్వడం జరిగింది. తరువాత ఈ Reimbursement of tuition fee from total budget from 1995-96 to 2003-04 is Rs.84 crores. Total budget from 2004-05 B.C. Hostels budget అధ్యక్షా, 1995-2004-05 659 crores.

మ. 12.00

అధ్యక్షా, ఈ బిల్డింగ్ రిపేర్‌లో స్మాల్ సజెషన్ చేయాలని అనుకున్నాను. బిసి హాస్టల్సు చాలా చోట్ల చాలా అధ్వాన్న పరిస్థితిలో ఉన్నాయి. మేం అక్కడకు వెళ్లి చూశాము. అవి ఎంత అధ్వాన్న పరిస్థితిలో ఉన్నాయంటే చెప్పనలవి కాదు. I would like to draw the attention of the Government to this point. ఫోర్ పెయిర్స్ ఇచ్చారు. 5 జతలు ఇవ్వాల్సి ఉండగా నాలుగే ఇచ్చారు. రూ. 20 లేక 40 స్టిచింగ్ చార్జెస్ . For కాస్మటిక్స్ రూ. 25 టు 75 ఫర్ గరల్స్. తర్వాత బెడ్డింగ్, బ్లాంకెట్స్, కార్పెట్స్ ఇస్తున్నారు. ప్రతి అసెంబ్లీ నియోజక వర్గంలో బిసి గరల్స్ హాస్టల్ పెట్టాలని ప్రభుత్వం నిర్ధారించింది. దానికి రూ. 20 కోట్లు కేటాయించింది. తర్వాత ఇంటర్ క్యాస్ట్ మేరేజెస్‌కు రూ. 5 వేల నుంచి రూ.10 వేలకు పెంచడం జరిగింది. టు ఎంకరేజ్ ది మ్యారేజెస్. తర్వాత కార్పొరేషన్స్ ఇచ్చారు. విశ్వకర్మ, శాలివాహన, దర్జీ, వాల్మీకి, వడ్డెర . వీరంతాఎక్కువగా బ్యాక్‌వర్డ్ క్లాసెస్‌లో చాలా బీదగా ఉన్న వారు.

ఇకపోతే, డిఫెరెంట్ స్కీమ్స్‌లో. రాజీవ్ అభ్యుదయ . 1995 నుంచి 2004 వరకూ it says that the BCs were inadequately represented. Now, effort has been made by this Government to set it right. Sir, through you, I would like to complement the Government for the sincere efforts put in by them for the welfare of SCs, STs and BCs.

శ్రీ దాచూరి రామి రెడ్డి : అధ్యక్షా, ఈ రోజు సాంఘిక సంక్షేమ శాఖ, గిరిజన సంక్షేమ శాఖ, మైనారటీ సంక్షేమ శాఖ అన్ని శాఖల పద్దుల మీద ఏక కాలంలో చర్చిస్తున్నాము. అసెంబ్లీలో విడివిడిగా మాట్లాడటానికి అవకాశం ఉండేది. తక్కువ సమయం ఉంది కాబట్టి, అన్నిటి గురించి పోకుండా ఒకే అంశం మీద మంత్రులు దృష్టిని పెట్టాలని కోరుతున్నాను. మాకు వచ్చిన ఇన్ఫర్మేషన్ ప్రకారం సొసైటీలన్నిటినీ...... రెసిడెన్షియల్ స్కూల్సు అన్నింటినీ ఒకే సొసైటీ కిందకు తీసుకు రావాలని ప్రభుత్వం ఒక నిర్ణయం చేసి , ఆ ప్రకారం అడ్మిషన్సు కొరకు కూడా నోటిఫికేషను ఇవ్వడం జరిగింది. ఈ సొసైటీకి చేసేప్పుడు కొన్ని కొత్త కొత్త ప్రతిపా

దనలు పెట్టారు. వాటిలోని ఇబ్బందులను మీ దృష్టికి తీసుకు రావడాన్ని గురించే నేను ప్రధానంగా ఇప్పుడు మాట్లాడదలచుకుంది. ఈ రోజున్న రెసిడెన్షియల్ స్కూలు సొసైటీలోలలో ఉన్న 480 మంది పిల్లలకు కావల సిన వసతులే లేవు. చాలా చోట్ల బిల్డింగ్సు లేవు, టాయిలెట్సు లేవు, లెట్రిన్స్ లేవు, సొంత భవనాలు లేవు. చాలా బాధలు పడుతున్నారు. వీటన్నింటినీ ముందు బలోపేతం చేసిన తర్వాత ఆ స్ట్రెంగ్త్‌ని పెంచుకుంటే న్యాయం జరుగుతుంది. కాని, మీరు వాటి జోలికి పోకుండా , వాటిని చేయకుండా అకస్మాత్తుగా ఈ సంవ త్సరం 1250 స్ట్రెంగ్త్‌ను పెంచాలని ప్రయత్నం చేయడం కొంచెం మీ ఆశ ఎక్కువగా ఉన్నట్లు, ఎక్కువగా చేస్తున్నట్లుగా ఉంది. అసలు ఎలాగూ మీరు చేయాలనుకున్నారు. చేయండి. కాని చేసే దానిని క్రమబద్ధం చేయండి. ఈ సంవత్సరం ముందు ఉన్నవాటిని బాగు చేయండి. ఆ తర్వాత రెండవ ఫేజ్‌లో మీరు ఎక్స్ టెన్షన్ పెట్టుకోండి అభ్యంతరం లేదు. రెండోది మీ ఆలోచన ప్రకారం ఒకే చోట 11 లేక 12 వందల మంది పిల్లలను పెట్టాలని మీరు ఆలోచన చేస్తున్నారు. 1200 మంది పిల్లలతో ఒక పెద్ద ఇనిస్టిట్యూషన్ పెడితే, మన గవర్నమెంటు ఆఫీసర్సు అడ్మినిస్ట్రేట్ చేయడం కష్టం కాబట్టి, దానిని రెండు భాగాలుగా చేసి, ఇంకో ప్రాంతంలో 600 , దీనిని 600 చేస్తే ఎక్కువ ప్రాంతాలకు విస్తరించినట్లూ ఉంటుంది. ఎక్కువ మందికి దగ్గ రగానూ ఉంటుంది. కాబట్టి అదే బడ్జెట్‌ను ఉపయోగించండి. కాకపోతే ముందు స్థలం కొనుక్కోవడంలో కొన్ని తేడాలు రావచ్చు. కాబట్టి 600 లకు మించకుండా ప్లాన్ చేయండి.

మూడవ పాయింట్. మీరు దీనిలో సిబిఎస్‌సి సిలబస్ ప్రవేశ పెడుతున్నట్లుగా చెప్పారు. దీనిని సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి గారు కూడా వినాలి. ఈ సిబిఎస్‌సి సిలబస్ మన రాష్ట్రంలో కేవలం కొన్ని ప్రైయివేటు స్కూల్సులోనే ఉంది. గవర్నమెంటులో ఒకటి రెండు చోట్ల తప్ప ఇంక ఎక్కడా లేరు. ఈ సిబిఎ స్‌సి చదివిన వారు ఈ ఎంసెట్‌కు పనికి రారు. ఈ సిబిఎస్‌సి అన్నది కేవలం ఇంగ్లీపష్ మీడియం అనేటు వంటి భావన కలగడానికి మాత్రం ప్రయత్నిస్తున్నారు. మన రాష్ట్రంలో 10 సంవత్సరాల నుంచి నవోదయ పాఠ శాలలు పని చేస్తున్నాయి. ఆ పాఠశాలల్లో 6 – 7 తరగతుల వరకూ మాతృభాషలోనే బోధిస్తున్నారు. ఇంగ్లీషు భాషగా నేర్పుతారు తప్ప, ఇంగ్లీషు మీడియం లేదు. మీరు అలా కాకుండా మొదటి నుంచి ఇంగ్లీషు మీడియం పెట్టాలని ప్రయత్నం చేస్తున్నారు. ఈ వెనుకబడిన తరగతుల నుంచి వచ్చిన పిల్లలు, అందు లోనూ పునాదులు లేకుండా వచ్చేటువంటి పిల్లలు ఇంగ్లీషు మీడియంలో కోపప్ కావడం చాలా కష్టం . అందులో పిల్లలు చదువుతున్నటువంటి ఇంగ్లీషు మీడియం స్కూల్సులో ఇంగ్లీషు చెప్పే వాళ్లు లేక కేవలం నాటకం చేస్తున్నారు తప్ప. అక్కడ ఇంగ్లీషు మీడియం పద్ధతులు జరగడం లేదు. కాబట్టి, అందువల్ల మీరు 4, 5, 6 తరగతులలో తెలుగులోనే బోధించండి. ఇంగ్లీషును లాంగ్వేజ్‌గా నేర్పండి. దానికి మీరు ఎంత మంచి లాంగ్వేజ్ నేర్పినా ఫర్వాలేదు. ఆ తర్వాత కూడా రెండు పేర్లల్ సెక్షన్స్ పెడితే బాగుంటుంది. తెలుగు చదువుకునే వాడు తెలుగు చదువుకుంటాడు. ఇంగ్లీషు చదువుకునే వాడు ఇంగ్లీష్ చదువుకుంటాడు. మధ్యలో మానుకోవాలనుకుంటే మానుకుంటాడు.

మ. 12.10

ప్యారలర్ సెక్షన్స్ పెట్టండిగాని, మొత్తం అంతా ఇంగ్లీషు మీడియం పెట్టవద్దని చెప్పి, నేను ప్రత్యేకంగా మంత్రిగారిని కోరుతున్నాను. ఆలోచించేటప్పుడు ఇవన్నీ ఆలోచించాలి. రెండవది, మన రాష్ట్రంలో రెండు రకాలైన సిలబస్‌లు ఉంటే చాలా కష్టం. సి.బి.యస్.సి సిలబస్‌లో కొన్ని మంచి అం శాలున్నాయి, కొన్ని లోపాలున్నాయి. ఆ మంచి అంశాలు స్టేట్ సిలబస్‌కి కన్వర్ట్ చేయండి. మన స్టేట్ సిలబస్‌ని అప్‌డేట్ చేయండి, అది అన్ని స్కూళ్లకు పనికి వస్తుంది. అంతేగాని, సి.బి.యస్.సి కేవలం ఇంటర్ మీడియట్ క్లాస్‌లో, హైయర్ సెకండరీ పద్ధతిలో ప్లస్ టు కలిసి ఉంటుందని, దాని కోసం అయితే అభ్యంతరం లేదు. ఇప్పుడే మీరు చాలా చోట్ల ప్లస్ టు కాలేజస్‌లో పెట్టి ఉన్నారు. లేదా ఒక పాలసీ డెసిషన్ తీసుకొని, మద్రాస్

మాదిరిగా, లేదా కర్నాటక మాదిరిగా. మన భారత దేశంలో మొత్తం మీద అన్నీ చోట్ల జూనియర్ కాలేజీలలో, హైస్కూళ్లలో ఉన్నాయి తప్పా, సపరేట్‌గా లేవు. కావాలంటే, మీరు అది ఒక పాలసీ డెసిషన్‌గా తీసుకోండి. దానికొరకు సి.బి.యస్.సి సిలబస్‌ని క్రొత్తగా పెట్టే సొసైటీ స్కూళ్లలో పెట్టడంవల్ల, చాలా ఇబ్బందులు వస్తాయి. అందువల్ల, మీరు సి.బి.యస్.సి సిలబస్‌ని, ఏ పరిస్థితులలో కూడా పెట్టవద్దు. దానిని స్టేట్ సిలబస్‌లో అప్‌డేట్ చేయండని మీకు మనవిచేస్తున్నాను. ఈ సంవత్సరం అప్పుడే నోటిఫికేషన్ ఇచ్చింది, అవసరం అయితే దానిని విత్‌డ్రా చేసైనాసరే.

మామూలుగా మంచి స్కూళ్లలో అడ్మిషన్స్ కొరకు, మన గవర్నమెంట్ స్కూళ్లలో టీచర్స్ కొంతమంది స్వచ్ఛందంగా ట్రైనింగ్ ఇస్తారు. మీరు ఈ సంవత్సరం నోటిఫికేషన్ ఇచ్చిన దాంట్లో ఏ సిలబస్ ఉంటుంది, ఏ పద్ధతిలో పేపర్ ఉంటుంది, దాని పద్ధతులేమిటీ ఇంతవరకు రిలీజ్ చేయలేదు. మాకైనా ఒక కాపి గనుక రిలీజ్ చేస్తే, మేమైనా సరే, గవర్నమెంట్‌లో ఉండే స్వచ్ఛందంగా బోధించే వాళ్లకు ఇచ్చి. మన టీచర్‌లకు బాగా ట్రైనింగ్ ఇచ్చి, అక్కడ చేరిస్తే ఆ క్రెడిట్ మనకు వస్తుంది. లేకపోతే, ప్రయివేటు వ్యాపారస్తులు కోచింగ్ సెంటర్‌లు పెట్టే అవకాశం ఉంది. కాబట్టి, మీరు ఖచ్చితంగా, ఈ నోటిఫికేషన్ ఏ పద్ధతిలో పేపర్‌లో ఉంటుంది, ఏ సిలబస్ ఉంటుంది అనేటువంటివి వెంటనే రిలీజ్ చేయాలని కోరుతున్నాము. కాబట్టి, మీరు హేస్టీగా పోకుండా క్రమబద్ధంగా పోండి.

రెండవది మా సోషల్ వెల్ఫేర్ మినిస్టర్ గారు పోయినసారి, మేము కలుసుకున్నప్పుడు చెప్పింది ఏమిటంటే. మేము ముందు అన్నీ బాగా డబ్బు ఖర్చు పెట్టి, జూన్ నాటికి అప్‌డేట్ చేస్తామన్నారు. నేను వారికి చెప్పడం కూడా జరిగింది. నేను ఉండే గ్రామం సింగరాయకొండలో, 16 ఎకరాలు గవర్నమెంట్ స్థలములో. అప్పుడు ఎప్పుడో అగ్గిపెట్టెలు తయారుచేసే ఒక పరిశ్రమ కోసం పెట్టిన బిల్డింగ్‌లో, బాలికల రెసిడెన్షియల్ స్కూలు పెట్టారు. దాంట్లో 20 మంది కూర్చునే గదులలో 40 మంది పిల్లలు కూర్చుంటున్నారు. 50 మంది పండుకోవడానికి అవకాశం ఉండే గదులలో 100 మంది పిల్లలు పండుకుంటున్నారు. అక్కడ మంచి నీళ్లు లేవు, ట్యాంకర్‌లతో తోలుకుంటున్నారు. కామన్ కిచెన్ కూడా క్రింద కూర్చొనే తినాల్సివస్తుంది. కాబట్టి, మీరు ఎటూ బడ్జెట్ కేటాయిస్తున్నారు కాబట్టి, దాంట్లో క్రొత్త భవనాలు ఏర్పాటుచేయాలి. నిన్ననే మంత్రిగారికి రిప్రజంటేషన్ కూడా ఇచ్చాను. ఆ రకంగా ఆ స్కూల్‌లోనో, వేరేచోటనైన ఒక్క స్కూల్‌నైనా కట్టించి, మీరు చెప్పిన మాటని నిజమనేటట్లు చేయాలని కోరుతున్నాను.

అట్లాగే, మేము విజిట్ చేసిన అనేక హాస్టల్స్‌లో చాలా ధారుణమైన పరిస్థితి ఉంది. కొన్ని చోట్ల దోమల నుండి రక్షణ లేదు. మంచినీళ్లు లేవు, మరుగు దొడ్లు లేవు. టంగుటూరులో మేము ఒక హాస్టల్‌కి వెళితే. మొత్తం 60 మంది పిల్లలకుగాను రెండు చెంబులు ఇచ్చి, బహిర్భూమికి పొమ్మని చెప్పి, అక్కడ చెప్పడం మేము గమనించాము. ఒక హాస్టల్‌లో అయితే పురుగులుండేటువంటి అన్నము పెడితే, మేము పెట్టుకొని. ఆ పురుగుల బియ్యాన్ని కూడా మేము తీసుకురావడం జరిగింది. రీసైకిలింగ్ చేసుకుంటే పురుగులుపోతాయి. ఆ ఓపిక కూడా వారికి లేదు. అందువల్ల మీరు ఉన్న వాటిని మెరుగుపరచండి. క్రొత్తగా చేసినప్పుడే, సొసైటీలను మర్జ్ చేయడాన్ని వెతిరేకించడం లేదు. మీరు అనుకున్న పద్ధతిలో, బాగా నాణ్యమైన విద్యను చెప్పడాన్ని వ్యతిరేకించడం లేదు.

చివరిగా, ట్రైబల్ వెల్ఫేర్ మినిస్టర్ గారికి ఒక విషయం చెప్పాలి. ఆశ్రమ స్కూల్స్‌వేరు, ఆశ్రమ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలు వేరు. మీరు ఆశ్రమ పాఠశాలలలో టీచింగ్ గదిలోనే పిల్లలు పండుకుంటారు, వారికి వేరే డ్రెసింగ్ రూమ్ లేదు. అందులోనే పండుకోవాల, అందులోనే చదువుకోవాలి.

అటువంటి వాటిని కూడా ఈ సొసైటీలో కలిసేసి, మొత్తం కల్పడం వల్ల చాలా నష్టం వస్తుంది. కాబట్టి, రెసిడెన్షియల్ స్కూల్ అంటే అది వేరు గాని. రెసిడెన్షియల్ స్కూల్స్‌తో 130 ఆశ్రమ స్కూళ్లను కలపాలను కొంటున్నారు. ఆ ప్రతిపాదన దయచేసి విరమించి, ఉండే ఆశ్రమ స్కూళ్లను స్ట్రెంగ్తెన్ చేయండి. గిరిజన ఆశ్రమ స్కూళ్లలో పిల్లలు చదవాలంటే, మీరు వాటికి సరిపోయినపద్ధతులలో తీర్చిదిద్దవలసిన అవసరం వుంది. గిరిజన ప్రాంతాలలో, మంత్రిగారికి తెలుసు వారు స్వయంగా గిరిజన జాతికి చెందిన వారు కాబట్టి. అనేక చోట్ల వాళ్లకు ఏరకమైన రక్షణ లేకుండా, క్రిందనే పండుకోవడం వలన పాముల నుంచి, ఇతర వాటన్నిటి నుంచి చాలా ఇబ్బందులు ఫేస్ చేస్తున్నారు. వీటినన్నింటిని రెక్టిఫై చేయండి. తరువాత క్రొత్త కార్యక్రమాలను ప్రారంభించండి, Thank you.

శ్రీ జి.తిప్పే స్వామిః అధ్యక్షా, ఈరోజు, యస్.సి, బి.సి సంక్షేమ చర్చలో భాగంగా అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. మొట్టమొదటిసారిగా ఈ రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూలేనివిధంగా. డా.వై.ఎస్.రాజశేఖషర్ రెడ్డిగారి ప్రభుత్వం, గత 50, 60 సంవత్సరాలలో యస్.సి, యస్.టి, బి.సిలు తీసుకున్న ఋణాలను దాదాపు రూ.16,90 కోట్లు రద్దు చేసే దాని కోసం ప్రత్యేకమైన ధన్యవాదాలు, అభినందనలు తెలియజేస్తున్నాను.

గత తెలుగు దేశం ప్రభుత్వం బి.సిలకు ఏదో పెద్దగా చేస్తున్నాం, బి.సిలను ఉద్ధరిస్తున్నాం. మన పార్టీ అంటే, బి.సిలనే, కేవలం ప్రచార ఆర్భాటం చేయడం జరిగింది. 1995-96 నుండి 2003-04 వరకు అంటే 9 సంవత్సరాల కాలంలో కేవలం రూ.1,807 కోట్లు మాత్రమే తెలుగుదేశం ప్రభుత్వ హయాములో బడ్జెట్ కేటాయించడం జరిగింది. 2004-05 నుంచి, గత 4 సంవత్సరాలలో డా.వై.ఎస్.రాజశేఖషర్ రెడ్డిగారి ప్రభుత్వం వచ్చిన తరువాత రూ.1,619 కోట్లు బడ్జెట్ కేటాయించడం జరిగింది. అంటే సరాసరి సగటున తెలుగు దేశం హయాంలో రూ.200 కోట్లు సంవత్సరానికి కేటాయిస్తే. డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిగారి ప్రభుత్వం వచ్చిన తరువాత సరాసరి సంవత్సరానికి రూ.400 కోట్లు కేటాయించిన ఘనత డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిగారికి దక్కుతుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అదేవిధంగా, హాస్టల్స్ కూడా గతములో ఎప్పుడూలేనివిధంగా, స్వాతంత్రం వచ్చి 50-60 సంవత్సరాలైనా కూడా ఏ సంవత్సరం, ఒకే సంవత్సం ఇంత పెద్దఎత్తున హాస్టల్స్ మంజూరు చేసిన ఘనత రాలేదు. ఈ సంవత్సరం బి.సి కాలేజేస్ హాస్టల్స్ మహిళల కోసం 300 హాస్టల్స్, అంటే నియోజక వర్గానికి, ఒక హాస్టల్‌ని కూడా మంజూరు చేయడం జరిగింది. ఇది చాలా మంచి పరిణామం. అదేవిధంగా, యాపత్ సభ, శాసన సభలోనైతేనేమి, శాసన మండలి సభలోనైతేనేమి. అందరూ సభ్యులు కూడా ఈ హాస్టల్స్ కొరత గురించి తీవ్రంగా ఆవేదన చెందుతున్నారు. అందుకోసమే మన ముఖ్యమంత్రి డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిగారు గుర్తించి, ఈరోజు సంక్షేమ బాట అనే కార్యక్రమం బడ్జెట్‌లో పెట్టి. హాస్టల్స్‌లో అధునాతన సౌకర్యాల పెంపుదల కోసం, హాస్టల్స్‌లో అన్నీ సౌకర్యాలను అభివృద్ధి చేయడం కోసం. దాదాపు రూ.200 కోట్లు కేటాయించి, సంక్షేమ బాట అనే కార్యక్రమాన్ని చేపట్టి. తద్వారా అన్నీ హాస్టల్స్‌లోను సంబంధిత స్థానికి ప్రజాప్రతినిధులందరునూ తనిఖీ చేసి. అక్కడ ఉన్న మౌలిక సౌకర్యాలను అభివృద్ధి చేయాలనే ఆలోచనతోనే, ఈనాడు రూ.200 కోట్లు కేటాయించడం జరిగింది. వచ్చే జూన్-జూలై లోపల ఈ యొక్క డబ్బులు రూ.200 కోట్లు ఖర్చు పెట్టి ప్రతీ హాస్టల్‌లో కూడా బాత్ రూమ్‌గాని, లెట్రిన్, ఎలక్ట్రిసిటీ, మిగతా అన్ని రకాల సౌకర్యాలను ఏర్పాటు చేసే కార్యక్రమాన్ని, డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిగారి ప్రభుత్వం తీసుకువచ్చిందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

హాస్టల్ చార్జెస్‌ను కూడా దాదాపు 40, 50 శాతం ఎక్కువ చేయడం జరిగింది. అంటే, రెండు విషయాలు మనం ఆలోచన చేయాలి. ఒక ప్రక్కయేమో ఉన్నటువంటి విద్యార్థులకు నెలవారీగా ఏదైతే ఇస్తున్నారో, అది తక్కువని అడుగుతున్నాము. మరొక ప్రక్క హాస్టల్‌లో బోగస్ ఎన్‌రోల్‌మెంట్ ఎక్కువ ఉంది. వందమంది హాస్టల్ ఎన్‌రోల్‌మెంట్‌లో ఉంటే, కేవలం 50 మంది మాత్రమే ఫిజికల్‌గా ఉంటారు. ఇంకో 50 మంది పేరుతో అక్కడ స్థానికంగా ఉన్న అధికారులో, పై అధికారులో ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేసే అవకాశం ఉందని అందరు సభ్యులు కూడా ముక్త కంఠంతో చెపుతున్నారు.

మ. 12.20

అందుకోసం గౌరవ మంత్రి వర్యులకు మీ ద్వారా నేను విన్నవించేది ఏమిటంటే SC,ST,BC మంత్రులు వెంటనే ఈ యొక్క బోగస్ ఎన్‌రోల్‌మెంటును అరికట్టవలసిన అవసరం చాలా ఉంది . మనం డబ్బులు ఎక్కువ చేయడం ఒకటి అయితే బోగస్ ఎన్‌రోల్‌మెంటు అనేది చాలా దారుణంగా ఉంది అధ్యక్షా . ఎందుకంటే చాలా హాస్టల్స్ నేను తనిఖీ చేసినప్పుడు 50 శాతం, 25 శాతం ఎక్కువ ఉంది . ఇందులో కొంత మంది బయటకు వెళ్లి చెప్పినారు 50 శాతమే బోగస్ ఎన్‌రోల్‌మెంటు ఉందన్నారు కానీ 90 శాతం ఉన్నటువంటి దాఖలాలు కూడా ఉన్నాయి . దీన్ని తక్షణమే అరికట్టవలసిన బాధ్యత ఎంతైనా ఉందని మీ ద్వారా మంత్రిగారికి తెలియజేస్తున్నాను. ఎందుకంటే ఈనాడు ప్రభుత్వం సంక్షేమ రంగంలో SC,ST,BC ల సంక్షేమ రంగం కోసం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుంది, వేల కొలది హాస్టల్స్‌ను ఏర్పాటు చేస్తుంది. అందు కీసమే ఏదైతే ఈరోజు SC,ST,BC ల రంగం కోసం వేల కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నారో అవన్నీ కూడా సరైన రీతిలో ఆ యొక్క విద్యార్థులకు చెందే విధంగా చూడవలసిన బాధ్యత ప్రభుత్వంపైన ప్రజా ప్రతినిధులపైన కూడా ఉంది . ఆ విధంగా ప్రభుత్వం కూడా సమర్థవంతమైన అధికారులపైన సరైన పర్యవేక్షణ చేస్తూ సమర్థవంతంగా నిర్వహిస్తూ ఏదైతే నిధులు ప్రభుత్వం నుంచి విడుదల అవుతుందో ఆ నిధులను ఆ యొక్క వెనుకబడిన విద్యార్థులకు, హరిజన, గిరిజన విద్యార్థులకు చేరే విధంగా చేయాల్సిన బాధ్యత ఉందని దీన్ని చిత్త శుద్ధితో నిర్వహించాల్సిన బాధ్యత ఉందని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను . అదే విధంగా రాజీవ్ అభ్యుదయ యోజన పథకాన్ని గ్రామీణ ప్రాంతాలకు విస్తరించాల్సిన అవసరం ఉంది . ప్రతి గ్రామ పంచాయతీకి కూడా ఒక దోబీ ఘాట్‌ను కూడా నిర్వహించాల్సిన అవసరం చాలా ఉంది . చేతి వృత్తులకు సంబంధించి 2 వృత్తుల కోసం పథకాలను కూడా ప్రత్యేకంగా ప్రవేశ పెట్టాలని నేను కోరుతున్నాను అధ్యక్షా . అదే విధంగా SC, ST, BC విద్యార్థుల కోసం జాబ్ గ్యారంటీ కోర్సు కోచింగు సెంటర్సు కూడా ఏర్పాటు చేయాలి . అదే విధంగా IT రంగం చాలా శరవేగంగా అభివృద్ధి చెందుతుంది . ఈరోజు IT లో ఎవరైతే నిపుణత సాధించలేక పోతున్నారో వాళ్లందరు కూడా ఈ సమాజంలో బాగా వెనుకబడి పోతున్నారు . ఇటువంటి సమయంలో IT రంగంలో జాబ్ ఓరియెంటెడ్ కోర్సును ప్రతి నియోజక వర్గంలో ఏర్పాటు చేసే బాధ్యత ఉన్నటువంటి మైనారిటీ , SC,ST.BC ల కోసం జాబ్ కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది . అదే విధంగా ఈరోజు వేల కొలది హాస్టల్స్ ఉన్నాయి అధ్యక్షా . దాదాపు 50 శాతం 60 శాతం గవర్నమెంటు బిల్డింగ్సు ఉన్నాయి . కొన్ని హాస్టల్స్ ప్రైవేట్ బిల్డింగ్సులో ఉన్నాయి . ప్రైవేట్ బిల్డింగ్సులో ఉన్న హాస్టల్స్‌లో మౌలిక సదుపాయాలు లేక ఈ రోజు విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారు . ఇటువంటి సందర్భంలో ప్రభుత్వం వెంటనే యుద్ధ ప్రాతిపదికపైన గవర్నమెంటు భవన సదుపాయాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని మీ ద్వారా తెలియజేస్తున్నాను . అదే విధంగా హాస్టల్స్‌లో గతంలో ఎన్నడూ లేని విధంగా విద్యా వాలంటీర్లను కూడా ఏర్పాటు చేస్తున్నారు . అంటే స్కూల్ నుంచి వచ్చిన తర్వాత కూడా విద్యార్థులకు మంచి నాణ్యమైన విద్యను బోధించడం కోసం విద్యా వాలంటీర్ల సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగింది . ఏది ఏమైనా సరే నా అభిప్రాయం ఏమంటే 2008-2009 బడ్జెట్‌లో దాదాపు 896 కోట్ల రూపాయలు పెద్ద ఎత్తున కేటాయించడం జరిగింది . ఇదే కాకుండా నేను బి.సి మంత్రివర్యులను, యస్.సి

సోషల్ వెల్ఫేర్ మంత్రి వర్యులను కోరేది ఏమిటంటే విద్యార్థుల కోసం మంచి మంచి పథకాలను ప్రవేశ పెట్టి తద్వారా నిరుద్యోగ యువతను కాపాడవలసిందిగా ప్రభుత్వం కృషి చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతూ ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను .

శ్రీమతి పుల్లా పద్మావతి:- అధ్యక్షా, కాంగ్రెస్ పార్టీకి మరియు SC, ST,BC లకు మధ్య ఉన్న అనుబంధం తల్లీ బిడ్డల అనుబంధం . తల్లి ఏ రకంగా వెనుకబడ్డ బిడ్డల గురించి ఆరాట పడుతుందో అదే విధంగా SC,ST,BC ల గురించి ప్రభుత్వం చూపే ప్రేమ తల్లి ప్రేమ అధ్యక్షా . మిగతా పార్టీలు చూపేది సవతి ప్రేమ, కపట ప్రేమ అధ్యక్షా . దళితులు అంబేద్కర్ గారిని ఎంతగా పూజిస్తారో అలాగే ఇందిరమ్మను కూడా దైవంగా పూజిస్తారు . మన దేశ తొలి ప్రధాని పండిట్ జవహార్‌లాల్ నెహ్రూ గారి మానస పుత్రిక ఇందిరమ్మ, ఆవిడ ప్రవేశ పెట్టిన అనేక సాంఘిక సంక్షేమ పథకాలు వారి అడుగుజాడలలో నడుస్తున్న దళిత పక్ష పార్టీ అయిన రాజశేఖర్ రెడ్డి గారు వారు తీసుకున్న సంక్షేమ పథకాలలో టోటల్ డెవలప్‌మెంటు అధ్యక్షా . స్కాలర్‌షిప్స్, ల్యాండ్స్, హౌజింగు విషయాలలో overall development దళితుల కోసం చేసే దిశగా వారు ప్రయాణం చేస్తున్నారు . గత ప్రభుత్వాలు సాంఘిక సంక్షేమ శాఖను పూర్తిగా నిర్వీర్యం చేశాయి . రాజశేఖర్‌రెడ్ధి గారి ప్రభుత్వం పేదల ప్రభుత్వం, దళితుల ప్రభుత్వం అని చెప్పుకోవడానికి కొంత comparison అవసరం అధ్యక్షా . ఇది ఎవరినో తప్పు పట్టడానికి నేను చెప్పడం లేదు . అధ్యక్షా, నేను ఒక SC మహిళగా వారి గురించి మాట్లాడాల్సిన అవసరం ఉంది . 2001-2004 వరకు SC లకు కేటాయించిన బడ్జెట్ రూ.1997.97కోట్లు అదే 2004-2007 వరకు మధ్యలో కేటాయించిన బడ్జెట్ రూ.2979.49 కోట్లు, 2007-2008 ఒకటే సంవత్సరంలో రూ.19.10 కోట్లు . 2008-2009 మా కోసం కేటాయించిన బడ్జెట్ రూ.22.51 కోట్లు . అంటే రాజశేఖర్‌రెడ్డి గారు దళితుల కోసం ఎంత కమిట్‌మెంటులో ఉన్నారో అర్థం అవుతుంది .

హాస్టల్ బిల్డింగు construction విషయానికొస్తే 2001 నుంచి 2004 వరకు వారు కేటాయించిన బడ్జెట్ కేవలం కేవలం రూ.20 కోట్ల 78 లక్షలు అధ్యక్షా . 2004 నుంచి 2007 వరకు కేటాయించిన బడ్జెట్ రూ.57.11 కోట్లు. 2007-2008 సంవత్సరానికి రూ.30 కోట్లు అధ్యక్షా . అంటే వాళ్లు నాలుగు సంవత్సరాలలో కనీసం ఊహించని విధంగా ఒక్క సంవత్సరంలో మనం కేటాయిస్తున్నాం అధ్యక్షా . పోస్టు మెట్రిక్ స్కాలర్ షిప్స్ అధ్యక్షా 2001-2004 నాటికి వాళ్లు కేటాయించింది రూ.460.50 కోట్లు . 2004-2007 వరకు రాజశేఖర్‌రెడ్డి గారి ప్రభుత్వం ఇచ్చింది రూ.678.99 కోట్లు అధ్యక్షా . 2007-2008 సంవత్సరానికి రూ. 450.92 కోట్లు . 2008-2009 సంవత్సరానికి రూ.603 కోట్లు కేటాయించడం జరిగింది. అంటే అధ్యక్షా ఎంత పెద్ద ఎత్తున వాళ్లకు బడ్జెట్ పెచ్చిస్తున్నారంటే మరి కాంగ్రెస్ పార్టీకి తప్ప వేరే పార్టీకి ఎవ్వరికి కూడా దళితుల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదు.

అధ్యక్షా, diet charges విషయాన్ని చూస్తే 1999 నుంచి దళితుల సంక్షేమం కోసం మొసలి కన్నీళ్లు కారుస్తున్న ప్రభుత్వం గురించి నేను చెబుతున్నాను . ఏడు సంవత్సరాలలో diet charges ఒక్క రూపాయి కూడా పెంచలేక పోయారు అధ్యక్షా . అప్పుడు దళీతులు ఈ రాష్ట్రంలోనే ఉన్నారు . కనీసం వాళ్ల గురించి ఆలోచన కూడా చేయలేని పరిస్థితి . 2006 లో 25 శాతం diet charges ను మన ముఖ్యమంత్రిగారు పెంచారు . మూడవ తరగతి నుంచి ఏడవ తరగతి విద్యార్థికి 40 శాతం పెంచారు అంటే రూ.200/- నుంచి రూ.412/- వరకు, ఎనిమిదవ తరగతి నుంచి పదవ తరగతి వరకు 30 శాతం అంటే రూ.330/- నుంచి రూ.535/- కు పెంచడం జరిగింది . అంటే పెంచుతున్నాం, చేయాల్సిన ఆలోచన మాకు ఉంది . చేసే వాళ్లము మేమే అని ఎంతో గర్వంగా చెబుతున్నాం అధ్యక్షా . ఇకపోతే ఇప్పటికీ గ్రామాలలో ఒక్క సెంటు భూమి

కూడా లేని దళితులు, SC, ST లు ఉన్నారు . గ్రామాలలో భూమి లేని వారి పరిస్థిత ఎంత దయనీయంగా ఉంటుందో మనకు తెలుసు . వాళ్లకు వెయ్యి రూపాయలు అప్పు ఇవ్వమంటే ఎవ్వరూ ఇవ్వరు అధ్యక్షా . నీ దగ్గర సెంటు భూమి లేదు నీకు వెయ్యి రూపాయలు ఎట్లా ఇస్తామని అంటారు . ఈ యొక్క దళితులకు సెంటు భూమి కూడా లేనందువల్ల వారికి పిల్లను కూడా ఇవ్వలేని పరిస్థితి . కానీ ఎన్నో సంవత్సరాలు ఈ దేశంలో అణగారి ఉంటున్న దళితులకు కనీసం భూమి హక్కు కల్పించాలన్న ఆలోచనతో రాజశేఖర్‌రెడ్డి గారు భూ పంపిణీ కార్యక్రమం చేపడుతున్నారు అధ్యక్షా . అది దైవ సంకల్పం .

మ. 12.30

అధ్యక్షా, 15 సంవత్సరాలుగా ఎన్నో పార్టీలు, ఎన్నో దళిత సంఘాలు నోడల్ వ్యవస్థ గురించి ఎన్నిసార్లు ఆందోళన చేసి, ఎంత కష్ట పడినా కూడా దాని గురించి కనీసం ఆలోచన కూడా చేయలేదు గత ప్రభుత్వాలు. కాని ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి గారు నోడల్ ఏజెన్సీని స్థాపించారు. ప్రణాళికా నిధుల నుంచి దళిత జనాభా ప్రాతిపదికన 16.2 శాతం నిధులను కేటాయించాలి. కాని చాలా కాలంగా అది ఖర్చు కావడంలేదని చెప్పి దళితుల్లో చాలా ఆందోళన వుంది. దానికి సాంఘిక సంక్షేమ శాఖ మరియు గిరిజన సంక్షేమ శాఖ వారి అధ్యక్షతతో ఒక నోడల్ ఏజెన్సీని స్థాపించడం జరిగింది. నావాళ్ల గురించి మాట్లాడే అవకాశం ఒక్కసారి వచ్చింది. అయితే, సాంఘిక సంక్షేమ శాఖ మరియు గిరిజన సంక్షేమ శాఖల్లో నోడల్ ఏజెన్సీలను ముఖ్యమంత్రి గారు ఏర్పాటుచేయడం జరిగింది. దీని ప్రత్యేకత ఒకటి వుంది. ప్రతీ శాఖ వారి బడ్జెట్‌లో 16.2 శాతం నిధులు దళితుల కోసం ఖర్చు చేయకపోతే, వాటిని వారి దగ్గర నుంచి తీసుకుని అవసరమైన ఇత ర శాఖలకు కేటాయించడానికి మరియు దళితుల సంక్షేమానికి ఖర్చు పెట్టడానికి నిర్ణయించిన ఈ విధానం భారత దేశంలోని ఏ రాష్ట్రంలోనూ లేదు, కేవలం మనదగ్గర మాత్రమే ఇంప్లిమెంట్ చేయడం జరిగింది. ఇకపోతే ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ఉమ్మడిగా వున్న మమ్ములను కుట్ర పూరితంగా విడదీసి వెన్నుపోటు రాజకీయాలు చేసింది చంద్రబాబు నాయుడుగారు. దళితుల మీద చూపిస్తున్న కపట ప్రేమ, దానిని దళితులు ఎవ్వరూ నమ్మరు. తెలుగు దేశం పార్టీ అధికారంలో వున్నప్పుడు వాళ్లు దళితుల కోసం చేసింది ఏమిటో ఒక శ్వేత పత్రాన్ని విడుదల చేయాలి.

శ్రీ పి. యాదగిరి: అధ్యక్షా, సభ్యులు, వారు ఏమి మాట్లాడుతున్నారు. వ్యక్తిగత ఆరోపణలు చేస్తున్నారు.

(అంతరాయం)

శ్రీమతి పుల్లా పద్మావతి: అధ్యక్షా, పిల్లలకు పట్టెడన్నం పెట్టమని స్కాలర్ షిప్పులు ఇస్తే, అన్నం పెట్టమని ఇచ్చిన వంద కోట్ల స్కామ్ ఎక్కడికి పోయింది? అప్పుడు చంద్రబాబు నాయుడు గారు గవర్నమెంటులో లేరా? ˘ఠరి దాని గురించి ఆయన వెలికితీసారా. బీదలపాలిటి డబ్బు అది. వాళ్లకు కనీసం తినడానికి తిండి లేని వాళ్లు. వారి గురించి కేటాయించిన పైసలు తీసుకోవడం జరిగింది. అప్పుడు వారికి గర్జనల గురించి ఆలోచన రాలేదా. ఇప్పుడు హాస్టళ్ల చుట్టూ తిరుగుతూ దుప్పట్లు పంచితే, ఎన్ని నాటకాలు, వేషాలు వేసినా దళితులు ఆయనను నమ్మరు. తెలుగుదేశం పార్టీని, పచ్చ చొక్కా వాళ్లను దళితులు నమ్మే పరిస్థితిలో లేరు. రాజశేఖరరెడ్డి గారు చేసిన అభివృద్ధికి, వాళ్లకు నిద్ర పట్టడం లేదు. కలలో కూడా వారికి రాజశేఖరరెడ్డి గారే గుర్తుకు వస్తున్నారు. కాబట్టి వాళ్లకు ఏమి చేయాలో తోచక వాళ్లు హాస్టళ్ల చుట్టూ తిరుగుతున్నారు. నాగళ్లు పట్టుకుంటున్నారు. ఎన్ని నాటకాలు వేసినా, ఎన్ని పగటి వేషాలు వేసినా, ప్రజలేగాని, దళితులేగాని, యస్.సి., యస్.టి.లు వాళ్లను నమ్మే పరిస్థితిలో లేరు. కాంగ్రెస్ పార్టీ గర్వంగా చెబుతుంది. ఇది దళితుల పార్టీ. పేదల పార్టీ. బడుగు, బలహీన వర్గాల పార్టీ.

(అంతరాయం)

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి: అధ్యక్షా, ఈరోజు యస్.సి., యస్.టి., బి.సి. లకు సంబంధించినటువంటి ప్రభుత్వ విధానం పైన మాట్లాడే అవకాశం కల్పించిన మీకు ప్రత్యేకంగా ధన్యవాదాలు, కృతజ్ఞతలు. మరి విధాన పత్రములో సూచించినట్లు 109 కులాలు బి.సి.లు వున్నట్లు స్పష్టపరిచారు. వారిని ఐదు వర్గాలు గా విభజించి, రిజర్వేషన్ సౌకర్యం కూడా కల్పించారు. అందులో ముఖ్యంగా ముస్లిమ్ మైనారిటీకి సంబంధించి నాలుగు శాతం, ఈ ప్రభుత్వమే దానిని అమలు చేసినందుకు ముఖ్యంగాఈ కాంగ్రెసు ప్రభుత్వానికి నేను ప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తున్నాను. దానిని బి.సి. (ఇ) గా గుర్తించినందుకు కూడా ప్రత్యేకంగా ధన్యవాదాలు. దాని రిజర్వేషన్ శాతం కూడా, ఏడు శాతం, పది శాతం, ఒక శాతం, మరి ఏడు శాతం, ముస్లిమ్‌లకు నాలుగు శాతం అనేది టోటల్‌గా 29 శాతం రిజర్వేషన్ సౌకర్యం ఇవ్వడం, వారికి తగినట్లు బడ్జెటు నిధులు కేటాయించడం కూడా అంటే గత అరవై సంవత్సరాలుగా స్వాతంత్ర్యం వచ్చిన తరువాత వివిధ ప్రభుత్వాలు పాలించినప్పటికి ఈ సంవత్సరం, ఈ పధకాల మీదా బాగా బడ్జెటు పెంచినందుకు నేను ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఒక్క పాయింట్, ప్రతి మండలంలో, బాలికల కోసం ఒక హాస్టల్‌ను ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తామన్నారు. ఇది బాలికల విద్య పెంపుదల కోసమని చెప్పి, ఇది చాలా మంచి నిర్ణయమని చెప్పి కూడా నేను భావిస్తున్నాను. అయితే, ఈ బి.సి. కమిటీలో నేను కూడా మెంబరును సార్. మొన్న ఈమధ్యనే ఒక సమావేశం కాకినాడలో జరిగింది. దానిలో చాలా విషయాలు వెలుగులోకి వచ్చాయి. ముఖ్యంగా మౌలిక సదుపాయాల అంశంలో ప్రతి ఒక్కరు కూడా ఈ పార్టీ, ఆపార్టీ అనకుండా ప్రతి ఒక్కరు కూడా హాస్టళ్లు తనిఖీ చేసిన తరువాత నేను కూడా మొన్న గౌరవ ముఖ్యమంత్రి గారి ఆదేశం మేరకు కడప జిల్లాలో పదకొండు బి.సి. కులాలకు చెందిన హాస్టళ్ల ను చూడడం జరిగింది. అట్లే అనంతపురంజిల్లాలో ఒక్క మూడు బాలికలకు సంబంధించినటువంటి హాస్టళ్లను చూడడం జరిగింది. అనంతపురంలో కాలేజీలకు సంబంధించి ఒక హాస్టల్‌లో చాలా దారుణమైన పరిస్థితి. సెక్యూరిటి లేదు. అక్కడ ఎవరైనా కనీసం ఒక పోలీసు ప్రొటెక్షన్ కూడా లేనటువంటి పరిస్థితుల్లో, ప్రక్కనున్న మిద్దెల పైనుండి హాస్టల్ లోపలికి దిగి బాలికలను అల్లరి చేసేటటువంటి కార్యక్రమాల గురించి కూడా మా దృష్టికి వచ్చాయి. అక్కడ నీటి వసతి కూడా సరిగ్గా లేని పరిస్థితి. చెప్పుకోకూడదు కాని, బాలికలు, ఈ 21 వ శతాబ్ధంలో కూడా బహిరంగ ప్రదేశాలలో వారి కాలకృత్యాలు తీర్చుకోవడమనేది సిగ్గు చేటుగా నేను భావిస్తున్నాను. దీనిని వెంటనే అరికట్టాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద వుందనేటటువంటి విషయాన్ని నేను మనవి చేస్తున్నా ను. ఈ కమిటీ ఫ్రీక్వెంటుగా సమావేశమై ఇప్పటికే ఒక రిపోర్టు తయారు చేసి ప్రభుత్వానికి సబ్‌మిట్ చేసిందని నేను అనుకున్నాను. కానీ ఇంతవరకు ఫ్రీక్వెంటుగా సమావేశాలు జరుగకపోవడం వలన, మరి కమిటీ అధ్యక్షులు, శ్రీ సారయ్య గారు సమావేశాన్ని ఏర్పాటు చేయలేదు. ఒకేసారి సమావేశమైంది. మరి ఆ రిపోర్టు ఇచ్చిన తరువాత, ఇంకా దానికి సంబంధించినటువంటి, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించినటువంటి అదనపు బడ్జెటును కూడా ప్రభుత్వం మంజూరు చేయాల్సినటువంటి అంశం వుంటుందని చెప్పి నేను మనవి చేస్తున్నాను. ఇక పోతే టీచర్సుకు సంబంధించి మండలిలో ఎనిమిది మంది ఎం .ఎల్.సి.లు వున్నారు. మరి ఒక సమావేశం, ఈ హాస్టళ్లకు సంబంధించి, స్కూల్ పిల్లలకు సంబంధించినది కాబట్టి నేను కోరేది ఏమిటంటే, సరే మొన్న ఒక సమావేశంలో రెసిడెన్షియల్ స్కూల్స్ గురించి ఇప్పుడే రామిరెడ్డి గారు ప్రస్తావించారు. వాటి, ఆ ప్రస్తావించినటువంటి అంశాలతో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. ఎందుకంటే మేము పిల్లలతో మాట్లాడడం జరిగింది, హాస్టళ్లకు తనిఖీకి వెళ్లినప్పుడు. అయ్యా ఇప్పుడున్నటువంటి పరిస్థితుల్లో సి.బి.యస్.ఇ. సిలబస్ కనుక పెడితే మీకు అంతా ఒకటే సొసైటీగా చేసినపుడు మీ పరిస్థితి ఏంది అంటే మాకు కనీసం తెలుగు అక్షరాలు కూడా పూర్తిగా రానటువంటి పరిస్థితి వుంది సార్, ఇంగ్లీషు ప్రవేశపెడితే చాలా ఇబ్బంది పడతాం అనేటటువంటి అభిప్రాయం ఆ పిల్లల దగ్గర నుంచే మేము సేకరించినాం . కావాలంటే ఆ రిపోర్టును కూడా

నేను సబ్‌మిట్ చేస్తాను. కాలేజీ పిల్లలతో మాట్లాడినపుడు కూడా వాళ్లు ఇంగ్లీషును ఒక బాషగా మేము నేర్చుకోవడానికి మాకు ఇన్‌ట్రెస్టు వుంది. అయినా ఈ బాష చెప్పేటటువంటి టీచర్లే లేనప్పుడు సి.బి.యస్.ఇ. సిలబస్ పెట్టడం అనేది అంత సబబుగా వుండదేమో. ఒకవేళ ఇన్‌ట్రెస్టు కల్గించేటటువంటి ఒక ఆప్షన్ వుండే సౌకర్యం కలిగించి పారెలల్ సెక్షన్‌గా దానిని ఓపెన్ చేస్తే మంచిదనే అభిప్రాయాన్ని వాళ్లు వ్యక్తం చేశారు. దీనిని యస్.సి., యస్.టి., బి.సి. కులాలకు సంబంధించినటువంటి మంత్రులు పరిగణనలోనికి తీసుకుని ఒక ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయమని చెప్పి కూడా నేను ఈ సందర్భంగా భావిస్తున్నాను. మరి నేను ఈ యొక్క రెసిడెన్షియల్ స్కూల్స్‌ను కూడా చూడడం జరిగింది. అక్కడ కూడా మీరు అన్నట్టు మరి ముఖ్య మంత్రి గారు చొరవ తీసుకున్న నేపథ్యంలో అనుకుంటా దీంట్లో ఒక పాయింట్ రైజ్ చేశారు.

మ. 12.40

పది మంది బాలికలకు ఒక మరుగుదొడ్డి వంతున ఖచ్చితంగా ఏర్పాటు చేస్తామని అన్నారు. ఆలస్యం లేకుండా జూన్‌లో స్కూల్సు తెరిచేలోగా వాటిని ఏర్పాటు చేయాలి. అలాగే బాలురకు సంబంధించి కూడా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. హార్ట్ ఆఫ్ ద సిటీలో సరే. గ్రామీణ ప్రాంతాలలో అమలు కావలసిన పరి స్థితి. కడప పట్టణంలోనే బాలికలకు సంబంధించి, 2 హాస్టల్సు ఉన్నాయి. ఆ రెండూ పాత బిల్డింగ్సులో ఉన్నాయి. అధ్యక్షా, అక్కడి పరిస్థితి చాలా ఘోరంగా ఉంది. మీదుమిక్కిలి కడప టౌనులో చూసింది ఏమి టంటే, డ్రైనేజి నుంచి దొంగలు లోపలకు రావడం జరిగింది. డ్రైనేజి పైపుల నుంచి బాలికల హాస్టలులోకి ప్రవే శించి, వారిని ఇబ్బందులకు గురి చేయడం జరిగింది. మంత్రి గారిని నోట్ చేసుకోవాలని కోరుతున్నాను. ఆ డ్రైనేజిని ఇనప కడ్డీలతో క్లోజ్ చేయకపోతే మరింత ప్రమాదం జరిగే అవకాశం ఉందని మనవి చేస్తున్నాను. నేను ప్రత్యేకంగా లెటర్ కూడా అందజేస్తున్నాను.

ఈ విధంగా ఎస్‌సి, ఎస్‌టి, బిసి లకు సంబంధించి నాకు తెలిసినంతవరకూ ఇందిరాగాంధీ గారు ప్రత్యేకంగా మంచి మంచి అవకాశాలు కల్పించారు. ఆ అవకాశాలను ఇప్పుడు కాంగ్రెసు ప్రభుత్వం కల్పించి, వారి అభివృద్ధి కోసం అనునిత్యం కృషి చేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ చుక్కా రామయ్య : అధ్యక్షా, ప్రజాస్వామిక వ్యవస్థ లోపట అభివృద్ధి ఎంత ప్రధానమో సంక్షేమం కూడా అంత ప్రధానం. ముఖ్యంగా పేదలు ఉన్న దేశాలలో అభివృద్ధి కన్న కూడా సంక్షేమానికే ఎక్కువ ప్రాధా న్యత ఇస్తారు. సంక్షేమం యొక్క పాత్ర కేవలం అన్నం పెట్టడం కాదు. భోజన వసతి కల్పించడం కాదు. మెయిన్ స్ట్రీమ్‌లోకి వారిని తీసుకురావడానికి చేసే ప్రయత్నం. నిర్లక్ష్యానికి గురి అయిన వారు ఎవరున్నారో వారిని మెయిన్ స్ట్రీమ్‌లోకి తీసుకురావడానికి ఏ పద్ధతులు అవలంభిస్తాము అన్నది ప్రధానంగా కనిపిస్తాయి. అభివృద్ధి కన్నా కూడా సంక్షేమానికి ఎక్కువ ప్రాధాన్యత నివ్వాలని ప్రార్థిస్తున్నాను.

సంక్షేమం రెండు రకాలుగా చూస్తారు. ఒకటి, సబ్సిడీ అంటారు. రెండవది పర్మెనెంటుగా హెల్ప్ చేయడం. సబ్సిడీ అంటే, కేవలం సబ్సిడీగా పనికి వస్తుంది. ఎడ్యుకేషన్ ఇస్తే అది పర్మెనెంటుగా ఎంపవర్ మెంటు అవుతుంది. నేను వేరే సమస్యలు ఉన్నప్పటికీ వాటిని ప్రస్తావించకుండా ఎడ్యుకేషను మీద కాన్ సెంట్రేట్ చేస్తున్నానని మనవి చేస్తున్నాను.

ఇక్కడ ఉన్న చాలా మంది కాకపోయినా, నేను ఓల్డ్ హైదరాబాదు స్టేట్‌లో పెరిగిన వాడిని. నేను ఓల్డ్ హైదరాబాదు స్టేటులో ఉన్నవాడిని. ఆనాడు ముస్లిముల పరిస్థితి ఎట్లా వుండేదో చూసినవాడిని. ఆనాడు నైజాము నవాబు పాలనలో ముస్లిములు అందరూ ఆగర్భ శ్రీమంతులనుకుంటారు గాని, ఆనాడు ముస్లి

మ్సులో రిక్షా తొక్కిన వాడు ఈనాడు కూడా రిక్షా తొక్కుతున్నాడు. దానికి దీనికి తేడా ఏమిటంటే, ఆయనను పట్టించుకున్న నాధుడు లేడు. దీని వల్ల అన్‌సోషల్ యాక్టివిటీస్ ఒక వర్గానికి పరిమితమైపోతున్నాయి. దానికి మనమే కారకులం అవుతున్నాం. ఒకసారి మీరు పరిశీలించండి. ప్రైమరీ స్కూల్సుకు పోయి చూడండి. నేను కూడా అక్కడ పని చేసి వచ్చాను. అప్పట్లో 20 శాతం మంది ముస్లిమ్సు వచ్చేవారు. కాని ఈనాడు 1 శాతం కూడా ముస్లిమ్సు రావడం లేదు. ఇది చాలా దారుణమైన విషయం. ఎందుకు రావడం లేదు? రావాల్సి వుంటుందని షబ్బీర్ ఆలీ గారికి రెండు మూడు సార్లు చెప్పాను. ఇంక దీనిని మరింత వివరించ కుండా ఎస్‌సి, ఎస్‌టిల గురించి చెబుతాను.

ఎస్.సి., ఎస్.టి.లకు మాదిరిగా మైనారిటీలకు స్కూళ్లు పెట్టండి అని అన్నాను. 18 స్కూల్సు పెడతా మని అన్నారు. ముస్లిమ్సు అందరూ హైదరాబాదులోనే ఉన్నారని అనుకుంటున్నారు గాని, జిల్లాల హెడ్‌క్వార్ట ర్సులో ముస్లిమ్సు చాలా మంది ఉన్నారు. నల్గొండ, వరంగల్, నిజామాబాదు. నేను ఈ ప్రాంతాల నుంచి వచ్చిన వాడిని. ఈ ప్రాంతాలలో ముస్లిముల పాపులేషన్ క్లస్టర్ అయి వుంది. వారికి అవకాశాలు లేకపోవడం వల్ల వారు చదువు లేకుండా ఉన్నారు. కేవలం మధ్యాహ్న భోజనం కాదు. దళితులకు ఏ రకమైన అవకాశాలు ఇస్తున్నామో ఆ విధంగా వీరికి కూడా ఇవ్వకపోతే బహుశా సమాజం మనల్ని శపిస్తుందని, దీనిని దృష్టిలో పెట్టు కోవాలని చెప్పదలచాను. మైనారిటీ కమిషన్‌కు కావలసిన ప్రాధాన్యత నివ్వాలని మనవి చేస్తున్నాను. ఇంతకంటే దీనిని పెద్దగా పేర్కొనదలచుకోలేదు.

రెండవది, 2వ సెక్షను ఎస్‌సిల గురించి, ఎస్‌టి ల గురించి. ముందు ట్రైబల్సు గురించి మాట్లాడ తాను. ట్రైబల్సులో 2 రకాల స్కూల్సు ఉన్నాయి. ఆశ్రమ పాఠశాలలు ఉన్నాయి. రెండవది రెసిడెన్షియల్ పాఠశాలలు. ఈ రెండు స్కూల్సునూ నేను చూడటం జరిగింది. ఆశ్రమ పాఠశాలలు ఇప్పటి వరకూ ఏటూరునాగారం, చెర్ల, ఖమ్మం జిల్లాలోనూ ఉన్నాయి. వీటిలో పిల్లలకు కేవలం ఇంత అన్నం పారేస్తున్నాం. నలుగురు టీచర్సును ఎపాయింటు చేస్తున్నాం. అంతే. టీచర్సును చూస్తే వాళ్లు విద్యావాలంటీర్సు. పిల్లల తిండి చూస్తే, అది ప్రస్తావించాను కాబట్టి మళ్లీ మాట్లాడదలచుకోలేదు. క్లాసు రూమ్సులో వారిని కింద కూర్చో బెడుతున్నారు. వారేమనుకుంటున్నారంటే, మేము ఎస్‌టిలము కాబట్టి మమ్మల్ని కింద కూర్చోబెడుతున్నా రనే భావన కలుగుతోంది వారికి. ఈ విషయం రెండవ సారి ప్రస్తావించాను. పిల్లల లోపల ఇన్‌ఫీరియారిటీ కాంప్లెక్సు డెవలప్ అవుతున్నది. కింద కూర్చోవడం, పైన కూర్చోవడమే కాదు. సంపన్న వర్గాలకు వచ్చే సరికి వారిని బెంచీల మీద, కుర్చీల మీద కూర్చోబెడుతున్నాము. పేద వర్గాలు వచ్చే సరికి కింద కూర్చోబెడు తున్నాం. పై వర్గాల వారిని పైన కూర్చోబెడతారు, పేద వర్గాల వారికి కింద కూర్చోబెడతారనే భావన వారిలో కల గనీయకుండా, పట్టణ ప్రాంతాలలో ఏ వసతులతోనైనా చదివించుకోండి గానీ, పేద వర్గాలకు వచ్చేసరికి ఇన్ఫీరి యారిటీ కాంప్లెక్సు వారిలో రాకుండా, మనం వారికి వసతులు కల్పిస్తేనే ఇంటిగ్రేట్ చేసిన భావన కలుగు తుందని మనవి చేస్తున్నాను. ఆ విధంగా మనం ఇంటిగ్రేట్ చేయడం లేదు.

ఇది కాకుండా మీరందరూ ఆ బెంచీల మీద కూర్చున్నారు కాబట్టి చెబుతున్నాను. పి.వి. నరసింహా రావు గారు ప్రపంచంలో ఎక్కడా లేనటువంటి ప్రయోగాత్మక విధానాన్ని ఈ ప్రాంతంలో చేశాడు. ఆనాడు అతనితో ఉన్న వ్యక్తిగా చెబుతున్నాను. ఆనాడు అతను సెంట్రల్ ఎడ్యుకేషన్ మినిస్టరు కాలేదు. ఇక్కడ గ్రామాలు చూసిన మనిషి. ఈ పరిస్థితిని బాగు చేయాలంటే, ఇక్కడి వారికి రెసిడెన్షియల్ స్కూల్సు పెడితేనే పరిస్థితి బాగు పడుతుందనే ఉద్దేశ్యంతో మొదట శ్రీ పి.వి. నరసింహారావు గారు 1972 లోనే ఇక్కడ తేవడం జరిగింది. అంతే కాకుండా అదృష్టవశాత్తు, ఆనాడు వారికి కమిటెడ్ ఆఫీసర్సు అతనికి దొరికారు. రాజగోపాల్ అనే సెక్రటరీ దొరికాడు. సమాజ పరివర్తన చేయడానికి కమిటెడ్ కార్యకర్తలు కావాలి. అలాంటి వ్యవస్థను బిల్డ

ప్ చేశాము ఇక్కడ. ఈ నాడు మంచి రిజల్ట్సు వచ్చినవి అంతా రెసిడెన్షియల్ స్కూల్సు లోపల చాలా గొప్పగా వచ్చాయి. ఆ వ్యవస్థను ఈనాడు కుంగదీయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. చాలా తీవ్రమైన ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఎక్కడకు పోయింది అంటే, వెనక పబ్లిక్ నుంచి ఎమౌంటు వసూలు చేసి, గవర్నమెంటు అధీనంలో నడిపించాము. ఈనాడు మనం ఏం చేస్తున్నామంటే పబ్లిక్ ఎమౌంటును ప్రైవేటుకు ట్రాన్స్ఫర్ చేస్తున్నాము. ఇది చాలా గంభీరంగా ఆలోచించండి. కమిట్మెంటు అనేది, సమాజ పరివర్తన జవాబుదారీ వ్యవస్థ వల్ల జరుగుతుంది కాని, జవాబుదారీ లేని వ్యవస్థ వల్ల జరగదు అని మనవి చేస్తున్నాను. మీరు చేస్తున్న పని, పబ్లిక్ ఎమౌంటును ప్రైవేటు వ్యక్తులకు ట్రాన్స్ఫర్ చేసి, ఈ వర్గాలను ప్రైవేటు వ్యక్తుల దయాదాక్షిణ్యాలకు వదలి పెట్టడం వల్ల ఈ వ్యవస్థకు తీరని అన్యాయం జరుగుతోందని మనవి చేస్తున్నాను. మీరు చేసిన పని వల్ల ఎస్సి, ఎస్టి వర్గాలకు అన్యాయం జరుగబోతోందని మనవి చేస్తున్నాను. ఈ సెమీ కమ్యూనిటీ పార్టిసిపేషన్ అనేది కేవలం ప్రభుత్వం తన బాధ్యత నుంచి తప్పించుకోడానికి ఉపయోగపడుతుంది గాని, ఆ వర్గానికి తీరని నష్టం కలగజేస్తుందని ఎన్నోసార్లు మీకు హెచ్చరిక చేశాము. మరొకసారి ఈ ప్లాట్ఫారం నుంచి ఈ ప్రభుత్వానికి హెచ్చరిక చేస్తున్నాము.

అధ్యక్షా, ఒక్క పాయింటు చెప్పనివ్వండి.

మ. 12.50

శ్రీ ఎమ్. మానిక్‌రావు :అధ్యక్షా, ప్రాక్టికల్‌గా అనుభవమున్న వ్యక్తి ఆయన. ఆయన పాత విషయాలు చెపుతున్నారు. పి.వి.నర్సింహారావు గారి గురించి, ఆనాటి విషయాలు మంచిగా చెపుతున్నారు.

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ : ఆయన పేరు లేకపోయినా, ఆయన వయస్సుని చూసి ఆయనకు మాట్లాడడానికి నేను పర్మిషన్ ఇచ్చాను.

శ్రీ చుక్కా రామయ్య : అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన సదుపాయాలు మీ దృష్టికి తేదలచాను. కేంద్ర ప్రభుత్వం ట్రైబల్స్‌ని పైకి తీసుకురావాలి. School of Excellency లో ఏడున్నర శాతం రిజర్వేషన్ ఇచ్చారు. ఎస్.సి. లకు అందులో 15 శాతం ఇచ్చారు. దాని ప్రకారం మొత్తం ఐ.ఐ.టి.ల్లో 4500 సీట్లు లోపు ఆరు వందల సీట్లు ఎస్.సి. లకు వస్తాయి. ఎస్.టి. లకు మూడు వందల సీట్స్ వస్తాయి. దీంట్లో ఒక కండీషన్ పెట్టారు. జనరల్ సీట్స్‌లో ఏ మేరకు వస్తాయో వాటిలో 1/3 మార్క్స్ వస్తేనే వారితో నింపుతామని చేస్తామన అన్నారు. ముడు వందల సీట్ల లోపు ట్రైబల్స్‌కి వచ్చిన సీట్స్ 12 అని మనవి చేస్తున్నాను. అదే ఆరు వందల సీట్స్‌కి ఎస్.సి. లకు వచ్చేవి 36. జనరల్ సీట్స్‌లో వారి ఆర్థిక పరిస్థితి, కోచింగ్ తీసుకొని తెచ్చుకొంటున్నారు. గవర్నమెంట్ తరఫున ఆ వర్గానికి చేయూత ఇవ్వండని అంటే ఇస్తామని ముందుకు వచ్చారు. ఆ కోచింగ్ ఇన్‌స్టిట్యూషన్స్ పెట్టారు. నాపైన నమ్మకంతో ఆ ఇన్‌స్టిట్యూషన్స్‌ని తిరగమని చెప్పారు. గవర్నమెంట్‌తో ఎం.ఓ.యు. చేసుకొన్నాను. మన School of Excellencies పెట్టాము. చివరకు విద్యా వాలెంటీర్స్‌ని, కాంట్రాక్ట్ టీచర్స్‌ని ఇస్తున్నాము. మనం ఈ విధంగా ఎందుకు మోసం చేయాలి. బేగంపేట పబ్లిక్ స్కూల్‌లో కాంట్రాక్ట్ టీచర్స్‌ని పెడితే ఎంత అల్లరి ఔతుంది, రామాంతపూర్ పబ్లిక్ స్కూల్‌లో విద్యా వాలెంటీర్స్‌ని పెట్టి చదువు చెప్పిస్తే ఎంత అల్లరి ఆవుతుందో ఆలోచించండి. స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సీ పేరు పెట్టి ట్రైబల్స్‌కి ఇచ్చే కోచింగ్ ఎక్సలెన్సీ పేరుతో కాంట్రాక్ట్ టీచర్స్‌ని నియమిస్తుండడం అన్యాయం. దయచేసి మంచి టీచర్లను అందరికి ఇవ్వాలి. మనం చేసే పని నిజాయితీగా చేయాలి. ఎంతో డబ్బు ఖర్చు చేస్తున్నారు. తిండి దగ్గరకు వచ్చే సరికి నేను రెసిడెన్షియల్ కాలేజీ ప్రిన్సిపాల్‌గా పనిచేశాను. రెసిడెన్షియల్ స్కూల్స్‌లో తిండి గురించి మాట్లాడితే నవోదయా స్కూల్స్‌లో రూ.20 ఇస్తారు. ఎస్.సి. లకు రూ. 11 ఇస్తామంటారు. ఈ విధంగా

చూస్తే నవోదయా స్కూల్స్‌లో ఈ రోజు మీరు రూ.80 ఇస్తామని అంటున్నారు. తిండి దగ్గర తారతమ్యాలు ఎందుకు. విద్యార్థులతో నీకు మీ ఇంటి కంటే తిండి బాగాలేదా అని అడుగుతున్నారు. తిండి బాగాలేదు కాబట్టే వారికి పౌష్టికాహారం మీరు పెడతామని అంటున్నారు. అధ్వాన్నమైన తిండి పెడితే ప్రజలకు మీ పై ఎట్లా నమ్మకం కుదురుతుంది? తిండి దగ్గర అన్యాయమే, టీచర్ల దగ్గర అన్యాయమే చేసి వారిని ఉద్ధరిస్తున్నామని చెప్పే అర్హత మనకు ఉందా అని ప్రశ్నిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

(అధ్యక్ష స్థానంలో శ్రీ బి. కమలాకర్ రావు ఉన్నారు)

శ్రీమతి ఎమ్. లక్ష్మీదేవి : అధ్యక్షా, ఎస్.సి., ఎస్.టి. మరియు బి.సి.ల గురించి, ఇందిరమ్మ స్కీమ్ గురించి మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ప్రజా ప్రస్థానంలో మా ప్రియతమ నాయకుడు డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారు గ్రామాల్లో పాద యాత్రలు చేసిన తరువాత కళ్లారా వారు చూసిన విషయాలు, ప్రజలు, బడుగు బలహీన వర్గాల వారు పడుతున్న బాధలు, ఇళ్లు, తిండి, కట్టుకో డానికి బట్ట లేక వారు పడుతున్న అవస్థలను చూసి చాలా కార్యక్రమాలు రూపొందించి అనేక అభివృద్ధి కార్యక్ర మాలు చేశారు. ఎస్.సి. లకు నేను సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి గా ఉన్నప్పుడు ప ప్రథమంగా రెసిడెన్షి యల్ స్కూల్స్ పెట్టించాను. ఎందుకంటే, హాస్టల్స్ ఒకచోట, స్కూల్స్ ఒక చోట ఉంటే విద్యార్థి చదువుకోడానికి వెళుతున్నాడో, లేక సినిమా షికార్లకు వెళుతున్నాడో తెలియదు. ఇది గ్రహించిన కాంగ్రెస్ ప్రభుత్వం, బడుగు, బలహీన వర్గాల వారి పిల్లల స్థాయి పెంచడానికి, విద్యాభివృద్ధి చేయడానికి రెసిడెన్షియల్ స్కూల్స్‌ని పెట్టడం జరిగింది. హాస్టళ్లలోని పిల్లల విద్యాభివృద్ధి చేయు నిమిత్తం తగు చర్యలు తీసుకోడానికి గాను ఆరోజుల్లో నేను ఒక కమిటి వేయడం జరిగింది. లోకల్‌గా ఉన్న ప్రజా ప్రతినిధులు ఈ స్కూల్స్‌ని పరిశీలించి, ప్రిన్సిపాళ్లకు, విద్యార్థులకు తగిన సూచనలు సలహాలు ఇవ్వాలనే నిర్ణయం తీసుకోవడం జరిగింది. అలాగే బి.సి.లకు హాస్టల్ బిల్డింగ్స్ కట్టడం వంటి ఎన్నో కార్యక్రమాలు ఆనాడు నేను చేయడం జరిగింది. బిసి. జనాభా విద్యాస్థాయి పెర గడం వల్ల వారికి వసతులు తక్కువైనాయి. ముఖ్యమంత్రి డా. రాజశేఖరరెడ్డి గారు అధికారంలోకి వచ్చిన తంమాత చాలా విషయాల్లో అభివృద్ధి చేయడం జరిగింది. విద్యార్థులకు తిండి, స్కాలర్‌షిప్స్ పెంచడం వంటి కార్యంకమాలు ముమ్మరంగా చేసి హాస్టళ్లను అభివృద్ధి చేయడం జరిగింది. హాస్టల్ సౌకర్యాలు సరిగా లేవని పెద్దలు చాలా మంది చెప్పారు. వాటిని చక్కదిద్దడానికి చర్యలు తీసుకొంటున్నారు. ఎస్.సి. ఎస్‌టి బి.సి. మరియు మైనారిటీలు వీరంతా విద్యాపరంగా, సాంఘీక పరంగా, రాజకీయ పరంగా అభివృద్ధి చెందారంటే ఒక్క కాంగ్రేస్ ప్రభుత్వం ఇచ్చిన సౌకర్యాలవల్లే వీరు బాగా అభివృద్ధి చెందడం జరిగిందని తెలియజేస్తున్నాను.

ఇందిరమ్మ కార్యక్రమం విషయానికి వస్తే, శ్రీమతి ఇందిరాగాంధీ గారు తన ప్రభుత్వంలో తీసుకొన్న అనేకమైన నిర్ణయాలు, చట్టాలు ఒకసారి గుర్తు చేసుకోవాలి. ఆమె బ్యాంకుల జాతీయకరణ చేశారు. ఇది మహత్తర కార్యక్రమని గుర్తు చేసుకోవాలి.

మ. 1.00

బ్యాంకులంటే తెలియనటువంటి పరిస్థితి ఆనాటి రోజుల్లో బడుగు, బలహీన వర్గాలు ఆ బ్యాంకుల మెట్లు ఎక్కినటువంటి పాపాన కూడా పోలేదు. అయినా శ్రీమతి ఇందిరాగాంధీ గారు, బడుగు, బలహీన వర్గాల ప్రజలు కూడా ఆర్థికంగా బాగుపడాలనేటటువంటి ఉద్దేశంతోనే ఈ అమోఘుమైనటువంటి నిర్ణయం తీసుకుని బ్యాంకుల నుంచి సహాయం కల్పించే వసతిని శ్రీమతి ఇందిరాగాంధీ గారు కల్పించారు అని మీకు మనవి చేస్తున్నాను. అధ్యక్షా, ఇకపోతే రాజభరణాలు రద్దు చేశారు. చాలా మంది అధినేతలు, నాయకులు, భూస్వాములు అందరూ కూడా భయపెట్టినారు. కానీ ఆ విషయములో శ్రీమతి ఇందిరాగాంధీ గారు

ఏమాత్రం భయపడలేదు. కాంగ్రెసు పార్టీ తరుపున ఏదైనా చేయగలిగితే, బడుగు, బలహీన వర్గాల కొరకు శ్రీమతి ఇందిరాగాంధీగారు అమోఘమైన నిర్ణయాలు తీసుకుని ఆ రాజభరణాలు రద్దు చేసినందు వల్ల కొన్ని కోట్ల రూపాయల డబ్బు మనకు మిగిలింది. ఆ డబ్బుతో దేశాన్ని అభివృద్ధి చేయడం జరిగిందని నేను మీకు మనవి చేస్తున్నాను అధ్యక్షా. అదే కాకుండా ల్యాండ్ సీలింగ్ యాక్టు తీసుకుని వచ్చారు. బీదలకు ఒక సెంటు భూమి కూడా ఆ రోజుల్లో లేదు. దీనిని గ్రహించి శ్రీమతి ఇందిరాగాంధీ గారు ల్యాండ్ సీలింగ్ యాక్టు పెట్టారు. బీదలకు కూడా భూమి పంచి పెట్టాలి. వారు రైతుగా బ్రతకాలి. వాళ్లు ఆర్థికంగా ఎదగాలి అనే ఉద్దేశంతో ల్యాండ్ సీలింగ్ యాక్టును తీసుకురావడం జరిగింది. దీని నుంచి ఎంతో మంది బాగుపడడానికి అవకాశం కల్గింది. అదే కాదు అధ్యక్షా, ఇరవై సూత్రాల కార్యక్రమం మన ముందు వుంచింది ఆమె. బడుగు, బలహీన వర్గాలు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా బాగుపడడానికి. దాని మూలానా చాలా మంది ముందుకు రావడం జరిగింది. ఈ కార్యక్రమమే కాకుండా ఈనాడు మన రాష్ట్ర ముఖ్య మంత్రి గారైన శ్రీ రాజశేఖరరెడ్డి గారి నాయకత్వంలో ప్రవేశపెట్టబడిన కార్యక్రమం ఇందిరా క్రాంతి పథకం. దీనినే తెలుగు దేశం ప్రభుత్వంలో వెలుగు అని పెట్టినారట. కానీ వెలుగు ఏమి ఇచ్చినారో ఆడవాళ్లకు అసలు తెలియదు కానీ, నేను రూరల్ డెవెలప్‌మెంట్ మినిష్టరుగా పనిచేసినప్పుడు, ఈ స్వయం సహాయక గ్రూపులు ఏర్పాటు చేసి వాళ్లలో ఒక చైతన్యం, ఆడవాళ్లల్లో కేవలం మహిళా సంఘాలు పెట్టడం, రావడం ఏవో కుట్టు మిషన్‌పై కుట్టు కుట్టడం, పోవడం అనేది కాకుండా వాళ్లల్లో ఒక సాంఘీక చైతన్యం, దేశం, ప్రభుత్వం ఏమి చేస్తుంది అనే జ్ఞానాన్ని కలిగించడానికి ఈ గ్రూపులను తయారు చేయడం జరిగింది. కాంగ్రెసు పార్టీ దీర్ఘంగా ఆలోచన చేసే, మహిళలలో కూడా ఒక చైతన్యం తీసుకురావాలనే ఉద్దేశంతో ఆరోజుల్లో ఈ గ్రూపులను ఏర్పాటు చేయడం జరిగింది. తిరిగి, తిరిగి రివాల్వింగ్ ఫండ్స్ ఇచ్చేవాళ్లు. నాదగ్గ రకు కూడా చాలా మంది మహిళలు వచ్చేవారు. తిరిగి, తిరిగి వేసారి పోతున్నాం మేడం.మాకు ఏ ఫండ్స్ రావడం లేదు. తెలుగుదేశం అధినేతల దగ్గరకు పోతే మా పార్టీ కార్యకర్తలకే తక్కువగా వుంది, ఇంక మీకేమి ఇస్తామనేటటువంటి పరిస్థితుల్లో మాట్లాడుతున్నారు. ఇక్కడ పార్టీలు ఏముందండి. ఆరోజుల్లో ఆ విధమైనటువంటి పరిస్థితుల్లో వారు పరిపాలన చేశారు. కానీ, కాంగ్రెసు పార్టీకి అది లేదు. ఇప్పుడు ముఖ్య మంత్రి గారు తీసుకున్నటువంటి...

(అంతరాయం)

శ్రీ పోగాకు యాదగరి : అలా అని ఎప్పుడు అన లేదు మేము. అది అవాస్తవం

శ్రీమతి యం. లక్ష్మిదేవి: మీకు ఎవరు చెబుతారండి? మాకు చెప్పినారు. మాకు చెప్పిన విషయం మీకు చెబుతున్నాం. ప్రతి దానికి భుజాలు పట్టుకుని చూస్తారు ఎందుకు? ఏమైనా అధ్యక్షా, ఈరోజు గృహాలు కట్టించే స్కీము ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం అని ఒక పథకాన్ని పెట్టారు. ఇది ఒక మహోత్తరమైనటువంటి పథకం. ఇందులో కుల, మత భేదాలు లేకుండా, అర్హులైనటువంటి వాళ్లకు. ఏ పార్టీతో ప్రమేయం లేదు. ఆరోజుల్లో పది ఇళ్లు కావాలంటే తిరిగి, తిరిగి, తిరిగితే కాంగ్రెసు వాళ్లకు మాత్రమే దొరుకుతుండేవి. ఈ విషయాన్ని కళ్లతో చూశాను కాబట్టి చెబుతున్నాను. బాధతో చెబుతున్నాను. దానిని అప్పుడు సవరణలు చేసుకున్నటువంటి పరిస్థితులు ఉన్నాయి. కానీ ఈ రోజు అది కాదే. అందరికి అనుకూలమైనటువంటి పరిస్థితుల్లో రేపు మళ్లీ ఎలెక్షన్స్‌లో పోయ్యే లోపల నాకు ఇల్లు లేదు అనే మాట ఉండకూడదు, రాకూడదు ఏ వర్గం నుంచి కూడ అనే ఒక మహోత్తరమైనటువంటి నిర్ణయం తీసుకుని ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి గారు ప్రజలకు ఈనాడు ఎంతో సౌకర్యం కల్గిస్తున్నారు. ఈనాడు అందరూ ఏ ఊరికి పోయి చూసినా గృహాలు కట్టించుకుంటున్నారు. ఏ ఊరికి పోయిన కూడా దేవుడు ఎక్కడ వున్నాడో కానీ, రాజశేఖరరెడ్డి గారే మాకు దేవుడు అని అంటున్నారు. అన్ని విషయాల్లో ఆయన గారు ఎంతో ఆలోచన చేసి అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారు. అందువల్లనే నేను చెబుతున్నాను అధ్యక్షా. ఏది ఏమి చేసినా కాంగ్రెసు పార్టీనే చేయాలి.

పార్టీ చేసినటువంటి ఘనమైన కార్యక్రమాలను అన్నింటిని గుర్తు చేసుకుని అందరూ కూడా ఆ విధంగా ఆలోచన చేయాలని చెప్పి మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

VICE-CHAIRMAN : Thank You, Sri Ponguleti Sudhakara Reddy Garu. టైమ్ దగ్గరకు వస్తుంది. Be brief and effective .

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి: O.K. అధ్యక్షా, సంక్షేమ విధాన పత్రం పైన మాట్లాడే అవకాశం కల్పించినందుకు మీకు మొదటగా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. రైతు ముఖ్య మంత్రిగా ఈ రాష్ట్రంలో ఎట్లైతే పేరు వచ్చిందో శ్రీ రాజశేఖరరెడ్డి గారికి, దరిదాపు మూడు రెట్లు బడ్జెట్ allocation ఎక్కువ చేసి, గత ప్రభుత్వం కంటే ఎక్కువ ఈ సంక్షేమ పద్దు క్రింద షెడ్యూల్డు కులాలు, తెగలు, వెనుకబడిన వర్గాలు, మైనారిటీలు, గిరిజనులు అందరికి సంక్షేమ ముఖ్యమంత్రిగా ఈ రాష్ట్రంలో రాజశేఖరరెడ్డి గారికి ఇప్పుడు జనం నీరాజనాలు పడుతున్న నేపథ్యంలో ఈ విధాన పత్రం ద్వారా అనేక అంశాలను నేను చూడడం కూడా జరిగింది. ముఖ్యంగా సోషల్ వెల్ఫేర్, బ్యాక్‌వర్డ్ క్యాస్ వెల్ఫేర్ మీద ఏది దేనికైనా రాజీవ్ గాంధీగారు వున్నప్పుడు చెప్పినటువంటి మాట ఏమిటంటే మనం పంపించే రూపాయి కేంద్ర ప్రభుత్వం గాని ఎక్కడైనా గాని, అది గ్రామ స్థాయికి వెళ్లేటప్పటికి దరిదాపు పదిహేడు పైసలో ఎంతో చేరుతుందని, పదహరు గాని, పదిహేడు పైసలు గాని మా మిత్రుడు చెబుతున్నట్టుగా వుండొచ్చు. కాబట్టి ఇన్ని కోట్ల రూపాయలు సంక్షేమ శాఖకు ప్రభుత్వం ఇస్తున్నప్పుడు, నేను మీద్వారా ప్రభుత్వానికి గాని, గౌరవ మంత్రులకు గాని, డిపార్టుమెంట్సుకు గాని మనవి జేసేది ఏమిటంటే, నిజమైన లబ్ధిదారులకు సరైన పద్ధతిలో గ్రామ స్థాయి వరకు వెళ్లినప్పుడే దీనికి న్యాయం వుంటుంది. అన్ని రకాలుగా లబ్ది పొంది తద్వారా అసమానతలు వున్నటువంటి ఈ సొసైటీలో సమానత్వం వచ్చి ఏదైతే గాంధీ కన్న కలల స్వరాజ్య స్థాపన ఆ రకంగా ఇందిరమ్మ కలలు కన్నటువంటి ఆ యొక్క effective mechanism వుంటుందని చెప్పి నేను ఈ సందర్భంగా తెలియజేసుకుంటూ, గౌరవ మంత్రులకు నేను మనవి చేసేది ఏమిటంటే continue monitor చేయాలి. ముఖ్యంగా వెట్టిచాకిరి, కులవ్యవస్థ నిర్మూలన ఇలా ఏవైతే సంక్షేమం కొరకు ఇచ్చారో, ప్రోత్సాహకాలను ఇంకా ఎక్కువగా పెంచి, ప్రైజు మని ఏదైతే స్వచ్ఛంద సంస్థలను కూడ దీంట్లో సేవల కొరకు ఉపయోగించుకుని ఇందిరమ్మ ప్రోత్సాహకాలను సంవత్సరానికి అర్హులైన వారిని ఐడెంటిఫై చేసి, ఆ రకంగా ఒక్క ప్రభుత్వం అంటే ప్రజలు అనేదే కాకుండా by the people, for the people, to the people కాబట్టి ప్రజలను మమేకం చేసి తద్వారా డిపార్టుమెంటే కాదు మీరు పెద్దయెత్తున కార్యక్రమాలు చేయవల్సిందిగా, దీనికి certain prize money ప్రోత్సాహకాలను, ఇందిరమ్మ ప్రోత్సాహకాలుగా ఇస్తే బాగుంటుది, ఇప్పుడే శ్రీమతి యం. లక్ష్మీదేవిగారు చెప్పినట్లుగా పేదల, బడుగు, బలహీన వర్గాల ప్రజల గుండెల్లో ఇందిరమ్మ అమ్మగా సుస్థిర స్థానం ఈ సూర్య చంద్రులు వున్నంతవరకు వుంటుంది. అలాంటి కార్యక్రమాలు చేసినటువంటి ఇందిరమ్మ జన్మదిన సాక్షిగా, నేనూ సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్‌లో వుండి చదువుకున్న విద్యార్థిగా వున్నాను కనుక నేను ఒక నెల జీతాన్ని విద్యార్థుల సంక్షేమం కొరకు ఈ హౌస్‌కు ఇవ్వడం జరిగింది. కాబట్టి నేను ఎక్కువ సమయం తీసుకోకుండా, మీరు, ముఖ్యమంత్రి గారైన రాజశేఖరరెడ్డి గారు పెద్దయెత్తున కార్యక్రమాలను చేస్తున్నందుకు, ఈ రాష్ట్ర ప్రభుత్వానికి అభినందనలు చెబుతూ సరైన విధంగా ఉపయోగించుకునేటట్లుగా చేయాలి. మేము కూడా కొన్ని హాస్టల్స్‌కు ఆకస్మిక తనిఖీకి వెళ్లి చూసినప్పుడు, అక్కడ కొన్ని చోట్ల వార్డన్స్, గార్డ్సు లేకుండా వుండడం, హాస్టల్స్‌లో అపరిశుభ్రంగా వుండడం, మెడికల్ కేర్ లేకుండుట ఇంకా కొన్ని సమస్యలు వున్నాయి. వాటిని మానిటరింగ్ చేస్తున్నారు. కానీ, లేటెస్టుగా జరుగుతున్నటువంటి వాటిని నేను మంత్రి గారి దృష్టికి తీసుకునివచ్చాను. మరి ముఖ్యమంత్రి గారి ఆదేశాలు సైతం బేఖాతరు అని, జిడ్డు ముఖాలతోటి సంక్షేమ విద్యార్థులని ఇటీవల ఒక దిన పత్రికలో జి.ఓ. నెంబరు ఏదైతే వుందో నెంబరు: 6522-A, దీని ప్రకారం కొంత ఏదైతే కాస్మోటిక్స్ ఛార్జీలకు

వీటిల్లో, వాటిల్లో కోత వస్తుంది ఈ ఫోర్తు క్వార్టర్‌లో ఆర్థిక శాఖ అని చెప్పారు. దీని వలన కొంత అయోమయం వుంటుంది. కావున దీనిని రెక్టిఫై చేయవలసిందిగా నేను మనవి చేస్తున్నాను. ఇది వాస్తవం కాకపోవచ్చని నేను అనుకుంటున్నాను. ఏది ఏమైనా ఈ జి.ఓ. ఏమిటో చూసి ఇప్పుడు ఎగ్జామినేషన్ మూవ్‌మెంట్ కాబట్టి దీనిపై తక్షణ చర్యలు తీసుకుంటారని ఈ సందర్భంగా చెబుతూ, ఏది ఏమైనా ప్రజలను భాగస్వామ్యులుగా చేసి కులాంతర వివాహలు చేసుకున్న వారికి నేను గతం లో చెప్పిన విధంగా అనేక అంశాలు దీంట్లో ఉన్నాయి. సమయం తక్కువగా వుంది. ఏది ఏమైనా ఇది సంక్షేమ రాజ్యంగా, రైతు రాజ్యంగా నాకు పూర్తి విశ్వాసం వుంది. మరి సభ్యురాలు చెప్పినట్లుగా గతంలో నేను నిందించడం కాదు. స్కాలర్‌షిప్పుల కుంభకోణాలు కూడ జరిగినటువంటి పరిస్థితులు మరల పునరావృతం కాకుండా ఎక్కడైతే అవినీతి జరుగుతుందో continuous నిఘా వుండి, విజిలెన్సును ఎప్పటికప్పుడు మీరు పటిష్టం చేసి, ఎప్పటికప్పుడు మీరు Action Taken Reportను కూడ బేరీజు వేసుకుంటూ ఈ యొక్క సంక్షేమ శాఖకు అందజేస్తారని, గిరిజనులు, షెడ్యూల్డు కులాలు, తెగలు, వెనుకబడిన తరగతులు, మైనారిటీ వర్గాలకు అందరిని సరిగా, న్యాయంగా చూస్తారని ఈ సందర్భంగా చెబుతూ, ఈ యొక్క విధాన పత్రం, ముసాయిదా చాలా చక్కగా బాగుగా వుంది. నేను దీనిని పూర్తిగా సమర్థిస్తూ దీనిని అర్థవంతంగా, సమర్థవంతంగా, ఆదర్శవంతంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం దీనిని ఇంప్లిమెంట్ చేస్తుందని, తద్వారా మనకు ఫలితాలు వస్తాయని మనవి చేసుకుంటూ ముగిస్తున్నాను. జైహింద్.

మ. 1.10

శ్రీ జి. వెంకట రమణారెడ్డి : అధ్యక్షా, సంక్షేమ రంగంపై చర్చలో అనుమతిస్తూ, అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ ప్రభుత్వం, డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారి నాయకత్వంలో సంక్షేమ రంగానికి ముఖ్యంగా హరిజన, గిరిజన, వెనుకబడిన కులాలకు జరుగుతున్న సంక్షేమ కార్యక్రమాలు, ఇది స్వర్ణయుగమని చెప్పవచ్చును. ముఖ్యంగా ప్రభుత్వం వారి యొక్క నిధులలో పెద్దమొత్తంలో కేటాయించడమే గాకుండా, వారు బాగా అభివద్ధి చెందాలనే సంకల్పంతో ప్రభుత్వం మంచి మంచి కార్యక్రమాలను ప్రవేశపెట్టి, అవి వారికి అందుతున్నాయా లేదా అని చూస్తున్నది. కానీ ఈ రోజు సంక్షేమ రంగంలో ప్రప్రధమంగా చూసుకున్నట్లైతే, ఏ రాష్ట్రమైనా ఏ దేశమైనా, అభివృద్ధి చెందాలంటే విద్య అభివృద్ధి చెందితే ఆ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని మనం తెలుసుకోవచ్చు.

అదేవిధంగా ఈ రోజు సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్స్ యొక్క స్థితిగతులను శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులు చూడాలని, ప్రభుత్వం ఒక కార్యక్రమం పెట్టుకుని, చూసిన తరువాత ప్రభుత్వం నిధులిస్తున్నది. కాని, వాటిపైన నియంత్రణ మాత్రం అనుకున్న స్థాయిలో లేదనే మాట చెప్పకతప్పదని ఈ సందర్భంలో చెబుతున్నాను. ఎందుకంటే హాస్టల్స్‌లో వెళ్లి చూసినప్పుడు అక్కడ వుండే విద్యార్థుల యొక్క అటెండెన్స్ చూస్తే, విద్యార్థులు ఉండడం లేదు. అక్కడుండే సంబంధిత అధికారులను అడిగితే ఈరోజే లేరు, ఇప్పుడే లేరని చెప్పడం కొంత దిగ్భ్రాంతిని కలిగించే మాట. ఎందుకంటే సంక్షేమ హాస్టల్స్ కేవలం విద్యార్థులు భోజనం పెట్టడానికే కాదు, వారికి ఉపయోగపడేవిధంగా సరైన విద్యను అవలంబించేలా వారిని చూడడానికి ఉండాలి.

అదేవిధంగా హాస్టల్స్‌లో వెళ్లి చూసినట్లైతే పిల్లలు తినడానికి ప్లేట్లు సరిపోక, ఇద్దరు కలిసి ఒకే ప్లేటులో తినే పరిస్థితి ఉంది, ఆ రోజున మేము అడిగినప్పుడు వారు చెప్పారు, ఇంకా శాంక్షన్ కాలేదనే మాట చెప్పారు. త్రాగడానికి గ్లాసులు, సరిపోయినంత ఫర్నీచర్, ఫ్యాన్‌లు లేవనే మాట కూడా చెప్పారు. ప్రభుత్వం ఏ విధంగా వారి యొక్క ఆహారం పట్ల శ్రద్ధ తీసుకొని ఖర్చు పెడుతుందో, అదే రకంగా మిగతా సౌకర్యాలను కల్పించడానికి ప్రత్యేకమైన నిధులు కేటాయించవలసిన అవసరముందని తమరి ద్వారా గుర్తు చేస్తున్నాను.

అదేవిధంగా హాస్టల్‌లో వుండే బాత్రూములకు, లెట్రిన్‌లకు నీటి సౌకర్యం లేదని చాలామంది సభ్యులు మాట్లాడుతూ చెప్పారు. వాటి కొరకు రాబోయే రోజుల్లో వాటి సంక్షేమానికి నిధులు కేటాయిస్తుందని చెప్పిన సందర్భంగా సంతోషాన్ని తెలియజేస్తున్నాను. ముఖ్యంగా ఈ ప్రభుత్వం సంక్షేమ రంగానికి సంబంధించి హరిజన, గిరిజనులు వారు తీసుకున్న అనేక రకాల రుణాలను మాఫీ చేసినందుకు ఈ ప్రభుత్వాన్ని అభినందించక తప్పదని ఈ సందర్భంగా గుర్తుచేస్తున్నాను.

అదేవిధంగా భూ పంపిణీలో కూడా ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత, దాదాపుగా నాలుగు లక్షలకు పైగా భూ పంపిణీ జరిగిందంటే, వారిలో దాదాపుగా నూటికి 85 శాతం, బలహీనవర్గాలు, గిరిజనులు, హరిజనులనే మాట చెప్పక తప్పదు. వారి యొక్క సంక్షేమానికి కేవలం భూ పంపిణీ చేస్తేనే సరిపోదు, భూమి యొక్క అభివృద్ధికి కూడా, ఇందిర ప్రభ లాంటి కార్యక్రమాలను పెట్టి భూమిని ఉపయోగంలోకి తీసుకురావడానికి ఈ ప్రభుత్వం చాలా పెద్ద మొత్తంలో నిధులు ఖర్చు చేసింది. కాబట్టి ఈ యొక్క ప్రభుత్వం సంక్షేమ రంగానికి ఇది స్వర్ణయుగమని చెప్పకతప్పదు. ఇంకా కూడా అధికారులు ఈ యొక్క సంక్షేమ కార్యక్రమాలను సక్రమంగా పేదవారికి చేర్చడంలో నియంత్రణ వుండాలి. ఎందుకంటే, అధికారులందరూ కూడా ఒక స్వచ్ఛంద సంస్థలో వుండే దృష్టితో పని చేయాలే తప్ప, వేరే ఉద్దేశంతోకాదని మనవిచేస్తున్నాను.

ఈ ప్రభుత్వంలో హాస్టల్ యొక్క స్థితిగతులను కేవలం హాస్టల్‌కే కాకుండా, సంక్షేమానికి సంబంధించిన రెసిడెన్షియల్ హాస్టల్స్‌లో కూడా చూసినట్లైతే, మొన్న ఘన్‌పూర్ అనే హాస్టల్ మా జిల్లాలో వుంది, అది ఒక మంచి మోడల్ హాస్టల్, సంక్షేమ హాస్టల్‌గా వుంది. అక్కడకు వెళ్లి చూసినట్లైతే విద్యార్థులకు సరైన లైటింగ్ లేక పోవడం వలన ఒక విద్యార్థి చనిపోయిన పరిస్థితి వుంది.

కాబట్టి, చిన్న చిన్న తప్పిదాలు చేయడం వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుంది గనుక, అధికార యంత్రాంగం సరిగ్గా పనిచేయాలని ఈ సందర్భంగా గుర్తు చేస్తూ, ముఖ్యంగా రాబోయే రోజుల్లో ఈ సంక్షేమ కార్యక్రమాల వల్ల రాష్ట్రంలో వుండే పేద వర్గాల వారు, బాగా అభ్యున్నతి చెందాలని కోరుకుంటున్నాను. మరీ ముఖ్యంగా ఇందిరా ఆదర్శ గ్రామాలలో ఈ రోజు జరుగుతున్న ఇళ్ల నిర్మాణాలు గాని, మిగతా కార్యక్రమాల వల్ల రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందుతుందని, అందరూ బాగా అభివృద్ధి చెందుతారని ఆకాంక్షిస్తూ, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ ముగిస్తున్నాను.

(మిస్టర్ డెప్యూటి ఛైర్మన్ అధ్యక్ష స్థానములో ఉన్నారు)

శ్రీ బి.మోహన్ రెడ్డి : అధ్యక్షా, చివరి మూమెంట్‌లో కనీసం అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. మేము ఈ రంగం నుంచే వచ్చాము. విద్యార్థులు, హాస్టల్స్ వీటితోమాకు అవినాభావ సబంధం వుంది. ఏదేమైనా రాజశేఖర్‌రెడ్డి గారి ప్రభుత్వం, హాస్టల్స్‌కు చక్కటి నిధులు మంజూరు చేసిన విషయం అభినందనీయమని చెప్పక తప్పదు. అదేవిధంగా మన సోషల్ వెల్ఫేర్ మినిష్టర్ గారు ఫ్లోర్ లీడర్స్‌తో మీటింగ్ పెట్టారు. ఏవిధమైన చర్యలు వారు తీసుకుంటున్నారో, విద్యార్థులకు ఏవిధంగా రేట్లు పెంచినారో, దుస్తులు పెంచడం, సబ్బులు, ఆయిలు మొదలగు వాటి చార్జీలు పెంచిన వివరాలు వారు అందచేయడం జరిగింది. అవి నిజంగా విద్యార్థులకు అందితే, మంచి మార్పులు వస్తాయని మేము నమ్ముతున్నాము.

అయితే ఇదే సందర్భంలో, మేము కొన్ని హాస్టల్స్‌ను చూడటం జరిగింది. అక్కడ గదులు ఎన్నో సంవత్సరాల క్రితం నిర్మించిన గదులు వున్నట్లున్నాయి. ఆ రోజుల్లో చిన్న చిన్న గదులు నిర్మించడం జరిగింది. ఒక స్థలములో అని కాదు, చాలా జిల్లాలలో అదే పరిస్థితి వుంది. చిన్న గదులలో 60 నుంచి 70 మంది విద్యార్థులు సర్దుకుని పడుకోవాలి, కొద్దిగా కష్టంగా వున్నదనే విషయాన్ని తమరి దృష్టికి తీసుకువస్తున్నాను.

కొన్ని హాస్టల్స్‌లో మేము చూసాము, అక్కడ అర్హత ఉన్న పిల్లలు లేకపోవడం వలన ఆరు సీట్లు, ఏడు సీట్లు ఖాళీలున్నాయని వార్డెన్‌ను అడిగాను. అర్హత ఉన్న పిల్లలు లేరు కాబట్టి భర్తి చేయలేదని వార్డెన్‌గారు అన్నారు. పిల్లలు లేనప్పుడు కనీసం ఇతర కులాల వారితో భర్తీ చేసుకోవడానికి అవకాశం ఇస్తే ఆ నిధులు ఏవైతే మంజూరు చేసారో, సద్వినియోగం చేసుకోవడానికి అవకాశం వుంటుందని తమరి ద్వారా కోరుతున్నాను.

బాత్రూములు, టాయ్‌లెట్లు చాలా హీన స్థితిలో వున్నాయి. స్నానం చేసే ఫ్లాట్‌ఫామ్‌ను బయట నిర్మిస్తే, ఎందుకంటే అందరూ ఒకే సమయంలో స్నానాలకు వెళ్లడం వల్ల సమయం ఎక్కువ తీసుకోవడం నేను గమనించాను. స్నానాలు చేసేందుకు బయట ఒక ఫ్లాట్‌ఫామ్ ఏర్పాటు చేసి, నల్లాలు ఏర్పాటు చేస్తే, చిన్న,చిన్న పిల్లలు, వాటి క్రింద కూర్చుని స్నానాలు చేయడానికి వీలుగా వుంటుంది. గనుక అన్ని హాస్టల్స్‌లో ఒక ఫ్లాట్‌ఫామ్‌ను నిర్మిస్తే బాగుంటుందని నేను గమనించాను.

కిచెన్ రూములు చాలా హాస్టళ్లలో చీకటి గదులున్నాయి. వంటశాలలో తగినంత వెలుగు లేకపోవడం, కిటికీలు పెద్దగా లేకపోవడం ఉంది. గనుక వంటశాలలను కూడా కొంచెం విశాలంగా ఏర్పాటుచేసి, గాలి, వెలుతురు, వచ్చే విధంగా నిర్మిస్తే బాగుంటుందని నా అభిప్రాయం. రెండవది డాక్టర్‌ని ఖచ్చితంగా నియమించాలి, విద్యార్థుల ఆరోగ్యం చెకప్ చేయడానికి ఒక ఫేమస్ డాక్టర్‌ను నియమిస్తే, వారి ఆరోగ్యం చెకప్ చేసి, వాళ్లకు కావాల్సిన మందులు, ఇంజెక్షన్లు ఇవ్వడానికి ఆలోచన చేస్తే బాగుంటుంది.

ప్రహరీ గోడలు లేవు, ఉన్న గోడలు కూలిపోవడం వల్ల, డోర్‌లు లేకపోవడం వలన, గేట్లు లేకపోవడం వలన చాలా ఇబ్బంది ఉంది. మరి మా ముందే కుక్కలు, పందులు రావడం, వాటిని వెళ్లగొట్టడం కూడా జరిగింది. కాబట్టి ఖచ్చితంగా ప్రహరీ గోడ ప్రతి హాస్టల్‌కి వుంటే బాగుంటుందని తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

మ. 1.20

SC, ST, BC విద్యార్థులు ఎవరైతే ఉన్నారో వాళ్లందరికీ విద్యా వాలంటీర్లో లేకపోతే క్వాలిఫికేషన్ లేని టీచర్సు ట్యూషన్ చెబితే బాగుండదు. విద్యా వాలంటీర్లు కాకుండా క్వాలిఫైడ్ టీచర్సు కనుక హస్టల్స్‌లో, స్కూల్స్‌లో వాళ్లకు గైడ్ చేసే పరిస్థితి ఉంటే ఇంకా మంచి మార్కులు రావడానికి అవకాశం ఉంటుంది . అదే పద్ధతిలో గనుక మనం క్వాలిఫైడ్ టీచర్సును పెట్టి కోచింగు ఇప్పిస్తే విద్యా ప్రమాణాలు పెరగడానికి అవకాశం ఉంటుంది9. అధ్యక్షా, ఏవైతే రెసిడెన్షియల్ స్కూల్స్ ఉన్నాయో అందులో ముఖ్యంగా clever పిల్లలను మాత్రమే జాయిన్ చేసుకుంటున్నాము . మంచి టీచర్సును నియమిస్తున్నాం . రిజల్ట్ వంద శాతం పదవ తరగతిలో వస్తుంది . కానీ పోయిన ఇంటర్మీడియట్‌కు పోతే తగ్గుతుంది . ఆ తర్వాత హయ్యర్ ఎడ్యుకేషన్‌కు పోతే ఇంకా తగ్గుతుంది . హైస్కూల్‌లో ఉండే పిల్లలందరు కూడా SC, ST, BC పిల్లలు ఉన్నత స్థానాల దాకా వెళ్లడం లేదు . ఫిల్టర్ అవుతున్నారు . అంటే వాళ్లను original గా clever పిల్లలుగా తయారు చేస్తే వాళ్లు పై తరగతుల వరకు వెళ్లే అవకాశం ఉంటుంది . ఆ విధంగా SC, ST, BC విద్యార్థులు కనుక పై తరగతుల

వరకు ఉన్నత చదువులు చదవ గలిగితే ఆటోమేటిక్‌గా ఈ సమాజం అభివృద్ధి కావడానికి తోడ్పడుతుంది అనే విషయం మీ దృష్టికి తీసుకు వస్తున్నాను . రాజశేఖర్ రెడ్డి గారు ఇన్ని వేల కోట్ల రూపాయలు SC, ST, BC విద్యార్థులు అభివృద్ధి కావడానికి ఏవైతే నిధులు మంజూరు చేస్తున్నారో దాన్ని మీరు పద్ధతిగా సద్వినియోగం చేస్తే బ్రహ్మాండమైన ఫలితాలు రావడానికి అవకాశం ఉంటుందన్న విషయాన్ని మీ ద్వారా SC, ST, BC మంత్రుల దృష్టికి తీసుకు వస్తున్నాను .

అధ్యక్షా, నేను రెండు విషయాలు చెప్పి క్లోజ్ చేస్తాను . నేను గమనించిన దగ్గర చద్దర్లు చిరిగిపోయి ఉన్నాయి, సరిగా లేవు . వారు చెప్పడానికి భయపడుతున్నారు . మంత్రిగారు చద్దర్లు మంచివే ఇచ్చాము అని మీటింగులో చెప్పడం జరిగింది . అయితే మంజూరు అయిన తర్వాత అందలేదా లేకపోతే ఏమైంది అన్నది మారు అర్థం కావడం లేదు . నేను రాజకీయం లేకుండా మాట్లాడుతున్నాను అధ్యక్షా ఎందుకంటే వాళ్లు పండుకోవడానికి చలి నుంచి కాపాడుకోవడానికి చద్దర్లు మంచివి ఇస్తే బాగుంటుంది. సార్ చంద్రబాబా లేకపోతే రాజశేఖర్ రెడ్డా అన్న విషయాలలోకి నేను పోవడం లేదు, వాళ్లు చలి నుంచి రక్షించుకోవడానికి వాళ్లు క్రింద చద్దర్లు వేసుకుని పడుకుంటే బాగుంటుంది . రాజశేఖర్ రెడ్డిగారు చాలా ధైర్యంగా నిధులు ఇచ్చారు అని నేను చెబుతున్నాను . మళ్లీ రెండో అభిప్రాయమే లేదు . ఒక ఉపాధ్యాయ సంఘం నాయకుడిగా 26, 27 సంవత్సరాలు నేను హాస్టల్స్, స్కూల్స్ చూశాను . ఏది ఏమైనా నేను ఒకటే మీ ద్వారా మంత్రులను కోరుతున్నాను రాజశేఖర్ రెడ్డి గారు ఇచ్చిన నిధులు సద్వినియోగం చేయాలంటే ఖచ్చితంగా నిఘా పెట్టి చేస్తే మంచి ఫలితాలు వస్తాయని చెప్పి మీ ద్వారా మంత్రులను కోరుతూ ముగిస్తున్నాను.

శ్రీ పి. యాదగిరి:- అధ్యక్షా, సంక్షేమం ముఖ్యంగా SC, ST, BC, Minority సంక్షేమం దాని మీద మాట్లాడటానికి అవకాశం ఇచ్చినందుకు దన్యవాదాలు . అయితే సంక్షేమానికి, అభివృద్ధికి అవినాభావ సంబంధం ఉంది. సంక్షేమంతో ప్రారంభించబడుతుంది . ముఖ్యంగా పేదవాడికి బడుగు బలహీన వర్గాల వారికి చదువుకోవడానికి అవకాశం కల్పించాలి . ఇది రాజ్యాంగంలో ఫండమెంటల్ రైట్ . ఇప్పుడే సుధాకర్ రెడ్డి గారు చెప్పారు The government by the people, of the people, for the people అని నమ్మే వారిలో నేనూ ఒకడిని . ఈ డెమాక్రసీలో ప్రజాస్వామ్య పద్దతిలో మనం రాష్ట్రాన్ని, కేంద్రాన్ని పరిపాలించుకుంటున్నాం . కానీ 60 సంవత్సరాలు అయినా కూడా ఎవరికి ఏది చెందాలో ఎవరికి ఏది అభివృద్ధి కావాలో కాలేకపోతున్నారు . అక్షరాశ్యత, నిరక్షరాశ్యత చూసినా కూడా ఇంకా దాదాపు 40 శాతం వరకు నిరక్షరాశ్యులు ఉన్నారు . అసలు ఈ రాష్ట్రంలో 52 శాతం BC లు ఉన్నారు . SC, ST లు అందరూ కలుపుకుంటే 80 శాతం పైనే ఉన్నారు . ఇక మిగిలింది 15 శాతం 20 శాతం మాత్రమే ఉన్నత వర్గాల వారు . అయితే ఈ ఉన్నత వర్గాల వారే అన్ని రకాల అభివృద్ధిని, అన్ని రకాల హక్కులను అనుభవిస్తున్నారు అని నేను అంటున్నాను . అధ్యక్షా, చాలా మంది రాజకీయ ఉపన్యాసాలు ఇస్తుంటారు . స్వాతంత్ర్యం వచ్చింది, స్వాతంత్ర్యం వచ్చి 50 సంవత్సరాలు అయింది ఏం అయి పోయాయి అని నన్ను మాట్లాడనివ్వండి బ్రహ్మాండంగా మీకు సమాధానాలు నేను చెబుతాను . అయితే ఈ స్వాతంత్ర్యం నాకు తెలిసినంతవరకు 60 సంవత్సరాల నుంచి చాలా జాగ్రత్తగా దాచి పెట్టబడింది . ఎవరు దాచారు ఎక్కడ దాచారు అనే details కు వెల్తే కొంత మంది కార్ఖానిస్టులు, పెత్తందారులు, భూస్వాములు, పారిశ్రామిక వేత్తలు , టాటా బిర్లా, దాల్మియా, అంబానీ లాంటి వాళ్లు ఢిల్లీ, హైదరాబాద్, మద్రాసు, బాంబే, కలకత్తా, బెంగుళూరు వంటి మహా పట్టణాలలో ఏడు అంతస్థుల మేడలలో త్రిజోడీ పెట్టెలలో మన స్వతంత్ర్యాన్ని భద్రంగా దాచిపెడుతున్నారు. ఎందుకోసం దాచి పెట్టారయ్యా అని అంటే బంగారం, వెండి, వజ్ర వైడూర్యాల రూపంలో కరెన్సీ కట్టల రూపంలో మనతో వ్రాయించుకున్న ప్రామిసరీ నోట్లను భద్రంగా దాచి పెట్టారు . ఇంకా వాళ్లకు అనుమానం వచ్చి ఇంకా ఎవరైనా ఎత్తుకుపోతారేమోనని కొంత మంది రాజకీయ నాయకులు Swiss బ్యాంకులలో కూడా

దాచి పెట్టారు మన స్వాతంత్ర్యా న్ని. అయితే ఇది పేద వాడికి అందడం లేదు . పేదవాడు పేదవాడుగానే ఉన్నాడు . వారి భార్యా బిడ్డలను పోషించుకోలేక పోతున్నారు . ఈ సమాజంలో సరైన గౌరవ మర్యాదలు దొరకక పిల్లలను చదివించుకోలేక, భార్యా బిడ్డలను పోషించుకోలేక ఈడు వచ్చిన పిల్లలకు పెళ్లిళ్లు చేయలేక సతమతమవుతున్నారు ముఖ్యంగా హరిజన గిరిజన, బడుగు బలహీన వర్గాల వారు అని నేను మనవి చేస్తున్నాను . ఎందుకయ్యా మరి ఏమైంది, ఎందుకు ఇలా జరుగుతుంది, democracy ఏం చెబుతుంది, there is no democracy. Democracy ఉంటే పరిస్థితి ఇలా ఉండేది కాదు . Democracy కేవలం కొంత మంది చేతులలోనే ఉండిపోయింది, వాళ్లే పెత్తనం చలాయిస్తున్నారు . అందుకే సంక్షేమానికి, అభివృద్ధికి నేను clarity ఇస్తున్నాను . సంక్షేమంలో ముఖ్యంగా విద్య వస్తుంది . అందరం కలిసి బడుగు వర్గాల వారిని మోసం చేస్తున్నాం .

అధ్యక్షా, ఈ సంక్షేమంలో ముఖ్యంగా విద్య వైద్యం వస్తుంది . ఈ యొక్క విద్యా వైద్యం బాగా ఉంది అందరూ బాగా చదువుకొని మన పిల్లలు విద్యావంతులై ఉద్యోగాలు చేసి ఆర్థికంగా బలపడ్డరోజు వారికి మిగతా రాజకీయ అవకాశాలు కూడా వస్తాయి . ఎప్పుడైతే రాజకీయ అవకాశాలు రావో రాజ్యాధికారం ఈ యొక్క బడుగు వర్గాల వారి చేతిలోకి రాదో అప్పటి వరకు ఈ విధంగానే ఉంటుంది అధ్యక్షా . కాబట్టి నేను ఈ సందర్భంగా స్వర్గస్థులై ఎక్కడ ఉన్నారో డా.బాబా సాహెబ్ అంబేద్కర్ గారికి మరియు నందమూరి తారక రామారావు గారికి నా హృదయపూర్వక పాదాభివందనాలు చేస్తున్నాను . ఎందుకంటే ఆ యొక్క మహాత్ముని వలన ఈనాడు దేశంలో రిజర్వేషన్ చట్ట సభలలో అంబేద్కర్ గారి మూలంగా కల్పించారు . N.T.Rama Rao గారి మూలంగా స్థానిక సంస్థలలో రిజర్వేషన్స్ కల్పించారు . కాబట్టి ఇంతో అంతో ఈనాడు బలహీన వర్గాల వారు ఎదుగుతున్నారంటే ఆ యొక్క మహనుభావుడి మూలంగానే అని నేను మనవి చేస్తున్నాను . అదే విధంగా ప్రతి ఒక్కరు ఆర్థికంగా బలపడాలి , అందరూ బాగా చదువుకోవాలి, వైద్య విద్యలో కూడా అందరూ ముందుకు రావాలని నేను మనవి చేస్తున్నాను .

అధ్యక్షా, ఇక ప్రభుత్వాలు, పెట్టుబడులు మరియు రక రకాల నిధులు కేటాయించడం గురించి చెబుతున్నారు . రక రకాల ఫిగర్లు ఉంటాయి, రక రకాల పేర్లు ఉంటాయి . ఒక్కొక్క ప్రభుత్వం ఒక్కొక్క పేరు పెట్టుకుంటుంది . వీళ్లు అధికారంలోకి వచ్చిన తర్వాత 2004-2005 లో రూ.300 కోట్లు కేటాయించారు . 2005-2006 లో మళ్లీ రూ.300 కోట్లు కేటాయించారు . ఆ తర్వాత 391 కోట్లు కేటాయించారు . ఆ తర్వాత రూ.540 లేక రూ.550 కోట్లు కేటాయించారు . ఇప్పుడు రూ.800 కోట్లు కేటాయించారు పోని ఇంకొక వంద కోట్లు అనుకోండి అప్పుడు రూ.900 కోట్లు అవుతాయి . కానీ అది ఎక్కడ, where is the implementation? Implementation జరుగడం లేదు . గతంలో కేటాయించిన కోట్ల రూపాయలను కూడా ఖర్చు చేయకుండా మిగిల్చారు . ఎందుకంటే సుధాకర్ రెడ్డిగారు అన్నారు అది వాస్తవం .

మ. 1.30

ఆనాడు నేను కూడా మ్యాగజైన్‌లో చదివాను. రాజీవ్ గాంధీ గారు అన్నారు. ఒక రూపాయి పేదవాడికి ఖర్చుపెడితే అక్కడి నుంచి వెళ్లే సరికి అది పదహారు పైసలే అవుతుంది అని. ఆ రకంగా వీళ్లు వేల కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నారే, అవి ఎంత వరకు చేరుతున్నాయి లబ్ధిదారులకు, ఈ హరిజన,గిరిజన బడుగు, బలహీన, వెనుకబడిన ముస్లీమ్ మైనారిటీ వర్గాల ప్రజలకు అని నేను అడుగుతున్నాను. లక్ష వేల కోట్లు కేటాయించారు. మరి 52 శాతం బి.సి.లు వుంటే, వారికి ఎంత పర్సెంటు కేటాయించారు. ఏ దమాషా పద్ధతిలో వీరికి కేటాయించారని నేను మనవి చేస్తూన్నాను. కాకపోతే ఒకసారి ఈ బడ్జెటు సమావేశంలో

మంత్రిగారు ఒక ప్రశ్నకు జవాబు ఇస్తూ చెప్పారు, ఇది అన్ని రంగాల్లో వుంది కదా, ఒక్క బి.సి.లకు ఒక్క సంక్షేమములోనే కాదు కదా, ప్రాజెక్టులు కడుతున్నాం, ఇంకా ఏమో చేస్తున్నాం . అన్నింటిలో కూడా బడుగు వర్గాల వారు వుంటారని. కాని ఎక్కడ వుంటారు? ఎక్కడికి చేరుతున్నాయి? ఇది కేవలం అంకెల గారడీ అని నేను మనవి చేస్తున్నాను. పేద విద్యార్థులు చదువుకోవడానికి స్కాలర్‌షిప్పులు లేక, హాస్టళ్లలో వసతులు లేక అల్లాడిపోతున్నారు. తమ రక్తాన్ని అమ్ముకుని ఫీజులు కడుతున్నారు. సంక్షేమమా ఇది? ఈనాటికి కూడా అరవై సంవత్సరాలైంది, స్వాతంత్ర్యమొచ్చాక కూడా ఒక విద్యార్థి చదువుకోలేక పోతున్నాడంటే వాడికి కావల్సిన అవసరాలు లభించడం లేదంటే ఎవరికి చెప్పుకోవాలి? కాబట్టి ఈ ప్రభుత్వానికి మీద్వారా మనవి చేసేదేమిటంటే, సంక్షేమానికి చాలా ప్రాముఖ్యత కల్పించాలి. అధిక నిధులు కేటాయించాలి. విద్యార్థులకు కావల్సిన వసతి గృహాలను ఏర్పాటు చేసి, ఈ నిరక్షరాస్యతను కూడా ఇంకా తగ్గించాలి. అందరు అక్షరాస్యులుగా వచ్చి, అన్ని రకాల హక్కులను వాళ్లు పొందిన రోజే రాజకీయంగానూ వారికి సమానత్వం రావాలని మీ ద్వారా ఈ సభాముఖంగా మనవి చేస్తున్నాను. మీద్వారా నేను ఈ ప్రభుత్వానికి, మా గౌరవ సభ్యులకు మనవి చేసేది ఏమిటంటే ఇది ప్రజాస్వామ్యం కాబట్టి, political equality, social equality and economical equality ఇవి సమానంగా అందరికి అందాలి. అందకుంటే రేపు పోరాటాలు చేయాల్సి వస్తుంది. ఉద్యమాలు చేయాల్సి వస్తుంది. ప్రజలు తిరుగుబాటు చేస్తారు. ఎందుకంటే ఇప్పటికే చాలా వ్యవధి అయిపోయింది. అరవై సంవత్సరాలు అయిపోయింది. ఒక తరం అయిపోతుంది. కాబట్టి భావి తరాల వారికి మరి మార్గదర్శకంగా వుండాలంటే ప్రభుత్వ పరంగా, ప్రజా ధనాన్ని ఈ రకంగా సంక్షేమం పేరుతో, అభివృద్ధి పేరుతో సక్రమంగా నేరుగా వాళ్లకు చేరే విధంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా నేను మీ ద్వారా ఈ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ, ఈ సదావకాశాన్ని కల్పించినందుకు ధన్యవాదాలు కూడా తెలియజేస్తూ సెలవు తీసుకుంటూన్నాను.

(అంతరాయం )

శ్రీ యం .ముఖేష్ గౌడ్ : గౌరవ సభ్యులు, యాదగిరి గారి ప్రసంగం ఎట్లా వుందంటే, ఇది అంతా మేధావుల సభ. కానీ గ్రామాలల్లో పబ్లిక్ మీటింగ్‌లో ఇచ్చినట్టుగా ఇచ్చారు స్పీచ్ ఇప్పుడైతే. (నవ్వులు ) అధ్యక్షా, సంక్షేమం పై మాట్లాడిన సభ్యులు శ్రీమతి మసాల పద్మజ గారు, గౌరవ సభ్యులు శ్రీనివాసులు గారు, రామి రెడ్డి గారు, తిప్పే స్వామిగారు, పద్మావతి గారు, సుబ్బారెడ్డి గారు, చుక్కా రామయ్య గారు చాలా మంది మట్లాడి వెళ్లిపోయిన ట్టున్నారు. (నవ్వులు ) చుక్కా రామయ్య గారు, లక్ష్మీదేవి గారు, సుధాకర్ రెడ్డిగారు,రమణా రెడ్డి గారు, మోహన్ రెడ్డి గారు మరియు పోగాకు యాదగిరిగారు. చాలా సంతోషం . సభ్యులు మాట్లాడుకుంటూ.

(అంతరాయం, నవ్వులు )

బడుగు బలహీన వర్గాలకు, వాళ్లకు మీ మీద వుండే నమ్మకమే మమ్ములను ఈరోజు అధికారం లోనికి తెచ్చింది.( చప్పట్లు ) అధ్యక్షా, సభ్యులు వారి యొక్క అభిప్రాయాలు, సూచనలు, విమర్శలు కూడా చేశారు. వారికందరికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలుపుకుంటూ,

(అంతరాయం )

అంత ఎందుకు సమాజంలో తద్వారా వచ్చే అంతరాలు మన అందరికి తెలుసు. ఈ అంతరాలను కొంత మేరకు తగ్గించాలంటే ఆ, యా వర్గాలపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం వుంది. ఆ బాటలోనే మన గౌరవ ముఖ్య మంత్రి గారు, డాక్టర్ వై.యస్.రాజశేఖరరెడ్డి గారు ఏ పార్టీ మరియు ఏ ముఖ్యమంత్రి గారు చేయనటువంటి విధంగా వెనుకబడిన తరగతుల వారికి చేస్తున్న సంగతి రాష్ట్ర

ప్రజలకందరికి తెలుసు. వెనుక బడిన తరగతుల సంక్షేమ పథకాలు అయినటువంటి విద్య, శిక్షణ, సామాజిక సమైక్యత, ఆర్థికాభివృద్ధి. 2007-08 వ సంవత్సరానికి ప్రభుత్వం రూ. 562.00 కోట్ల బడ్జెటు వివిధ సంక్షేమ పథకాల క్రింద విడుదల చేయడం జరిగింది. మొత్తం బి.సి. హాస్టళ్ల రాష్ట్రంలో 1,429 అందులో బాలురకు చెందినవి 1,102. బాలికలకు చెందినవి 327. మొత్తం విద్యార్థులు 1,73157 మంది 2007-08 వ సంవత్సరానికి అడ్మిషన్లు పొందినారు. సభలో చుక్కారామయ్య గారు లేరుగాని, ఆయన చాలా విషయాలు చెప్పారు, చాలా మంచి సూచనలు కూడా చేశారు గాని, మా వర్షన్ కూడా ఆయన గారు విని వుంటే బాగుండేది. మార్చి 2007 వ సంవత్సరంలకు 25,947 మంది పదవ తరగతి పబ్లిక్ పరీక్షకు హాజరైనారు. అందులో 20,334 మంది ఉత్తీర్ణులైనారు, వీరి శాతం 78 శాతం. అదే రాష్ట్ర ఉత్తీర్ణతా శాతం 71 శాతం . డైట్ ఛార్జీల విషయంలో గత ప్రభుత్వంలో ఒకసారి ఏదో పెంచారు. కానీ ఇప్పుడు మేము డైట్ ఛార్జీలు మూడవ తరగతి నుంచి ఏడవ తరగతి వరకూ రూ. 270/- ల నుండి రూ. 338/- లకు, ఎనిమిదవ తరగతి నుంచి పదవ తరగతి వరకూ రూ. 330/- ల నుండి రూ. 412 /- లకు 2006-07 వ సంవత్సరలో 25 శాతం పెంచడం జరిగింది. అలాగే రాబోయే సంవత్సరం నుంచి కూడా ఈ డైట్ ఛార్జీల విషయము గురించి చాలా మంది సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. రాబోయే సంవత్సరం నుంచి కూడా మూడవ తరగతి నుంచి ఏడవ తరగతి వరకూ 40 శాతం మరియు ఎనిమిదవ తరగతి నుంచి పదవ తరగతి వరకూ 30 శాతం పెంచడం జరిగింది. ఈ డైట్ ఛార్జీ లు పెంచడం వలన 1,429 హాస్టళ్లలో వున్న 1,73,150 విద్యార్థులకు లాభం చేకూరుతుంది. మొత్తం 1,429 బి.సి. హాస్టళ్లకు గానూ 759 బి.సి. హాస్టళ్లు ప్రభుత్వ భవనాలలో వున్నాయి. 166 భవనాలు ఇంకా నిర్మాణంలో వున్నాయి. మిగితా 504 బి.సి. భవనాలు త్వరలోనే అంచెలంచెలవారిగా నిర్మించడం జరుగుతుంది. చాలా మంది సభ్యులు అదనపు బాత్ రూంల నిర్మాణం గురించి ప్రస్తావించారు, ఈ ఆర్థిక సంవత్సరానికి గానూ అదనపు బాత్ రూంల నిర్మాణానికి మరియు నాలుగు జతల బట్టలు ఒక్కో విద్యార్థికి అదనంగా ఇవ్వాడానికి నిర్ణయం జరిగింది. అలాగే ప్రతి సంవత్సరం కూడా, ఎప్పుడు హాస్టళ్ల చరిత్రలో ఇటువంటిది లేకుండా, విద్యార్థికి ఒక సెట్ చొప్పున బెడ్డింగ్ మెటీరియల్ కూడా ఇవ్వాలని నిర్ణయించడం జరిగింది. పోతే 31 రెసిడెన్షియల్ స్కూల్స్ బి.సి. లకు సంబంధించినవి వున్నాయి. అందులో ఇరవై బాలురకు, పదకొండు బాలికలకు సంబంధించిన స్కూల్స్.

మ.1.40

అందులో 20 మంది బాలురు, 11 మంది బాలికలు. ఇందులో విద్యార్థులు 12,240 మంది. మార్చి 2007 లో జరిగిన 10 వ తరగతి పబ్లిక్ ఎగ్జామ్సులో 2,190 మంది విద్యార్థులు హాజరయ్యారు. అందులో 2,180 మంది విద్యార్థులు ఉత్తీర్ణ లయ్యారు. అంటే కేవలం 10 మంది మాత్రమే ఫెయిల్ కావడం జరిగింది. మిగిలిన పూర్తి విద్యార్థులు పాస్ కావడం జరిగింది. ఇది 99.54%. రాష్ట్రంలో ఉత్తీర్ణతా శాతం 71%. ముఖ్యమంత్రి గారు కొత్తగా ప్రవేశపెట్టిన బిసి రెసిడెన్షియల్ స్కూల్సులో మౌలిక సదుపాయాలు పెంచి, ప్రతి స్కూలులో బిసి, ఎస్సి, ఎస్టిలను 11 వేల మందిని చేర్చుకోడానికి నిర్ణయించడం జరిగింది. బిసి రెసిడెన్షియల్ స్కూల్సు 20కి ప్రభుత్వ భవనాలున్నాయి. మిగిలిన 11 ప్రైవేటు భవనాలలో ఉన్నాయి. 6 నిర్మాణ దశలో ఉన్నాయి. మరో 5 ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయడం జరుగుతుంది.

ఆర్థిక ఫలితాలు అందరికీ సమానంగా అందాలంటే, అందరికీ విద్య అవసరం. అందువల్లనే ముఖ్య మంత్రి గారు, ప్రభుత్వమూ విద్యకు అత్యంత ప్రాధాన్యత నిచ్చారు. ఇందులో భాగంగా అర్హత కలిగిన ప్రతి విద్యార్థికి శాచ్యురేషన్ పద్ధతి మీద పోస్టు మెట్రిక్ స్కాలర్‌షిప్పులు మరియు ట్యూషన్ ఫీ రీయింబర్సుమెంటు ఇస్తున్నాము. పోస్టుమెట్రిక్ స్కాలర్‌షిప్పులను శాంక్షను చేయడానికి తల్లిదండ్రుల ఆదాయ పరిమితి జనరల్ కోర్సులకైతే రూ.33,500 ఉండేది గతంలో. ప్రొఫెషనల్ కోర్సులకి రూ.44,500 మించకుండా ఉండేది.

ముఖ్యమంత్రి గారు శాచ్యురేషన్ పద్ధతిలో ఎస్‌సి, ఎస్‌టిలకు ఎట్లా వుందో అట్లాగే బిసి విద్యార్థులకు కూడా శాచ్యురేషన్ పద్ధతిలో ఒక లక్ష రూపాయలు పెట్టాలని నిర్ణయించారు. మన రాష్ట్రంలోని బిసి విద్యార్థులు భారత దేశంలోని ఇతర రాష్ట్రాలలో ఎక్కడైనా చదువుతున్నప్పటికీ పోస్టు మెట్రిక్ స్కాలర్‌షిప్పులు ఇవ్వాలని నిర్ణయించడం చాలా గొప్ప నిర్ణయం.

అలాగే వృత్తి విద్యాకోర్సులలో విద్యార్థులకు రూ.525 నుంచి డైరెక్టుగా రూ.965 కు పెంచడానికి తీసుకున్నది చారిత్రాత్మక నిర్ణయం. పి.జి. కోర్సు విద్యార్థులకు రూ.525 నుంచి రూ.685 ఇవ్వాలని నిర్ణయించడం జరిగింది. డిగ్రీ ఇంటర్ విద్యార్థులకు వచ్చే విద్యాసంవత్సరం నుంచి మొదటి సంవత్సరం రూ.400 నుంచి రూ.520 ఇవ్వాలని నిర్ణయించడం జరిగింది. వృత్తి విద్య మరియు పి.జి. కోర్సులకు నెలకు రూ.250 నుంచి రూ.445 కు పెంచడం జరిగింది. వచ్చే విద్యా సంవత్సరం నుంచి మొదటి సంవత్సరం రూ.325 ఇవ్వాలని నిర్ణయించడం జరిగింది. డే స్కాలర్ విద్యార్థులకు హాస్టల్‌లో ఉండకుండా కళాశాలకు 5 కిలోమీటర్ల పరిధిలో ఉన్న వారికి డేస్కాలర్‌షిప్ మంజూరు చేయడం జరిగింది. పి.జి. వృత్తి విద్యార్థులకు రూ.330 నుంచి రూ.430 కి పెంచడం జరిగింది. డిగ్రీ విద్యార్థులకు రూ.185 నుంచి రూ.230 కి పెంచడం జరిగింది. ఇంటర్మీడియెట్, డిగ్రీ విద్యార్థులకు రూ.140 నుంచి రూ.185 ఇవ్వాలని నిర్ణయించడం జరిగింది. ఈ నిర్ణయంతో 12 లక్షల మంది ఎస్‌సి, ఎస్‌టి విద్యార్థులకు లబ్ధి చేకూరుతుందని తెలియజేసుకుంటున్నాను. పోస్టు మెట్రిక్ స్కాలర్‌షిప్పులు కొరకు 2003-04 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం రూ.77.23 కోట్లు కేటాయించగా మా ప్రభుత్వం 2007-08 లో డైరెక్టుగా రూ.2,600 కోట్లు కేటాయించడం జరిగింది. శాచ్యురేషన్ పద్ధతిలో గౌ.ముఖ్యమంత్రి గారు చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారు. వారు ఈ రోజు బిసి విద్యార్థుల తల్లిదండ్రులలో చిరస్థాయిగా నిలిచిపోతారని తెలియజేస్తున్నాను. శాచ్యురేషన్ పద్ధతిలో మేము ప్రతిపాదించింది రూ.341 కోట్లు. ఇది గత ప్రభుత్వం కంటే ఈ ప్రభుత్వానికి వచ్చేక చేసింది 350% ఎక్కువ అని తెలియజేసుకుంటున్నాను. చాలామంది బిసిలకు స్కాలర్‌షిప్పు లేకుండా ఉండేవారు. ఇంజనీరింగు విద్యార్థులకు రూ.10 వేలు ఇస్తున్నారు. పి.జి. విద్యార్థులకు రూ.2 వేలు ఇస్తున్నారు. డిగ్రీ వారికి రూ.1000 ఇస్తున్నారు. ఇంటర్మీడియెట్ వారికి రూ.750 ఇస్తున్నారు. అది కూడా కట్టుకోలేక చాలా మంది విద్యార్థులు చదువుకోలేక, డబ్బు లేక వాపస్ పోయిన సందర్భాలు చాలా ఉన్నాయి. ఆ విషయాన్ని బి.సి. మంత్రి, బి.సి. కమిటీ, రఘువీరారెడ్డి గారు, ధర్మాన ప్రసాదరావు గారు అధ్యయనం చేసి, ముఖ్యమంత్రి గారికి తెలియజేయడం జరిగింది. ఎస్‌సి, ఎస్‌టిలకు ఎలా ఇస్తున్నారో అదే విధంగా బిసి విద్యార్థులకు కూడా ఇవ్వాలని కోరడం జరిగింది. ఆ పరిణామంతో వైద్య విద్యార్థులకు రూ.34 వేలు స్కాలర్‌షిప్పులు, రూ.55 వేలకు ఒక్క పైసా జేబులోంచి పెట్టకుండా ప్రభుత్వమే చెల్లించేటట్లు ఇస్తున్నాము. ఇంజనీరింగు విద్యార్థులకు రూ.10 వేలు మాత్రమే ఇచ్చేవారు. దానిని రూ.26 వేలు చేసి, ఖచ్చితంగా ఇస్తున్నాము. దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా ఇస్తున్నాము. అందుకోసమే అన్నాను, ముఖ్యమంత్రి గారు బి.సి. విద్యార్థుల తల్లిదండ్రుల హృదయాలలో చిరస్థాయిగా ఉండిపోతారని.

పిజి విద్యార్థులకు రూ.2000 ఇస్తున్నారు. ఈసారి రూ.5000 ఇవ్వడం జరుగుతోంది. డిగ్రీ విద్యార్థులకు రూ.1000 ఇస్తున్నారు. అది ఈ రోజు రూ.2500 ఇస్తున్నాము. ఇంటర్ విద్యార్థులకు రూ.750 నుంచి రూ.1500 ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాము. ట్యూషన్ ఫీజు రీయింబర్సుమెంటు గత 3-4 సంవత్సరాలలో కేవలం రూ.18.45 కోట్లు కేటాయించగా మా రాజశేఖర రెడ్డి గారి నాయకత్వంలో ప్రభుత్వం వచ్చేక 2007-08 కి రూ.62 కోట్లు కేటాయించడం జరిగింది. ఈ సంవత్సరం శాచ్యురేషన్ నిర్ణయంతో ఎవరూ ఊహించనంతగా రూ.159 కోట్లు ట్యూషన్ ఫీజు రీయింబర్సుమెంటు కోసం ప్రభుత్వం కేటాయించింది. 2003-04 లో ఇచ్చిన దానికంటే 2008-09 కి ఇస్తున్నది 766% ఎక్కువ.

అట్లాగే ప్రస్తుతం ఉన్న స్టడీ సర్కిల్సు 8లో సీట్ల సంఖ్యను, వసతులను పెంచాలని నిర్ణయించడం జరిగింది. అఖిల భారత సర్వీసులకు, సర్వీసు కమిషన్ ఎగ్జామినేషన్సుకు, ఇతర పోటీ పరీక్షలకు, ఇతర సంస్థలు నిర్వహించే పోటీ పరీక్షలలో ప్రతిభ మేరకు మెరుగుపరచడానికి వెనుకబడిన తరగతులకు కోచింగ్ తరగతులను బిసి విద్యార్ధులకు ప్రత్యేకంగా నిర్వహించే పథకాన్ని ప్రవేశపెట్టింది. 2007-08 లో కొత్త కోర్సులు చేర్చడం జరిగింది. కంప్యూటర్, హ్యూమన్ రిలేషన్సు, మెడికల్ ట్రాన్స్‌క్రిప్షనులను చేర్చడం జరిగింది. ఈ స్టడీ సర్కిల్సు వరంగల్, అనంతపూర్, హైదరాబాదు, మహబూబునగరు, విశాఖపట్నం, ఖమ్మం, రాజమండ్రిలలో నడుస్తున్నాయి. ప్రణాళికాబద్ధంగా ఇతర జిల్లాలలో కూడా తీసుకోవాలనే ఉద్దేశ్యంతో ఉన్నాము.

ము. 1.50

2008-09 లో స్టడీ సర్కిల్ నిర్మాణం కోసం రూ.510 కోట్లు సమ కూర్చడం జరిగింది. Integrated Welfare Hostels SC, ST, BC విద్యార్థులకు సమానమైన సదు పాయాలు కల్పించాలని Integrated Welfare Hostel complexని నిర్మించదలిచాము. బి.సి. వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌కి ఒక కోటి ఆర పై ఎనిమిది లక్షలతో 40 ఇంటిగ్రేటెడ్ హాస్టల్స్‌ని సాంక్షన్ చేయడం జరిగింది. ఈ ఇన్‌టిగ్రేటెడ్ హాస్టల్స్ విద్యార్థులకు ఇంటి వాతావరణం తలపించే విధంగా ఉంటాయని తెలియజేస్తున్నాను. గౌరవనీయ ముఖ్యమంత్రి గారు ఇచ్చిన మాట ప్రకారం ప్రతి నియోజకవర్గానికి ఒక బాలికల హాస్టల్ ఇవ్వడం జరిగింది. దీని కోసం రూ.21కోట్ల 31లక్షలు కేటాయించడం జరిగింది. అందులో భాగంగా ఇప్పటికి ఎనిమిది కాలేజీ హాస్టల్స్‌ని రిలీజ్ చేయడం జరిగింది. గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, నిజామాబాద్, కర్నూల్ లలో ఒక్కో హాస్టల్‌ని ఇవ్వడం జరిగింది. కాస్మోటిక్ ఛార్జీలు తక్కువగా ఉన్నాయని రూ. 20 నుండి రూ.50లకు బాలురకు పెంచడం జరిగింది. బాలికలకు రూ. 25 నుండి రూ.75లకు పెంచడం జరిగింది. ఈ కాస్మోటిక్ ఛార్జీలకు గత ప్రభుత్వ హయాంలో రూ.3 కోట్ల 25 లక్షలు కేటాయించగా 2008-09 సంవత్సరానికి రూ. పది కోట్లు కేటాయించామని తెలియజేస్తున్నాను. అద్దె బకాయిల విషయం మా దృష్టికి రావడం జరిగింది. గత ప్రభుత్వం రూ.3 కోట్ల 25 లక్షలు కేటాయిస్తే, ఈ రోజు మేము 2008-09వ సంవత్సరానికి గాను రూ. 6 కోట్ల 3 లక్షలు కేటాయించడం జరిగింది. మెయింటెనెన్స్ సప్లై కోసం గత ప్రభుత్వం 2003-04వ సంవత్సరంలో రూ. 15కోట్ల 14 లక్షలు కేటాయించగా, మా ప్రభుత్వం 2007-08వ సంవత్సరంలో రూ.12కోట్ల18 లక్షలు, 2008-09వ సం వత్సరానికి గాను రూ.23 కోట్లు కేటాయించడం జరిగింది.

(అంతరాయం)

బి.సి. విద్యార్థులకు అదనంగా వసతులు కల్పించాలని నిర్ణయించడం జరిగింది. రెండు జతలకు బదులు నాలుగు జతల యూనిఫామ్స్ ఇవ్వాలని నిర్ణయించడం జరిగింది. ప్రతి విద్యార్థికి ఒక బెడ్ షీట్, కార్పెట్‌తోబాటు ఒక సెట్ సామాగ్రిని కూడా ప్రస్తుత సంవత్సరంలో ఇవ్వాలని నిర్ణయించడం జరిగింది. ఒక జతకి రూ. 20 నుండి 40 రూపాయలు పెంచాము. చాలా మంది సభ్యులు రీపేర్స్ గురించి అడిగారు. రేపేర్స్‌కి గత ప్రభుత్వం 2003-04 సంవత్సరంలో కేవలం రూ.23 లక్షలు మాత్రమే కేటాయించగా మన ప్రభుత్వం వచ్చిన తరువాత 2007-08 సంవత్సరంలో రూ. 2.80 కోట్లు కేటాయించడం జరిగింది. ఈ రోజు హాస్టళ్ల బాట కార్యక్రమాన్ని దృష్టిలో పెట్టుకొని అందరు శాసనసభ్యులు చెప్పిన అంశాలను దృష్టలో పెట్టుకొని రూ. 14కోట్ల25 లక్షలు కేటాయించడం జరిగింది. ఒకటి, రెండవ తేదీల్లో ఈ హాస్టల్ సంక్షేమ బాటకి ప్రభుత్వం పిలుపు ఇచ్చింది. ఇంకా ఒక్క డిపార్ట్‌మెంట్‌లోనే కాక ఎస్.సి. ఎస్.టి. మైనారిటీస్ డిపార్ట్‌మెంట్‌లో కూడా అదనంగా కేటాయించారు. చాలా మంది సభ్యులు పర్యవేక్షణలో జరుగుతున్న లోపాల గురించి చెప్పారు.

20.3.2008 న Group of Ministers బి.సి.లకు ఉద్దేశించిన ప్రస్తుత కార్యక్రమాల్లో ఉన్న లోపాలను రెగ్యులర్‌గా పర్యవేక్షించడానికి , మానీటర్ చేయడానికి స్టడీ చేస్తున్నారు. ఇక కార్పోరేషన్ విషయాన్ని పల్లె రఘునాథ రెడ్డి గారు అడిగారు. 2005-06, 2006-07 సంవత్సరానికి టర్మ్‌లోన్స్ రూ. 4కోట్ల 94లక్షలు, బ్యాంక్ లోన్స్ రూ.17.29 లక్షలు, బెనిఫిషరీ కాంట్రిబ్యూషన్ రూ.1.47 లక్షలు మొత్తం రూ. 24.70 కోట్లు. 2007-08వ సంవత్సరంలో రూ.3.91 కోట్లు, బ్యాంక్ లోన్ రూ.13.51 కోట్లు, బెనిఫిషరీ కాంట్రిబ్యూషన్ రూ. 1.93 కోట్లు మొత్తం 85 టర్మ్‌లోన్స్, 30.80 బ్యాంక్ కలోన్స్ బెనిఫిషరీలు 1.40 మొత్తం కలుపుకొని 44.05 అని చెప్పడం జరిగింది. సుధాకరరెడ్డి గారు సక్రమంగా అందజేసి నిజమైన లబ్ది దారులకు అందేట్లు చూడాలని అన్నారు. తప్పకుండా చేస్తామని తెలియజేస్తున్నాను. వెంకటరమణారెడ్డి గారు కూడా కొన్ని సూచనలు చేశారు.

( కొంత మంది సభ్యులు చాలు, చాలు అంటూ నినాదాలు చేశారు.)

బి.సి.లు అంటే బ్యాక్‌వర్డ్ క్లాసెస్ అనే కాదు. ఆర్థికంగా వెనుకబడి ఉన్నందుకే బి.సి.లు అంటారే తప్ప మేము పనిలో పవిత్రత, అభిమానము వంటి వాటిలో ఎక్కడా వెనుకబడి లేమన్న విషయాన్ని తెలియజేస్తున్నాను. మన ప్రియతమ నాయకుడు వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారు బి.సి.లను ఆర్థికంగా, విద్యా పరంగా రాజకీయంగా అభివృద్ధి చేస్తే, వారిలోని వెనుకబాటు తనం పోతుందని పెక్కు సందర్భాల్లో చెప్పి పక్కా ప్రణాళికతో ముందుకు వెళుతున్నాము. ఇప్పటివరకు భారత దేశ చరిత్రలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా బి.సి.ల అభివృద్ధికి నిస్వార్థంగా మన ముఖ్యమంత్రి పనిచేస్తున్నారని తెలియజేస్తున్నాను. అలాగే బి.సి. ఉద్యోగులకు ప్రమోషన్స్‌లో రిజర్వేషన్స్ వర్తింపజేయాలని కేంద్రానికి లేఖ వ్రాసిన ఏకైక ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారని తెలియ జేస్తున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

మ. 2.00

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి:- అధ్యక్షా, ఈ డిస్కషన్ గురించి ఆలస్యం అవుతోంది . మీరు పర్మిషన్ ఇస్తే సోషల్ వెల్ఫేర్ గురించి మాట్లాడ వలసి ఉంది . తర్వాత క్లారిఫికేషన్స్ ఉంటాయి . దయచేసి విద్యార్థుల గురించి ప్రశ్నలు అయ్యాయి, దానిపై డిస్కషన్ వచ్చింది . అందరి అభిప్రాయాలు చెప్పారు . ఇక సోషల్ వెల్ఫేర్ గురించి ఇవ్వండి .

శ్రీ పి. సుభాష్ చంద్రబోస్:- అధ్యక్షా, సాంఘిక సంక్షేమానికి సంబంధించిన విషయాన్ని మాట్లాడేందుకు అవకాశం ఇచ్చినందుకు నేను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను . షెడ్యూల్డ్ కులాల వారి ఆశలు, వారి అభివృద్ధికి, సంక్షేమానికి గాను, ఈ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని, అలాగే ఆ విద్యార్థుల యొక్క అభివృద్ధికి, ప్రగతికి ప్రభుత్వం ఎంచుకొన్న మార్గాలు అన్నీ కూడా సభలో దాదాపు ప్రతిరోజు ఏదో ఒక రూపంలో ప్రసంగాలుగా రావడం జరుగుతోంది . దానికి సవివరంగా నేను సమాధానం చెప్పడం జరిగింది . గౌరవ సభ్యులు అందరు కూడా ఇప్పుడు సాచురేషన్ మోడ్‌లో ఉన్నారు మేం ఏ విధంగా చేస్తామని. కాని ముఖ్యమైన ఐటమ్స్ అన్నీ కూడా గౌరవ సభ్యుల దృష్టికి తీసుకురావడానికి కనీసం ఒకటి రెండు ఐటమ్స్‌నైనా సభ దృష్టికి తీసుకు రావడానికి నేను ఈ రోజు ప్రయత్నం చేస్తాను .

ఈ సాంఘిక సంక్షేమ శాఖలో విద్యాభివృద్ధి, వారి ఆర్థిక అభివృద్ధి, హక్కుల పరిరక్షణ, ప్రొటెక్షన్ ఆఫ్ సివిల్ రైట్స్ యాక్ట్, ప్రివెన్షన్ ఆఫ్ అట్రాసిటీస్ యాక్టు రెండూ కూడా అమలు చేయడం, స్పెషల్ కాంపోనెంట్ ప్లాన్ క్రింద వారికి కేటాయించిన నిధులన్నీ సక్రమంగా ఖర్చు చేయబడుతున్నాయా లేదా అని చూడాలి. ఆ కేటాయింపులు కానీ వినియోగం కానీ సక్రమంగా జరుగుతోందా లేదా అని మనం గమనించాలి . అదే ఈ

శాఖ యొక్క ప్రధానమైన లక్ష్యం అని తమ దృష్టికి తీసుకు వస్తున్నాను . హాస్టల్స్‌కు అవసరమైన ఆశ్రమ నిర్వహణ, బెడ్డింగ్ మెటీరియల్స్, కాస్మెటిక్స్ చార్జీలు, డైట్ చార్జీలు అన్నీ కూడా బి.సి వెల్ఫేర్ మినిస్టర్ గారు ఏ విధంగా చెప్పారో, యస్.సి వెల్ఫేర్ మినిస్టర్ గారు ఏ విధంగా చెప్పారో ఇక్కడ కూడా అదే విధంగా కొనసాగుతున్నాయి . ప్రత్యేకంగా తమ దృష్టికి తెచ్చే విషయమేమిటంటే మా ప్రభుత్వం వచ్చిన తర్వాత, డా.రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తర్వాత ఈ డైట్ చార్జీలు అన్నవి 2006 వ సంవత్సరంలో 25 శాతం పెంచడం జరిగింది . దాదాపుగా ఏడు సంవత్సరాల అనంతరం దానిని పెంచడం జరిగింది . ఎవరూ ఎప్పుడు కూడా ఈరోజు పెద్ద పెద్ద మాటలు చెబుతున్న వారు ఎవరూ ఈ విషయమై కనీసం ఒక్క రోజు కూడా ఆలోచించలేదు . అంటే ఈ డైట్ చార్జీలు పెంచాలనే ఆలోచనే వారు చేయలేదు . విద్యార్థుల కోర్కెలను తీర్చాలని దళిత సంఘాలు కాని ఎవరూ అనుకోలేదు . ఆనాడు శాసన సభలో దళిత వర్గాలకు చెందిన శాసన సభ్యులు కూడా. పెద్ద ఎత్తున దాని మీద వారు ఆనాడు ఆందోళన చేసినప్పటికి కూడా ఏ మాత్రం ఈ విషయంపై లక్ష్యం పెట్టలేదు . మేం అధికారంలోకి రాగానే ఈ డైట్ చార్జీలు 25 శాతం పెంచడంతోపాటు ఇప్పుడు మూడవ తరగతి నుంచి ఏడవ తరగతి వరకు 40 శాతం, ఎనిమిదవ తరగతి నుంచి పదవ తరగతి వరకు 30 శాతం దాదాపుగా 65 శాతం ఈ చార్జీలను పెంచాము . అంటే ఇది ఈ సాంఘిక సంక్షేమ శాఖ చరిత్రలోనే గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ విధమైన ఒక మంచి నిర్ణయం చేశారని ఈ సందర్భంగా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను .

ఇందాక మసాల పద్మజ గారు మాట్లాడారు. పోస్టు మెట్రిక్ స్కాలర్‌షిప్స్ నిమిత్తం చాలా తక్కువ కేటాయిస్తున్నామని అన్నారు. ఒకసారి మీరు పరిశీలించండి. మనం ఈ పోస్టు మెట్రిక్ స్కాలర్‌షిప్పుకు ఎంత కేటాయిస్తున్నామో చూడండి. దీని మంజూరు విషయంలో ఆదాయం లిమిట్‌ను పెంచడం జరిగింది. ఇదివరలో రూ. 38 వేలు వుండేది. అది ఇప్పుడు రూ. ఒక లక్షకు పెంచడం జరిగింది. అంతేగాకుండా, ఈ స్కాలర్ షిప్పు మంజూరు విషయంలో తగు జాగ్రత్తలు తీసుకుంటున్నాము. అందులో రెండు సార్లు డ్రా చేయడం కాని, బోగస్ క్లైమ్స్ ఏవీ లేకుండా వుండేందుకు గాను, ఒక సాఫ్ట్ వేర్ ప్యాకేజీని డెవెలప్ చేసి అన్ని జిల్లాలలో కూడా ఈ విధానాన్ని అమలు చేయడం ద్వారా ఎక్కడా అవినీతి జరుగకుండా చేయవచ్చు. ఇదివరకు ఈ విషయంలో కుంభకోణం ఉండేది. ఒకప్పుడు రూ. 100 కోట్లు కుంభకోణం జరిగింది. నేడు అలాంటి వాటికి అవకాశం లేకుండా వుండాలన్న ఆలోచనతో, ఈ రోజు ఈ చక్కని సాఫ్ట్ వేర్ ప్యాకేజీని తయారు చేయడం జరిగిందని తెలియజేస్తున్నాను.

ఈ రోజు మేము, మా ప్రభుత్వం ఎంత పెద్ద ఎత్తున ఈ పోస్టు మెట్రిక్ స్కాలర్‌షిప్పు ఇస్తున్నదో ఒక చిన్న ఉదాహరణ తమ దృష్టికి తెస్తున్నాను.

ఈనాడు కమర్షియల్ పైలట్ ట్రయినింగ్ కోర్సులు అనేవి వున్నాయి. నలుగురు విద్యార్థులకు ఆ కోర్సుల నిమిత్తం మేము పెద్ద ఎత్తున అమౌంటును మంజూరు చేయడం జరిగింది. వారి పేర్లు. హైదరాబాదుకు చెందిన పండు కోలందివేలు అనే విద్యార్థికి రూ. 13 లక్షల 88 వేలు మంజూరు చేయడం జరిగింది. హైదరాబాదుకు చెందిన ఎ. అరుణ్‌కుమార్ అనే విద్యార్థికి రూ.6 లక్షల 46 వేలు మంజూరు చేయడం జరిగింది. ఆదిలాబాదుకు చెందిన ఎన్.శ్రీనివాస్ అనే విద్యార్థికి రూ.12 లక్షల ఎనభై వేలు మంజూరు చేయడం జరిగింది . హైదరాబాదుకు చెందిన కుమారి నళినీ ప్రియ అనే విద్యార్థినికి రూ. 21 లక్షల 32 వేలు మంజూరు చేయడం జరిగింది . ఎంత పెద్ద ఎత్తున విద్యార్థులకు అందరికీ స్కాలర్‌షిప్స్ మంజూరు చేస్తున్నామో ఒకసారి తమరు సమీక్ష చేయాలి .

2003-2004 సంవత్సరంలో 2 లక్షల 76 వేల 588 మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ ఇస్తే 2007-08 లో 4 లక్షల 59 వేల 658 మంది విద్యార్థులకు ఇవ్వడం జరిగింది . 2003-04 వ సంవత్సరంలో కేవలం రూ. 169 కోట్లు మాత్రమే ఈ పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్స్‌కు మంజూరు చేయడం జరిగింది. రాబోయే సంవత్సరం అంటే 2008-09 సంవత్సరానికి రూ. 603 కోట్ల రూపాయలు మంజూరు చేస్తున్నాము . అంటే రూ. 169 కోట్లు ఎక్కడ, 603 కోట్ల రూపాయలు ఎక్కడ ? ఇంత పెద్ద ఎత్తున గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ స్కాలర్ షిప్స్‌ను మంజూరు చేశారు . ఆ విషయమై ఒకసారి సభ్యులను ఆలోచించవలసిందిగా కోరుతున్నాను, తమరు పరిశీలించవలసిందిగా కోరుతున్నాను . అంతే కాకుండా ముఖ్యమంత్రిగారు ఒక ఆర్డర్ ఇచ్చారు . ఈ వసతి గృహాలన్నీ కూడా కేవలం భోజనాలు పెట్టే సత్రాలుగా ఉండకూడదు అని అవి విద్యా వ్యవస్థను పటిష్ట పరిచే దిశగా కార్యక్రమాలు తీసుకోవాలనే ఉద్దేశ్యంతో వారు ఆర్డర్ కూడా ఇచ్చారు . All hostels should be treated as a special schools. అంటే హాస్టల్స్‌లో ఉన్నటువంటి విద్యార్థులందరికీ కూడా స్కూల్స్‌లో ఏ విధంగా కోచింగు ఇస్తున్నారో ఇక్కడ కూడా అదే విధంగా కోచింగు ఇవ్వాలని, ట్యూటర్స్‌తో పాటు అవసరమైన చోట్ల అక్కడ విద్యా వాలంటీర్సును కూడా నియమించాలని ఆలోచించడం జరిగింది . దాదాపుగా ఈ సంవత్సరం 4 వేల 973 మంది విద్యా వాలంటీర్సును ఈ హాస్టల్స్‌లో నియమించడం జరిగింది అన్న విషయాన్ని తమ దృష్టికి తీసుకు వస్తున్నాను.

మ. 2.10

ఇక కన్‌స్ట్రక్షన్ విషయం ఒకసారి మనము చూసుకున్నట్లయితే, వాళ్ల హయాములో అంటే ఎన్నికల ముందు 515 హాస్టల్స్‌కి కేవలం శాంక్షన్ ఇచ్చారు తప్ప, ఫండ్స్ మాత్రం రిలీజ్ చేయలేదు. ముఖ్యమంత్రిగారు అధికారంలోకి వచ్చినవెంటనే, ఆ నిధులను కూడా మంజూరు చేయడం జరిగింది. అంతేకాకుండా భోగస్ ఎన్‌రోల్‌మెంట్స్ జరుగుతున్నాయి, ఒకసారి పరిశీలన చేయండని కోరుచున్నాను . ఉదయమే ఇక్కడ చర్చకు రావడం జరిగింది. అందుచేతే, స్థానిక సంస్థలకు కూడా అధికారాలు యివ్వడం, వారు నిరంతరం పరిశీలన చేయడానికి, అక్కడ ఉన్న మండల పరిషత్తు అధ్యక్షులనుగాని, జిల్లా పరిషత్తు సభ్యులనుగాని, మండల పరిషత్తు సభ్యులను, సర్పంచ్‌లను, స్కూల్ హెడ్ మాస్టర్స్ అందరితో కూడా కమిటీస్ వేసి, అనునిత్యం మీరు దీనిని పరిశీలన చేయండి, పరిశీలించండి. ఎక్కడా కూడా భోగస్ ఎన్‌రోల్‌మెంట్ లేకుండా చెయ్యండని వారికి అధికారాలు ఇవ్వడం జరిగింది. బయోమెట్రిక్ సిస్టం కూడా ఇంప్లిమెంట్ చెయ్యాలని ఆలోచిస్తున్నాము.

ఈ విధంగా చూడడమే కాకుండా విద్యార్థులందరికీ కూడా హయ్ కార్డ్స్ ఇచ్చాము. హయ్ కార్డ్ అంటే Health Economic and identity Cards, ఇవి యిస్తూ, ఏ విద్యార్థికూడా వారికి ఏమైనా అనారోగ్యం కలిగినప్పుడు ఎంత ఖర్చైన వెనుకాడకూడదనే ఖచ్చితమైన ఆదేశాలు ఇచ్చాము. డెప్యూటి డైరెక్టర్ స్థాయిలో రూ.5000 వరకూ వెంటనే మంజూరు చేయడానికి, ఇంకా అవసరమైతే కమీషనర్‌గారిని కంటాక్ట్ చేసుకోవడం. ఈమధ్య జరిగిన ఒకటి, రెండు ఇన్సిడెంట్స్ చెపుతాను అధ్యక్షా. నెల్లూరు జిల్లాలో ఒక విద్యార్థికి మూడున్నర లక్షలు కూడా ఖర్చుపెట్టడం జరిగింది. అదేవిధంగా ప్రకాశం జిల్లాలో blood transplantation చేయడానికి ఒక విద్యార్థికి రూ.1 లక్షా 5 వేల వరకు మంజూరు చేయడం జరిగింది.

ఈ విధంగా ఎక్కడా కూడా వారి ఆరోగ్య విషయంలో మేము ఏమాత్రం కూడా నిర్లక్ష్యం చేయడంలేదు. అందుకు ముఖ్యమంత్రిగారికి మనం ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేయాలి. ఇంతపెద్దఎత్తున సంక్షేమ వసతి గృహాలన్నింటినీ రెన్యువేట్ చేయాలనే కార్యక్రమం ఎవరు కూడా, కనీసం ఆలోచన చేయలేదు. ప్రప్రథమంగా ఆలోచనచేస్తూ, వారికి కావలసిన మినిమమ్ ఎమినిటీస్ అన్నీ కూడా కల్పించాలన్నదే ప్రధానమైన ఉద్దేశం. కాబట్టి, next academic year start అయ్యే లోపల, అంటే జూన్

12వ తారీకల్లా ఈ రాష్ట్రంలో ఉన్న అన్నీ వసతి గృహాలను, రెన్యువేట్ చెయ్యాలనే కార్యక్రమం, తీసుకుంటున్న విధానం, ఇది నిజంగా అభినందించవలసిన కార్యక్రమం.

అంతేకాకుండా ఇంతపెద్దఎత్తున మనము ఈ రెన్యువేషన్ కార్యక్రమాలు చేయడంతోబాటు, మరల ఈ ల్యాండ్ ఎక్విజిషన్ కూడా ఇది ఒక సామాజిక కార్యక్రమం, గ్రామాలలో గాని, పట్టణాలలోగాని ఉన్న బలహీన వర్గాల వారందరికీ కూడా భూసేకరణ జరిపి, వారికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, దాదాపుగా ఈ మూడు సంవత్సరాలలో రూ.631 కోట్లు ఖర్చుపెట్టడం జరిగింది. 9,24,740 మందికి ఇప్పటివరకు పట్టాలు మంజూరు చేయడం జరిగింది. ఇంకా కోర్టు అడ్డంకులు ఉన్నాయి. కోర్టు అడ్డంకులు వలన అనుకున్న స్థాయిలో మేము ఆశించిన స్థాయిలో ల్యాండ్ అక్విజిషన్ చేయలేకపోతున్నాము.

అయినప్పటికీ, రైతులను కాస్త ఉత్సహపరచాలి, వారికి ప్రోత్సహకరమైన రేటు ఇవ్వాలని. పట్టణాలలో ఉన్న ల్యాండ్ అక్విజిషన్‌కు 200 శాతం excess, గ్రామీణ ప్రాంతాలలో ల్యాండ్ ఎక్విజిషన్‌కు 100 శాతం excess ఇస్తూ, వాళ్లను కోర్టులకు వెళ్లకుండా ప్రోత్సాహపరచాలి, వారికి మంచి రెమ్యునరేషన్ ఇవ్వాలనే ఆలోచనతో ల్యాండ్ ఎక్విజిషన్ కార్యక్రమం అమలు చేస్తున్నామనే విషయం ఈ సందర్భంగా గౌరవ సభ్యుల దృ ష్టికి తీసుకువస్తున్నాను.

ఎ.పి స్టడీ సర్కిల్స్ గురించి అధ్యక్షా, ఎ.పి స్టడీ సర్కిల్స్ కూడా హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం, వరంగల్, కడప ఇక్కడ ఎ.పి స్టడీ సర్కిల్స్ కూడా కంటిన్యూ చేస్తున్నాం. దీంట్లో 1980 నుండి ఇప్పటివరకు కూడా 41మంది ఐ.ఏ.యస్ ఆఫీసర్స్, 43 మంది ఐ.పి.యస్ ఆఫీసర్స్, 7 మంది ఐ.ఎఫ్.ఎస్ ఆఫీసర్స్ and other Group-I, Group-II లకి 294 మంది ఈ షెడ్యూల్డు కులాల అభ్యర్థులు ఈ స్టడీ సర్కిల్స్‌లో కోచింగ్ తీసుకొని ఉత్తీర్ణులయ్యారు. హైదరాబాద్ స్టడీ సర్కిల్‌లో అయితే 700 మంది విధ్యార్థులు ఉన్నారు, విశాఖపట్నం స్టడీ సర్కిల్‌లో 36, విజయవాడ స్టడీ సర్కిల్‌లో 82, వరంగల్ స్టడీ సర్కిల్‌లో 98, కడప స్టడీ సర్కిల్‌లో 53 మంది విద్యార్థులు కోచింగ్ తీసుకుంటున్నారనే విషయం గౌరవ సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

అదేవిధంగా, ఫైనాన్స్ కార్పోరేషన్ గురించి ఉదయం చెప్పాను అధ్యక్షా, దాదాపుగా రూ.1,176.82 కోట్ల మొత్తం లోన్స్ మాఫీ చేయడం జరిగిందనే విషయం కూడా ఈ సందర్భంగా గౌరవసభ దృష్టికి తీసుకువస్తున్నాను.

ఈ రెసిడెన్షియల్ స్కూల్స్ విషయంలో చాలామంది పెద్దలు చెప్పారు. రెసిడెన్షియల్ స్కూల్స్ విషయంలో కూడా, వారి యొక్క మొరాలిటీస్ అన్నీ కూడా, విద్యాశాఖ పర్యవేక్షణలో ఉన్నాయి. దాంట్లో ఒకేసారి 1200 మంది విద్యార్థులను ఒకచోట join చేసుకునే పద్ధతి కాదు. ఒక ఫేజ్డ్ మేనర్‌లో ఈ సంవత్సరం కొంతమందిని, వచ్చే సంవత్సరం కొంతమందిని, ఆ విధంగా ఒక ఫేజ్డ్ మేనర్‌లో, ఈ సంవత్సరం 5వ తరగతి నుంచి అడ్మిషన్స్ ప్రారంభించడం మూలంగా, కొంత అనుభవాలు వస్తాయి. కాలక్రమేణా వచ్చిన అనుభవాలను దృష్టిలో పెట్టుకొని చక్కగా maintain చేయడానికి ప్రయత్నం చేస్తున్నారనే విషయం కూడా తమ దృష్టికి తీసుకువస్తున్నాను.

Long Term IIT course లకు కూడ కోచింగ్ ఇస్తున్నారు. ఈ Long Term IIT కోచింగ్‌లో కూడా ఈ సంవత్సరం 2007 లో 9 మంది విద్యార్థులు National Institute of Technology లో ముగ్గురు విద్యార్థులు ఉత్తీర్ణులైయ్యారనే విషయం ఈ సందర్భంగా తమరి దృష్టికి తీసుకువస్తున్నాను.

అంతేకాకుండా, ఈ రెసిడెన్షియల్ స్కూల్స్ యొక్క ఫలితాలను ఒక్కసారి మనం చూసినట్లయితే, 2005-06 లో యస్.యస్.సి ఎగ్జామినేషన్‌లో 93.53 శాతం ఉత్తీర్ణులయ్యారు, as against 73.6 percent State average. అదేవిధంగా, 2006-07లో 89.74 as against State average 71.65. అదేవిధంగా, హాస్టల్స్‌లో అయితే 77.69 in 2006 as against state average 71.65. అదేవిధంగా, ఇంటర్‌మీడియట్‌లో 2005-06 లో 80.86 as against State average 57.33. 2006-07 లో 84.43 as against State average 62.63. ఈవిధంగా, రెసిడెన్షియల్ స్కూల్స్ యొక్క ఫలితాలను మనం చూస్తూ ఉన్నప్పుడు, చాలా పెద్దఎత్తున ఫలితాలు వస్తున్నాయి. నిజంగా సాంఘిక సంక్షేమ శాఖ ఉన్నతాధికారుల దగ్గర నుంచి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ వరకు వారికి నేను అభినందనలు అందజేస్తున్నాను. పెద్దఎత్తున ఎమినిటీస్ లేవు, ఉండవు, అయినప్పటికీ వారు మన రాష్ట్రంలో ఉన్న కార్పోరేట్ స్కూల్స్ ఏవిధంగా రిజల్ట్స్ సాధిస్తున్నాయో, ఆ కార్పోరేట్ స్కూల్స్ స్థాయికి ఏమాత్రం తీసిపోకుండా, రెసిడెన్షియల్ స్కూల్స్ 93 శాతం వరకు కూడా రిజల్ట్స్ సాధిస్తున్నాయి అంటే, నిజంగా వాళ్లందరికీ కూడా అభినందనలు అందజేస్తున్నాను.

అంతేకాకుండా, ఇవాళ అందరు కూడా చెపుతున్నారు. Prevention of Atrocity Act ను కూడా ఎంత పకడ్బందీగా అమలు చేస్తున్నారు అంటే, 76 సంవత్సరంలోనే I.G of Police నేతృత్వంలో స్పెషల్ సెల్ ఒకటి ఏర్పాటు చేయడం జరిగింది. Protection of Civil rights act క్రింద వారి మీద ఉన్న దాడులన్నింటి ని కూడా అరికట్టాలని. ఈమధ్యనే ముఖ్యమంత్రిగారు తీసుకున్న సహేతుకమైన నిర్ణయం ఏమిటంటే, long pending and sensational cases ఏవైతే ఉన్నాయో, వాటిలో ఒక 25 కేసులను తీసుకొని I.G of Police తో చర్చించి, ఆ 25 కేసులను వెలుగులోకి తీసుకువచ్చి, దానికి ఒక special public prosecutor ని కూడా నియమించడం జరిగిందనే విషయం కూడా ఈ సందర్భంగా తమ దృష్టికి తీసుకువస్తున్నాను.

12 జిల్లాలలో Atrocity Prone Area గా గుర్తించడం జరిగింది. Atrocity Prone Area లలో special police stations కూడా పెట్టాలనే ఆలోచనతో ఉన్నాము. దానికే ప్రకాశం, గుంటూరు, వెస్ట్ గోదావరి, నెల్లూరు, విజయనగరం, కర్నూలు, కడప, మహబూబ్‌నగర్, కరీంనగర్, నిజామాబాద్, ఖమ్మం, అదిలాబాద్ జిల్లాలలో కూడా ఈ special police stations ఏర్పాటు చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నామనే విషయాన్ని కూడా ఈ సందర్భంగా గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.

మ. 2.20

ఈ సందర్భంగా గౌరవ సభ్యులందరికీ కూడా నేను మనవి చేస్తున్నాను . గౌరవ సభ్యులకు నేను సమయం గ్రహించే నేను చెప్పిందంతా ఒక పది శాతం మాత్రమే చెప్పాను అధ్యక్షా .

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్:- మీరు మాట్లాడేటప్పుడు నేను బెల్ కొట్టకూడదు . ప్రభుత్వం కదా ఉదాసీనంగా ఉండాలి .

శ్రీ పి . సుభాష్ చంద్రబోస్:- అయినప్పటికీ కూడా అధ్యక్షా, నేను చాలా వరకు దీని మీద తగ్గించి గౌరవ సభ్యులకు ఇప్పటికే సమయా భావం ఉంది కాబట్టి దయచేసి ఒక్కసారి సమీక్ష జరుపమని

అడుగుతున్నాను అధ్యక్షా, పరిశీలన చేయండి . ఆనాటికీ ఈనాటికీ ఉన్న తేడా ఒకసారి పరిశీలన చేస్తే ఏమైనా క్లారిఫికేషన్‌లు ఉంటే తప్పకుండా క్లారిఫై చేస్తాను అని చెబుతూ చాలా క్లుప్తంగా చెబుతున్నాను . ఈ క్లారిఫికేషన్‌లో క్లారిఫై చేస్తాను అని గౌరవ సభ్యులందరికీ తెలియజేస్తూ మరి క్లారిఫికేషన్స్ అడగండి తప్పకుండా చెబుతాను అని మనవి చేస్తున్నాను .

శ్రీ దాచూరి రామిరెడ్డి:- అధ్యక్షా, మేము అడిగిన ప్రశ్నకు సూటిగా సమాధానం రాలేదు . ఇంగ్లీష్ మీడియం మీరు ప్రవేశపెడుతున్నారా, CBS syllabus ప్రవేశపెడుతున్నారా? పార్లల్‌గా ఇంగ్లీష్ మీడియం తెలుగు మీడియం ప్రవేశపెడుతున్నారా అనే దాన్ని దాటేశారు . ఇప్పటికి కూడా మళ్లీ పునరాలోచన చేయండి. మీరు హేస్టీగా చెప్పిన లెక్కల ప్రకారం బాగా అభివృద్ధి చెందింది మంచి రిజల్ట్ వస్తున్న సిస్టాన్ని పాడుచేసి మళ్లీ కొత్తగా ఒక సిస్టాన్ని పెట్టి ఎందుకు పాడుచేస్తారు? ఇప్పుడు ఉన్న సిస్టమ్ పెట్టండి . ఇంగ్లీష్ మీడియం కావాలన్న వాళ్లకు ఇంగ్లీష్ మీడియం పెట్టండి . తెలుగు వాళ్లకు తెలుగు మీడియం పెట్టండి . దాని గురించి పాలసీగా చెప్పండి .

శ్రీ జి. శ్రీనివాసులు నాయుడు:- అధ్యక్షా, SC విద్యార్థుల కోసం ఒకటి నుంచి పదవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు 20 వేల వరకు ఆర్థిక సహాయం కొన్ని జాతుల వారికి అందిస్తున్నామని 8వ పేజీలో మెన్షన్ చేయడం జరిగింది . కానీ ఆదాయ పరిమితి మాత్రం 18 వేలు మాత్రమే పెట్టారు . కానీ ఆదాయ పరిమితి మాత్రం చాలా తక్కువ . ఎందుకంటే ఎటువంటి కుటుంబం మెయింటైన్ అవ్వాలన్నా నెలకు రెండు వేలు అన్నా లేకపోతే బ్రతుకలేని పరిస్థితి కనుక ఈ పరిమితిని పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పి నేను ఒక సూచన చేస్తున్నాను . అంతే కాకుండా స్టడీ సెంటర్లు అనేవి ప్రతి జిల్లాలో ఉంటే తప్ప ఈరోజు వెనుకబడిన జాతుల వారికి చదువుకోవడానికి, అభివృద్ధి పొందడానికి కూడా చాలా తక్కువ అవకాశం ఉంటుంది . తక్కువ స్టడీ సెంటర్స్‌లోనే ఇంతమంది IAS, IPS లు అయ్యారని చెబుతున్నారు చాలా సంతోషం. కానీ స్టడీ సెంటర్లు ఎక్కువగా పెంచుకుంటే ఎక్కువ మందికి సహాయం చేయడానికి అవకాశం ఉంటుంది . అదే విధంగా ఉద్యోగాలలో కూడా BCs కు reservation కల్పించాలని మీ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకు వస్తున్నాను .

శ్రీ పల్లె రఘునాథరెడ్డి:- సార్, మొదట బి.సి సంక్షేమ మంత్రి గారికి క్లారిఫికేషన్ . ఇంత వరకు బి.సి సంక్షేమ శాఖ మంత్రి గారు విద్యార్థులకందరికీ స్కాలర్‌షిప్స్ ఇస్తున్నాము, దేశంలో, రాష్ట్రంలో ఎక్కడా జరగని విధంగా చేస్తాము అని చెప్పారు చాలా సంతోషం . 2004-2005 వ సంవత్సరంలో 2.5 లక్షల మంది విద్యార్థులకు రూ.30 కోట్ల రూపాయలు బకాయిలు పడ్డారు . 2005-2006 సంవత్సరంలో 1 లక్ష 75 వేల మంది విద్యార్థులకు రూ.20 కోట్ల రూపాయలు బకాయిలు చెల్లించలేదు . 2006-2007 సంవత్సరంలో 2 లక్షల మంది విద్యార్థులకు రూ.128 కోట్లు బకాయిలు చెల్లించలేదు . అంటే ఈ మూడు సంవత్సరాలలో 6 లక్షల 25 వేల మంది విద్యార్థులకు రూ.210 కోట్లు చెల్లించలేదు . ఇప్పుడు సాచురేషన్ పాయింటు ఏమిటంటే ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని ఈ సంవత్సరం మాత్రమే సాచురేషన్ పాయింట్ చేస్తున్నారు తప్ప గత మూడు సంవత్సరాలలో విద్యార్థులకు అన్యాయం జరిగిన మాట వాస్తవమా కాదా సార్, excuse me sir, పెద్ల వారు సార్, మంచి అవకాశం ఇచ్చారు?

(అంతరాయం)

రెండవది రాజీవ్ అభ్యుదయ యోజన పథకంలో మంత్రిగారు చెప్పారు 2007-2008 సంవత్సరంలో రూ.1కోటి 63 లక్షలు మాత్రమే ఖర్చు పెట్టారు అని చెప్పి socio economic survey 2007-2008 page

no.139 లో చెప్పారు. మరి మంత్రిగారు చెప్పింది వాస్తవమా లేక socio ecomic survey చెప్పింది వాస్తవమా క్లారిఫై చేయాలి.

శ్రీ యం. ముఖేష్ గౌడ్:-అధ్యక్షా, వారు వేసిన స్కాలర్‌షిప్స్ ప్రశ్న విషయంలో గౌరవ సభ్యులు చెప్పినట్లు వారు తొమ్మిది సంవత్సరాల దరిద్రపు సంస్కృతి మాకు ఇచ్చారు . ఏమంటే విద్యార్థులకు చదువు తక్కువ రోడ్లపై ధర్నాలు ఎక్కువ. అప్పుడు స్టడీస్ కూడా బాగా లేవు . అది మేము వచ్చిన తర్వాత అంటే ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి గారు అధికారంలోకి వచ్చిన తర్వాత అంచెంచెలుగా దాన్ని తీసుకుపోవడం జరిగింది. మేము వచ్చిన నాలుగు అయిదు నాడు కొంచెం పెంచాము . ఆరు, ఏడులో మొత్తం సాచురేషన్ ఇచ్చాము . అధ్యక్షా, మీరు చూడండి ప్రతి సంవత్సరం రోడ్లపై విద్యార్థులు ధర్నాలు చేస్తుండేవారు . రెండు సంవత్సరాల నుంచి ఒక్క విద్యార్థి కూడా కోడ్లపై ధర్నాలు చేసిన దాఖలాలు లేవు . అది చూసి వీళ్లకు ఇంకా ఇస్తే బాగా చదువుకుంటారని చెప్పి SC, ST లకు ఏ విధంగా ఇస్తున్నారో, వాళ్లు ఇచ్చిన దరిద్రపు సంస్కృతిని ఇప్పుడు అంచెంచెలుగా తీసుకుపోయి దాన్ని ..........................

శ్రీమతి మజ్జి శారద:- అధ్యక్షా, స్టడీ సర్కిల్స్ వెనుకబడిన శ్రీకాకుళం, విజయనగరంలో లేవండి, అవి తప్పకుండా పెట్టాలి . తర్వాత medium of instruction ఒకటవ తరగతి నుంచి ఎనిమిదవ తరగతి వరకు తెలుగు ఉండి ఆ తర్వాత సైన్సు, సోషల్, మ్యాథమేటిక్స్ మాత్రమే ఇంగ్లీష్ మీడియంలో చెబితే బాగుంటుందని చెప్పి విద్యార్థులు అంటున్నారు, నా ఉద్దేశ్యం కూడా అదే, అది కూడా consider చేయాలని నేను కోరుకుంటున్నాను . మరొకటి CBSC సిలబస్ మాత్రం indtroduce చేస్తే విద్యార్థుల్లో confusion వస్తుంది . ఇప్పుడున్న స్టేట్ సిలబస్ బాగుంది . standard మరికొద్దిగా పెంచితే బాగుంటుందని విద్యార్థులూ అదే అభిప్రాయ పడుతున్నారు తర్వాత మొన్న సంక్షేమ బాటలో hostels కు వెళ్లి విద్యార్థులతో interact అయ్యేటప్పుడు ప్రభుత్వం చేస్తున్న diet charges పెంపుదల తర్వాత అన్ని పెంపుదలల గురించి హర్షం వ్యక్తం చేశారు .

Sri Pilli Subhash Chandra Bose:-The subject of common society is under the purview of the education department. Hon'ble Chief Minister has convened several meetings with the politicians and eminent educationalists as well as politicians and Members of Council and Assembly. పూర్తి వివరాలైతే నేను చెప్పలేను కానీ అధ్యక్షా ఏడవ తరగతి నుంచి పదవ తరగతి వరకు ఇప్పుడున్న కంటిన్యూ స్టూడెంట్సు ఎవరికి కూడా ఇంగ్లీష్ మీడియం అప్లై చేయడం లేదు అధ్యక్షా . కొత్తగా జాయిన్ చేసుకునే విద్యార్థులకు అయిదవ తరగతి నుంచి స్టార్టు చేస్తున్నారు అధ్యక్షా . వాళ్లకు మాత్రమే సిబియస్‌సి సిలబస్‌లో వారికి తర్ఫీదు ఇవ్వాలని, వారికి కోచింగు ఇవ్వాలనేది వారు తీసుకున్న నిర్ణయం అధ్యక్షా .

మిష్టర్ డెప్యూటీ ఛైర్మన్:- రామిరెడ్డి గారు అందుకు క్లారిఫికేషన్ అడిగారు .

శ్రీ పి . సుభాష్ చంద్రబోస్:- రామిరెడ్డిగారు అడిగిందే సార్ ఇది . వారు CBSC సిలబస్‌ను డ్రాప్ చేస్తారా అని అడుగుతున్నారు . ఇది మేం చేయడం లేదు సార్ . ఉపాధ్యాయ ప్రతినిధులతోని సమావేశం ఏర్పాటు చేశారు సార్ . ఇప్పుడు presently continuing students ఎవ్వరికి కూడా ఇంగ్లీష్ మీడియంలో వాళ్లను చదువుకోమని ఏమీ నిబంధనలు పెట్టడం లేదు . కొత్తగా జాయిన్ చేసుకునే విద్యార్థులకందరికీ కూడా CBSC syllabus లో మాత్రమే వారికి శిక్షణ ఇవ్వడం జరుగుందని తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

MR.DEPUTY CHAIRMAN: Now the House is adjourned to meet again at 5.00 P.M today.

(The House adjourned at 2.30 P.M to meet again at 5.00 P.M on 28.03.2008)

సా. 5.00

(సభ తిరిగి సా.5.00 గంటలకు సమావేశమైనది, గౌ.ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

**ప్రభుత్వ బిల్లులు**

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, నాకు అవతల హౌస్‌లో అప్రాప్రియేషన్ బిల్లు మీద డిస్కషన్ అవుతూ వుంది. ఇంకా స్పీకర్స్ ఉన్నారు. మీరు reply చెప్పడానికి అంటే, ఒక 45 నిమిషాల టైమ్ తీసుకుని వచ్చాను ఇక్కడికి.మీ అనుమతితో అందరిని రిక్వెస్టు చేసేదేమిటంటే, నేను చేయవలసిన చిన్న బిల్స్ రెండు వున్నాయి. వాటిని అనుమతిస్తే, అవి తీసుకుని, బిల్ నెంబర్స్ 3 అండ్ 7 కోసం ఆ హౌస్‌కు వెళ్తాను.

**I.2008 ఆంధ్రప్రదేశ్ వేతనములు, పింఛను చెల్లింపు, అనర్హతల తొలగింపు(సవరణ) బిల్లు**
**(శాసన సభ ఆమోదించిన విధంగా)**

SRI K. ROSAIAH: Chairman Sir, I beg to move .

"That the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment ) Bill 2008 be taken into consideration".

MR.CHAIRMAN: Motion moved, Now salient features of the Bill.

శ్రీ కె. రోశయ్య: సార్, ఇది పెద్దగా కాంప్లికేటెడ్ కాని బిల్లు, దీనిలో అభిప్రాయభేదాలు ఉండేది లేదు. శాసన సభ్యులకు కాని, శాసన మండలి సభ్యులకు గాని, మనకు ఇచ్చేది, జీతాలు, భత్యాలు మొత్తం కలుపుకొని different classifications క్రింద రూ.40,000/-లు వస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వంలో ఉన్నటువంటి పద్ధతి వేరుగా వుంటుంది. మనం మూడు అట్లా పెట్టకుండా two Heads of the Account క్రిందే చేస్తే మీకు tax exemption వస్తుందని చెప్పారు. అందువల్ల 2002 నుంచి అమలులోకి వచ్చే విధంగా మనం బిల్లును ఆమోదించాలి. దీనిలో ఏ మాత్రం కూడా additions గాని, deletions గాని లేదు. ఉన్నటువంటిది అలానే వుంటుంది. Head of the account మారుతుంది. So, దీనిని ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు: సార్, జనరల్‌గా, ఈ salaries billను చర్చించే అలవాటు లేదు. దీనినిఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

SRI T.SRINIVASULU: Sir, there is a problem. దీనికి income tax exemption వస్తుందా లేదా అనేది అని.

(అంతరాయం)

ఎందుకంటే I would like to explain my experience.

(అంతరాయం)

No, there also the Income Tax Authorities have been saying.

(Interruption)

MR.CHAIRMAN: No discussion on this. The question is:

"That the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Bill 2008 be taken into consideration".

(PAUSE)

The Motion was adopted and the Bill was considered.

## CLAUSES 2 , 1, ENACTING FORMULA AND LONG TITLE

MR.CHAIRMAN: There are no amendments to Clauses 2, 1, Enacting Formula and Long Title and they are before the House. The question is :

"That the Clauses 2, 1, Enacting Formula and Long Title do stand part of the Bill".

(PAUSE)

The motion was adopted and Clauses 2, 1, Enacting Formula and Long Title were added to the Bill".

SRI K.ROSAIAH: Chairman Sir, I beg to move .

"That the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Bill 2008 be passed".

MR.CHAIRMAN: Motion moved. Now the question is:

"That the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Bill 2008 be passed.

(PAUSE)

The motion was adopted and the Bill was passed.

## II.2008 , ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కమిషన్ బిల్లు (శాసన సభ ఆమోదిం చిన విధంగా)

SRI K. ROSAIAH: Chairman Sir, I beg to move .

"That the Commission for Development of Backward Areas of Andhra Pradesh Bill 2008 (L.A.Bill No. 18 of 2008) be taken into consideration".

MR.CHAIRMAN: Motion on moved. Now **discussion.**

శ్రీ కె. రోశయ్య: సార్, actual గా ఈ బిల్లు సర్క్యులేట్ చేశాం . ఇది అసెంబ్లీలో పాస్ కావడం జరిగింది. As passed in the Assembly, ఈ బిల్లును ఇక్కడికి తీసుకుని వచ్చి సర్క్యులేట్ చేయడం జరిగింది. దీనిలో ఒక ప్రధానమైనటువంటి అంశం . అధ్యక్షా, ఈ దేశంలో పది పంచవర్షప్రణాళికలు అమలు అయిన తరువాత కూడా దేశ స్థాయిలో మేధావులు అయినటువంటి వారు, రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర ప్రభుత్వాలు ఎంత కృషి చేసినా ఇంకా అంతరాలు వున్నాయి. ఒక జిల్లా కొంచెం అభివృద్ధి ఎక్కువగా చెంది, ఆదాయం ఎక్కువగా వచ్చే వాళ్లున్నారు. అదే విధంగా అల్పాదాయ వర్గాల వారు వున్నారు. ఈ వ్యత్యాసాలను తగ్గించడానికి స్వాతంత్ర్యం వచ్చిన దగ్గర నుంచి ఎంత కృషి చేస్తున్నా ఇంకా కొన్ని ఉన్నాయి. ఇటీవల అంటే పదకొండవ పంచవర్ష ప్రణాళిక డ్రాఫ్ట్‌లను ప్రవేశపెట్టి 2006 జూన్ 14వ తారీఖున దేశస్థాయిలో ఉన్నటువంటి నేషనల్ డెవెలప్‌మెంట్ కౌన్సిల్‌లో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఆ సమావేశానికి మన రాష్ట్రం తరుపు నుంచి ముఖ్యమంత్రి గారితో నేను కూడా పార్టిసిపేట్ చేశాను. తమకు తెలుసు. నేషనల్ డెవెలప్‌మెంట్ కౌన్సిల్ అంటే అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు వస్తారు. ప్లానింగ్ కమీషన్ మెంబర్లు వస్తారు. మేధావులైనటువంటి వారు వస్తారు. వీరందరితో కూడినటువంటి సమావేశం జరిగి ఆ సమావేశంలో ఇచ్చినటువంటి డ్రాఫ్ట్ ప్లాన్‌లో ఒకరెండు రిలవెంట్ పేరాగ్రాఫ్స్ మాత్రం చదివి వినిపిస్తాను.

''ఆందోళన కల్గిస్తున్నటువంటి మరో సమస్య ప్రాంతీయ వెనుకబాటుతనం. రాష్ట్రాల మధ్య వ్యత్యాసం చాలా కాలం నుండి ఆందోళన కల్గిస్తున్నది. అయితే రాష్ట్రాలలోనే అనేక అసమానతలు క్రమంగా పెరిగిపోతూ సమస్యలకు కారణమవుతున్నాయి. ఉత్తమ ప్రదర్శనా సామర్థ్యం వున్నటువంటి రాష్ట్రాలలోని వెనుకబడిన జిల్లాలు, రాష్ట్రాలలోని వెనుకబడిన అంతర్గత అసమతుల్యతలు నిర్లక్ష్యానికి సంబంధించిన నిస్సందేహమైన దృ శ్యాలను తెలియజేస్తున్నాయి. ఈ సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాధాన్యతా ప్రాతిపదికన సంయుక్తంగా చేపట్టవలసి వుంది. దేశంలోని ప్రధాన ప్రాంతాలను అసంతృప్తి, దురాభిమానం, నిరాశ అదే బోనులోనే వుంచలేము. అలా చేయడం వల్ల ఉగ్రవాదానికి బీజాలు పడతాయి. నక్సలిజం దేశంలోని వందకు పైగా జిల్లాలకు వ్యాపించడం ఒక ప్రమాద హెచ్చరిక . మత తత్వపు ఆనవాలు మిగిలి వుంది. నైరాశ్యంలో వున్న కొన్ని ప్రాంతాలు కూడా ఆగ్రహంతో ఊగిపోతూ వున్నాయి. ఈ అన్ని ప్రాంతాలలో నైరాశ్యానికి కారణం రాజ్య యంత్రాంగం, సుపరిపాలన అందించడంలోనూ, మరియు అధిక శాతం మంది ప్రజలు అభివృద్ధి ప్రయోజనాలను అనుభవించే వాతావరణాన్ని సృష్టించడంలోనూ విఫలం చెందటమే. అసంతృప్తిని తొలగించేందుకు, న్యాయాన్ని అందించేదానికి, ప్రజల మీద సుహృద్భావ వాతావరణాన్ని కల్పించేందుకు వారికి హోదాను, గౌరవాన్ని అందించడానికి ప్రత్యేకమైన ప్రయత్నాలు తప్పని సరిగా చేపట్టవలసి వున్నది. అలా కాని పక్షంలో, దేశంలోని మిగిలిన భాగంలో యుద్ధ వ్యాపారానికి అంతరాయం కల్గడమే కాకుండా, హుందా, గౌరవంతో కూడిన మంచి సమాజాన్ని మనం పొందలేము. వెనుకబడినటువంటి ప్రాంతాల మంజూరు నిధి Backward Regions Grant Fund ఈ సమస్యను పరిష్కరించేందుకు ఒక నూతన పనిముట్టును సమకూరుస్తూ వున్నది.'' అధ్యక్షా, ఇది డ్రాఫ్ట్ ప్లాన్‌లో పొందుపర్చబడినటువంటి మాట.

సా. 5.10

అయితే డ్రాఫ్ట్ ప్లాను అప్రూవ్ అయి వచ్చేసరికి మరల ఎన్‌డిసి, 2007 డిసెంబరులో సమావేశ మైంది. 11వ 5వ పంచవర్ష ప్రణాళిక 2007లో ఇన్‌క్లూజన్ గ్రోత్ వాల్యూమ్ నెం.1 లో ఇందాకా నేను చదివేను. డ్రాఫ్ట్ ప్లానులో ఉన్నది. ఆ డ్రాఫ్ట్ మీద డిస్కషను జరిగేక ఫైనల్‌గా 2007 డిసెంబరులో డ్రాఫ్ట్ ప్లానుని యాక్చ్యువల్‌గా ఇంప్లిమెంటేషనుకి కాంటెంప్లేటెడ్ ప్లానుగా డివైడ్ చేశారు. దీనిలో చెప్పిన మాట రీజినల్ ఇంబ్యాలెన్సెస్.

INTRODUCTION: As the Eleventh plan commences a widespread perception all over the country is the disparities among the states and regions within the States between Urban and Rural areas and between various sections of the community have been steadily increasing in the past few years and that the gains of the rapid growth witnessed in this period have not reached all parts of the country and all sections of the people in the equitable manner.

ఇంకొక పేరాగ్రాఫ్‌లో, However , widening income differentials between more developed relatively for our states is a matter of serious concern. Eleventh Plan is faster and more inclusive growth.

అధ్యక్షా, అప్రోచ్ పేపర్ లోనే మరొక పేరాగ్రాఫ్ చదివి వినిపిస్తాను.

సమానమైన ప్రాంతీయ పురోగతి. వివిధ ప్రాంతాల మధ్య తేడాను తొలగించడం అనేది 11వ ప్రణాళిక మేరకు సవాల్. వివిధ ప్రాంతాలలో సమానంగా అభివృద్ధి చేయడం అనేది మన ప్రణాళికలో ముఖ్యమైన లక్ష్యం. ఈ లక్ష్య సాధనకు ఆర్థిక ప్రోత్సాహకాలు, పారిశ్రామిక విధానాలు ప్రత్యక్షంగా నిర్దేశించిన కార్యక్రమాలను లోగడ అమలు చేశాము. పారిశ్రామిక లైసెన్సు విధానం వంటి పథకాలు ఇప్పటి ఆర్థిక వ్యవస్థకు పనికి రావు. ఎందుకంటే, పెట్టుబడి అనేది, ఒక ప్రాంతంలో జరగాలని నిర్ణయించలేము. ఈ పోటీ ప్రపంచంలో పెట్టుబడిని అనుకూల వాతావరణం, మెరుగైన పారిశ్రామిక సౌకర్యాలు ఉన్న చోటనే పెట్టనివ్వాలి. అలా చేస్తే సామర్థ్యం పెరిగింది. కానీ ప్రాంతీయ అసమానత కూడా పెరిగింది. వివిధ రంగాలలో విభిన్న రీతులలో వృద్ధి నమోదు అయింది. పారిశ్రామిక సౌకర్యాలు సరిగా లేని రాష్ట్రాలలో పనితీరు నిరుత్సాహకరంగా ఉంది. రాబడి పెరగడంలో తేడా ఉన్నప్పటికీ రాష్ట్రాల మధ్య విద్య, వైద్య సౌకర్యాలు మెరుగుపడటంలో అంతరం తగ్గింది. బాగా అమలు చేసిన రాష్ట్రాలు, వెనుకబడిన రాష్ట్రాల మధ్య తేడా తగ్గింది. పేద రాష్ట్రాలలో విద్య, వైద్య సౌకర్యాలు ఖచ్చితంగా మెరుగుపడ్డాయి. సర్వ శిక్ష అభియాన్, జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్లు ఇప్పటికే ప్రారంభమయ్యాయి. ఈ పథకాలు మరింత సమర్థవంతంగా అమలు చేయడంలో రాష్ట్రాలకు చేయూతనివ్వాలి. సామాజికాభివృద్ధితో బాటు ప్రాథమిక సౌకర్యాలను, ఇతర అంశాలను మెరుగుపరచాలి. అప్పుడే పెట్టుబడులకు అనుకూలమైన పరిస్థితులు నెలకొంటాయి. పథకాలను సరిగా అమలు చేయని రాష్ట్రాలలో ఆర్థిక సౌకర్యాలు కల్పించడం, వాటి స్థితిగతులను మెరుగుపరచడానికి సరైన మార్గం ప్రాథమిక సౌకర్యాల పట్ల 11వ ప్రణాళిక శ్రద్ధ వహిస్తోంది. అందువల్ల ప్రాంతీయాభివృద్ధి సమానంగా ఉంటుంది. దేశవ్యాప్తంగా ప్రాథమిక సౌకర్యాలు వ్యాప్తి పెంపొందించేందుకు కేంద్రం చేస్తున్న కృషి దీనికి దోహదపడుతుంది.

అదే విధంగా రాష్ట్రాలలో కూడా ప్రాథమిక సౌకర్యాలు కల్పించేందుకు ప్రయత్నం చేయాలి. నిర్వహణ బాధ్యత పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వాల మీద ఉన్నప్పటికీ విద్యుత్ రంగంలో రాష్ట్రాల పాత్ర మరింతగా ఉంటుంది. సమానంగా ప్రాంతీయాభివృద్ధి జరిగినపుడు రాష్ట్రాల మధ్య విబేధాలు తప్పవు. ఒకే రాష్ట్రంలో విభిన్న జిల్లాలలో పథకాలు అమలు జరగాలన్నా వెనుకబడినతనంతో బాధపడే జిల్లాల మధ్య విభేదాలు పెద్ద ఎత్తున తలెత్తుతున్నాయి. వాటి వెనుకబాటు తనానికి కారణం ఒకటే. ఈ జిల్లాలలో వర్షాధార సేద్యం జరుగుతుంది. విస్తృతంగా భూమి సారం కోల్పోయి ఉంటుంది. తక్కువగా ప్రాథమిక సౌకర్యాల కనెక్టివిటీ ఉండి, అభివృద్ధి చెందని మనుష్యులు ఉన్న జిల్లాలు అవి. ఈ జిల్లాలలో పెద్ద ఎత్తున గిరిజనులు ఉంటారు. అటవీ భూములపై గిరిజనులకు చెందిన సమస్యలు పరిష్కారం కాకుండా ఉంటాయి. వాటి వల్ల అసంతృప్తి నిరంతరం ఉంటుంది. ఈ జిల్లాలలో ఆర్థికాభివృద్ధి లేకపోవడం తీవ్రమైన సామాజిక సమస్యలు, నిర్లక్ష్యానికి గురయ్యాము అనే బాధ కలుగుతాయి. త్వరలోనే భద్రతకు భంగం కలిగించే పరిస్థితులకు దారి తీస్తాయి. అభివృద్ధి కుంటుపడు

తుంది. ఈ జిల్లాలలో చాలావాటిల్లో ఈ పరిస్థితుల వల్ల నక్సలిజం చోటు చేసుకుంది. అది ఇపుడు అంతర్గత ప్రమాదంగా అయింది. ఇది ఒక ముఖ్యమైన విషయంగా గుర్తుంచుకోవాలి. చాలావరకు వెనుకబడిన రాష్ట్రాలలో ఇలాంటి జిల్లాలు ఉన్నప్పటికీ మహరాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక వంటి అభివృద్ధి చెందిన రాష్ట్రాలలో కొన్ని జిల్లాలు ఉన్నాయి. రాష్ట్రంలో వివిధ ప్రాంతాలను సమానంగా పైకి తీసుకువచ్చే బాధ్యత ఆయా రాష్ట్రాల మీద ఉంటుంది. మొత్తం మీద సరిగ్గా అభివృద్ధి చెందిన రాష్ట్రాలలో తగిన నిధులు కేటాయించి, రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేయగలిగి ఉండాలి. దురదృష్టవశాత్తు అది జరగలేదు. ఈ సమస్య పరిష్కారంలో ఒక ముఖ్యమైన విషయం ఏమిటంటే, రాష్ట్ర వనరులను తగిన విధంగా కేటాయించడం. అయితే సమస్య చాలా తీవ్రంగా ఉండటం గమనించి కేంద్ర ప్రభుత్వం కొత్తగా వెనుకబడిన ప్రాంతాల గ్రాంట్ల నిధిని నెలకొల్పింది. గుర్తించిన అభివృద్ధి చెందిన ప్రాంతాలకు ఈ పథకం వర్తిస్తుంది. ఈ జిల్లాలలోని విషవలయాలను ఛేదించడానికి 11వ ప్రణాళిక కృషి చేయాలి.

అధ్యక్షా, నేను మనవి చేసేది, 11వ ప్రణాళిక తయారు కాబోయే ముందు డ్రాఫ్ట్ ప్లానులో ఉన్నది చదివి వినిపించాను. ఫైనల్ ప్లాను అంటే ఇంప్లిమెంటేషనుకి డిస్కషన్సు అన్నీ అయి 2007 డిసెంబరులో డ్రాఫ్ట్‌ని యాక్ట్యువల్ ప్లానుగా 11వ పంచవర్ష ప్రణాళికగా డెసిషన్సుగా వచ్చాయి. ఇప్పుడు మనం ఈ రాష్ట్రంలో వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకుని, కేంద్ర ప్రభుత్వం కొంత సహాయం చేస్తుంది. కాని హెచ్చు బాధ్యత రాష్ట్రాల మీద ఉంది. అదే చెప్పడం జరిగింది. కనుక దీనిని దృష్టిలో ఉంచుకుని, మన రాష్ట్రంలో కూడా అంతరాలను తగ్గించడానికి రాష్ట్రంలో ఎక్కడెక్కడైతే వెనుకబడిన ప్రాంతాలు, పాకెట్సు ఉన్నాయో వాటిని అభివృద్ధి చేసే దానికి, ఇప్పటి వరకూ చేసిన కృషి చాలలేదు కాబట్టి, ఇతోధికమైన కృషి చేయాలనే నిర్ణయానికి వచ్చాము. జిల్లాని ఒక యూనిట్‌గా స్థూలంగా ఆలోచించాము. మండలం ఒక యూనిట్‌గా మోడల్‌గా పెడితే, బహుశా 1125 మండలాలను స్టడీ చేయడం కొంచెం కష్టం అవుతుంది. స్టడీ రిపోర్టుకి రెండు మూడేళ్లు పడుతుంది. అలా కాకుండా అక్టోబరు నాటికి ఈ డ్రాఫ్ట్ వస్తే ఎక్స్‌పర్ట్సు నుంచి దానిని పాస్ చేసుకుని నవంబరు నుంచి జరిగే బడ్జెటరి డిమాండ్సు ఎక్సర్‌సైజ్‌లో దీనిని జోడించి, ప్రాధాన్యత నిచ్చి బడ్జెటు కేటాయింపులో చేయాలనే ఆలోచనతో ఈ కమిటీని తీసుకువచ్చాము. అధ్యక్షా, దీనిలో ముగ్గురు ఉంటారు. ఒకరు

3 (1) The Government may constitute a body to be known as the Commission for Development of Backward Areas of Andhra Pradesh to exercise the powers conferred on and to perform the functions assigned to it under the Act.

2. The Commission shall consist of the following Members nominated by the Government.

(a) Chairperson will be an eminent person of Public Standing.;

(b) Two eminent persons from the disciplines of Economics/Sociology/Public Administration to be nominated.

(c) A Member-Secretary who shall be an Officer of the Government not below the rank of Secretary to Government.

సార్, ఈ ముగ్గురూ కూడా నాన్ అఫీషియల్స్ కాదు. నాన్ అఫీషియల్సు అంటే, పొలిటీషియన్సు కానే కాదు. కాని మేధావులు ఎవరైతే ఉన్నారో పొలిటికల్‌గా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మాజీలను గాని పెట్టి, పొలిటీషియన్సు రిప్లేస్‌మెంటుకు మరొక వేదిక ఏర్పాటు చేశారని ఎవరూ అలాంటి భావన అక్కర లేదు. డెఫినిట్లీ పొలిటీషియన్సు కాకుండా నేను మెన్షన్ చేసిన ముగ్గురు ఎక్స్‌పర్ట్సుని వేస్తాము.

సా. 5.20

ఈ కమిటి స్టడీ చేసి ఆక్టోబరు నాటికి నివేదిక ఇవ్వాలి అన్నాము. ఈ ఫంక్షనింగ్‌కి సంబంధించి ఒక మాట చెపుతాను. ఇంత ప్రధానమైన ఉద్దేశ్యంతో ఈ కమిటి తీసుకు వస్తున్నాము. ఈ సభలో ఉన్న వారు మేధావులు, మిగిలిన సభలో ఉన్న వారు మేధావులు కాదని నేను అనను. కానీ వయస్సుతో, ఎక్స్‌పీరియన్స్‌తో ఉంటారు. కానీ దీనిని ఆలోచించి రాష్ట్ర ప్రభుత్వం స్టడీ చేసే ప్రయత్నం, మొదలుపెడితే గవర్నమెంట్ ఆఫ్ ఇండియా బ్యాక్‌వర్డ్ డిస్ట్రిక్ట్స్‌ని రికగ్నైజ్ చేసిన జిల్లాలు కొన్ని ఉన్నాయి. కానీ ఈ ప్రయత్నం మొదలుపెట్టి కేంద్రం ఇచ్చే సపోర్టుతో ఒక నిధిని ఏర్పాటు చేయబోతున్నారు. ఆ నిధి నుండి సహాయం తెచ్చుకొని మన బడ్జెట్‌లో స్పెసిఫిక్‌గా ఈ ఏరియా డెవలప్ చేయడానికి ఫోకస్డ్‌గా Next year budget present చేయాలన్న సంకల్పంతో శాసనసభ ముందుకు వచ్చాము. వారు చర్చించి దీన్ని ఆమెదించారు. ఈ సభ కూడా దీన్ని ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరుతున్నాను.

శ్రీ డి.రామిరెడ్డి : అధ్యక్షా, అభివృద్ధి మండళ్లలో పనులు ఎటువంటి స్కీమ్ ద్వారా చేసే అవకాశం ఉంది? ఏ రకమైన కార్యక్రమాలు మీరు రికమండ్ చేయడానికి అవకాశం ఉంటుంది?

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో అంటే, స్టేట్ టేకప్‌చేసే డెవలప్‌మెంట్ యాక్టివిటీలకు సంబంధించి పర్టిక్యులర్ ఏరియాలోనే ఈ డెవలప్‌మెంట్‌కి అవకాశం ఉంది. కానీ డెవలప్‌మెంట్ జరగలేదు. ఈ ప్రాజెక్ట్ టేకప్ చేయాలి, ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్‌ని పెట్టడం కానీ, అన్నింటికి ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రచారోద్యమం కోసం చేసే దానిలో హ్యూమన్ రిసోర్సెస్ డెవలప్‌మెంట్‌లో వారు అన్నింటిలో మేధావులుగా ఉండి, రికమండ్ చేస్తారు. రికమండేషన్స్‌ని గవర్నమెంట్ దృష్టిలో పెట్టుకొంటుంది. బడ్జెట్‌కి ముందే ఎందుకు ఇవ్వమన్నామంటే బడ్జెట్ కేటాయింపులు అయిపోయిన తరువాత ఈ సలహాలు వస్తే మేజర్ ఛేంజెస్ చేయడం కష్టం. అందువల్ల ముందు వస్తే బడ్జెట్ ప్రిపేర్ చేసేప్పుడు మనస్సులో పెట్టుకొని చేస్తాము. ప్రాంతీయ మండళ్లు ఏమౌతాయని నాగేశ్వరరావు గారు ఒక మాట అడిగారు. అవి శాసనసభ్యులతో ఏర్పడ్డాయి. ఇది ప్యూర్‌లీ ఎక్స్‌పర్ట్స్‌తో ఏర్పాటు చేసింది. దీని ఆబ్లిగేషన్స్ వేరు. వెనుకబడిన ప్రాంతాల్లో స్కూల్స్ ఉంటే, వారు అడగడానికి అవకాశం ఉండదు. స్టేట్ మొత్తం ఒకటే ఉంటుంది. ఎడ్యుకేషన్‌గా బ్యాక్‌వర్డ్‌నెస్ ఎక్కడ ఉందో చూసి చెప్పాలన్నాము. వెల్ఫేర్ ఎక్కడ ఉందో చెప్పమన్నాము. బ్యాక్‌వర్డ్ జిల్లాలే కాదు బాగా ప్రాస్పరస్ అయిన జిల్లాలలో ఎడ్యుకేషన్ తక్కువగా ఉండవచ్చు. అవన్నీ చూసి they will make recommendations. Government చేసే ఎఫర్ట్స్‌లో వారి సలహాలు పనికి వస్తాయి.

శ్రీ ఎ. రేవంత్‌రెడ్డి :అధ్యక్షా, ప్రభుత్వం వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కమీషన్‌ని ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పింది. దీంట్లో ఉద్దేశాలు, కారణాలు రాష్ట్ర ప్రభుత్వం వెనుకబడిన జిల్లాలను గుర్తించి వాటిపై క్రమబద్ధమైన అధ్యయనం చేసి రాష్ట్రంలో సమగ్రమైన అభివృద్ధిని సమర్థవంతమైన ఆర్థిక వ్యవస్థను రూపొందించడం అవసరమైన సిఫార్సులు చేసేందుకు కమీషన్ ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని ప్రభుత్వం గుర్తించిందని చెప్పడం జరిగింది. ఇప్పటి వరకు 1956 నుండి నేటివరకు ఫజల్ అలీ కమీషన్ దగ్గర నుండి ప్రెసిడెన్షియల్ ఆర్డర్ మరియు 610 జి.ఓ. వరకు ప్రభుత్వాలకు కమీషన్స్ చాలా రిపోర్టులు ఇవ్వడం జరిగింది. ఇంతవరకు ఏ ప్రభుత్వం కూడా ఆ రిపోర్టులను అమలు చేసిన పాపాన పోలేదు.

MR.CHAIRMAN: Please confine to the Bill.

శ్రీ ఎ. రేవంత్‌రెడ్డి : దీని వెనక ఉండే ఉద్దేశ్యాలు చెప్పడానికే ఇవి చెపుతున్నాను. ఆంధ్రప్రదేశ్‌లో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి నిర్ణయించామని చెప్పడం జరిగింది. ఇప్పటి వరకు ఈ రాష్ట్రం దేశంలో రాజ్యాంగంలో పొందుపరిచినవి చాలా చెపుతున్నారు. గ్రామాలను జిల్లాలను అభివృద్ధి చేయడానికి సవివర

మైన చట్టాలు ఉన్నాయి. అధికారులు ఉన్నారు. దాని కోసం ప్రభుత్వం ప్రత్యేకమైన కమీషన్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతమాత్రం లేదు. ఇప్పటి వరకు రాష్ట్రంలో ప్రాంతాల వారిగా యుద్దాలు జరిగాయి. ఈ కమీషన్ వల్ల జిల్లాల వారిగా మండలాల వారిగా,గ్రామాల వారిగా యుద్ధాలు జరుగుతాయి. ఇప్పటికే ఉన్న పెద్దలు దయుంచాలి. వెనుకబడిన ప్రాంతాల అభివద్ధి నిధులు సరిగా కేటాయించకపోవడం వల్ల ఈ రోజు ప్రమాదం ఏర్పడింది. ఈ జిల్లాల వారిగా కమీషన్ స్టడీ చేసి, ఇచ్చే రిపోర్టు ప్రభుత్వం ఉద్ధేశ్య పూర్వకంగా అమలు చేయకపోవడం వల్ల చాలా ఇబ్బందులు వచ్చే అవకాశం ఉంది. ఆ ప్రభుత్వాలు నిజంగా జిల్లాల వారిగా అభివృద్ధికి అవగాహన కల్పించే పని చేయాలంటే కలెక్టర్, ఆర్.డి.ఓ., జాయింట్ కలెక్టర్ సిస్టమ్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఆల్‌రెడి ప్రభుత్వం దగ్గర ఉంది. దీని కోసం ప్రభుత్వం కూడా కమీషన్ ఏర్పాటు చేసి దానికి మూడు సంవత్సరాల కాల పరిమితి పెట్టి, దానికి కమీషనర్, ఛైర్మన్, మెంబర్స్‌ని పెట్టాల్సిన అవసరం లేదు. ప్రభుత్వం ఉద్ధేశ్యం ప్రాంతాల వారిగా, జిల్లాల వారిగా పంచాయితీలు పెట్టడానికి పనికి వస్తుంది. ఇది అభివృద్ధి కోసం పనికి రాదు. ఇటువంటి కమీషన్ తీసుకు వచ్చి ఇంకా ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న పోరాటాలు.... ఈరాష్ట్రంలో ప్రాంతీయంగా పోరాటాలు జరుగుతున్నాయి. దీనిని తీసుకు వచ్చి జిల్లాల వారిగా పోరాటాలు చేసే విధంగా చేయవద్దు. దయచేసి విత్‌డ్రా చేసుకోవాలి.ఈ ప్రభుత్వానికి నిజంగా అభివృద్ధి చేయాలని ఉంటే దేశం మొత్తంమీద ఏఏ ప్రాంతాలు వెనకుబడి ఉన్నాయో ఆయా ప్రాంతాలను గుర్తించి ఆయా ప్రాంతాలను అభివృద్ధి చెయాలి. దీనికి కావాల్సింది ప్రభుత్వానికి చిత్తశుద్ధి మాత్రమే. వీటిని అనులు చేయాలన్న చిత్త శుద్ధిని ప్రభుత్వం ప్రదర్శించకుండా, మళ్లీ వ్యక్తుల మధ్య ప్రాంతాల మధ్య, పంచాయితీలు పెట్టడానికి కొత్త కమీషన్ తీసుకు వచ్చింది.

సా. 5.30

తమరి ద్వారా ప్రభుత్వాన్ని, మంత్రిగారిని ఒక్కటే కోరుకుంటున్నాను. ఒకవేళ ఈ కమీషన్ గనుక అమలులోకి వచ్చిందంటే, ఇప్పుడు ప్రాంతాల వారీగా జరుగుతున్న పోరాటాలు, భవిష్యత్తులో జిల్లాల వారీగా జరుగుతాయి. ఎందుకంటే, ఏ ప్రభుత్వం వచ్చినా, ఈ కమీషన్లను అమలు చేసిన దాఖలాలు కనిపించడం లేదు. జిల్ ఆలీ కమీషన్ దగ్గర నుండి మొదలుపెడితే 610 జి.వో వరకు దేనిని కూడా అమలు చేసిన పాపాన పోలేదు. 22 సంవత్సరాల క్రితం ఇచ్చిన 610 జి.వోనే ఇంతవరకు అమలుచేయలేదంటే, ఈ ప్రభుత్వాలకు ఈ కమీషన్ల మీదగాని, వీరు ఇచ్చే రిపోర్టుల మీద గాని ఏరకమైన పట్టింపు ఉండదు. కాబట్టి, ఈ బిల్లు పూర్తి స్థాయిలో విత్‌డ్రా చేసుకోవాల్సినఅవసరం ఉందని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ టి.శ్రీనివాసులుః అధ్యక్షా, ఈ బిల్లు చాలా మంచి బిల్లు, చాలా మంచి ఉద్దేశాలతో కూడిన బిల్లు. ఈ బిల్లుని గురించి ఆర్థిక శాఖ మంత్రిగారు చెప్పేటప్పుడు, There are no political people, it is purely official and third one is we all know in spite of all the 60 years of our developmental activities, there are still some areas which might not have seen the progress. So that type of things can be brought to the notice of the commission and constitution of the commission is must and I feel it is never late. It is late but never. అందువల్ల, ఇది రావడం మంచిది. I strongly recommend this and request the people not to attribute any motives in this, because the bill is not intended to satisfy any political party or any type of things. It is purely a statutory commission and purely a official commission and it is as good as a court , it has been invested with court powers. So I feel it has all the capacity to enforce and try to analyse the inequalities in various places. I commend this Bill, I congratulate the Finance Minister for piloting this Bill.

డా. కె.నాగేశ్వర్ః అధ్యక్షా, ఈ వెనుకబడిన ప్రాంతాలను మనము పరిశీలించడం కొరకు ఉండడం వల్ల, దీనివల్ల వైషమ్యాలు వస్తాయి. అభివృద్ధి కుంటుపడుతుంది, దానివల్ల ఏమి చేయలేము. ఇంకొకటి,

ఈ బిల్లు రావడం చాలా మంచిది. పెద్దలు రోశయ్య గారు చెప్పిన ఉపోద్ఘాతంతో పూర్తిగా ఏకీభవిస్తున్నాము. నిజమే, దేశంలో, రాష్ట్రంలో ప్రాంతీయ అసమానతలు పెరుగుతున్నాయి. అధిక వృద్ధిరేటు ఉన్న సమయంలో ఎక్కువ పెరుగుతున్నాయి. Interested imblalances ఈ హైగ్రోత్ టైంలో పెరిగాయని ఆయనే వ్రాశారు. దాంట్లో మాకేమి డిస్ప్యూట్ లేదు. కాని, ఈరోజు వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి జరగకపోవడానికి, సమాచారం లేకపోవడమే కారణమా? అధ్యయనం లేకపోవడం కారణమా? అవగాహన లేకపోవడం కారణమా? లేదా మరేమైనా కారణాలు ఉన్నాయా? ఇవాళ్ల వెనుకబాటుతనము పైన పెద్దలు రోశయ్య గారికి, నాకన్నా చాలా రెట్లు ఎక్కువ తెలుసు. క్రొత్తగా కమీషన్ వేసి తెలుసుకొని, కొండను త్రవ్వి ఎలుకను పట్టేదేమి లేదు. మీరు నాకు 48 గంటలు సమయం ఇస్తే, రాష్ట్రంలో ఉన్న ప్రతి జిల్లా గురించి, కనీసం 10 పేజీల నోట్ మీకు నేను అందచేయగలను. అందువల్ల, సమాచారం సంపూర్ణంగా ఉంది. కాని నిజాయితీతో రాజకీయ చిత్తశుద్ధితో జరగాల్సి ఉంది.

ఇవాళ్ల, రాజీవ్ గాంధీ ఇంటర్ నేషనల్ ఎయిర్ పోర్ట్ కడుతున్నాము. దాని చుట్టు మీరొక 50 కిలోమీటర్ల రేడియస్‌తో ఒక సర్కిల్ గీయండి. ప్రపంచంలో అత్యధిక నిరక్షరాస్యత ఉన్న ప్రాంతాలలో అది ఒకటి అవుతుంది. హైటెక్ సిటీకి 10 కిటోమీటర్ల లోపలికి పోండి, ఇప్పటికీ కోడిగ్రుడ్లు నిమ్మకాయలతో వైద్యం చేస్తారు. సాఫ్ట్ వేర్ ఇప్పుడు డౌన్ ట్రెండ్‌లో ఉంది గాని అవకాశం ఇస్తే, హైటెక్ సిటీకి కూడా వైద్యం చేస్తారు. మరి ఏమిటిది ఇతంతా మనకు తెలియదా? మహబూబ్ నగర్ జిల్లా, దేశంలోనే top 50 illiterate districtsలో ఒకటి. ఇక్కడ జార్గియా టెక్ యూనివర్శిటీ వస్తుంది. సింధియాసిస్ ఇంటర్ నేషనల్ యూనివర్శిటీ వస్తుంది. కాని 44 శాతం అక్షరాస్యత మాత్రమే ఉంది.

నాకు మా నియోజక వర్గంలో రంగారెడ్డి జిల్లాలో 54 శాతం అర్బనైజేషన్ ఉంటే, మహబూబ్ నగర్‌లో 10 శాతం అర్బనైజేషన్ ఉంది. అదిలాబాద్‌జిల్లాలో అత్యధిక వర్షపాతం ఉంది, అక్కడ ఉత్పాదకత లేదు. అనంతపురం జిల్లాలో అసలు వర్షపాతం లేదు అక్కడ ఉత్పాదకత కూడా లేదు. ఇలాంటివి వందల విషయాలు మీరు అవకాశం ఇస్తే ఎనిమిది గంటలైనా నేను చెప్పగలను. నేనే ఒక సామాన్య మానవుడినే ఇన్ని విషయాలు చెప్పగలిగితే, ఈ రాష్ట్రంలొ అనేక మంది మేధావులు ఉన్నారు. అందువల్ల మేము ప్రభుత్వాన్ని అడిగే మొదటి ప్రశ్న, అవగాహనకు అధ్యయనం అవసరమా? యాక్షన్ అవసరమా? అధ్యయనం అవసరం, అధ్యయనాన్ని మేము తప్పు పట్టడం లేదు.

కమీషన్‌ను ఏర్పాటు చేస్తే సంతోషమే, అధ్యయనం చేస్తే సంతోషమే, కాని సహజంగా ఉండే అభిప్రాయం ఏమిటంటే, ఏదైనా ఒక అంశాన్ని కోల్డ్ స్టోరేజ్‌లో పెట్టాలన్నా, దానికి తక్షణం ఒక కమిటీని వేస్తే పని అయిపోతుంది. ఎందుకంటే ఆ కమిటీ అధ్యయనం చేస్తునే ఉంటుంది, ఆ కమిటీ ఎప్పుడు చేస్తుందో ఎవరికీ తెలియదు. ప్రతి ఏటా రిపోర్టు ఇస్తుంది. బడ్జెట్‌కి ముందే రిపోర్టు ఇస్తుందని పెద్దలు రోశయ్యగారు చెప్పారు. కాని 2009-10 బడ్జెట్ ఫుల్ బడ్జెట్ ఉంటుందేమో నాకు తెలియదు, అది పెద్దలు రోశయ్యగారు క్లారిఫై చేయాలి. అది Vote on Account Budget గా ఉండే అవకాశం ఉంది. దాని తరువాత ఫుల్ బడ్జెట్ వస్తుంది.

నేను అడుగుతున్నది ఏమిటంటే, ఇవాళ అధ్యయనలోపం వల్ల అభివృద్ధి లేదు. దానికి కారణం కేవలం చిత్తశుద్ధి లేకపోవడం. మహబూబ్ నగర్ జిల్లాలో జరిగిన ఒకటి రెండు అనుభవాలు చెపుతాను. మహబూబ్ నగర్ జిల్లాలో ఒక్క మహబూబ్ నగర్ టౌన్ మినహా, ఎటువైపుకు కూడా ఒక్క హైటెక్ బస్సు లేదు. మా మంత్రిగారు చిన్నారెడ్డిగారు, చాలా మేధావి, మంచిగా మాట్లాడతారు. వారి ప్రాంతమైన వనపర్తికి

కూడా హైటెక్ బస్సు లేదు. అక్కడనుండి రాత్రి నాలుగైదు గంటలు ప్రయాణం చేసి, ఎక్స్‌ప్రెస్‌లో రావాలి. అలంపూర్ శక్తి పీఠం – హరహర మహదేవుడు కరుణించాడు గాని, మన ప్రభుత్వం మాత్రం కరుణించలేదు. ఇంతవరకు అలంపూర్ నుండి హైదరాబాద్‌కి హైటెక్ బస్సు లేదు. కర్నూల్ క్రాస్ రోడ్‌కి వచ్చి బస్సెక్కాలి. ఇవన్నీ మన కళ్లముందు జరుగుతున్న అన్యాయాలు.

అదిలాబాద్ జిల్లాలో కుంతాల జలపాతం ఉంది. అద్భుతమైన జలపాతం అది. ఇప్పటికీ అక్కడికి బస్సు సౌకర్యం లేదు. రోడ్డు నుండి 11 కిలోమీటర్లు నడుచుకుంటూ–– పోయినా పోవచ్చు. అదిలాబాద్ నుండి ఒక్క బస్సు కూడా వేయలేమా? దీనికి కమీషన్ వేయడం అవసరమా? అధ్యయనం జరిపి, కమీషన్ వారు తెలియచేయాల్సింది ఏమైనా ఉందా? ఇక్కడ కుంలూాల జలపాతం ఉంది, ఇది బాసరకు దగ్గరలో ఉంది, బాసర నుండి లింకు సర్వీసులు నడపవచ్చు, అనే విషయం అదిలాబాద్ జిల్లా నుండి వచ్చిన ప్రతివక్కరికీ తెలుసు. దీనికి ఎటువంటి అధ్యయనం చేయవలసిన అవసరం లేదు. ఇలాంటి చిన్న చిన్న అంశాలలోనే మనం చేయలేకపోతే, రేపు రాష్ట్రం మొత్తాన్ని కమీషన్ అధ్యయనం చేసి ఏమి చేస్తుంది? మహబూబ్ నగర్ జిల్లాలో సున్నపు రాయి నిక్షేపాలు ఉన్నాయి. సిమెంట్ ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. అక్కడ సిమెంట్ పరిశ్రమను పెట్టవచ్చు. క్రొత్తకోట ప్రాంతంలో గాజు నిక్షేపాలున్నాయి, అక్కడ గాజు పరిశ్రమ పెట్టవచ్చు.

నేను మహబూబ్ న గర్ డి.డి.ఆర్.సిని నల్లమల అడవుల గురించి అడిగాను, Nallamala Commercial Potential for the Development of Mahabubnagar దీనిమీద మీకేమైనా అధ్యయనం ఉందా అంటే అదంటే ఏమిటని అడిగారు. అందువల్ల, మొదటి ప్రశ్న ఈ రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాల్సింది, ఇప్పటికే వందల వేల పేజీల సమాచారం వెనుకబాటుతనం గురించి ఉంది. దానిని ఉపయోగించుకొని తగిన చర్యలు చేపట్టండి. ఇప్పుడు అధ్యయనం మొదలు పెడితే, చర్యలు తీసుకునే లోపు వెనుకబాటుతనం మరింతగా పెరుగుతుంది.

రెండవది, ఇప్పుడికే ప్రాంతీయ అభివృద్ధి బోర్డులున్నాయి. తెలంగాణా ప్రాంతయ అభివృద్ధి బోర్డుకు రూ.40 కోట్లు ఖర్చు పెట్టారన్నారు. మనందరికీతెలుసు మీరు అవునన్నా కాదన్నా ఆ ప్రాంతీయ అభివృద్ధి బోర్డులు రాజకీయ పునరావాస కేంద్రాలుగా మారాయి. అలాజరగకుండా చూస్తామని పెద్దలు రోశయ్య గారు క్లారిఫై చేశారు, చాలా సంతోషం. కాని, అందులో క్లాజు వుంది. Person of eminent public life ఈ పబ్లిక్ లైఫ్ ఎమినెంట్ ఎంత ప్రమాదకరమైనదంటే, ప్రపంచంలో ఎవరైనా దీని క్రిందకి వస్తారు. పెద్దలు రోశయ్యగారి చేతిలో కూడా ఉంటదో ఉండదో అని నా అనుమానం.

అందువల్ల, రోశయ్యగారు ఆ కమిటీకి ఛైర్మన్ అయితే మేము సంతోషిస్తాము. ఆయన నిజంగానే Person of Eminent. కాని పొలిటిక్స్‌లో ఉన్నవాళ్లంతా, ఎమినెంట్ కాదు. అంటే, వారు నిజాయితీగా అధ్యయనం చేయరని కాదు. పొలిటిక్స్ అవతల ఉన్నవాళ్లు చేయలేరని కాదు. శంకర్ దయాల్ శర్మగారు రాష్ట్ర గవర్నర్‌గా ఉండి, రాజకీయ నాయకుడికన్నా గొప్పగా రాజ్యాంగవిలువలను కాపాడాడు. ఉత్తరప్రదేశ్‌లో ఉన్న రామేశ్వర్ ఠాగూర్ గారు కాపాడలేదు. అందువల్ల, ఇక్కడ నిజాయితీ కలిగిన వ్యక్తులు ముఖ్యం. దీనిపై అధ్యయనం చేయగలిగిన సామర్థ్యము, రాజకీయ సంకల్పము, ఒక చిత్తశుద్ధి, అవును– ఈ వెనుకబడిన ప్రాంతాలు అభివృద్ధి కావాలి అనేటువంటి ప్రయత్నం చేయాలి.

అందువల్ల ఈ రకమైనటువంటి, ప్రయత్నాలు, అధ్యయనాలు చేస్తామంటే తప్పకుండా ఆహ్వానిస్తాము. కాని, ఈరోజు మేము అధ్యయనాలు కోరుకోవడం లేదు. వెనుకబాటుతనము ఉన్న ప్రాంతాలలో చూస్తే, నేను ఉత్తర తెలంగాణా నుంచి వచ్చాను. అత్యధిక వెనుకబడిన ప్రాంతం. నేను ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజక వర్గం అంతకన్నా వెనుకబడిన ప్రాంతం. అందువల్ల అదిలాబాద్ జిల్లాలో పుట్టి, మహబూబ్ నగర్ జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తున్న వ్యక్తినిగనుక, ఆవేదనతో చెపుతున్నాను. మన కళ్లముందు ఉన్న సత్యాలను గమనించి మనం నెరవేర్చలేకపోతున్నాము. మీరు క్రిష్ణా జిల్లా తీసుకోండి, నందిగామ ప్రాంతంలో అభివృద్ధి ఉండదు. నల్లగొండ జిల్లా తీసుకోండి, సూర్యాపేట, మిరియాల గూడ ప్రాంతంలో కొంతమేరకైనా వాతావరణం బాగుంటుంది.

సా. 5.40

భువనగిరి, రామన్నపేటలలో చూడండి రాళ్లతోకొట్టుకునే పరిస్థితి ఉంటది. ఇలా ప్రతి జిల్లాలో, ఉత్తరకోస్తా, దక్షణకోస్తా తీసుకోండి. దక్షిణకోస్తాలో కూడా ఈవెన్ గుంటూరు జిల్లాలో పల్నాడు ప్రాంతం అంతా వెనుకబడి ఉంటుంది. ఉత్తర కోస్తా తీసుకోండి, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలు చాలా వెనుకబడి, ఉత్తర తెలంగాణాతో పోటీపడతాయి. దక్షణ తెలంగాణా తీసుకోండి, ఒక హైదరాబాద్‌కి సమీపంలో ఉన్న మెదక్ జిల్లా మినహా, మిగతా ప్రాంతం అంతా అభివృద్ధి చెందలేదు. ఇలాంటి అధ్యయనాలు వందలు, వేలు ఉండగా, ప్రభుత్వం తక్షణం కొన్ని కార్యాచరణ ప్రజెక్టులు చేపట్టాలి. ఉదాహరణకి రాష్ట్రంలో, 164 మండలాలలో 44 శాతం లోపు లిట్రసీ ఉంది. 15 శాతం మండలాలలో బిలో 44 శాతం లిట్రసీ ఉంది. దీనికో స్పెషన్ లిట్రసీ కమీషన్ పెట్టి, ఇమీడియట్‌గా యాక్షన్ తీసుకోండి.

అందువల్ల, మరీ కంక్లూడింగ్‌గా నేను చెప్పేది, రాష్ట్ర ప్రభుత్వం అధ్యాయనంతో సమాచార సేకరణతో, కాలయాపన చేయకండి. ఉన్న సమచారాన్ని బట్టి మొదలు మీరు మాకు అవకాశం ఇవ్వండి. 10 రోజుల్లో మేము మీ యొక్క ప్రభుత్వం ముందు ఉంచుతాము. ఏ కమీషన్ కూడా అవసరం లేదు. ఆ సమాచారాన్ని ఉపయోగించి, మీరు యాక్షన్ ప్రాజెక్ట్స్ చేపట్టండి. యాక్షన్ కార్యాచరణ క్రమంలో మీరు అధ్యాయనం చేయండి. అధ్యాయనం చేసి కార్యాచరణ చేసే సమయం లేదు. మీరు పనులు మొదలు పెట్టండి. ఆ క్రమంలో అధ్యయనం చేయండి. అందువల్ల, ఈ బిల్లుకన్నా ముఖ్యంగా చేయవలసింది, అభివృద్ధికి మీరు ఏఏ కార్యాచరణ పథకాలు చేపడతారో వెనుకబడిన ప్రాంతాలకు వివరించే విధానాన్ని చేపడితే ఉపయోగం అధ్యక్షా.

శ్రీ టి.జి.వి.క్రిష్ణారెడ్డిః అధ్యక్షా, దేశంలో, ఒక రాష్ట్రానికి మరొక రాష్ట్రానికి మధ్య, రాష్ట్రంలోని ఒక జిల్లాకి మరొక జిల్లాకి మధ్య, జిల్లాలోని మండలానికి వేరొక మండలానికి, మండలంలోని గ్రామానికి వేరొక గ్రామానికి, అలాగే పట్టణాలలో, గ్రామాలలో వ్యత్యాసాలను మనందరం కూడా చూస్తున్నటువంటి, గ్రహించినటువంటి విషయమే.

జాతీయ స్థాయిలో ఈ అసమానతలను తొలగించేందుకు 11వ పంచవర్ష ప్రణాళికలో, దీనిని ప్రాతిపదికగా చేసుకొని, ఈ అసమానతలను తొలగించే దానికి, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి నిధిని కేటాయించాలని యోచన చేయడం జరిగింది. 11వ పంచవర్ష ప్రణాళిక ముఖ్యఉద్దేశం ఏమిటంటె, ఫాస్టర్ గ్రోత్ అండ్ ఇంక్లుజీవ్ గ్రోత్. ఈ ఫాస్టర్ గ్రోత్ ఇంక్లూజీవ్ గ్రోత్ మనం చేయాలనంటే, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కూడా జరగాలి. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి జరిగినప్పుడే పబ్లిక్ ఇన్‌వెస్ట్‌మెంట్స్ ఎక్కువగా వస్తాయి. అలాగే జాతీయ స్తూల ఉత్పత్తి పెరిగి, పెట్టుబడులు ఎక్కువ రావడానికి అవకాశం

కలుగుతుంది. ఆ ఉద్దేశంతోనే జాతీయ స్థాయిలో ఆలోచన చేసి, ప్రాంతీయ అసమానతలను తొలగించేందుకు, వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి ఒక నిధిని ఏర్పాటు చేసినట్లయితే, ఈ అసమానతలు తొలగి, అభివృద్ధి వేగవంతం అయ్యేదానికి సుగుమం అవుతుందనే ఉద్దేశంతోటి ఈ ఆలోచన చేయడం జరిగింది.

ఈ ఆలోచనను మన రాష్ట్ర ప్రభుత్వం డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిగారి నేతృత్వంలో, ప్రాంతీయ అసమానతలను తొలగించడానికి ముందు చర్యగా దీనిని తీసుకొని, ఒక కమీషన్‌ను ఏర్పాటుచేసే దానికి ఈ బిల్లు తీసుకురావడం జరిగింది. మరి మాట్లాడినటువంటి వక్తలు చెప్పారు, ఫజల్‌ఆల్ కమీషన్ దగ్గర నుండి 610 జి.వో వరకు చెప్పారు. ఆశయాలు ముఖ్యమా కార్యాచరణ ముఖ్యమా అనేది చెప్పారు.

ఈవిధంగా మనం ఆలోచించినట్లయితే, జాతీయ స్థాయిలో 1956లో అభివృద్ధి ఏమిటి? 1980లో అభివృద్ధి ఏమిటి? రెండువేల శతాబ్దంలో అభివృద్ధి ఏమిటని, బేరీజు వేసుకొని చూసినట్లయితే ఆ అభివృద్ధి మనకు అద్దం పట్టినట్లుగా కనబడుతుందనే ఉద్దేశంలో, కొన్ని ప్రాంతాలలో అభివృద్ధి జరగడంలేదనేది నగ్న సత్యం. ఆ ప్రాంతాలను అభివృద్ధి చేయకుండా ఉండడం మూలానే, ప్రాంతీయ వైషమ్యాలు లేక సామాజిక వ్యత్యాసంతో ఉన్న ప్రాంతాలలో వివిధ రకాలైన ఆందోళనలు జరుగుతున్నాయి. ఈ కారణాలు, రాజకీయాలవే అయినా, ఎక్కువగా కారణాలు ఆర్థిక అసమానత, అభివృద్ధిలో అసమానత, సామాజికంగా అభివృద్ధి జరగకపోవడం, ప్రాంతాలలో విద్యా వైద్య మిగతా మౌలిక సదుపాయాలు కొన్ని ప్రాంతాలలో లేకపోవడం. వీటి మూలంగానే అసమానతలతో అభివృద్ధి కొంతవరకు ఆ ప్రాంతంలో కుంటుపడిన విషయం వాస్తవం.

ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం గమనించి. ఆర్థిక, సామాజిక వ్యత్యాసాలను వెనుకబడిన ప్రాంతాలలో లేకుండా చేయాలనే ఉద్దేశంతో, ఈ బిల్లుని తీసుకురావడం జరిగింది. ఉదాహరణకి సభ్యులు నాగేశ్వర్ గారు ఇందాక చెప్పారు. పలనాడు ప్రాంతాన్ని కూడా ఉటంకించారు. పలనాడు ప్రాంతంలోనే నాగార్జున సాగర్ పోయేటువంటి 20, 30 కి.మీలోనే ఎగువ ప్రాంతంలో, సాగునీరు లేక ఎన్నో సంవత్సరాల నుండి ఆందోళన చేస్తున్నారని. దాదాపు ఆరు మండలాలకు సాగునీరు లేక, ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నారు. ఇలాంటి వాటిని మైక్రో లెవెల్లో గుర్తించి అభివృద్ధి చేయడానికి ఈ బిల్లు ఏంతైనా తోడ్పడుతుందని, కార్యాచరణ ముఖ్యమని చెప్పుకోవడంకంటే, ప్రణాళికాబద్ధమైనటువంటి కార్యాచరణ, గుర్తించబడిన వెనుకబడిన ప్రాంతాల కార్యాచరణ చేయడం ముఖ్యమని భావిస్తున్నాను. ఆ దిశలో రాష్ట్ర ప్రభుత్వం ఈ చర్య తీసుకున్నందుకు డా.రాజశేఖర్ రెడ్డి గారిని, బిల్లు ప్రజెంట్ చేసిన పెద్దలు డా.రోశయ్య గారిని అభినందిస్తూ, సభ్యులందరినీ ఏకగ్రీవంగా ఆమోదించవలసినదిగా కోరుతూ, తమరి ద్వారా విన్నవిస్తున్నాను.

శ్రీ బి.మోహన్ రెడ్డిః అధ్యక్షా, ముఖ్యంగా రోశయ్యగారు వెనుకబడిన ప్రాంతాలకు, కమీషన్ ఏర్పాటు చేయుటకు బిల్లును ప్రతిపాదించినందుకు వారిని అభినందిస్తున్నాను. ముఖ్యంగా నా ఉద్దేశం కాలేజీలు, హాస్పటల్స్ చాలా ప్రాంతాలలో సమానంగా లేవు. ముఖ్యంగా పెద్దపెద్ద హాస్పటల్స్ లేకపోవడం వల్ల, చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాబట్టి తాలూకా లెవెల్లో పెద్దపెద్ద హాస్పటల్స్ నిర్మించడానికి, ఈ కమీషన్ ఉపయోగపడుతుందని భావిస్తున్నాను. తెలంగాణా జిల్లాలలో ముఖ్యంగా చాలా ప్రాంతం వెనుకబడ్డదనే విషయం మనందరం అంగీకరించక తప్పదు. డా.రాజశేఖర్ రెడ్డిగారు వచ్చిన తరువాత అభివృద్ధి జరుగుతుందనేది కూడా గుర్తించవలసిన అవసరం ఉంది.

ఈ కమీషన్ ద్వారా ఈ రాష్ట్రంలోని మూడు ప్రాంతాలు రాయలసీమ, కోస్తా, తెలంగాణ . ఈ మూడు ప్రాంతాలు, అభివృద్ధిలోకి తీసుకురావడానికి ఎక్కడెక్కడైతే వెనుకబడిన ప్రాంతాలు ఉన్నాయో, వాటినన్నింటినీ అభివృద్ధి పరచడానికి ఈ బిల్లు దోహదపడుతుందని నేను ఆశిస్తున్నాను. అదేవిధంగా, అభివృద్ధి జరిగిన దగ్గర, ఒక ప్రాంతంలో, అదే జిల్లాలో వెనుకబడిన ప్రాంతం ఉండడానికి అవకాశం ఉంటది కాబట్టి, వాటినన్నింటిని కూడా అభివృద్ధి చేయడానికి కమీషన్ ద్వారా అభివృద్ధి చెందుతుందని ఆసిస్తూ, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ముగిస్తున్నాను.

శ్రీ పి.సుబ్బారెడ్డి: అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వం, గౌరవనీయులు శాసన సభా వ్యవహారాల మరియు ఆర్థిక మంత్రిగారైన డా.రోశయ్యగారు ప్రవేశపెట్టిన ఈ బిల్లు సమర్థనీయమని నా అభిప్రాయం. అయితే, రెండే రెండు పాయింట్లు ఇక్కడ అడుగుతున్నాను. 610 జి.వో చిత్తశుద్ధితో అమలు చేయాలని ఈ ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నా, అధికారులు సరైన సమాచారం ఇవ్వకపోవడమే కారణమని నేను భావిస్తున్నాను. ఎందుకంటే, కొందరు మిత్రులు 610 జి.వోను ఉటంకించారు. ఏ ప్రభుత్వం చేయని సాహసమైనకృత్యము గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు 610 జి.వోను తీసుకున్నారు.

కాని సరైన సమాచారం, సరైన పద్దతిలో ఇవ్వకపోవడం వల్ల, జరిగిందనేది నేను భావిస్తున్నటువంటి అంశంగా ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. నాకు ఒక చిన్న అనుమానం ఏమిటంటే, రాజ్యాంగం 73-74 ప్రకారం, ఇది కేంద్ర స్థాయిలో కమీషన్ ఉందోలేదో నాకు తెలియదుగాని. రాష్ట్ర స్థాయిలో ఇప్పుడు కమీషన్ వేస్తున్నారు, చాలా సంతోషం.

సా. 5.50

కాని, 73, 74 ప్రకారం జిల్లా పరిషత్తుల్లో, మునిసిపాలిటీల్లో స్వతంత్ర్య ప్రతిపత్తి కలిగిన స్థానిక సంస్థలు కాబట్టి, వాళ్లకున్న అధికారాల మేరకు ఆ ప్రాంతాల్లో వెనుకబడిన వాళ్ల కోసం వాళ్లు కమీషన్లు వేసుకుంటే అవకాశం ఏమైన కల్పిస్తారా? ఇప్పుడు రాష్ట్రం లెవల్లో వున్న ముగ్గురు సభ్యులే మొత్తం రాష్ట్రం అంతా తిరిగి ఏ ప్రాంతములు వెనుకబడి వున్నాయి. ఏ, ఏ సబ్జెక్టుల మీద వెనుకబడి వున్నాయి అనేటటువంటి అన్వేషణ ఆ ముగ్గురు సభ్యులతోటే జరగడమనేది కొంచెం కష్టంగా వుంటుందేమో, మరి జిల్లాల వారీగా కూడా ఇది ఆలోచన చేయాల్సిన అవసరం వుంటుంద ని నా అభిప్రాయాన్ని మనవి చేస్తున్నాను. నేను దీన్ని సమర్థిస్తున్నాను.

డాక్టర్ యం.వి. రావు : అధ్యక్షా, ఈ బిల్లుకు సంబంధించి పేజి నెంబరు 10 లో చూసిన తరువాత రోశయ్య గారు ఈ బిల్లు ప్రతిపాదించడం, గవర్నమెంట్ ఉద్దేశాన్ని నేను స్ట్రాంగ్‌గా సపోర్టు చేస్తున్నాను. మేము నేషనల్ లెవెల్‌లో అనేక మీటింగుల్లో ఈ సమితి విషయం గురించి చర్చించాము. బ్యాక్‌వర్డ్ స్టేట్స్‌ను ఐడెంటిఫై కూడా చేశాం మేము. ఈ బ్యాక్‌వర్డ్ స్టేట్స్‌ను మిగితా స్టేట్స్ లాగా ముందుకు తీసుకురాకపోతే దేశం టోటల్‌గా డెవెలప్ కాదని మేము ప్లానింగ్ కమీషన్ వారి దృష్టికి కూడా తీసుకురావడం జరిగింది. It is a very good Bill and I strongly support the Finance Minister for presenting this Bill. The intentions are very good and it is a non political Bill. Expert Committee let it study very critically the issues why the particular areas of Andhra Pradesh in certain districts are backward. Let them go in detail. We can place before them all the problems . అవి అన్ని అయిపోయిన తరువాత, రిపోర్టు వచ్చిన తరువాత,రిపోర్టు మీద డిస్కస్ చేయ వచ్చు. కాని కమీషనే

వద్దు అంటే, అది కాదు. కమీషన్ కావాలి, దానికి రిపోర్టు కావాలి, దాని మీద మనం యాక్షన్ చేసుకోవాలి. నేను, I strongly support the intention of the Bill and we give strong support.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, గౌరవనీయులైనటువంటి శాసన మండలి సభ్యులు చాలా మంది మాట్లాడారు. రేవంత్‌రెడ్డి గారు మాట్లాడారు. ప్రొఫెసర్ నాగేశ్వర్ గారు మాట్లాడారు. తరువాత శ్రీనివాసులు గారు మాట్లాడారు. టి.జి.వి.కృష్ణా రెడ్డి గారు మాట్లాడారు. మోహన్‌రెడ్డి గారు మాట్లాడారు. సుబ్బారెడ్డి గారు మాట్లాడారు. డాక్టర్ యం.వి. రావు గారు మాట్లాడారు.మిగిలిన వారు మాట్లాడక పోయినా మామూలుగా వారి,వారి ఆలోచనలు కానివ్వండి. వారి స్ఫూర్తి కూడా దీంట్లో వుంటుంది. ఒకటి అధ్యక్షా, నేను స్పష్టంగా ప్రొఫెసర్ నాగేశ్వర్ గారికి ఒక మాటచెప్పదలచుకున్నాను. స్టడీస్ లేవని గాని, రిపోర్టులు లేవని కాని కానేకాదు.

శ్రీ పాలడుగు వెంకట రావు: ఇక్కడ మాట్లాడిన వ్యక్తులల్లో వేరే ఓపినియన్స్ వచ్చినాయి. మా ట్రెజరీ బిల్లు తీసుకుని వచ్చి ఇద్దరు, ముగ్గురు మాట్లాడినారు. ఇక్కడ మెంబర్లు అయితే ఎక్కువ వున్నాము. కాని కాంట్రడిక్టరీ విషయములో మాట్లాడడానికి మీరు అవకాశం ఇవ్వలేదు. రికార్డులలోనికి వెళ్లితే కష్టం. మీ ఇష్టం.

(అంతరాయం)

శ్రీ పాటూరి సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, వెంకటరావు గారు చెప్పిన దాన్ని మేము బలపరుస్తున్నాం. ఎందుకంటే ఇది మంచి బిల్లు కాబట్టి. ఆ బిల్లు మీద మాకు చర్చ జరగాలి.

(అంతరాయం)

శ్రీ కె. రోశయ్య: సార్, తమరు కొద్దిగా టైమ్ ఇవ్వండి వాళ్లకు. కాదయ్య, నీవు అంటే నీవు కాదు. ఆ అభిప్రాయం వున్నటువంటి వాళ్లు కొద్ది మంది వుంటే, మాట్లాడేదానికి కొద్దిగా టైమ్ ఇవ్వమని కోరుతున్నాను.

మిష్టర్ ఛైర్మన్: పాలడుగు వెంకటరావు గారు.

శ్రీ పాలడుగు వెంకట రావు: ఈ బిల్లు, శాస్త్రీయ దృక్పథంతో కూడి వుంది. ఈ ఒక్క బిల్లే కాదు. భవిష్యత్తు తరాల లోపల ఇట్లాంటివి చేసుకోవాల్సినటువంటి సమయం తప్పకుండా ఆర్థికంగా ప్రాంతాల వారిగా వుండే విషయాలపై వుంటుంది. ఇవాళ ఇదే ఫైనల్ కాదు. కానీ భారత దేశంలో వున్నటువంటి ఈ డెవెలప్‌మెంట్ ఏదైతే వుందో, ఇది ల్యాప్సైడెడ్‌గా వుందా, లేకపోతే ఇన్‌క్లూజివ్‌గా వుందా, ఎక్కడన్నా, ఏ కారణాల వలన మనం బైపాస్ చేసి, కొన్ని వర్గాల్ని, ప్రాంతాల్ని మనం నెట్టేసి ముందుకు వెళ్లిపోతున్నామా అని చూసుకోవాల్సినటువంటి శాస్త్రీయ దృక్పథంతో వచ్చినటువంటి బిల్లు ఇది. దీనిలో వేరే విషయాలు వచ్చినాయి. వాటిని కండెజు చేయాలని గాని, వాటి విషయాలల్లోకి వెళ్లాలని కాని కాదు. నేను ఒకటి మాత్రం మనవి చే స్తున్నాను. ఎక్కడన్నా డెవెలప్‌మెంట్ వస్తే, ఒక ఆర్థిక పరిస్థితిలోనే ఈయొక్క డెవెలప్‌మెంట్ వస్తుందని కాని, మిగితా రాష్ట్రాలలో కాని, లేకపోతే మహరాష్ట్రలో గాని,లేకపోతే మద్రాస్‌లో గాని. అక్కడ వున్నటువంటి లోకల్ నాయకత్వంతోటి వచ్చింది. ఆర్థిక పరిస్థితులు బలంగా లేకపోయినా కూడా అక్కడ నాయకత్వంలో బయలుదే రి, విద్యావిధానంలోగాని, ఆరోగ్య పరిస్థితులుగాని, లేకపోతే వ్యవసాయ పరిస్థితులు గాని, అక్కడ నాయకత్వం వహించినటువంటి మనుషుల వలన కూడా అక్కడ వచ్చింది. శాస్త్రీయ దృక్పథంతో వచ్చినటువంటి ఈ బిల్లు ఏదైతే వుందో, తెల్లారేటప్పటికే పొత్తు పరిష్కారం అవుతాయనేటటువంటి మాటా కాదు. రేపు ప్రొద్దున ప్రణాళికా సంఘాన్ని అక్కడ పెట్టుకుని ఇక్కడ మనం ఆలోచించడానికి కూడా, ఇక్కడ మా ప్రాంతాల్లో ఈ

విషయంలో ఇట్లా వుంది, లేకపోతే వ్యవసాయం ఇట్లా వుంది, కాబట్టి మాకు ఫండ్స్ ఇంకా ఎక్కువగా కావల్సినటువంటి పరిస్థితి వుంది అనేటటువంటి డెవెలప్‌మెంట్ విషయాల్లో ఢిల్లీలో సంభాషించుకోవడానికోసం, బడ్జెటు పెంపుదల చేసుకునేందు కోసం మనకు అవసరమైనటువంటిది ఢిల్లీ. కాని ఒక్క విషయం మాత్రం మీకు మనవి చేస్తున్నాను. అట్లాగే కొంత మంది ఇక్కడ, ఇప్పుడు కొన్ని ప్రాంతాల గురించి మాట్లాడారు. ప్రాంతంలో ప్రాంతంలో తగాదాపడేందుకు వచ్చారని, అది కాదు. నేను ఖచ్చితంగా మనవి చేస్తున్నాను. ఏ ఉద్యమం గురించైతే మాట్లాడుతున్నారో, ప్రాంతాల గురించి ఉద్యమం తీసుకోవచ్చు. పొలం గురించి ఉద్యమం తీసుకోవచ్చు. లేకపోతే అనేక విషయాల గురించి ఉద్యమాలు తీసుకోవచ్చు. కాని ప్రజలకోసం తీసుకునే ఉద్యమాలు వేరు. నేను ఇక్కడ ఒక్కటే మనవి చేస్తున్నాను. ఏదైతే ఉద్యమాల గురించి మాట్లాడుకోవడం కాదు. ప్రజల యొక్క అవసరాలగురించి మనం మాట్లాడుకొని, ప్రజల యొక్క అవసరాలను తీర్చేదాని కోసం మనం ముందుకు వెళ్లేటట్లు వుంటే ఖచ్చితంగా ఆ ప్రాంతం అభివృద్ధి చెందడానికి అవకాశం వుంది. ఇక్కడ వున్నటువంటి ఏ ప్రాంతాల గురించైతే మాట్లాడుతున్నామో, ఆ ప్రాంతం వెనుకబడి వున్నటువంటి ప్రాంతం కావచ్చు కాని పేదరికంలో వున్నటువంటి ప్రాంతం కాదు. భారతదేశంలో ఒకప్పుడు బాగా బలమైనటువంటి ప్రాంతం, ఆ ప్రాంతంలో కేవలం నాయకత్వం లోపాల వలన ఇక్కడ ప్రాంతంలో అభివృద్ధి జరుగనందు వలన ఇక్కడ వచ్చినటువంటి విషయాలే గాని, వేరే కాదు. ఇక్కడ నేను మనవి చేసేది ఏమిటంటే ప్రాంతాల వారిగా పేదరికం వుంది. అక్కడ వున్నటువంటి నాయకత్వాలు స్పందించి ముందుకు రావల్సినటువంటి అవసరం వుంది. అది జరుగకుండా నేను ఒక విషయం, నాగేశ్వర్ గారు ఏమి అనుకోకపోతే వారిని ఒక మాట అడుగుతాను. రంగారెడ్డి జిల్లాలో కాలేజి లేదంటే వెంటనే రోశయ్య గారు స్పందించారు. ఇచ్చారు. కాని ఇక్కడ నేను అడుగుతున్నాను. ఇన్ని సంవత్సరాలుగా రంగారెడ్డి జిల్లాలో అనేకమంది నాయకులు వున్నారు. అనేకమంది పెద్దలు వచ్చారు. కాని ఒక్క కాలేజి పెట్టలేకపోయారా. ఎంత మంది ఎన్ని కాలేజీలు పెట్టుకున్నారు? ఎంత మంది పేదరికంలో వుండి కాలేజీలు పెట్టారు? ఎంత మంది మొత్తం ఆస్థులు దానం చేసి ఇచ్చారు. రావి నారాయణ రెడ్డి గారి లాంటి వారు రెండు వేల ఎకరాల భూమి ఇచ్చినటువంటి చోటు, ఆ జిల్లాలో ఇప్పటి వరకు కాలేజీ పెట్టుకోలేకపోయామంటే అక్కడ నాయకత్వ లోపం ఉంది. ఇది we have to go on the record. దాని కోసమే నేను మీతో మాట్లాడేది.

శ్రీ చుక్కారామయ్య: అధ్యక్షా, ఈ పరిస్థితుల లోపల మేము మౌనంగా వుండడమే, కావాలనేదైతే వున్నదో, దాన్ని ప్రొవక్ చేయొద్దనే ఉద్దేశంతో నేను మౌనంగా కూర్చుంటున్నాను. ఉన్న పరిస్థితులను ఇంకా దిగజార్చకుండా సమస్యకు పరిష్కారం కోసం ఆలోచిస్తున్న సమయం లోపల మనం మన వంతు బాధ్యత చేయాలనుకున్నాను కానీ, మిత్రులు మమ్మల్ని చర్చకు ఈడ్చారని మాత్రం మనవి చేస్తున్నాను. ఇక్కడి పరిస్థితులు వెనుకబడి వుండడానికి కారణాలు, చారిత్రాత్మక కారణాలు వున్నాయి. మేము రెండు వందల సంవత్సరాలు ఒక భూస్వామ్య వ్యవస్థ క్రింద వున్నామనేసి మీరు మరచి పోవద్దు. ఒకటి, మీకున్నూ, మాకు వున్న తేడా గురించి చెప్పదలచుకున్నట్లయితే, మీరు ఇండస్ట్రియల్ ఏజ్ నుంచి వచ్చినటువంటి మనషుల యొక్క పాలకుల క్రింద వున్నారు, మేము భూస్వామ్య వ్యవస్థ క్రింద వున్నటువంటి మనుషుల క్రింద వున్నాము. మమ్మల్ను ఫైరింగులో చంపినా గాని, పార్లమెంటులో మాట్లాడే మనుషులు మాకు ఎవ్వరూ లేరు. భైరాన్‌పల్లెలో సంఘటన జరిగింది. ఆకునూరులో సంఘటన జరిగింది.

సా. 6.00

ఎన్నో ఫైరింగులు జరిగాయి. జరిగినా కానీ, మా కష్టాల గురించి చర్చించే మనుషులు ఎవరూ మాకు లేరు. అదే ఎప్పుడో వున్న బ్రిటీష్ గవర్నమెంటులో కనుక జరిగితే, ఇక్కడ అన్యాయం జరిగినా కాని, బ్రిటీష్ పార్లమెంటులో కాని ప్రశ్నించేటటువంటి అధికారం కల్గి వున్న మనుషులు వుండేటటువంటి వారు. కాబట్టి ఈ

ప్రాంతం యొక్క పరిస్థితులను మీరు ఒకసారి అధ్యయనం చేయకుండా, ఆ చారిత్రాత్మ క కారణాలు విశ్లేషణ చేయకుండా, కేవలం ఇక్కడి పరిస్థితులకు, వెనుకబాటుతనానికి కారణం నాయకత్వమే అనేటటువంటి మనోభావం కాదు అని మనవి చేస్తున్నాను. మీరు రంగారెడ్డి జిల్లా గురించి మాట్లాడారు.

(అంతరాయం)

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ: సార్, ఇక్కడ చర్చ డైవర్టు అవుతుంది.

శ్రీ చుక్కారామయ్య: నేను అందుకోసమే చెబుతున్నాను కదా. అంటే, నేను చాలా జాగరూకతతో, మొదట్లోనే చెప్పాను కదా వెనుకబడిన ప్రాంతాలు ఏవైతే వున్నాయో, మీరు మాట్లాడిన వివరణ కూడా మాకు తెలుసు. అందుకోసమే మాట్లాడుతున్నాను. ఇవాళ మనవి చేస్తున్నాను. ఎందుకోసమంటే ప్రస్తుత పరిస్థితులలో మాట్లాడి, మా యొక్క గాయాన్ని ఏదైతే వుందో మళ్లీ ఇక్కడ కడుక్కోవాలని వ్రాయలేదు. కానీ గాయాలు మాత్రం చాలా తీవ్రంగా వున్నాయనే మాట మాత్రం మీకు చెప్పదలచాను. అంతే.

శ్రీ పాటూరి సుధాకర రెడ్డి: అధ్యక్షా, ప్రాంతాలకు సంబంధం ఏమి లేదు. గతంలో 51 సంవత్సరాల తరువాత ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడ్డ తరువాత సమగ్ర అభివృద్ధి జరుగలేదనేటటువంటి ఒక ఉద్దేశం తోటి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఆర్థిక శాఖామాత్యులు, శ్రీ కె.రోశయ్యగారు వెనుకబడినటువంటి ప్రాంతాల కమీషన్ అనేటటువంటి దాని బిల్లు ప్రవేశపెట్టడం హర్షదాయకమైనటువంటి యొక్క విషయమని కూడా మీకు గుర్తు చేస్తున్నాను. (చప్పట్లు). ఇందులో ప్రవేశపెట్టినటువంటి యొక్క ఉద్దేశాలు, లక్ష్యాల గురించి మాత్రం మనం ప్రస్తావించాలి. వారియొక్క ఆలోచన మాత్రం బాగానే ఉన్నది కాని, ఈ ఆలోచనకు అనుగుణంగా ఆచరణ వుంటుందా అనేటటువంటి సందేహం మాకు కల్గుతుంది. ఎందుకొరకు అంటే గతంలో ఎన్ని కమీషన్లు వచ్చినాగానీ, ఆ కమీషన్ మీద కూడా వీరి యొక్క ప్రభావం వుంటూ వచ్చింది. కాబట్టి ఈ కమీషన్ మీద కూడా రేపు ముఖ్యమంత్రి గారు కాని, రోశయ్య గారు కానీ, ఇతర ప్రముఖులైనటువంటి వారి యొక్క ప్రభావం, వుండదనేటటువంటి నమ్మకం కలుగజేయాల్సిందిగా ఈ సందర్భంగా నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కె. రోశయ్య: అయితే, దానికి మార్గం కూడా చెప్పండి. ఎట్లా కలుగజేయాలని.

శ్రీ పాటూరి సుధాకరరెడ్డి: చెబుతాను. అయితే ఏదైతే వారు చూపించినటువంటి యొక్క ప్రాంతం ఏదైతే వెనుకబడినటువంటి ప్రాంతాన్ని విశ్లేషణ చేసి, తదానుగుణంగా, దానికి అనుగుణంగా ప్రణాళికలు రూపకల్పన చేయడానికి, బడ్జెట్‌లో కూడా రూపకల్పనలు చేయడానికి అవకాశం కల్పిస్తున్నటువంటి మాట మాత్రం వాస్తవం. ఏ ప్రాంతమైన అభివృద్ధి చెందాలంటే మాత్రం విద్య, వైద్య రంగాలకు ఎక్కువగా ప్రాముఖ్యత ఉండాలి. అందుకొరకు ఈ కమిషన్‌లో ఉండేటటువంటి యొక్క సభ్యులు కూడా విద్యా, వైద్య రంగాలకు సంబంధించినటువంటి యొక్క సభ్యులనే ఏర్పాటు చేయవల్సిందిగా మీకు ఈ సందర్భంగా నేను విజ్ఞప్తి చేస్తున్నాను. అదే కాకుండా ఇంకా ప్రధానంగా,

(అంతరాయం)

మేము టీచర్లు అని అనడం లేదు రాజేంద్రప్రసాద్. అటువంటి ప్రావీణ్యత కల్గినటువంటి ప్రముఖులను ఏర్పాటు చేయుమని కోరుతున్నాం. ఎటువంటి రాజకీయ ప్రభావానికి లోనుకానటువంటి వారిని మాత్రమే నియామకం చేస్తున్నట్టుగా వారు చెబుతూ వచ్చారు. కాబట్టి బాగా రాటుదేలినటువంటి వారు, బాగా అనుభవం గడించినటువంటి వారు, వారిని తప్పనిసరిగా కమీషన్‌లో ఏర్పాటు చేసి

తదానుగుణంగా అభివృద్ధిపర్చడానికి దోహదకారి కావాలి. కానీ, మా వారు అన్నట్లుగా, కమిషన్లు ఇది వరకు ఉన్నటువంటి యొక్క కమిషన్‌లు మాత్రం ఎటువంటి భావన కలుగజేసినాయో, అదే భావన ఈ కమిషన్‌కు మాత్రం రాకూడదు. ఎందుకొరకంటే కమిషన్లు ఏర్పాటు చేయుటకు కేవలం కాగితాల కొరకే కమీషన్లు ఏర్పాటు చేస్తూ వచ్చారు. ఇప్పుడు మాత్రం అట్లా జరుగరాదు. ఇదివరకంతా కూడా రాయలసీమ, తెలంగాణా, కొస్తా అనేటటువంటి యొక్క భావం కల్గేటట్లుగా అభివృద్ధి మండలులు ఉంటూ వస్తూ వచ్చినాయి. కాని ఇప్పుడు మాత్రం అట్లా జరుగకుండా ఆంధ్ర ప్రదేశ్ అంతా కూడా సమగ్రంగా ఏ ప్రాంతం వెనుకబడిన ప్రాంతం అని గుర్తించి దానికనుగుణంగా ఆ ప్రాంతంలో ఇండస్ట్రీ పెట్టాలన్నా, ఆ ప్రాంతంలో స్కూలు పెట్టాలన్నా, ఆ ప్రాంతంలో ఏ రంగానికి సంబంధించినటువంటి పనులు నిర్వహించాలనేటటువంటిది విశ్లేషణ చేసి తదానుకుణంగా అటువంటి కమిషన్ ఏర్పాటుకు రూపకల్పన జరగడానికి ఇంకా ఆ కమీషన్‌ను ఏర్పాటు చేసినంత మాత్రాన సరిపోదు. ఆర్థిక శాఖామంత్రి గారు కూడా దానికి సంబంధించినటువంటి బడ్జెటు రూపకల్పన జరపాలి. ఇంతదాక ఎన్నో కమిషన్లను చూసినాం . ఎన్నో ప్రణాళికలు చూసినాం . ఆ ప్రణాళికలలో వారు ఇచ్చినటువంటి యొక్క సిఫారసులకు అనుగుణంగా బడ్జెట్ రూపకల్పన లేకపోవడం వలన దానికి పర్యావసానంగా అది కార్యరూపం దాల్చలేదు. ఇప్పుడు మాత్రం ఈ కమిషన్ అట్లా జరగకుండా తప్పనిసరిగా కమిషన్ సూచించినటువంటి యొక్క ప్రతిపాదనకు అనుగుణంగా బడ్జెట్ రూపకల్పన జరగాలి. అది అమలు అయ్యేటట్లుగా పకడ్బందిగా ఈ బిల్లులో అటువంటి చర్య తీసుకోవాల్సిందిగా కోరుతూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఆర్. వెంకట్రామి రెడ్డి: అధ్యక్షా, గౌరవనీయులు, ఫైనాన్స్ మినిష్టరుగారు ప్రపోజ్ చేసిన బిల్లు ఏదైతే వుందో ఇది చాలా బాగుంది. ఎందుకంటే ఇంతకు ముందే మాట్లాడినారు. ప్రాంతాల వారిగా విభేదాలు సృష్టించకుండా, జిల్లాల వారిగా కానీ, అక్కడ లొకేషన్ వారిగా గాని or ఏ ఏరియా అభివృద్ధి చెందలేదో దానిని దృష్టిలో వుంచుకోవడానికే కాని, ఈ ఒక ప్రాంతం, మన ప్రాంతం, ఆ ప్రాంతం అనేది కాకుండా, ఇది అన్ని ప్రాంతాలు సమగ్రంగా అభివృద్ధి చెందాలని పెట్టినటువంటిది బిల్లు కాబట్టి, ఈ బిల్లును సమర్థిస్తూ తప్పకుండా ఈ ప్రాంతీయ విభేదాలను తగ్గించడానికి ప్రయత్నాలు చేయాలని కోరుతున్నాను.

శ్రీ కె.రోశయ్య: ఒకవేళ అక్కడ గుంజిళ్లు తీయమంటే గుంజిళ్లు తీస్తాను. చేసేది ఏముంది? ఏమి లేదు. అక్కడ అప్రాప్రియేషన్ బిల్లు జరుగుతుంది.

(అంతరాయం)

శ్రీ యం . మాణిక్‌రావు: అధ్యక్షా, ఈ సంద ర్భంగా మనవి చేసేదేమంటే రంగారెడ్డి జిల్లాలో 4,500.00 కోట్ల రూపాయల ఆదాయం ప్రభుత్వానికి వస్తుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మొత్తం డెవెలప్‌మెంట్ కొరకు పెట్టినప్పుడు మేము రిక్వెస్టు చేసేదేమంటే సార్, రంగారెడ్డి జిల్లాలో 33 మండలాలు ఉన్నాయి. రెండు మునిసిపాలిటిలు వున్నాయి. హైదరాబాదు మీది నుంచి బాగు కావాలనుకునేదానికి క్రింది నుండి డబ్బులు వస్తున్నాయి. దాన్ని మరచిపోకూడదని చెప్పి నేను మొన్ననే మనవి చేశాను. ఇంకొకటి కాలేజి విషయంలోనూ. మీకు మనవి చేసేదేమంటే, ఆ కాలంలో మొత్తం తెలంగాణాలో ఎడ్యుకేషన్ లేనప్పుడు సార్, గుంటూరు జిల్లాలో వుండేది. ఇప్పుడు ఏదో డెవెలప్ అవుతుంది. కాదు డబ్బు విషయంలో మనవి చేస్తున్నాను. ఎందుకంటే ప్లానింగ్ ఇప్పుడు వచ్చింది. క్రొత్త ఆలోచన ఈ మూడు నెలల్లో వచ్చింది. కానీ దీనికంటే ముందు రాలేదు. ఇప్పుడే మొదలైంది. ప్రాంతాల అభివృద్ధి కమీషన్ ఏర్పాటు చేస్తున్నామని ముఖ్యమంత్రి గారు ఒక ప్రపోజ్ చేసినారు. కన్సిడర్ చేస్తున్నాను. మంచిదే. నేను దాని కోసం అనడం లేదు. నేను ముఖ్యంగా రోశయ్య

గారంటే ఆయన అన్నదాత అయి వుంటే, ఈయన ఫైనాన్స్ దాత అయి ఉన్నాడు. మన ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో ఆయనను డాక్టర్ రోశయ్య గారిని నేను చాణిక్య రోశయ్య అని అంటాను. నేను మనవి చేసేదేమంటే you do justice for weaker sections. నల్లగొండ జిల్లా వుంది, రంగారెడ్డి జిల్లా వుంది. ఇవి చిన్న, చిన్నవి కోరేంత పరిస్థితి వుంది. ఇవి ప్లానింగ్‌లో వుండేవే. మేము అడిగేది అంతే తప్ప. All members have right to ask whether you give it or not . How much you give is going to be decided by the youngster people and chair. This has been started from three months O.K. అందుకే, ఆ క్లారిఫికేషన్ రావాలని అంటున్నాను.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, మాట్లాడినటువంటి పెద్దలు అందరూ, చాలా అమూల్యమైన సలహాలు ఇచ్చారు. వాస్తవంగా నాకు అవతల అప్రాప్రియేషన్ బిల్లు వత్తిడే కనుక లేకపోతే, నేను రాత్రి 10.00 గంటల వరకు కూడా కూర్చొని వినడానికి కూడా సిద్ధంగా వున్నాను. సమావేశం ముందుకు వచ్చేటప్పుడే మీ ఆలోచనలు వినాలని రావటమే తప్ప ఏదో తూ,తూ మంత్రంగా మాట్లాడి పరుగెత్తుదామని నేను రాలేదు. కానీ అక్కడ ఉండేటటువంటి ఇబ్బందిని కూడా కొంచెం దయచేసి గుర్తు పెట్టుకొని ప్రయారిటి మీద ఇది తీసుకొమ్మని అడిగాను. పెద్దలు చాలా సలహాలు ఇచ్చారు.

సా. 6.10

ఏదైనా ఒక శుభ ప్రయత్నం చేసేటప్పుడు దీవించమని వస్తే మంచిగా దీవించండి, లేకపోతే రెండో రకంగా దీవించవద్దని మనవి.

ఒక కమిషన్ వేసి స్టడీ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాం. నేను క్లియర్‌గా చెప్పాను. 11వ పంచవర్ష ప్రణాళిక ప్రతి మాట చదివి వినిపించాను. ఈ రాష్ట్రం ఒకటే కాదు. భారతదేశంలో ఎన్నో రాష్ట్రాలు ఉన్నాయి. డెవలప్ అయిన మహారాష్ట్రలో బ్యాక్‌వర్డు ఏరియాలు లేవా? దేశం అంతా ఉన్నాయి. స్వాతంత్ర్యం వచ్చి 62 ఏళ్లు అయినాక కూడా ఉంటూనే ఉన్నాయి. వీటిని తొలగించడానికి నాలాంటి వాళ్లు కాదు, ప్రొఫెసర్ నాగేశ్వర్, ఐవి రావు గారు లాంటి మహా మేధావులు ఎన్‌డిసిలో కూర్చుని చర్చించి, దేశంలో ఉన్న ముఖ్యమంత్రులు, కేంద్రంలోని మినిస్టర్సు, ప్రణాళికా సంఘ సభ్యులు అనేకమంది ఎక్స్‌పర్ట్సు అయిన వాళ్లు డిఫరెంటు ఫీల్డ్సులో ఉన్నవాళ్లు థరోగా చర్చచేసి ఇదిగో ఈ పద్ధతిలో పోదామని ఉద్దేశించారు. దానిలో ఒక మాటన్నారు. అంతరాలను తప్పించి, సమానమైన ఫలితాలు, ప్రయోజనాలు అన్ని ప్రాంతాలకు చెందే విధంగా ఉండాలని అన్నారు. ఈ అభివృద్ధి ఫలితాలు ప్రజలందరికీ అందాలని చెప్పి, దానికి ఫోకస్‌గా కార్యక్రమాలు తీసుకోడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒక నిధిని ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్నారు. జెఎన్ఎన్‌యుఆర్ఎం అని కేంద్ర ప్రభుత్వం రూ.50 వేల కోట్లతో ఒక పథకాన్ని పెట్టింది పట్టణాల అభివృద్ధి కోసం . కొన్ని పురపాలక సంఘాలు వెంటబడి బాగా తెచ్చుకోగలిగారు. కొంతమంది నాలాంటి చేతకాని వాళ్లు ఆ నిధి, ఢిల్లీ గోల ఎందుకులే అనుకున్నవాళ్లు మురుక్కాలవల్లోనే పడి కొట్టుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వం ఒక నిధిని ఏర్పాటు చేసి, సపోర్టు చేస్తామని అంటే రాష్ట్ర ప్రభుత్వం మేము పట్టించుకోము అంటే, రేపు మీరంతా ఏమంటారు? మేధావులు, చదువుకున్న వారు, ఈ ప్రభుత్వానికి బుద్ధి లేదా, లోపల గుజ్జు కూడా లేదు, అంతా మట్టే, అందువల్లనే కేంద్ర ప్రభుత్వం ఇచ్చే సహాయం అందుకోలేదు అంటారు. నిందిస్తారు. ఈ ప్రాంతీయ విభేదాలు వీటిల్లో ఏ మాత్రం లవలేశం సంబంధం లేకుండా, ఈ రాష్ట్రంలో కొన్ని పరిస్థితులు ఉన్నాయి, కాదనను, ప్లానింగ్ కమిషన్లో ఇవన్నీ ఉంటాయా? లేదా? ఎన్‌డిసిలో ఉంటాయా? ఎన్‌డిసి ఇచ్చిన తీర్పు ఏం చెప్పిందో చూడాలి. ఎన్‌డిసి వారు 11వ పంచవర్ష ప్రణాళికను ఆంధ్రప్రదేశ్‌లో ఈ జిల్లాలో ఆ జిల్లాలో అనేదాన్ని దృష్టిలో ఉంచుకుని చేస్తారా? దయచేసి, let us not go to that level.

రేవంత్‌రెడ్డి గారు చెప్పారు. యువకుడు, ఉత్సాహవంతుడు. ఇది పనికే రాదన్నాడు. వెరీగుడ్. వాళ్ల పద్ధతి అది. దానికేం చేస్తాం?

నేను ఒకటి మనవి చేస్తాను. నాగేశ్వర్ గారూ మీరూ ఆలోచించండి. I have got greatest respect for your knowledge. ఈవేళ టీవీలో ఏదైనా ఇష్యూ వస్తే, దాని మీద ఎనలైజ్ చేయాల్సివస్తే మిమ్మల్నే ఎందుకు పిలుస్తారు? నన్నెందుకు పిలవకూడదు? మీరు మేధావులు కాబట్టి పిలుస్తున్నారు. మీకు నాలెడ్జి ఉంది కాబట్టి పిలుస్తున్నారు. నేను స్పష్టంగా చెప్పాను. ఈ ముగ్గురూ పొలిటికల్‌గా సంబంధం లేని వాళ్లు అని. అంటే, వేస్తారో లేదో, చిత్తశుద్ధి వుందో లేదో అంటే ఎట్లా వుంటుందో తెలియదు. సుధాకరరెడ్డి విద్యకి సంబంధించి ఒక మనిషి ఉండి తీరాలి అంటే, వైద్యానికి సంబంధించి ఉండాలి అని మరొకరు అంటే, సార్, జనరల్‌గా సోషియాలజిస్ట్ అంటే ఎవరు? మీరు చెప్పండి. దానిలో చోటు ఉందా లేదా? విద్య, వైద్యం అన్ని కలిపి వస్తాయా రావా? ఎకానమిస్ట్ అంటే ఎవరు? కాకపోతే, మీరు గుర్తు చేయడానికి గట్టిగా విద్యా రంగానికి సంబంధించినంత వరకూ, రోశయ్య, రాజశేఖర రెడ్డి గారి ఇన్‌ఫ్లుయెన్సు పడకుండా సుధాకర రెడ్డి ఇన్‌ఫ్లుయెన్సు మాత్రమే పడే మనిషి ఎట్లా? సార్, మనుష్యుల మీద ఇన్‌ఫ్లుయెన్సు చేయడానికి, అంటే, అక్కర్లేదు. ముఖ్యమంత్రి గారు, నేను, ఆఫీసర్సుతో రిపీటెడ్‌గా కూర్చుని చేసిన ఆలోచన ఒకటే. ఇది ఒక కొత్త ఫోకస్. గవర్నమెంట్ ఆఫ్ ఇండియాలో పెడుతున్న ఆలోచన. 11వ పంచవర్ష ప్రణాళిక ద్వారా డ్రాఫ్ట్ ప్లాను తయారుచేసేటప్పుడు నేను ఎన్‌డిసి సమావేశానికి వెళ్లాను. నేను వచ్చేక బడ్జెటు సమావేశంలో కూడా చెప్పాను, గుర్తు పెట్టుకోండి. Focus now is on Education and Health. హ్యూమన్ రిసోర్సెస్ ద్వారా డెవలప్ కావాలి. గతంలో ఏనాడూ లేనంతగా హెల్తు, ఎడ్యుకేషను మీద మనకున్న కొద్దిపాటి నిధులతో ఎఫర్టు పెడుతున్నామా లేదా? అలాగే ఇప్పుడు కూడా ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఒక ప్రయత్నం చేస్తోంది. సదుద్దేశ్యంతో ప్రయత్నం చేస్తోంది. ఏదో దురాలోచనతో చేయడం లేదు. ఒకటే. మనిషి శాశ్వతం కాదు. చేసే ప్రయత్నాలే శాశ్వతం. సత్ఫలితాలు వస్తే బాగుంటుంది. నేను మనవి చేసేది, దీనిలో రేవంత్‌రెడ్డి కుర్రాడు కాబట్టి, యువకుడు కాబట్టి, మొదలు పెడుతూనే యుద్ధం వస్తుందంటాడు. ఇట్లాంటివి కోరుకోవద్దు. యుద్ధాలు అక్కర్లేదు. ఇప్పుడున్నవి చాలు. వాటిని చల్లార్చి తగ్గించే ప్రయత్నం చేద్దాము. ఆయన వయసూ, మా వయసూ వేరు. మా ఆలోచనలు వారికి రావు. చిత్తశుద్ధి కావాలన్నారు. కొంతమందికి జన్మత: ఉండదు. కొంతమందికి ఉంటుంది. ఎవరికైతే లేదో వారంటారు. కొంతమంది అంటూ వుంటారు, నేను నిజం చెబుతున్నాను అని. అంటే అతనికి నిజం చెప్పే అలవాటు ఎప్పుడూ లేదన్నమాట. కనుకనే నేను నిజం చెబుతున్నాను అంటాడు.

మిస్టర్ ఛైర్మన్ : రేవంత్‌రెడ్డి బయట మంచి సలహా లిస్తాడు.

శ్రీ కె. రోశయ్య : ఇక్కడ కూడా ఇస్తే మంచిది. అధ్యక్షా, ఇంకొకటి. దీనిని విత్‌డ్రా చేయమన్నారు. వినయపూర్వకంగా చెబుతున్నాను, సభలో ఉన్న అభిప్రాయం కూడా విన్నారు కనక, మార్చుకుంటే మంచిదని నా ఆలోచన. విత్‌డ్రా చేసుకోడానికి కాదు ప్రవేశపెట్టింది. సభ ఆమోదం తీసుకుని, చిత్తశుద్ధితో కేంద్ర ప్రభుత్వం కూడా ఆలోచించి, రెండు మూడు రాష్ట్రాల గురించి కూడా చెప్పడం జరిగింది. నేను ఇందాకా చదివి వినిపించాను. మరల చెబుతున్నాను, ఇలాంటి జిల్లాలు చాలావరకు వెనకబడినవి మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ వంటి అభివృద్ధి చెందిన రాష్ట్రాలలో కూడా కొన్ని జిల్లాలు ఉన్నాయి. ఇది నా మాట కాదు. ఎన్‌డిసి చెప్పిన మాట. అందువల్ల మనం వీటిని దృష్టిలో ఉంచుకుని, ప్రొసీడ్ కావాలి.

ఇంకొకటి, బడ్జెట్ ప్రిపరేషన్ ముందు ఇవ్వమనడంలో ఏదో ఆషామాషీగా, ఏదో అన్ని కమిటీ స్టడీస్ లాగా తీసుకోవడం కాదు. స్టడీస్ చాలా ఉన్నాయి. ఎడ్మినిస్ట్రేటివ్ రిఫారమ్సు ఎన్ని ఉన్నాయి? రాష్ట్రాల వారీగా, దేశాల వారీగా ఎన్ని స్టడీస్ జరిగాయి? డెవలప్‌మెంటు మీద ఎన్ని స్టడీస్‌లు జరుగుతున్నాయి? ప్రపంచవ్యాప్తంగా నేషనల్ సదస్సులు ఎన్ని జరుగుతున్నాయి? విద్య మీద ఎన్ని జరుగుతున్నాయి? మనకి ఎన్ని యూనివర్సిటీలు లేవు? ప్రొఫెసర్ నాగేశ్వర్ గారు లాంటి వాళ్లు మనకు తగిన సంఖ్యలో ఉన్నారు. సెమినార్లు ఎందుకు? అట్లా కాదు. Studies is a continuious thing. సైంటిఫిక్ మెథడ్‌లో స్టడీ చేస్తే సహాయం వస్తుంది. అలా కాకుండా తెలిసిన వాళ్ల సలహా తీసుకుని, మా స్టెనోని పిలిచి, మీ వద్ద కూర్చుని ఒక పేపర్ తీసుకుని తయారు చేసి, ఢిల్లీకి పంపిస్తే మంచి సహాయం వస్తుందా? స్టడీ చేస్తున్నాము. రాష్ట్ర ప్రభుత్వం అబద్ధం చెప్పి, ఒక పేపరు తయారు చేసి పంపిస్తామా? దయచేసి, అలా అనుకోకండి. గవర్నమెంటు చిత్తశుద్ధితో రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో నడిపించాలని అనుకుంటోంది. రాష్ట్రంలో కొన్ని వెనుక బడిన ప్రాంతాలున్నాయి. ఇది డ్రాఫ్ట్ చేసేటప్పుడు మా గోయల్ గారు ఒక మాటన్నాడు. మండల్ బేస్ పెడదామన్నాడు. రాష్ట్రంలో 1125 మండలాలున్నాయి. మండల స్థాయికి వెళ్లి కమిటీ స్టడీ చేయాలంటే 3 ఏళ్లు సరిపోతుందా? అందువల్ల చెప్పాను, జిల్లాను తీసుకోండి అని. జిల్లాలో డెవలప్డ్ ఏరియా కొంత ఉంటుంది. అండర్ డెవలప్డ్ ఏరియా కొంత ఉంటుంది. దాని మీద ఫోకస్ చేయండి. అంతే గాని, ప్రతి మండలం, విలేజి డెవలప్డ్, అండర్‌డెవలప్డ్ తీసుకుంటే కాదు. ఇది కాదు. ఒక పర్పస్‌తో చేస్తున్నాము.

సా. 6.20

ఇది గవర్నమెంట్ ఆఫ్ ఇండియా చెప్పిన సలహా కాదు. National Development Council consists of all Political parties all experts in the Country. వారు ఇచ్చిన సలహాల మేరకు, ఆ రకంగా మనం నడుద్దాము, మన రాష్ట్రాన్ని బాగు చేసుకొందాము, ప్లాన్డ్ పద్ధతిలో డెవలప్ చేసుకొందామని అనుకొంటున్నాము. మానిక్‌రావుగారు రూ.500 కోట్లు ఆదాయం వస్తుందని చెప్పారు. ఇక ఆ వివరాల్లోకి వెళితే కష్టం. అస్సాంలో తేయాకు పండుతోంది. మేము మీకు పంపం అన్నాడు. మా దగ్గర బొగ్గు ఉంది మేము మీకు పంపం అన్నాము. మరొకాయన ఆయిల్ ఈస్ట్, వెస్ట్ గోదావరి ఆ లైన్‌లో ఉంది, మీరెవరూ రావద్దని అన్నారు. సంపద ఎక్కడ ఉన్నా, ఏమి ఉన్నా, మన మంతా ఒక రాష్ట్రంలో ఉన్నాము. మన రాష్ట్ర అభివృద్ధి కోసం పనిచేస్తున్నామన్న పద్ధతిలో ఉండాలి. ఈ బిల్‌కి ఈ అంశం సంబంధం లేకపోయినా ఒక విషయం చెపుతున్నాను. రాజశేఖరరెడ్డిగారి ధ్యేయం ప్రత్యేకంగా వెనుకబడిన ప్రాంతాలను గుర్తించి, ఇతోధికమైన ఆర్థిక తోడ్పాటు ఇచ్చి కార్యక్రమాలు చేసి బాగా అభివృద్ధి చేయాలని, అభివృద్ధి చెందిన ప్రాంతాలతో సమానంగా పెంచాలన్న ఉద్దేశ్యంతో ఆయన పనులు చేస్తున్నారు. దయచేసి అందరూ ఆమోదించాలని కోరుతున్నాను. మీ సలహాలు అవసరం వచ్చినప్పుడు మళ్లీ తీసుకొంటాను. నేను ఎప్పుడూ అందుబాటులో ఉంటాను. మంచి సలహాలు చెపితే బాగుంటుంది.

శ్రీ కొంపల్లి యాదవరెడ్డి : అధ్యక్షా, వెంకటరావు గారు మాట్లాడుతూ, రంగారెడ్డి .....

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, క్లారిఫికేషన్స్ అడిగే సందర్భాల్లో మనకు సాంప్రదాయం ఉంది. Leader of Opposition ని ప్రక్కన పెట్టడం బాగాలేదు. మమ్మల్ని మాట్లాడవద్దంటే మాట్లడం.

మిస్టర్ ఛైర్మన్ : రేవంత్‌రెడ్డి గారు మాట్లాడతారని మీరే చెప్పారు.

(అంతరాయం)

శ్రీ దాడి వీరభద్రరావు : ఈ పరిస్థితి సరిగాలేదు. ఛైర్మన్ గారు Leader of Oppositionని అవమానం చేసేట్లు చేస్తున్నారు. అన్నిటా ఇదే విధానం అవలంభిస్తున్నారు. ఇది పద్ధతి కాదు.

MR. CHAIRMAN: It is not like that.

శ్రీ కె. రోశయ్య : వీరభద్రరావు గారు, వారికి గానీ, నాకు గానీ Leader of Opposition పైన ఏ సభ్యుని పైనా తక్కువ భావం ఉండదు. బిగినింగ్‌లో మమ్మల్నే మాట్లాడమంటే, మీరు రేవంత్‌రెడ్డి గారు మాట్లాడతారని చెప్పారు. మా యాదవరెడ్డి గారు కూర్చొంటారు. మీకు ఇచ్చే ప్రాధాన్యత గౌరవం మేము ఇవ్వాలి.

శ్రీ దాడి వీరభద్రరావు : ఆయన్ని నేను అగౌరవ పరచినట్లు ఉండరాదు. ఆయన్నే మాట్లాడమనండి. నా రైట్ గురించి నేను అడిగాను తప్ప మరొకటి కాదు. దీనిపై నాకు మాట్లాడాలని ఉత్సాహం ఉన్నప్పటికీ రోశయ్య గారు సమయం లేదని చెప్పారు. అక్కడకి వెళ్లాలని చెప్పారు. అందుకే మేము మా మాట్లాడే సభ్యుల సంఖ్య కట్ చేసుకొన్నాము. ఇంత మందిని అలా చేస్తారని తెలిసి ఉంటే మా పార్టీ తరఫున ఇద్దరం, ముగ్గురం మాట్లాడేవారం. ఏదేమైనా ఇప్పటికి ఎక్కువ సమయం తిసుకోవాలని అనుకోవడం లేదు. ప్రియాంబుల్‌లో డీటేల్డ్ గా ఇచ్చి ఉంటె బాగుండేది. మీరు చెప్పింది బాగుంది. మీరు ఇచ్చిన దాంట్లో ఏమాత్రం లేదు. కేంద్ర ప్రభుత్వం సంకల్పించిందని తప్ప, కేంద్ర ప్రభుత్వం ఆదేశాల వల్ల నిధులు తీసుకురావడానికి సాంక్షనింగ్‌లో భాగంగా ఈ యాక్ట్ పెడుతున్నట్లు దీంట్లో ఏమీ లేదు. అంతేకాకుండా ఏదో ఒక విధానాన్ని, ఒక ఇష్యూని ఈ రాష్ట్రంలో ఎదుర్కొంటున్న ఇష్యూని అవాయిడ్ చేయడానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం ఈ కమీషన్‌ని ఏర్పాటు చేసిందనే భావన ప్రజల్లో ఉంది. దీనిని ప్రియాంబుల్‌లో కొంచెం డీటేల్డ్‌గా ఇచ్చి ఉంటే, ఆ అనుమానాలకు తావు లేకుండా ఉండే దన్నది నా అభిప్రాయం. రెండవ విషయం, మీరు కమీషన్ వేశారు. అప్పాయింట్ చేయడానికి ఇద్దరు, ముగ్గుర్ని వేస్తున్నారు. ఇది నాన్ పొలిటికల్ పర్సన్స్ నుండి వేస్తామని అన్నారు. గతంలో సమాచార చట్టం ఉండేప్పుడు, ప్రొఫెసర్ నాగేశ్వర్ గారి పేరుని చంద్రబాబునాయుడు గారు సూచించారు. అలాగే శాంతాసిన్హా గారి పేరు చెప్పారు. కానీ వీరి పేర్లను సూచించకుండా, పార్టీకి చెందిన వారి పేర్లే తీసుకురావడం జరిగింది. దానికి వీరినే వేయాలని కూడా మేము అనము. దీని తాలూకు పర్యవసానం ప్రభుత్వంపై ఉంటుంది. మీరు రాజకీయనాయకులను వేసుకొన్నా అభ్యంతరం లేదు. నిజాలు చెప్పి దాని ద్వారా నిజంగా బ్యాక్‌వర్డ్ డిస్ట్రిక్ట్స్, ఏరియాలు ఏవి ఉన్నాయన్నవి గుర్తించి చేయడం మీ పని. అందులో రాజకీయం చేస్తే నష్టపోయేది మీరే. ఇది సద్వినియోగం చేస్తే మంచిది. దీనిని ఆహ్వానిస్తున్నాము. దీంట్లో ప్రాంతీయ మండళ్లు ఉన్నాయి. వాటిని ముఖ్యమంత్రి గారు నియమించారు. వాటికి నిధులు లేవు. అవి రికమండేటరీ వాటిని మీరు ఏమి చేయబోతున్నారు? దాని ప్లేస్‌లో దీన్ని పెడుతున్నారా? రెండూ కంటిన్యూ చేయబోతున్నారా?

శ్రీ పొగాకు యాదగిరి : నిధులు ఇవ్వలేదు.

శ్రీ కె. రోశయ్య : యాదగిరిగారు మీరు అసలు వేయలేదు. ఎందుకు ఈ మాటలు మాట్లాడతారు?

శ్రీ పొగాకు యాదగిరి : తెలంగాణా ప్రాంతీయ బోర్డు ఛైర్మన్ రాజీనామా చేస్తామని అన్నారు.

శ్రీ కె. రోశయ్య : బయట ఎవరో ఏదో చెపితే వాటన్నిటికి ఇక్కడ కన్విన్స్ చేయడానికి కాదు.

(అంతరాయం)

యాదగిరి గారు ఇలా వెళితే నిన్న మమ్మల్ని బహిష్కరించారని అన్నారు, కాదు మిమ్మల్నే బహిష్కరించారని ఆయన అన్నారు ఇవన్నీ చెప్పారా? మరి ఎందుకు చెపుతున్నావు?

(అంతరాయం)

ప్రాంతీయ మండళ్లు, దాని సెటప్ వేరు. దానితో దీనికి సంబంధం లేదు. అవి కంటిన్యూ అవుతాయి. Activities కూడా పూర్తిగా డిఫరెంట్‌గా ఉంటాయి. For instance వారు డబ్బులేదని అన్నారు. ఇచ్చిన డబ్బు అయినా వారే ఆపరేట్ చేస్తారు. స్కీమ్స్ వారి ద్వారా వస్తాయి. ఇది అట్లా కాదు. స్కీమ్ సాంక్షన్ చేసే అథారిటీ కాదు. స్టడి చేసి మొత్తం మీద ఈ రాష్ట్రంలో బ్యాక్‌వర్డ్ ఏరియాలు ఏమి ఉన్నాయి, దానికి కావాల్సిన బడ్జటరీ అలకేషన్స్, సపోర్టు ఎట్లా ఉండాలి, సలహాలు ఇవ్వడానికి ఇది వేరు. ఇది ఎగ్జిక్యూటీవ్ పవర్స్ ఉండవు కాబట్టి ఆ మండళ్లతో దీనికి సంబంధం లేదు. ప్రియాంబుల్ ఎలాబరేట్‌గా ఉంటె బాగుంటుందని అన్నారు. ఓ.కే. మా మనస్సులో ఉన్నది మాత్రం Eleventh Five Year Plan approach paper లో Finalized Five Year Plan లో ఉన్నది బేసిస్‌గా తీసుకొని We started working.

శ్రీ ఎ. రేవంత్‌రెడ్డి : మీ మనస్సులో ఉన్నది తీసుకొని మేము చూడలేం కదా.

శ్రీ కె. రోశయ్య : ఇక్క డ మనము మాట్లాడుకొనే మాటలన్ని నేను గవర్నమెంట్‌లో కొత్తగా వచ్చాననుకోమాకండి. ఎందరో పరిపాలించారు. ఒక బిల్ ప్రవేశపెట్టినప్పుడు మాటలు అన్ని బిల్‌కి సపోర్ట్ చేస్తూ, అపోజ్ చేస్తూ, మాట్లాడినవి అన్నీ ఆ బిల్‌లో ఉంటాయాండి. వీరభద్రరావు గారు ఎలాబరేట్‌గా ఉంటుందని ఒక మాట అన్నారు. Very good suggestion. ఆ రోజు ఆలోచన రాలేదని చెప్పాను. కానీ బేసిస్ మాత్రం వీటినే తీసుకొని we started working. సందర్భం వచ్చినప్పుడు దాన్ని ఎలాబరేట్ చేస్తాము. వీలు ఉంటుదేమో నాకు తెలియదు. రూల్స్ ఫ్రేమ్ చేసేప్పుడు, మీరు చెప్పినట్లు ఎలాబరేట్‌గా చేయడానికి అవకాశం ఉంటుందేమో చూసి చేస్తాము.

శ్రీ కె. యాదవరెడ్డి : అధ్యక్షా, పాలడుగువెంకటరావు గారు మాట్లాడుతూ, రంగారెడ్డి జిల్లా విషయం ప్రత్యేకంగా చెప్పారు. నాయకత్వ లోపం వల్ల ఈ జిల్లా అభివృద్ధి కుంటుపడిందని అనుమానంగాని, వారికి ఎవరో చెప్పినట్లు గానీ ప్రస్తావించారు.

సా. 6.30

అధ్యక్షా, ఇది అతి సున్నితమైన విషయం. ఒక స్టడీ ప్రకారంగా ఆ సమయంలో ఉన్న ప్రాంతీయతత్వం, అధికారంలో ఉన్న లోపం వల్ల ఇది జరిగింది. మరి సభ్యులు ఒకరు మెజారిటీ, ఏరియా వారి బలంతో, బెదిరింపు వల్ల ఈ అభివృద్ధి జరగలేదు అని అన్నారు. అసలు ప్రభుత్వం వద్ద ఈ జిల్లా అభివృద్ధి చెందకపోవడానికి గల కారణాలు ఏమైనా ఉన్నాయా అని మంత్రి గారిని చెప్పాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య : దానికి సంబంధించిన చర్చ కాదు ఇది.

శ్రీ అనుముల రేవంత్ రెడ్డి : మమ్మల్ని ఇన్‌సల్టు చేస్తున్నారు. అది మాకు చాలా బాధగా వుంది.

శ్రీ కె. రోశయ్య : మీకు చాలా బాధ ఉంటుంది. మీ కంటే పెద్ద వాళ్లు మాట్లాడుతూ ఉంటే ఎందుకు అరుస్తావు?

SRI ANUMULA REVANTH REDDY: It is an insult.

శ్రీ కె. రోశయ్య: రేవంత్‌రెడ్డి గారూ, మీరు సభను అవమానపరుస్తున్నారు. వీరభద్రరావు గారు, రేవంత్‌రెడ్డి గారిని మీరు కంట్రోల్ చేయండి. సభా గౌరవాన్ని పాడు చేసింది అతనే, ఆయన ఒక్కడే ఏం మాటలండీ ఇవి?

(అంతరాయం)

MR. CHAIRMAN : Take your seat,

శ్రీ అనుముల రేవంత్‌రెడ్డి: అధ్యక్షా, ......

శ్రీ దాడి వీరభద్రారావు: ప్రాంతీయవాదాన్ని రెచ్చగొట్టే విధంగా మాట్లాడే మాటలని రికార్డ్సు నుండి తొలగించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ అనుముల రేవంత్‌రెడ్డి: జిల్లా మొత్తాన్ని, ప్రాంతాన్ని అవమానిస్తున్నారు మీరు.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ: ఏమిటండీ ఇదీ. హౌస్ నడవడానికి ఒక పద్ధతి అంటూ ఉండాలి. హౌస్ మొత్తాన్ని ఒక్క మనిషి, ఈ విధంగా హైజాక్ చేయడం, హౌస్‌ను ఈ విధంగా అవమానపరిచేలా చేయడం అన్నది ఎంతవరకూ కరెక్టో తతిమ్మా సభ్యులందరూ ఒక్కసారి ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. హౌస్ జరుగకుండా ఈ రకంగా చేయడం అబ్జెక్టు చేయడం ఎంతవరకు కరెక్టు? ఈ రకమైన ప్రవర్తన మంచిది కాదు అధ్యక్షా.

(అంతరాయం)

మిష్టర్ ఛైర్మన్: మినిష్టరు గారు మాట్లాడుతున్నారు రేవంత్ రెడ్డి, కూర్చోండి.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ: ఇది పెద్దల సభ. ఈ విధంగా ఒకరు పద్ధతి లేకుండా తమ ఇష్టం వచ్చినట్లు సభను నడపాలని, హౌస్‌ను నడపాలని, హౌస్‌ను హైజాక్ చేయాలని, ఎప్పుడు అవసరమైతే అప్పుడు రన్నింగ్ కామెంటరీ చేయడం, ఇది పద్ధతి కాదు అధ్యక్షా. అప్పర్ హౌస్ అన్నదానికి కొన్ని పద్ధతులు ఉన్నాయి. సభ్యతా సంస్కారాలు లేకుండా సభ

మొదలైనప్పటి నుండి లేచి పెద్దలు మాట్లాడుతూ ఉంటే ర న్నింగ్ కామెంట్రీ చేయడం. పెద్దలు రోశయ్య గారు మాట్లాడుతూ ఉంటే ప్రతి మాటకు అభ్యంతరం చెప్పి రన్నింగ్ కామెంట్రీ చేయడం. ఏ విధమైన

పద్ధతో ఆలోచన చేయవలసిందిగా కోరుతున్నాను. నేను అందరికి అప్పీలు చేస్తున్నాను. అతని ప్రవర్తన గురించి మీరు చెప్పండి. ఇది ఏ రకమైన పద్ధతి? వారిని పద్ధతి మార్చుకోమని చెప్పండి.

(అంతరాయం)

శ్రీ కనుమూరి బాపిరాజు : సలహా ఇద్దాం అనుకున్నాను. Don't require? I thought in my 30 years of service. నేను ముప్పై సంవత్సరాల క్రింద యం.ఎల్.ఏ. అయినాను. ఆ అబ్బాయి మొన్న యం.ఎల్.సి. అయ్యాడు. అయినా ఏదో ఉత్సాహవంతుడు, ఏదో చెప్పుకుంటూ పోతున్నాడు. ఎప్పుడూ ఆయన ఇలా మాట్లాడ లేదు. రోశయ్య గారు అనేక రకాలుగా ఆయన ఉత్సాహాన్ని ప్రోత్సహిస్తూ కూడా సలహా ఇస్తున్నారు. ఇంకా నాలుగు కాలాలపాటు, ఈ టర్మ్ ఆఖరి టర్మ్ కాదు. రెండేళ్లు వచ్చింది కదా. మళ్లీ వచ్చి ఫైట్ చేస్తాడేమో, సలహా ఇద్దాం అనుకున్నాను తప్ప. రంగారెడ్డి జిల్లా అంటే మీకంటే మాకు ఎక్కువ ఇష్టం. పెద్దాయన సలహా ఇచ్చాడు. సరిపెట్టుకుని చక్కగా నడపండని తప్ప, ఇంతకన్నా ఏమి లేదు మహా ప్రభూ.

శ్రీ కె. రోశయ్య: మిత్రులు బాపిరాజు గారు ఎక్కడున్నా కొంచెం సముచితమైన సలహా ఇచ్చి అందరినీ సర్దుబాటు చేస్తారు. మామూలుగా రాజకీయంగా మనకు ఇతరత్రా చిన్న చిన్నవి ఎన్నెన్నో ఉంటాయి. వాటిని ఇందులో చొప్పించవద్దనేది నా మాట. నా రిక్వెస్టు. ఒకమాట వెంకట్రావు ఏదో అంటే మా ఏరియానే, మా ప్రశ్నను అవమానపరిచారు అనడం, ఇంకేదో అనడం, అంటే నేనే ఛాంపియన్‌ను అనడం, ఇది న్యాయం కాదు కదా. ఇక్కడ మాణిక్‌రావు గారు ఉన్నారు. పెద్దలు ఎంతమందో ఉన్నారు. మాణి క్‌రావు పెద్దవాడు వయస్సులో కూడా. చిరకాలంగా ఆయన రాజకీయాలలో ఉన్నాడు. వారు ఆ జిల్లా వారే. ఆ జిల్లా ఏర్పడక ముందు నుంచి ఆయన ఈ సభలో ఉన్నవారే. కనుక ఒకే విషయమేమిటంటే ఆయన ఒక మాటన్నాడు. దానిని రికార్డుల నుంచి తొలగించాలి అన్నారు. అలా అన్న తర్వాత దానిని నేను వదిలేశాను. నేను మనవి చేసేది ఒక టే. చిత్తశుద్ధితో మేము పనిచేస్తున్నాం. ఈ విషయంలో మీ అందరూ కూడ అభినందించి ఆశీర్వదించండి. మళ్లీ నేను ఈ రోజుతో పారిపోను కదా. శాసన సభలో మాత్రమే ఉండను. ఇక్కడకు వస్తాను కదా. మీరు నన్ను అడగండి. ఏమండీ మీరు పొలిటీషియన్నును దానిలో వేయమని చెప్పారు. అయినా, మీ మాటకు విరుద్ధంగా ఫలానా ఆయన వచ్చాడు అంటే I am answerable to you. అటువంటి పొరపాటు నేను ఇంత చెప్పిన తరువాత కూడా జరిగితే నేను , గవర్నమెంటులో ఉండవలసిన అవసరం లేదు.

నేను ముఖ్యమంత్రి గారితో ఆలోచన చేసి ఒక నిర్ణయం తీసుకుని దీనిలో పాలిటిక్స్‌తో సంబంధం ఉన్న వారిని పెట్టకూడదు. ఎక్స్‌పర్ట్స్‌ను పెడదాం అని అనుకున్నాను. అయితే, ఆ ఎక్స్‌పర్ట్ ఎవరికన్నా చుట్టమో, ఇంకొకటో, ఇంకొకటో అయితే, I can not help it. అతను పాలిటిక్స్‌లో ఉండకూడదు. ఇప్పుడు నేను పాలిటిక్స్‌లో వున్నాను. మా పిల్లలకు ఎవరికీ రాజకీయాలంటే ఇష్టం లేదు. అది నా అదృష్టం. కనుక నేను బతికిపోతున్నాను. లేకపోతే ఎన్ని ఇబ్బందులు పడేవాడినో. వాళ్లకు సంబంధం లేకుండా ఎవరో ఉండటం కాదు. సాధ్యమైనంత వరకు పాలిటిక్స్‌తో సంబంధం లేకుండా వున్న వాళ్లు, ఈ వాసన లేకుండా, ఈ గంధం లేకుండా ఉన్నటువంటి వాళ్లు అనేక మంది ఎక్స్‌పర్ట్స్ ఉన్నారు. దానికి కూడా పెద్దలనడిగి ఎవరైనా మా పేరు సజెస్టు చేయండి అంటే, మాకు తోచినటువంటి పేరు జత చేసి ఆలోచిస్తామనే మాట కూడ చెప్తాను. Sir, I request once again.

సా. 6.40

MR.CHAIRMAN: Now the question is:

"That the Commission for Development of Backward Areas of Andhra Pradesh Bill, 2008 be taken into consideration"

(Pause)

The motion was adopted and the Bill was considered.

## CLAUSES 2 TO 17, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE

MR.CHAIRMAN: There are no amendments to the Clauses 2 to 17, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

"That the Clauses 2 to 17, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill"

(Pause)

The motion was adopted and the Clauses 2 to 17, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI K. ROSAIAH: I beg to move:

"That the Commission for Development of Backward Areas of Andhra Pradesh Bill, 2008 be passed"

MR.CHAIRMAN: Motion moved. Now the question is:

"That the Commission for Development of Backward Areas of Andhra Pradesh Bill, 2008 be passed"

(Pause)

The motion was adopted and the Bill was passed.

శ్రీ దాడి వీరభద్రరావుః అధ్యక్షా, బిల్స్ ఒక్క రోజు ముందు వస్తున్నాయి. మొన్న, ఇవాళ్ల కూడా అలాగే వచ్చాయి. కనీసం రెండు రోజులు ముందు వచ్చేవిధంగా, సంప్రదాయాన్ని పాటిస్తే బాగుంటుంది. సంబంధిత మంత్రిగారు ఇక్కడ ఉన్నారు కాబట్టి, తమరి ద్వారా వారి దృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీ కె.రోశయ్యః అధ్యక్షా, నేను మొన్న కూడా చెప్పాను, అక్కడ పాస్ అయిన తరువాత ఇక్కడకు రావాలి. రాత్రి కొన్ని బిల్స్ పాస్ అయినాయి, ఇవ్వాళ ఇక్కడకు పంపించాము. అంటే, without wasting any time వెంటనే ట్రాన్స్మిట్ చేస్తున్నాము.

మిష్టర్ ఛైర్మన్ః కొంచెం ముందుగా పెట్టేలా చూస్తే బాగుంటుంది.

SRI K.ROSAIAH: That is the solution. అక్కడ ఏమౌతుందంటే ముందుగా తీసుకురండని ఎంతమందికి చెప్పినా గాని, చివరివరకు టైముందిగాదా అని లేట్ చేస్తున్నారు. దానిని సరిదిద్ది కాస్త త్వరగా చేయించేటట్లుగా ప్రయత్నం చేస్తాను. అక్కడ పాస్ కాగానే ఇక్కడకు వస్తాయి. కొన్ని ఇక్కడ కూడా

ప్రవేశపెడతారు. తరువాత సెషన్‌లో ఒకటి రెండు బిల్లులు ఇక్కడ కూడా ఇనీషియేట్ చేసి, ఇక్కడ నుండి అక్కడకు పంపిద్దాం.

శ్రీ దాడి వీరభద్రరావు: అసెంబ్లీలో అప్రూవై వచ్చిన తరువాత ఇక్కడికి వస్తేనే దాని వల్ల ప్రయోజనం ఉంటుంది, రూల్స్ ప్రకారం కూడా అదే ఉంది సార్. ఇక్కడ ఒరిజినేట్ అవడానికి స్కోప్ లేదు.

శ్రీ కె.రోశయ్య: ఇక్కడ చేసి, అక్కడకు పంపవచ్చు.

శ్రీ జి.వెంకట రమణా రెడ్డి: అధ్యక్షా, రాష్ట్ర శాసన సభ కూడా సోమ, మంగళ, బుధ వారాలలో సమావేశాలు జరుపుతున్నారని విన్నాము. అదేవిధంగా ఇక్కడ కూడా జరిపితే ఇంకా ఎక్కువ విషయాలు చర్చించే అవకాశం ఉంటుంది. కాబట్టి, గౌరవ మంత్రివర్యులను ఆలోచించవలసినదిగా తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, సాధారణంగా సోమ, మంగళ వారాలు ఎక్స్‌క్లూజీవ్‌గా No confidence motion చర్చించడానికి పెడుతున్నాము. Not to transact any other business. ఈ హౌస్‌లో దానికి సంబంధంలేదు. ఇక్కడ రేపు కూడా కూర్చుంటున్నాము. ఎందుకంటే, ఇవాళ్ల అక్కడ అప్రాప్రియేషన్ బిల్లు అయిపోయిన తరువాత రేపు మీ దగ్గరకు వచ్చి, I have to take your approval. ఇది అయిపోయిన తరువాత రేపు వాయిదాపడుతుంది. మరలా మీట్ అయినప్పుడు తప్పకుండా ఇంత గ్యాప్ లేకుండా, ఒకటి రెండు రోజులు ఎక్కువ పెట్టుకోవడానికి ప్రయత్నం చేద్దాం.

## III. 2008, ఆంధ్రప్రదేశ్ విశ్వ విద్యాలయాల (సవరణ) బిల్లు (శాసన సభ ఆమోదించిన విధంగా)

SRI R. CHENGA REDDY: Mr. Chairman, Sir, I beg to move:

"That the Andhra Pradesh Universities (Amendment) Bill, 2008 be taken into consideration."

MR.CHAIRMAN: Motion moved. Now the salient features of the Bill will be explained by the Hon'ble Minister.

శ్రీ ఆర్.చెంగారెడ్డి: అధ్యక్షా, తెలంగాణ ప్రాంతంలో విద్యా సౌకర్యాలను మెరుగుపరచడానికి 13.03.2007వ తేదినాడు నల్గొండలో, నల్గొండ విశ్వవిద్యాలయం స్థాపించబడింది. గాంధీ జయంతి సందర్భంగా 02.10.2007 తేదినాడు నల్గొండ విశ్వవిద్యాలయం పేరును మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయంగా మార్చాలని, చాలా మంది ప్రజాప్రతినిధులు ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. సదరు సిఫార్సును ప్రభుత్వం అంగీకరించింది. తదనుగుణంగా, ఆంధ్రప్రదేశ్ విశ్వవిద్యాలయ చట్టం 1991ని తగిన విధంగా సవరించాలని నిర్ణయించింది. ఇది చాలా ప్రధానమైనది. ఎందుకంటే, ఫాదర్ ఆఫ్ ది నేషన్ మహాత్మా గాంధీ పేరును పెడుతున్నాము కాబట్టి. ఏ మాత్రం డిస్కషన్ లేకుండా దీనిని ఆమోదించాల్సిందిగా గౌరవ సభ్యులందరినీ కోరుతున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు: అధ్యక్షా, ఇంకా చర్చించాల్సిన బిల్స్ చాలా ఉన్నాయి. కాబట్టి, దీని గురించి పెద్దగా చర్చించాల్సిన అవసరం లేదు. జాతిపిత మహాత్మా గాంధీ గారి పేరుతో నల్గొండ విశ్వవిద్యాలయాలన్ని పెట్టినందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తు, ఈ బిల్లుకు సపోర్టు చేస్తున్నాము.

శ్రీ చుక్కా రామయ్య: అధ్యక్షా, నల్గొండ జిల్లా యూనివర్శిటీ పేరు పెట్టడం, ఒక చరిత్రకు మనం ఒప్పుకోవడమని అనుకొంటున్నాను. నల్గొండ జిల్లాకు కొంత చరిత్ర ఉన్నది. నల్గొండ జిల్లా అనేదే ఒక చరిత్ర కలది. కాని పరిస్థితులను బట్టి ప్రభుత్వం దానిని మార్చివేసి, దానికి మహాత్మ గాంధీ పేరు పెట్టడానికి నిర్ణయం తీసుకున్నది. దానికి కూడా మేము అభినందిస్తాము. కాని, దాని వెనుక బహుశా జాతీయ స్థాయిగల మనిషిని తీసుకున్నారు కాబట్టి, ఆ జిల్లాలో ఉండే యూనివర్శిటీని జాతీయ స్థాయికి తీసుకువస్తారని మేము ఆశిస్తున్నాము. అది చాలా ప్రధానం, పేరు ఎప్పుడైతే పెడతామో, ఆ మనిషికి తగినట్లుగా దానిని పెంచకుంటే, ఇంటి పేరు కస్తురి వారు అనే సామెత గుర్తుకు వస్తుందని మీకు నేను మనవి చేస్తున్నాను.

గాంధీ గారి పేరు పెట్టినందుకు, ఈనాటివరకు మాకున్న సమాచారాన్ని బట్టి, స్థలములేదు, ప్రొఫెసర్స్ లేరు, దానికి రికగ్నీషన్ లేదు, పేరు మాత్రం మారుస్తూ పోతున్నాము. కనీసం ఇప్పటికైనా గాని ప్రభుత్వ స్థలాన్ని సేకరించండి. జాతీయ స్థాయిలో దానిని బిల్డప్ చేయండి. దానికి తగినట్లు మీరు నిర్ణయం తీసుకుంటే నేను అభినందిస్తానని మనవిచేస్తున్నాను.

శ్రీ బి.కమలాకర్ రావు: అధ్యక్షా, సభ్యులు రామయ్యగారు చెప్పిన దానితో ఏకీభవిస్తూ, ఈ మహనీయుని పేరుపెట్టినందుకు, ఆ స్థాయిలో యూనివర్శిటీని అభివృద్ధిలోకి తీసుకురావలసినదిగా మంత్రిగారిని కోరుతున్నాను. ఈ సంవత్సరం పేర్లు మార్పు చేశాముగాని, నిధులు ఏమాత్రం ఇస్తామన్నది ముఖ్యమైన అంశం. అలాంటి పేరుతో ఉన్న విద్యాలయానికి, నిధులు కూడా అలాగే సమకూరుస్తూ మిగతా విద్యాలయాలకు ఆదర్శంగా, ఈ యూనివర్శిటీ ఉంటే బాగుంటుందేమో అన్నది నిర్వివాదాంశం. గనుక ఫండ్స్ కూడా అలాగే ఇచ్చి అభివృద్ధి చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఆర్.చెంగారెడ్డి: అధ్యక్షా, గాంధీగారి పేరున నల్గొండ యూనివర్శిటీని మార్చడంలో అందరూ సహకరిస్తున్నారు. ముఖ్యంగా గౌరవసభ్యులు చుక్కా రామయ్యగారు చెప్పారు. దీనిని జాతీయ స్థాయిలోకి తీసుకుపోయి. ఒక ఆదర్శ యూనివర్శిటీగా తయారు చేయాలని వారు కోరారు. అదేవిధంగా వారి సలహాలను తూచా తప్పకుండా ప్రభుత్వం పాటించడంజరుగుతుంది.

మరొక సభ్యులు మాట్లాడుతూ భూమిలేదన్నారు. దగ్గర దగ్గర మొదట్లో 57 ఎకరాల గవర్న్‌మెంట్ ల్యాండ్ కలెక్టర్ కూడా హ్యాండ్ ఓవర్ చేయడం జరిగింది. తరువాత 170 ఎకరాలు కూడా డి.ఎన్.డి.డి ప్రపోజల్స్ కూడా కలెక్టర్ గారు ఆమోదించి, నోటిఫికేషన్ చేయడం జరిగింది. 2007-08 బడ్జెట్ అలకేషన్‌లో రూ.16 కోట్ల 75 లక్షలు శాంక్షన్ చేయడం జరిగింది, దీనిలో రూ.6 కోట్ల 75 లక్షలను రిలీజ్ చేయడం కూడా జరిగింది. 2008-09 బడ్జెట్‌లో కూడా రూ.10 కోట్లు శాంక్షన్ చేయడం జరుగుతుంది. కాబట్టి, అన్ని విధాల ఈ మహాత్మా గాంధీ యూనివర్శిటీని ఈ దేశంలోనే ఒక మోడల్ యూనివర్శిటీగా చేయడానికి ప్రభుత్వం సంకల్పించింది. కాబట్టి, దీనిలో ఏమాత్రం గౌరవ సభ్యులు సందేహ పడాల్సిన అవసరం లేదు. తప్పకుండా ఈ యూనివర్శిటీ జాతీయ స్థాయిలో అభివృద్ధి చెందుతుందని భావిస్తున్నాను.

శ్రీ పి.వి.రంగారావుఃఅధ్యక్షా, బహుశా ఆంధ్రప్రదేశ్‌లో మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం మొదటిసారిగా ఏర్పాటుచేసి, రాష్ట్ర చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయాన్ని ప్రారంభం చేశారని అనుకొంటున్నాను. మహాత్మా గాంధీ యొక్క గొప్పతనము గురించి, ఆయన Man of the Millennium అన్న వాస్తవం గురించి ప్రస్తావించాల్సిన అవసరం లేదు, ఇది అందరికీ తెలిసిన విషయమే. మహాత్మా గాంధీ యొక్క అవసరాన్ని, వారి సిద్ధాంతాన్ని గురించి ప్రపంచ వ్యాప్తంగా అనేక పరిశోధనావ్యాసాలు నడుస్తున్నాయి. గాంధీ మార్గమే అత్యుత్తమమైన మార్గం, మానవ శ్రేయోదాయకమైన మార్గమని, ప్రపంచంలోని అనేక విశ్వవిద్యాలయాలలో పరిశోధలు జరుగుతున్నాయి.

ఈ దిశగా కూడా అంతర్ విశ్వవిద్యాలయ విద్యార్థులను, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న విద్యార్థులను మీరు సమీకరించి, ప్రత్యేకంగా గాంధీ యొక్క సిద్ధాంతాల పట్ల వారికి అవగాహన కల్పిస్తే, సమాజానికి గొప్ప సేవ చేశారని నేను భావిస్తాను. ముందుగా మిమ్ములను అభినందిస్తూ, ఈ విశ్వవిద్యాలయం విశ్వవిఖ్యాత విశ్వవిద్యాలయం కావాలని హృదయపూర్వకంగా ఆశిస్తూ, మిమ్ములను అభినందిస్తున్నాను.

సా. 6.50

శ్రీ పాల్వాయి గోవర్థన్ రెడ్డి: అధ్యక్షా, ఈ జిల్లాకు చాలా ప్రాముఖ్యత వున్నది. ఎందుకంటే ఆచార్య నాగార్జునుడు ఈ జిల్లాలో పెద్ద విశ్వ విద్యాలయాన్ని స్థాపించి, బౌద్ధ మతాన్ని, కల్చర్‌ను బాగా డెవెలప్ చేశాడు. అదే విధంగా ఆచార్య వినోబాబావే గారు భూదానోద్యమాన్ని మొదలుపెట్టింది ఈ జిల్లా నుంచే. కాబట్టి ఈ యూనివర్శిటీకి మహాత్మాగాంధీ గారి పేరు పెట్టడం చాలా ముదావహం. ఎందుకంటే గవర్నరు గారు నాతో చెప్పినారు. "ముఖ్యమంత్రి గారికి నేను సజెషన్ చేసినాను. ఒక యూనివర్శిటికి మహాత్మాగాంధీ గారి పేరు పెట్టాం అని అన్నారు. కాబట్టి గవర్నరుగారి సజెషన్‌ను ముఖ్యమంత్రి గారు అంగీకరించి, వెంటనే మా యూనివర్శిటీకే మహాత్మాగాంధీగారి పేరు పెట్టడం చాలా గర్వంగా వుంది. చాలా సంతోషకరమైనది. కానీ ఈ యూనివర్శిటీకి ఇంకా చాలా ఫండ్స్ సేకరించవలసి వుంటుంది. ప్రణాళికలో పదహారు కోట్ల రూపాయలు ఇచ్చినారని చెప్పినారు. ఒక్క డిపార్టుమెంటు కూడా లేదు అక్కడ. కాబట్టి అతి త్వరగా డిపార్టుమెంట్లు అన్ని కూడా బాగా స్థాపించే విధంగా ప్రొఫెసర్సును, వాళ్లందరిని కూడా అపాయింట్‌మెంట్ చేసుకుని, ఈ యూనివర్శిటీని ఒక మంచి యూనివర్శిటీగా చేయాలని చెప్పి నేను మంత్రి గారిని కోరుతున్నాను. ఛైర్మన్ గారు, మీరు కూడా కొద్దిగా ఇందులో ఇంటర్‌ఫియర్ అయి, ఈ యూనివర్శిటీ ప్రతి సంవత్సరం బాగా అభివృద్ధి చెంది, ఇమ్మీడియేట్‌గా అన్ని డిపార్టుమెంట్లు కూడా వచ్చే విధంగా చూడాలని చెప్పి నేను కోరుతున్నాను.

డాక్టర్ కె. నాగేశ్వర్: అధ్యక్షా, మహాత్మాగాంధీ గారి పేరు పెడితే సంతోషించని దేశ భక్తుడు ఎవరూ వుండరు. కాని ఈ పేర్ల పంచాయితీ పదే పదే వస్తుంది. ఇప్పుడు మహాత్మా గాంధీ గారి పేరు పెట్టారు కాబట్టి పంచాయితీ రాలేదు. రాజీవ్ గాంధీ పేరు పెట్టింటే పంచాయితీ వచ్చేది.

(అంతరాయం)

నేను మాట్లాడేది ముందు వినండి. మీరు అందరూ మాట్లాడినా నేను వినగలను. మాట్లాడగలను. అది సమస్య కాదు. రాజీవ్ గాంధీ గారి మీద మీ అందరి కంటే నాకు ఎక్కువ గౌరవం వుంది. మీకు రాజకీయ గౌరవం వుంటే, నాకు వ్యక్తిగత గౌరవం వుంది. నేను మాట్లాడే పాయింట్‌ను మీరు అర్థం చేసుకోకుండా

మాట్లాడితే నేను ఏమి చేయలేను దానికి. నేను అంటున్నదేమిటంటే పేర్లు పెట్టే విషయంలో ఒక మార్గదర్శక నియమావళి వుండాలి. నేషనల్ లెవెల్ ఇన్‌స్టిట్యూషన్స్‌కు నేషనల్ నేమ్స్‌ను పెట్టాలి. అందువల్ల నల్ల గొండ యూనివర్శిటీని సెంట్రల్ యూనివర్శిటీగా మార్చమని రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రతిపాదన పంపాలి, 11TH Five Years Plan లో క్రొత్తగా ఇరవై సెంట్రల్ యూనివర్శిటీలు పెడుతున్నారు. నల్లగొండ లో లోకల్‌గా ఒక యూనివర్శిటీ పెట్టాలి. నేననేది ఏమిటంటే, ఇప్పుడు నల్లగొండలోకాని, ఆదిలాబాద్‌లో కాని, కరీంనగర్‌లోకాని, స్థానికంగా కవులు, రచయితలు, మేధావులు వుంటారు. వాళ్ల పేర్లను ఢిల్లీలో ఎవరూ పెట్టరు. ఇప్పుడు ఆదిలాబాద్ జిల్లాలో కొమరం భీం పేరు పెట్టమంటే పెడతారు తప్ప న్యూయార్క్ అని పెట్టరు. అందువలన నేను కోరేది ఏమిటంటే, నల్లగొండ విశ్వ విద్యాలయానికి మహాత్మా గాంధీ పేరు పెట్టాం కనుక దానిని సెంట్రల్ యూనివర్శిటీగా డిక్లేర్ చేయిస్తే, దాని వలన ప్రయోజనం వుంటుంది. నల్లగొండలో ఒక లోకల్ యూనివర్శిటీ పెట్టి స్థానిక కల్చర్‌ను రిఫ్లెక్ట్ చేసే విధంగా వుండాలి. ఇవాళ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్సు పన్నెండు వున్నాయి. పన్నెండులో ఒక్క హైదరాబాదు మినహా, అన్నింటికి లోకల్ నేమ్స్‌తో ఉన్నాయి. ఛత్రపతి శివాజి పేరు ఇలాంటి పేర్లు వున్నాయి. ఒక్క బెంగుళూరు ఎయిర్‌పోర్టుకు బెంగుళూరు పేరు వుంది. కొచ్చిన్ ఎయిర్‌పోర్టుకు కూడా కొచ్చిన్ పేరు వుంది. అందువల్ల దయచేసి, నేననేది ఇక్కడ ఏ మహానాయకుడిని అవమానించడం కాదు. అట్లా పంచాయితీ పెట్టుకుంటూ పోతే రాజీవ్ గాంధీ పేరు వద్దు బాలగంగాధర్ తిలక్ పేరు పెట్టమంటాం. అప్పుడు సుధాకర్‌రెడ్డి గారు ఏమంటారు? చాలా కష్టమవుతుంది. ఇట్లా మాట్లాడుకుంటూపోతే. కాదు, మహానాయకుల పట్ల మనకు గౌరవం వుంది. కానీ నేననేది ఏమిటంటే పేర్ల విషయములో ఒక మార్గదర్శక నియమావళి వుండకపోతే రాష్ట్రంలో పంచాయితీ పెరగబోతుంది. దీన్ని ఆలోచించండి. నల్లగొండ యూనివర్శిటిని సెంట్రల్ యూనివర్శిటిగా మార్చడానికి రెకమెండ్ చేయండి. మహాత్మా గాంధీ పేరు పెట్టినందుకు హృదయపూర్వకంగా అభినందిస్తూ దాన్ని సెంట్రల్ యూనివర్శిటిగా మార్చమని రెకమెండ్ చేయాలంటూ లోకల్‌గా అక్కడ స్థానికంగా మరో యూనివర్శిటి పెట్టి స్థానికంగా వుండే నాయకుల పేర్లను పెట్టాలని కోరుతున్నాను.

మిష్టర్ ఛైర్మన్: ఈ పేరు పెడితే ఏమి ఇబ్బంది లేదు కదా.

శ్రీ ఆర్. చెంగారెడ్డి : గౌరవ సభ్యులు రంగారావు గారు, కొన్ని గాంధేయ ప్రిన్సిపుల్స్‌తో గాంధేయ స్టడీస్‌ను పెట్టమని చెప్పి అన్నారు. దానికేమి అభ్యంతరం లేదు అధ్యక్షా. తరువాత పాల్వాయి గోవర్ధన్ రెడ్డి గారు యూనివర్శిటీకి కావలిసినటువంటి ల్యాండ్, ఫండ్స్ తగిన విధంగా ఇవ్వాలని చెప్పి వారు కోరారు. అధ్యక్షా, ముందే చెప్పాను నేను. దగ్గర దగ్గర 220 ఎకరాల భూమి యూనివర్శిటీ ఏర్పాటు కోసం ఇంత వరకు సేకరించడం జరిగింది. అవన్నీ కూడా తొందరలోనే పని పూర్తవుతుంది. ఫండ్స్ గురించి కూడా వారు అన్నారు. 2007-08 లో పదహారు కోట్ల రూపాయలు 2008-09లో పది కోట్ల రూపాయలు బడ్జెటులో పెట్టడం జరుగుతూ వుంది. ఇంకా కోర్సుల ఏర్పాటు విషయములో కూడా అన్ని కోర్సులను ప్రవేశపెట్టడం జరుగుతుంది. ఇప్పుడు యం.బి.ఏ., యం.సి.ఏ., యం.యస్‌సి. మాథమ్యాటిక్స్, ఇవన్నీ కూడా వున్నాయి. యం.ఏ. అప్లైడ్ ఎకనామిక్స్ 2007-08లో యం.ఏ. ఇంగ్లీషు, మాస్టర్ ఆఫ్ ఫైనాన్స్ అండ్ కంట్రోల్ కోర్సు కూడా స్టార్ట్ చేయడం జరిగింది. 2008-09లో యం.యస్.సి. బయో ఇన్‌ఫర్మెటిక్స్, యం.యస్.సి. ఫిజిక్స్, యం.యస్.సి. పారామెడికల్ కెమిస్ట్రి, పి.జి. ఇన్ థీరికల్ అండ్ ట్రావెల్ మేనేజ్‌మెంట్ ఇవన్నీ కూడా చేయడం జరుగుతుంది. చాలా చక్కని సలహాలు గౌరవ సభ్యులందరూ కూడా చెప్పారు. డాక్టర్ నాగేశ్వర్ గారు కూడా యూనివర్శిటీకి పేరు పెట్టడంలో మహాత్ముని పేరు పెట్టడంలో అభ్యంతరం లేదు అని అన్నారు. కాబట్టి మీరందరు యూనివర్శిటికి పేరు పెట్టే విషయాన్ని సమర్థించినందుకు మీకు నా హృ దయపూర్వక ధన్యవాదాలు అర్పిస్తూ, సెంట్రల్ యూనివర్శిటీ ఏర్పాటు ఆల్‌రెడి హైదరాబాదులో ఇచ్చారు.

మరల దాని గురించి కూడా సెంట్రల్ యూనివర్శిటీగా మార్చే విషయాన్ని కూడా ప్రభుత్వం ఆలోచిస్తుంది. కాబట్టి మీరందరు కూడా ఈ బిల్లును ఏకగ్రీవంగా సమర్థించినందుకు హృదయపూర్వకమైనటువంటి ధన్యవాదాలు తెలుపుతూ దీన్ని పాస్ చేయవలిసిందిగా కోరుతున్నాను.

MR.CHAIRMAN: Now, the question is:

"That the Andhra Pradesh Universities (Amendment) Bill, 2008 be taken into consideration"

(Pause)

The motion was adopted and the Bill was considered.

**CLAUSE 2, CLAUSE 1, ENACTING FORMULA & LONG TITLE**

MR.CHAIRMAN: There are no amendments to Clause 2, Clause 1, Enacting Formula and Long Title and they are before the House: The question is:

"That Clause 2, Clause 1, Enacting Formula and Long title do stand part of the Bill"

(Pause)

The motion was adopted and the Clause 2, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI R. CHENGA REDDY: Mr. Chairman, Sir, I beg to move:

"That the Andhra Pradesh Universities (Amendment) Bill, 2008 be passed"

MR.CHAIRMAN: Motion moved. The question is:

"That the Andhra Pradesh Universities (Amendment) Bill, 2008 be passed"

(Pause)

The motion was adopted and the Bill was passed.

**IV. ఆంధ్రప్రదేశ్ అసైన్డ్ భూముల (బదలాయింపుల నిషేధం) బిల్లు**
**(శాసన సభ ఆమోదించిన విధంగా)**

SRI DHARMANA PRASADA RAO: Mr. Chairman, Sir, I beg to move:

"That the Andhra Pradesh Assigned Lands (Prohibition of Transfers) (Amendment) Bill, 2008" be taken into consideration.

MR.CHAIRMAN: Motion moved. Now salient features of this Bill.

శ్రీ ధర్మాన ప్రసాద రావు: సార్, ఆంధ్రప్రదేశ్‌లో 1977 లో బీదలకు అసైన్ చేయబడినటువంటి భూములను ఇతరులు అన్యాక్రాంతం చేయకుండా బీదల యొక్క హోదాను పెంచడానికి చేసినటువంటి ఆ ప్రయత్నాన్ని నీరుగార్చకుండా వుండడానికి ఒక చట్టం చాలా మంచి చట్టం 1977లో ఈ రాష్ట్రంలో తీసుకురావడం జరిగింది. అప్పటి నుంచి అంతకు ముందు కాలం నుంచి కూడా వస్తున్నటువంటి ప్రభుత్వాలు భూమి పంపిణీ చేసేటటువంటి కార్యక్రమం పెద్ద యెత్తున చేపట్టాయి. గతంలో కూడా

చేపట్టాయి. దేశంలో వుండే అన్ని రాష్ట్రాల కంటే భూమి పంపిణీ చేసి అనేక మందికి భూమిగల వారి హోదా ఇచ్చినటువంటి రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ ముందుంది. అయితే దురదృష్టవశాత్తు, ఇంత పెద్ద యెత్తున పంపిణీ చేసినటువంటి భూములు రాను,రాను అసంఘటిత శక్తుల చేతులలోకి వెళ్లడం జరిగింది. ఇది అందరికి ఆవేదక కల్గించింది. చట్టం వున్నప్పటికి సరిగా ఈరోజు పర్యవేక్షణ చేయలేకపోవడం, ఇతర కారణాల వలన ఈ భూమి సుమారు 4,37,000 ఎకరాలు ఇటీవలి కాలంలో రాష్ట్ర ప్రభుత్వం ఒక సర్వేను నిర్వహిస్తే అది ఇంత పెద్ద యెత్తున భూమి ఇతరుల చేతుల్లో వున్నట్టుగా, 4,45,424 ఎకరాలు వున్నట్టుగా గుర్తించడం జరిగింది.

రా. 7.00

నిజానికి ఈ భూమి ఇప్పుడు వున్నటువంటి చట్టం ప్రకారం వెనక్కు తీసుకోవల్సిందే. అయితే ground reality ఎలా ఉందంటే, ఈ 4,47,000 ఎకరాలలో చాలా వరకు భూమి ఒక బీదవాడికి ప్రభుత్వం అసైన్ చేస్తే, చట్టం తెలియకో, ఇతరత్రా పరిస్థితుల్లో ఇంకొక బీదవాడు పొలం కొనుక్కునే సందర్భం జరిగింది. కానీ ఇక్కడ వున్నటువంటి 9/77 యాక్ట్ ట్రాన్స్‌ఫర్స్‌ను ప్రొహిబిట్ చేస్తున్నటువంటి యాక్ట్ అట్లాంటి ట్రాన్స్‌ఫర్స్‌కు అవకాశం లేదు. ఈ భూమి ఇప్పుడు ఉన్నటువంటి చట్టాన్ని ఎన్‌ఫోర్సు చేసి వెనకకు తీసుకుంటే ఉన్నటువంటి పేదవాళ్లే, ఒక బీదవాడు మళ్లీ తీసుకునే కార్యక్రమం జరుగుతుంది. ఇది అనేక ప్రజా సంఘాలు, పొలిటికల్ పార్టీలు అనేక మంది మిత్రులతో మాట్లాడినపుడు ఒక బీదవాడి దగ్గర తీసుకుని ఇంకొక బీదవాడికి ఇవ్వడం, ఇదంత భావ్యంగా లేదు. బీదవాళ్లది బీద వాళ్లుకొనుక్కునేటప్పుడు, మన దగ్గర పేద వానికి నిర్వచనం ఏమిటంటే ఐదు ఎకరాల మెట్ట భూమి, రెండున్నర ఎకరాల పల్లపు భూమి లోపల కల్గినటువంటి వ్యక్తులు, ఇది కొన్నప్పుడు ఐదు ఎకరాల మెట్ట వరకు, రెండున్నర ఎకరాల పల్లం వరకు వారికే రెగ్యులరైజ్ చేయటం, రెగ్యులరైజ్ చేయుడమంటే alienable rights వీళ్లకు కూడా రావు. కేవలం గతంలో మనం అసైన్ చేసినప్పుడు వుండే హక్కులు, ఏదైతే సాగు చేసుకునేటటువంటి హక్కు ఎవరికైతే వుందో అలాంటి హక్కు ఇప్పుడు వున్నటువంటి వ్యక్తికి వచ్చేటట్లుగా అవకాశం కల్పించేదానికి తీసుకువచ్చినటువంటి చట్టం ఇది. ఇది చాలా ప్రయోజనకరమైనది. ఎందుకంటే పొలిటికల్‌గా నేను రెవిన్యూ మినిష్టరుగా ఈ నాలుగు సంవత్సరాలు స్టడీ చేసింది ఏమిటంటే ఇంత పెద్ద ఎత్తున violations జరిగితే మునుపు ఉన్నటువంటి ప్రభుత్వాలు ఇది అమలు చేయకపోవడానికి కారణం కూడా బహుశా ఇలాంటి చట్టాన్ని గట్టిగా అమలు చేస్తే, ఇలాంటి violation చేసినటువంటి సంఖ్య 3,30,503 మంది ఉన్నారు. ఇందులో బహుశా maximum ఈ small farmers, భూమి లేని వ్యక్తులే వుంటారు. వారితో వివాదం ఎందుకు తెచ్చుకోవాలనేటటువంటి అభిప్రాయంతోనే ఇది పెద్ద ఎత్తున extract చేసి వుండరని కూడా నేను భావిస్తున్నాను. అయితే అది చేయకపోతే చేయకపోయారు. ఇట్లాంటి ఎక్సర్‌సైజ్ గట్టిగా చేయకపోవడం వలన ఇలాంటి బీదల మాటున కొంత మంది అనర్హులైనటువంటి వారు కూడా ఈ భూమిని పెట్టుకుని, ఈ చట్టాన్ని violate చేసి ప్రభుత్వ లక్ష్యం, చట్టం లక్ష్యం నీరు కార్చేటట్లు చేయడం జరిగిపోయింది రాష్ట్రంలో. నేను గౌరవ సభ్యులందరికి మనవి చేసేదేమిటంటే ఇది అనేక మంది బీదలకు ప్రయోజనం కలిగించేది. ఈ చట్టం ఎవరైతే ధనవంతుల చేతికి భూమి వెళ్లకూడదని అనాడు మన పెద్దలు, 1977లో ఈ చట్టం తెచ్చారు. ఆ స్ఫూర్తిని ఎక్కడ నీరుగార్చకుండా, బీదలకే భూమి ఉండాలనే లక్ష్యంతో తెచ్చినటువంటి ఈ చట్టం యొక్క లక్ష్యాలు నెరవేరేటట్టుగా ఒక చిన్న అమెండ్‌మెంట్‌ను నేను ఇక్కడ ప్రపోజ్ చేయడం జరిగింది. ఇది ఎక్కువ మంది బీదలకు సంబంధించినటువంటి అంశం . దీనికి కూడా ఒక కట్ ఆఫ్ డేట్ ఇచ్చాం. Future లో ఇలాంటి చట్టం ఉంటే కనుక, ఇట్లాంటి ట్రాన్స్‌ఫర్స్‌ను ప్రోత్సహించేటటువంటిదిగా ఇది మారే అవకాశం కూడా లేదు. దీనికి ఒక కట్ ఆఫ్ డేట్ కూడా ఇచ్చేసినాం . కనుక ముమ్ముందు ఇట్లాంటివి లేవు. నేడు చట్టం, ఆనాటి సామాజిక పరిస్థితులకు నేటి సామాజిక పరిస్థితులకు తేడా కూడా వచ్చింది. నాడు బహుశా ఇలాంటి ప్రొవిజన్స్ అన్ని గట్టిగా పెట్టడానికి కారణం, ఈ చట్టం మొట్టమొదటి సెక్షన్ ఏమి చెబుతుందంటే, ఏ ట్రాన్స్‌ఫర్ కూడా

null and void. ఏదో ఒక చోట సెక్షన్ 1, తీసుకుంటే మీకు ఎలాంటి ట్రాన్స్‌ఫర్స్‌ను దేన్ని కూడా రాదని ఇంతకు ముందు తెలుసు. నాటి సామాజిక పరిస్థితుల్లో, అది ఖచ్చితంగా, వారి ఆలోచన చాలా మంచి ఆలోచన చేసి తెచ్చినారు. నేడు పరిస్థితులు మారినాయి. ఈ పరిస్థితుల్లో ఇలాంటి ప్రాక్టికల్ ప్రాబ్లమ్ ఒకటి వుంది. అనేక ప్రాంతాల నుంచి రెప్రజెంటేటివ్స్ కూడా తెలిసో, తెలియకో కొంత మంది బీదలు ఇట్లాంటివి చేసుకున్నారు. అదే ఆస్థిగా నేడు కొనసాగుతున్నారు. అప్పుడు అసైన్‌మెంట్ పొందినటువంటి వారు నేడు ఆ ప్రాంతాలకు వెళ్లిపోయినారు. నేడు ఇప్పుడు అవి తీసుకుని వాళ్లకు భుమి లేని వాళ్లుగా చేయడమనేది అంత బావ్యంగా లేదన్నప్పుడు, అన్ని స్టడీ చేసి, ఈ చిన్న సవరణను నేను నేడు ప్రపోజ్ చేయడం జరిగింది. ఇది ఎక్కువ మంది బీదలకు సంబంధించినటువంటిది. పూర్వపు చట్టాన్ని ఎక్కడ నీరు కార్చే విధంగా లక్ష్యాన్ని దెబ్బతీసే విధంగా కూడా లేదు. ఇది ఆహ్వానించదగ్గదని నేను సభ్యులందరికి మీ ద్వారా మనవి చేస్తూ వారు దీని మీద ఇంకా suggestions ఇవ్వదలచుకుంటే ఇచ్చినా మంచిదే, లేదంటే దీనిని యధాతదంగా ఆమోదించినా బాగుంటుందని మీ ద్వారా వారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ పల్లె రఘునాధ రెడ్డి: గౌరవ రెవిన్యూ శాఖా మాత్యులు ప్రవేశపెట్టిన L.A. Bill No. 13 of 2008, ''A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH ASSIGNED LANDS (PROHIBITION OF TRANSFERS) ACT, 1977'', ఈ బిల్లును తెలుగు దేశం తరుపున మేము పూర్తిగా వ్యతిరేకిస్తున్నాం . ఆంధ్రప్రదేశ్ అసైన్డ్ ల్యాండ్స్ యాక్ట్, 1977 లోని సెక్షన్ 4 లో, సబ్ సెక్షన్ (1) (బి)ఆర్థికంగా వెనుకబడిన బడుగు, బలహీన వర్గాలకు సంబంధించిన పేద వర్గాలకు అసైన్డ్ ల్యాండ్స్ కేటాయించడమైనది. ఈ అసైన్డ్ ల్యాండ్స్ కేటాయించినప్పుడే వాళ్లు కొన్ని కండీషన్స్ పెట్టి ఉంటారు. ఎటువంటి పరిస్థితుల్లోనూ ఆ భూమిని వారు, వారి కుటుంబ సభ్యులు మాత్రమే అనుభవించవచ్చును. ఎటువంటి పరిస్థితుల్లో అమ్మేదానికి అవకాశం లేదు. అమ్మకూడదని నియమ నిబంధనలు వున్నాయి. ఈ నియమ నిబంధనలకు వ్యతిరేకంగా వాళ్లు వేరే వాళ్లకు కనుక భూమి అమ్మితే, కలెక్టర్‌గాని, దానికి సంబంధించిన అధికారులు గాని వీటిని వెనక్కు తీసుకోవచ్చు, తిరిగి వేరే పేద వాళ్లకు ఇవ్వవచ్చు. లేకపోతే పబ్లిక్ పర్‌పసెస్‌కు వాడవచ్చు. అంటే హౌసింగ్‌కు గాని, ఇండస్ట్రీస్‌కు గాని, గవర్నమెంటు ఆఫీసెస్‌కు గాని, పబ్లిక్ యుటిలిటీకి గాని, టూరిజంకు గాని ఇటువంటి వాటికి వాడవచ్చు. ఇప్పటికే వేలాది ఎకరాలను ఇండస్ట్రీస్‌కు ఇచ్చారు. పరిశ్రమలకు, యస్‌ఈజెడ్‌లకు ఇచ్చారు. పార్కులకు ఇచ్చారు. ఐ.టి. ఇండస్ట్రీస్‌కు కూడా ఇచ్చేశారు. ఈ బడ్జెటులో తమ స్వప్రయోజనాల కోసం మొదట సంవత్సరం రెండు వేల కోట్ల విలువ గల భూమిని అమ్మేశారు. మళ్లీ తరువాత ఎనిమిది వేల కోట్ల విలువ గల భూమిని అమ్మేశారు. ఇప్పుడు పన్నెండు వేల కోట్ల విలువ గల భూములను అమ్మేస్తున్నారు. అంటే, దాదాపు 22,000 కోట్ల విలువ గల భూములను అమ్మారు. ఈ విధంగా భూములను అమ్మివేసి ఈ అసైన్డ్ ల్యాండ్స్ కూడా దుర్వినియోగం చేస్తే, వచ్చే భావితరాల వారికి ఏదైనా స్కూల్ బిల్డింగ్ కావాల్నా, గ్రంథాలయ బిల్డింగ్ కావాల్నా, హాస్టల్ బిల్డింగ్ కావాల్నా దేనికైనా కూడా ఒక సెంటు భూమి కూడా మిగిలే దానికి అవకాశం లేదు. కాబట్టి భావి తరాలు క్షమించే ప్రసక్తి లేదు. కాబట్టి ఈ బిల్లును మేము వ్యతిరేకిస్తున్నాం, ఈ బిల్లు పేదవారికి అంటున్నారు. పేద వాళ్ల ముసుగులో రెగ్యులరైజ్ చేసే ఆలోచన దురాలోచన. ఆ దురాలోచన ఈ ప్రభుత్వానికి ఉందని బాగా ఖచ్చితంగా అర్థం అవుతుంది. ఇది శ్రీమంతులకు గాని, బడా ఇండస్ట్రీస్‌కు గాని, అదే విధంగా ఒక భూ కబ్జాదారులకు గాని కొమ్ముకాసే విధంగా ఈ బిల్లు ఉందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇంతకు ముందు మంత్రి గారు చెప్పారు. ఈ రాష్ట్రంలో దాదాపు 80 శాతం మంది దళిత వర్గాలు, బలహీన వర్గాల వారు ఉన్నారని. వీళ్ల ప్రయోజనాలకు భంగంగా అతి ప్రమాదకరమైన బిల్లు ఇది. అంతేగాకుండా, 29.01.2007 వరకు అంటే ఏమన్నా భయపడి ఇచ్చినా, తక్కువ రేటుతో కొన్నాను, అది బినామీ పేరుతో వున్నా, రెగ్యులరైజ్ చేయవచ్చు అని చెప్పారు. అంటే ఏ విధంగా క్లారిఫై చేసినా కాదు. ఐదు ఎకరాలు dry land అన్నారు.

రెండున్నర ఎకరాలు wet land అన్నారు. ఒక నాలుగైదుగా భాగాలు చేసుకుని దళారులుగా దీంట్లో ప్రవేశపరచే అవకాశం ఉంది. ఇందులో ఇంకొక డౌట్ వచ్చే అవకాశం ఉంది. ఏదో ఇడుపులపాయ భూములను రెగ్యులరైజ్ చేయాలనే ఉద్దేశంతో ఈ బిల్లును ప్రవేశపెట్టినారా అనే సందేహం వచ్చే అవకాశం ప్రజలల్లో కూడా ఎక్కువగా వుంది. అంతే కాకుండా ఈ బిల్లు కూడా క్లియర్‌గా లేదు. ఒకవేళ రెగ్యులరైజ్ చేసిన తరువాత వీళ్లు తిరిగి భూమిని అమ్ముకోవచ్చా లేదా అనేది కూడా క్లియర్‌గా కావాలి. రెండవది 1954వ సంవత్సరానికంటే ముందు అసైన్డ్ భూములు చాలా ఎన్‌ఫోర్స్‌మెంటు కోసం కుప్పలు, కుప్పలుగా వచ్చాయి. ఆ భూములు కూడా అమ్ము కోవచ్చని వున్నా కూడా వాటిపై ఏమి నిర్ణయం తీసుకుంటారు? ఇది చాలా మంది పేద ప్రజలకు సంబంధించిన సమస్య. కాబట్టి బిల్లును ఏదో ప్రిస్టేజికి పోకుండా లేదా పట్టుదలకు పోకుండా ఈ ప్రభుత్వం పునరాలోచించవలసిందిగా కోరుతున్నాను.

రా. 7.10

శ్రీ బి. చంగల్‌రాయుడు : అధ్యక్షా, మొట్టమొదటిసారిగా ఈ బిల్లును తీసుకువచ్చేదానికి సాహసం చేసిన మంత్రి గారికి, ముఖ్యమంత్రి గారికి నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఎందుకంటే మన మంత్రి గారు కమ్యూనిస్టు కాదు, సోషలిస్టు కాదు, రియలిస్టిక్. నిజానికి ఒక ప్రతిపాదన తీసుకువచ్చి, చట్టం రూపంలో భూములు కోల్పోయిన పేదలకు తిరిగి భూములు ఇచ్చే ప్రయత్నంలో ఒక చట్టాన్ని తీసుకువచ్చారు. నేను ఒక అడ్వకేట్‌గా, రెవిన్యూ బోర్డు స్టాండింగ్ ఆర్డర్సు ఫస్టు వాల్యూము, సెకండ్ వాల్యూము చదివేను. సెక్షన్ 1లో ఇప్పుడు మినిస్టరు గారు చెప్పారు. ఎటువంటి పరిస్థితులలో భూములు అన్యాక్రాంతం కాకూడ దని. తర్వాత సెక్షన్ 15 తీసుకువచ్చారు. ఒకవేళ అన్యాక్రాంతం జరిగినా వారి వారసులెవరైనా ఉంటే, తిరిగి వారికి ఇవ్వడానికి ప్రయత్నం జరిగింది. అక్కడ పూర్తిగా గవర్నమెంటు రెస్యూమ్ చేసుకుంటుందన్న యాక్టు వచ్చినా చాలామంది బీదలు బాధపడ్డారు. తెలిసో తెలియకో నాలుగైదు ఎకరాల భూములు కొనుక్కున్నాం. ఆ భూములను అభివృద్ధి చేసుకున్నాం. ఉన్న తాళి కుదువ పెట్టుకుని, ల్యాండును డెవలప్ చేసుకున్నాం. చెట్లు పెట్టుకున్నాం. బావులు, బోర్లు తవ్వుకున్నాం. ఈ ఉన్న భూములను ప్రభుత్వం తీసుకుంటే మా బ్రతు కులేం కావాలని వాళ్లు ఎన్నో నిద్రలేని రాత్రులు గడిపేరు. ఈ విషయాన్ని ఉన్నది ఉన్నట్లుగా మంత్రి గారు ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. మా వాళ్లు నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు. మా వాళ్లు చెట్లు పెంచిన దానిని ప్రభుత్వం పెరుక్కుంటోందన్న బాధతో ఉన్నారని చెప్పినపుడు ఈ యాక్టు తీసుకు వచ్చినందుకు, by this Act the earlier Act GSO 15 Act 19 of 77 and Act have been totally diluted. ఇది డైల్యూట్ కాకుండా ఉంటే ఏం జరుగుతుంది? తాను కొనుక్కుని చెట్లు పెంచుకున్న భూమిని, బావులు తవ్వుకున్న దానిని తన వారసుడికి ఇచ్చే అవకాశం ఉంటుంది. ఈ POP Act వచ్చేక పూర్తిగా ప్రభుత్వ పరం అవుతుంది. బీదలు అనుభవించే వీలు లేకుండా ఉంటుందని మీ ద్వారా మిగతా సభ్యులకు తెలియజేసుకుంటున్నాను.

ఈ సందర్భంగా రెండు ముక్కలు చెప్పే ప్రయత్నం చేస్తాను. స్వాతంత్ర్య సమర యోధులకు, తర్వాత ఎక్స్‌సర్వీసుమెన్‌కు 10 సంవత్సరాల భూమి పట్టా ఇచ్చేక 10 సంవత్సరాల తర్వాత అమ్ముకునే అధి కారం ఉంది. కాని ఇక్కడ ఉన్న రైతుకు లేదు. భూమి డెవలప్ చేసుకుంటున్నాడు. బ్యాంకులలో భూమి పెట్టుకోడానికి అవకాశం లేదు. ఇంత పెద్ద లిబరల్‌గా యాక్టు తీసుకున్నపుడు రెండు మూడు చిన్న సూచ నలు చేయదలచుకున్నాను.

మీరు ఎటూ అభివృద్ధి చేయాలనుకున్న వారికి భూమి పట్టాలు ఇవ్వాలి. 5 ఎకరాల లోపు మెట్ట భూమి గాని, 2.5 ఎకరాల మాగాణి భూమి గాని ఇవ్వాలని మీరు చట్టం తెచ్చారు. చాలా ఆనందదాయకం.

తిరిగి పట్టా ఇచ్చే రూపంలో ప్రయత్నం చేస్తున్నారు. అంటే మన చేతిలోంచి పాలు తాసిల్దారు చేతి లోకి వెళ్లిపోతోంది. చట్టం మనం తయారు చేస్తున్నాం. దాన్లో ఏముంది? టోటల్ చెట్ల విలువ కట్టించాలని, బోర్లు విలువ కట్టించాలని, బావుల విలువ కట్టించాలని. వాళ్లు చెట్లు పెంచి, బావులు, బోర్లు తవ్వించుకున్నారు. మళ్లీ తిరిగి చెల్లిస్తే గాని పట్టా తిరిగి ఇచ్చేదానికి అవకాశం లేదు, బిఎస్‌వో రూల్సు ప్రకారం. కాబట్టి దానికి నామినల్ వ్యాల్యూ వేసి, రిజిస్టరు చేసుకునే విధంగా వసతి కల్పించడానికి రిజిస్టరు చేసుకుంటాడు అనేది మినిస్టరు గారి దృష్టికి తెస్తున్నాను. తప్పనిసరిగా రిజిస్ట్రేషను జరిగినపుడే, డాక్యుమెంటరీ విలువ ఉన్నపుడే బ్యాంకులు కూడా అప్పు ఇవ్వడానికి అవకాశం ఉంటుంది. ఇండస్ట్రీస్‌కు నామినల్ రేటులో భూములు ఇస్తున్నాము. ఈనాడు స్టేట్ ఫైనాన్సు కార్పొరేషను గాని, ఫైనాన్స్ ఇనిస్టిట్యూషన్సు గాని POP యాక్టు వచ్చేక అప్పులు ఇవ్వడం లేదన్న విషయం మినిస్టరు గారి దృష్టికి తెస్తున్నాను. ఎందుకంటే ఇది తనఖా పెట్టుకోడానికి, అక్కడ ఇండస్ట్రీ ఏర్పాటు చేసుకోడానికి ఆ భూమిని మళ్లీ ప్రభుత్వం వెనక్కు తీసుకునే అవకాశం ఉంటుంది కాబట్టి. దీనిలో రెండవ ఆలోచన లేదు. వాళ్ల వారసులకు ఇద్దామా? తిరిగి పేదలకు ఇద్దామా అనేది POP యాక్టులో మొత్తం ప్రభుత్వపరం అయ్యే అవకాశం ఉంది కాబట్టి బ్యాం కర్సు, ఫైనాన్సు ఇనిస్టిట్యూషన్సు ముందుకు రావడం లేదు. అందువల్ల ఇండస్ట్రీస్ గ్రోత్ పడిపోయే అవకాశం ఉందని మంత్రి గారి దృష్టికి తెస్తున్నాను.

ఇంకా ముఖ్యమైన విషయం పొరుగు రాష్ట్రాలైన కర్ణాటక, తమిళనాడులలో అసైన్ చేసిన భూములకు 10-15 సంవత్సరాల తర్వాత అమ్ముకునే అవకాశం ఉంది. ఇప్పుడు భూమి మన వద్ద ఉంటుంది. దానిని డెవలప్ చేసుకోడానికి పెట్టుబడి చాలా పెట్టాలి. సభ్యులకు తెలుసు. మెజారిటీ సభ్యులు వ్యవసాయ రంగం నుంచి వచ్చిన వాళ్లమే. జంగిల్ క్లియరెన్సు, అప్‌రూటింగ్, లెవెలింగ్, బండింగ్ చేస్తేనే గాని చెట్లు పెట్టడానికి, డెవలప్ చేయడానికి అవకాశం లేదు. దీనికి పెట్టుబడి పెట్టి డెవలప్ చేశాక ఆ భూములు తన చేతి లోంచి వెళ్లి పోతాయని తెలిస్తే, ఏమవుతుంది? దీనికి తప్పనిసరిగా రిజిస్ట్రేషను జరగాలి అన్న సూచనను నేను సజెస్టు చేస్తాను. ఇంకా ముఖ్యమైన విషయం Section 5 prohibits registration of assigned lands. ఈ సెక్షను 5 రిజిస్ట్రేషనును ప్రొహిబిట్ చేసినందు వల్ల, అక్కడ కూడా రిజిస్ట్రేషను జరగనందు వల్ల, బ్యాంకులలో తనఖా పెట్టుకునే అవకాశం లేనందువల్ల సెక్షను 5 తొలగించి, రిజిస్ట్రేషను చేసుకునే అవకాశం కల్పించాలని మినిస్టరు గారి దృష్టికి తెస్తున్నాను. ఇది చాలా అవసరమైన విషయం.

ఇకపోతే, ట్రీ వ్యాల్యూ, బోర్ వ్యాల్యూ, వెల్ వ్యాల్యూ గురించి ఒక మాట చెప్పాలి. ఆల్‌రెడీ ట్రీస్, బావి ఉన్నాయి కాబట్టి ఆల్‌రెడీ సాగులో ఉంది కాబట్టి, నామినల్ రేటు ఉంది కాబట్టి, ఎకరానికి వెయ్యి రూపాయల చొప్పున చెల్లించడానికి రైతులు సిద్ధంగా ఉన్నారు. అనుభవం ఉంది. 5 ఎకరాలకు రూ.5 వేలు చెల్లించి, రిజిస్టర్ చేసుకోడానికి రైతులు వెనుకంజ వెయ్యరు. స్వంతదారునన్న ఫీలింగు పట్టా తన చేతికి వచ్చేక ఉంటుంది. కాబట్టి తప్పనిసరిగా రిజిస్ట్రేషను చేయించి, ఈ బోరు బావులకు, మోటర్లకు, చెట్లకు కూడా వాల్యూ కట్టకూడదని నేను మీ ద్వారా మంత్రి గారి దృష్టికి తెస్తున్నాను. ఇవన్నీ తీసుకున్నపుడు మనం ఈ రోజు యాక్టు వల్ల తప్పనిసరిగా ఆశయం నెరవేరడానికి అవకాశం ఉంటుంది. ఇంకొంచెం లిబరల్‌గా పోగలిగితే, 5 ఎకరాలు అన్న పదాన్ని పెట్టారిందులో. 5 ఎకరాలు కాదు. 5 హెక్టార్సు వరకు పెట్టాలి. పొరబాటున తనకు తాను కొని వుంటే తన అనుభవంలో ఉంటే, అతనికే తిరిగి పట్టా ఇచ్చే ప్రయత్నం చేస్తే చాలా బాగుంటుంది. ఇది గ్రామీణ ప్రాంతాలలో ఉన్న ఆవేదన. నిజానిజాలు తెలుసుకుని మంత్రి గారు తీసుకున్న నిర్ణయాన్ని హర్షిస్తూ ఏ మాత్రం అవకాశం ఉన్నా 5 ఎకరాల నుంచి 5 హెక్టార్ల వరకూ అనే పదాన్ని జోడిస్తే బాగుంటుందని తెలియజేసుకుంటున్నాను. ఇది బీడు భూములకు పేదలకు లింకు.

కంజెస్టెడ్ గా ఉన్న ఈ లోకంలో భూమినే నమ్ముకుని బ్రతుకుతున్న భారతీయ రైతు గురించి చెప్పాల్సిన అవసరం లేదు. భారత రైతు అప్పులలో పుట్టి, అప్పులలో పెరిగి, అప్పులలోనే గిడుతున్న పరిస్థితులలో ఈ అప్పులతో అతడు చావకూడదని మన ముఖ్యమంత్రి గారు తీసుకున్న నిర్ణయం, ప్రధానమంత్రి గారు ఇచ్చిన సందేశంలో ఇమిడి ఉందని తెలియజేసుకుంటున్నాను. కాబట్టి గొప్ప మనసుతో, నెంబర్ వన్, రిజస్ట్రేషను చేసుకోవాలి. దానిలో ఉన్న వెల్‌కి, బావికి, ఏమి వ్యాల్యూ ఉన్నప్పటికీ వ్యాల్యూ కట్టకూడదు. మళ్లీ తాసిల్దారు చేతిలో పెడితే మళ్లీ రైతుల్ని ఫుట్‌బాల్ లాగా ఆడుకుంటారని చెప్పి, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి. రామిరెడ్డి : ఈ బిల్లు స్థూలంగా అనుకూలంగానే ఉంది. కాని ఒక ప్రమాదం ఉంది. పేదవాళ్ల అస్సైన్డ్ పొలాలకు రిజిస్ట్రేషను హక్కు కల్పిస్తే డబ్బు గల వాళ్లు డబ్బు ఇచ్చి, వందల ఎకరాలు కొనుక్కునే అవకాశం ఉంటుంది. అందువల్ల రిజిస్ట్రేషను అనేది ఒకసారి ఇస్తే, చూడటానికి చాలా బాగుంటుంది గాని, గవర్నమెంటు ఇచ్చిన పొలాల హక్కులు పోతాయి కాబట్టి, ఆ ఆలోచన లేకుండా బిల్లును యధాతథంగా ఆమోదించాలని కోరుతున్నాను.

రా. 7.20

శ్రీ జి. తిప్పే స్వామి : అధ్యక్షా, రాజశేఖరరెడ్డి గారి నాయకత్వంలో, రెవెన్యూ శాఖ మంత్రి గారు 1977 భూ ట్రాన్స్‌ఫర్ చట్టాన్ని తీసుకు వచ్చే సవరణలను స్వాగతిస్తున్నాను. డాక్టర్ రాజశేఖరరెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన నాలుగు సంవత్సరాల కాలంలో దాదాపు ఆరు లక్షల ఆరు వేల ఎకరాల భూ పంపిణీ కార్యక్రమాన్ని చేయడం జరిగింది. పేదలకు పెద్దఎత్తున భూపంపిణీ కార్యక్రమాన్ని రెవెన్యూ మంత్రి గారు తీసుకు వచ్చారు. క్షేత్ర స్థాయిలో కష్టనష్టాలను తెలుసుకొని, 1977 చట్టనికి మంచి సదుద్దేశ్యంతో పేద ప్రజలకు అనుకూలంగా అయ్యేట్లు సవరణలు తీసుకు వచ్చారు. అనంతపూర్ జిల్లాలో ఏ భూమి లేని ఒక రైతు నాలుగు ఎకరాల అస్సైన్డ్ భూమిని కొనుగోలు చేసి, వక్క, తమలపాకు తోటలను వేసుకొన్నాడు. అధికారులు ఈ భూమిని చట్ట విరుద్ధంగా కొన్నావు, నీ భూమిని ప్రభుత్వపరం చేయాలని నోటీసు ఇస్తే, అతను ఆత్మహత్య చేసుకోడానికి రెడీ అయ్యాడు. ఆసుపత్రికి తీసుకు వెళ్లి అతన్ని రక్షించారు. అతన్ని అడిగితే, నేను ఎంతో కష్టపడి, భూమిని అభివృద్ధి చేయడం వల్ల అప్పుల పాలయ్యాను. ఇప్పుడు ఆ భూమిని ప్రభుత్వ పరం చేసుకొంటే, నాకు ఆత్మ హత్య తప్ప ఏమి మిగులుతుందని చెప్పాడు. ఈ నష్టాలను, కష్టాలను, బాధలను గుర్తించిన రెవెన్యూ మంత్రి గారు పేద ప్రజల మనిషి కాబట్టి ఆయన ఈ సవరణలు తీసుకు వచ్చారు. అందుకు హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి గార్కి, రెవెన్యూ శాఖ మంత్రి దర్మాన ప్రసాదరావు గార్కి నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

శ్రీ బి. కమలాకర్ రావు: అధ్యక్షా, మిత్రులు మంచి సజషన్స్ ఇచ్చారు. పేదలకు ఇచ్చే ప్రభుత్వ భూములకు మనమే రిజిస్ట్రేషన్ చేయించి ఇస్తే అది కూడా ఐరిష్ ఐ కాన్‌సెప్ట్‌తో ఇస్తే అవకతవకలు జరుగకుండా ఉంటాయని తెలియజేస్తున్నాను.

శ్రీ కె. బాపిరాజు : అధ్యక్షా, రెవెన్యూ మంత్రి గారు, తరతరాలుగా పడుతున్న ఇబ్బందుల గురించి చాలా చక్కగా వివరించారు. ఈ చట్టంలో ఎవరు వేలు పెట్టినా అది ప్రమాదం అని ఎవరూ దీని జోలికి వెళ్లకుండా ఇన్నేళ్లు గడిపారు. ప్రాక్టికల్‌గా, పెద్ద మనస్సుతో, డేరింగా నిర్ణయం మంత్రిగారు తీసుకొన్నందుకు అభినందిస్తున్నాను. ముఖ్యమంత్రి గారి ప్రజా ప్రస్తానంలో గ్రామ గ్రామాలు తిరుగుతున్నప్పుడు పర్సనల్‌గా ఆయనకు అర్థమైన ఇస్యూల్లో ఇది ఒకటి. రెవెన్యూ మంత్రి గార్కి కొన్ని గ్రామాల్లో ఉన్న పరిస్థితుల గురించి నేను చెప్పడం జరిగింది. వారు అర్థం చేసుకొని కమీషనర్ ల్యాండ్ అక్విజేషన్, ప్రిన్సిపాల్ సెక్రెటరీలతో, ఆయనే

అడ్వకేట్స్ దగ్గరుకు వెళ్లి ఈ విషయంలో ఏదో ఒక పరిష్కారం చేయాలని, చివరకు ఈ బిల్ మాదిరిగా తీసు కురావడానికి ప్రయత్నం చేశారు. మా కైకలూరు ప్రాంతంలో ఉన్న వడ్లనూరు వారు ఆ రోజుల్లో తెలిసి కొను క్కొన్నారా, తెలియక కొనుక్కొన్నారా గాని భూములను కొనుక్కొన్న తరువాత, కష్టపడి ఆ భూములన్నీ డెవలప్ చేసిన తరువాత, ఆ భూములు మీవి కావు అంటే, పడే బాధ ఆ రైతుకే తెలుస్తుంది. వందల కుటుంబాలు పెళ్లిళ్ల సందర్భంగా ఈ పొలాలను కానుకగా ఇచ్చేస్తారు. ఇచ్చిన తరువాత ఆ అబ్బాయి పొలం ఏది ఏమైందంటే, అది అక్కడకి వెళ్లి దున్నుకోవచ్చు కానీ ఇక్కడకు రాదు అంటారు. దీని వల్ల on record hundreds of divorces జరిగాయి. ఇది ప్రాక్టికల్ డిఫికల్టీ. ఈ ప్రభుత్వం ఇది ప్రాక్టికల్గా ఆలోచన చేసింది. రఘునాథరెడ్డి గారు కూడా చాలా ప్రాక్టికల్ మనిషి, అనంతపూర్కి చెందిన వారు. నేను దేవాదాయ శాఖ మంత్రి గా చేసినప్పుడు అక్కడ ఉన్న ప్రాక్టికల్ డిఫికల్టీస్ని చూశాను. భగవంతుడు ఏదో అవకాశం ఇచ్చాడు, కాబట్టి సద్వినియోగం చేయాలి. ఈ యాక్ట్ని కూడా ఆయన ఏదో వేలెట్టి కెలికితే....నాకు అర్థం కావడం లేదు. రఘునాథరెడ్డి ఎంతో ముద్దుగా మాట్లాడతారో, ఎంతో సమర్థుడు. కానీ ఎవరు చెపితే మాట్లాడారో కానీ తను సొంతంగా మాట్లాడలేదని అనుకొంటున్నాను. ఏదేమైనా మంచి పని జరుగుతుంటే ఆగాలి. ఫాల్స్ ప్రెస్టే జీకి పోవద్దు. దీని ద్వారా ప్రజలకు న్యాయం జరుగబోతోంది. దయచేసి ఆ రిజిస్ట్రేషన్ కూడా పెట్టుకొంటే బాగుంటుంది. దీనికి అమెండ్మెంట్ అదీ సాధ్యం కాదని నాకు తెలుసుకాబట్టి , గతంలో స్టేట్ లెజిస్లేటివ్ అఫైర్స్ మంత్రిగా చేసి ఉన్నాను. కాబట్టి నా రిక్వెస్ట్ ఏమంటే, ఆ రూల్స్లో ఇన్కార్పోరేట్ చేసి, రిజిస్ట్రేషన్కి అవకాశం ఇస్తే, మరొకరి చేతిలో పడకుండా నలిగిపోకుండా ఉంటారు. ఇది చాలా అవసరం కూడా. మనం ఇచ్చిన ఆర్ ఓ ఆర్ ని యింప్లిమెంట్ చేయడానికి మన వయస్సు చాలదు. అదేదో ఆ చేతిలో, ఈ చేతిలో పడేసి నలిపేయకుండా, ప్రాక్టికల్గా రిజిస్ట్రేషన్కి ఒక చిన్న అవకాశం చేస్తే, రూల్ పొజిషన్లో ఇన్కార్పోరేట్ చేస్తే బ్రతికిపోతారని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, 1977లో తీసుకు వచ్చిన చట్టం యొక్క లక్ష్యమేమంటే, పేద వారికి భూమి పంపిణీ చేసినప్పుడు భూమి మళ్లీ పెద్ద వారికి చేరకుండా ఉండాలి అన్న మంచి లక్ష్యంతో చేశారు. ఇటువంటి లెజిస్లేషన్ దేశంలోనే పేదలకు సంబంధించిన ఇంత పకడ్బందీ లెజిస్లేషన్ కనిపించలేదు. లెజిస్లేషన్ అంటే మొదటి సెక్షన్ దీంట్లో టైటిల్ ఇంకొకరికి ట్రాన్స్ఫర్ కాదు. టైటిల్ ఓనర్కి ఉంటుంది ఉపాధి మాత్రమే పొందుతారు. అది పెద్ద డిబేట్ జరగాలి. ఇటువంటి సందర్భాలో ఈ కొద్ది సమయాల్లో చేసేది కాదు. ఇంకా ముందుకి వస్తున్న పరిస్థితులు, ప్రజా సంఘాలు, పొలిటికల్ పార్టీలు... మీ ద్వారా సభ్యుల ముందు ఉంచిన సవరణ 41(B) కి సంబంధించింది. రఘునాథరెడ్డి గారు ఎందుకు అర్థం చేసుకోలేదో తెలి యదు. ఈ చట్టం తెచ్చిన తరువాత, మొన్న సర్వే చేస్తే నాలుగు లక్షల ఎకరాల భూమి ఇతరులకు వెళ్లింది. వీరి పార్టీ కూడా కొంత కాలం అధికారంలో ఉంది. ఇది విప్లవాత్మకంగా మాట్లాడిన మీరు కూడా తేలేకపో యారు కదా. నేను తప్పు పట్టడం లేదు. ఎందుకు తేలేకపోయి ఉంటారు. ఇంత పెద్దఎత్తున వాయిలేషన్స్ ఉన్నప్పుడు దాన్ని ముట్టుకొంటే ప్రజా వ్యతిరేకత ఎక్కడ వస్తుందోనన్న భయం. అది చూస్తూ ఊరుకొంటే మనకు భయం. దాని మాటున పెద్ద వారు కూడా ఈ భూమిని ఎంజాయి చేస్తున్నారు. వారిని పనిష్ చేయ లేక, వీరిని పనిష్ చేయలేకపోతున్నారు కనుక ఆ భూమి అలా ఉండిపోతోంది. ప్రాక్టికల్గా, హృదయపూర్వ కంగా ఇది చేయాలని ఉంటేనే ఈ సవరణలు తీసుకురావాలి. చట్టం తాలూక ఒరిజినల్ స్పిరిట్ ఎక్కడైనా మనం దెబ్బతీస్తున్నామా అంటే అదీ లేదు. అమ్ముకోడానికి కుదరదు. ఈ చట్టం రేపు ప్రాసెసింగ్ చేయడా నికి కూడా లేదు. కటాఫ్ డేట్ ఉంది. సరైన సదుద్దేశ్యంతో ప్రతిఫలం ఇచ్చిన ట్రాన్స్ఫర్.

రా. 7.30

ఒకే ఇంట్లో పది పేర్లు పెట్టి చేయడానికి కుదరదు. ఆ ట్రాన్స్‌ఫర్‌కి సరైన ప్రతిఫలం ఇచ్చి ఇవ్వగలిగిన వాటికి మాత్రమే ట్రాన్స్‌ఫర్ ఎలవ్ చేస్తారు. పెద్దలు చంగల్రాయుడు గారు చెప్పినవి కూడా చాలా మంచి సల హాలున్నాయి. వారు రూల్సులో మార్పులు తీసుకురావాలన్నారు. రిజిస్ట్రేషను ఇవ్వడం అనేది చాలా పెద్ద డెసి షన్. చాలా పెద్ద ఎత్తున డిబేట్ జరగాలి. దానిపై వివిధ అభిప్రాయాలున్నాయి. ఇప్పుడు మీరు అడిగిన విధంగా సవరణ తెచ్చిన దానిలో అవసరం అయితే, రూల్సులో చిన్న చిన్న మార్పులు చేయడానికి నాకేటు వంటి అభ్యంతరం లేదు. అల్టిమేట్‌గా చట్టాన్ని నీరుగార్చడానికి గాను ఈ ప్రభుత్వం ప్రాథమికంగా కూడా ఎక్కడా అంగీకరించదు. చట్టంలోని స్ఫూర్తిని మార్చడానికి మేము అంగీకరించము. ఈ ఎక్స్‌టెంట్‌ను పెంచడం అనేది మేము ఎందుకన్నామంటే, దేశ వ్యాప్తంగా రెండున్నర ఎకరాలు, 5 ఎకరాలు అని, అదీ చిన్న రైతులకు, భూమిలేని వారికి, ఒక డెఫినిషన్. దానిని మేము తీసుకున్నాము. కాబట్టి దానిని ఇన్‌క్రీజ్ చేసే ప్రశ్న ఉత్పన్నం కాదు. ఈ చట్టం పేదలను రక్షించడానికి, వారి ప్రయోజనాలను కాపాడటానికి, వారి వద్ద భూమి ఉండాలని కోరుకుంటున్నది.

తర్వాత, దీనిని అమ్మేస్తారా అంటున్నారు. అమ్మడానికి, దీనికి సంబంధం లేదు. చట్టం సవరణకు, అమ్మకాలకు సంబంధం లేదు. అది వేరు, ఇది వేరు. ఈ చట్టం బీదలకు ప్రయోజనకరమైనది. దీనిని సవ రణ చేయకపోతే, బీదలకు నష్టం కలిగించిన వారం అవుతాము. కొశ్చన్ చేస్తున్నారు, 40 సంవత్సరాల నుంచి మనం దీనిని చేయలేకపోయాం కదా! అందుచేత పెద్ద ఎత్తున భూమి ఇతరులకు వెళ్లిపోయింది కదా. నా అభి ప్రాయం దీనిని ఏ ఒక్క పార్టీ కూడా వ్యతిరేకించడానికి వీలు లేదని. అవసరమైతే ఇంకా అదర్ క్లారిఫికేషన్సు ఇస్తాము. చంగల్రాయుడు గారు చెప్పారు. కొన్ని సూచనలు ఇచ్చారు. ఇబ్బందులు ఉన్నాయి అన్నారు. తాసిల్దార్ల చేతుల్లో ఉంది, అధికారులతో క్రింది స్థాయిలో కొన్ని ఇబ్బందులు ఉన్న మాట వాస్తవం. నేను శాసన సభ్యులకు, కౌన్సిల్ సభ్యులకు ఒక రిక్వెస్టు చేస్తున్నాను. అసైన్‌మెంటు కమిటీకి అధ్యక్షులుగా శాసన సభ సభ్యులను నియోజకవర్గంలో పెట్టడం జరిగింది. ప్రతి 6 మాసాలకు, 8 మాసాలకు ఒకసారి రెవ్యూ చేయడం జరుగుతుంది. రూల్సులో కూడా ప్రతి 3 మాసాలకు ఒకసారి రెవ్యూ చేయమని ఉంటుంది. పూర్తిగా అన్ని పొలిటికల్ పార్టీల సభ్యులు అందులో ఉంటారు. అందువల్ల దీనిలో పెద్ద అజమాయిషీ చేయడానికి వీలు లేదు. మనం వెళ్లి రెవ్యూ చేయకపోవడం వల్లనే ఈ ఇబ్బందులు వస్తున్నాయి. 3-4 మాసాలకు ఒకసారి నియోజకవర్గాలలో జరుగుతున్నటువంటి అసైన్‌మెంటు వల్ల ఇర్రెగ్యులారిటీస్ గురించి చర్చించే కార్యక్రమం జరగాలి. అప్పుడు పూర్తిగా కంట్రోల్ అవుతుంది. అది చేయకపోవడం వల్లనే ఇంత పెద్ద ఎత్తున వయొలే షన్సు రావడం జరిగింది. ఇప్పుడు ఇలాంటి సవరణ అవసరం పడింది. ఇకపోతే, మెయిన్ సెక్షన్సు స్ఫూర్తికి పెద్ద ఎత్తున దెబ్బ తగిలేటటువంటి ప్రతిపాదనలు ఉన్నాయి. వాటిపై పెద్ద ఎత్తున డిబేట్ జరగాలి. కొన్ని సందర్భాలలో నేను కూడా మీతో అంగీకరిస్తాను. పెద్దలు రామిరెడ్డి గారు కూడా చెప్పారు. ఒకవేళ మనం రిజ స్ట్రేషను ఇస్తే, 60 సంవత్సరాలు కృషి చేసి, ధనవంతుల దగ్గర నుంచి, జమీందార్ల వద్ద నుంచి ఎస్టేట్‌దార్ల దగ్గర నుంచి, భూస్వాముల దగ్గర నుంచి, జాగీర్దార్ల దగ్గర నుంచి, భూమిని సేకరించి అందరికీ ఇచ్చినది మళ్లీ ఫట్ మని మన చేతుల్లోంచి జారిపోతుంది. ఇన్ని సంవత్సరాలుగా చేసిన కృషి జారి పోతుందేమోనన్న భయం ఉంది. అది అవుతుందో లేదో అన్నది పక్కన పెట్టండి. కాని ఇలాంటి భయం ఉన్నపుడు దానిని గురించి ఆలోచించవలసిన బాధ్యత ఉంది. పెద్ద ఎత్తున డిబేట్ జరగాలి. వాదనలు, ఆలోచించవలసిన బాధ్యత ఉంది. తెలుగుదేశం పార్టీ వారు గాని, ఇతరులు గాని వ్యతిరేకించడం కరెక్టు కాదని, దీనిని వారు సమర్ధించాలని కోరుతున్నాను. ఇది పేదలకు సంబంధించింది. యధాతథంగా దీనిని ఆమోదించాలని, రూల్సు ఫ్రేం చేసిన పుడు సభ్యులు చెప్పినట్లు, చెంగల్రాయుడు గారు గాని చేసిన సూచనలు ఇంకా ఏమైనా పేదలకు ప్రయోజనక రంగా ఉన్నపుడు చేస్తాము. కేవలం రూల్సును, సెక్షను 1 ను మార్చడం వీలు లేదు. చట్టంలో ప్రధానమైనది అది. యధాతథంగా ఈ బిల్లును ఆమోదించాలని మీ ద్వారా గౌరవ సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, పేదలకు న్యాయం చేద్దామన్న ఉద్దేశ్యంతో బిల్లు పెట్టామని మంత్రి గారు చెబుతున్నారు. కాని ఇందులో మంచీ చెడ్డా రెండూ వుంటాయి. ఇందులో ఏ మాత్రం లూప్‌హోల్సు ఉన్నా దానిని పెద్దలు అడ్వాంటేజిగా తీసుకునే పరిస్థితి వస్తుందని మా భయం. ఉన్నటువంటి చట్టాలలో 1977 యాక్టు చాలా మంచి యాక్టు అని చెప్పారు. దాని ప్రకారంగా కూడా ట్రాన్స్‌ఫర్ చేయడం అనేటటు వంటిది ఇల్లీగల్. అలాగ రిజిస్ట్రేషను చేసిన వారిని గాని, చేయించుకున్న వారిని గాని క్రిమినల్‌గా they are liable to be punished. తర్వాత అగ్రిమెంటు కూడా రద్దవుతుంది. ఉన్నటువంటి చట్టం ప్రకారం అర్హులై నటువంటి వారిని అనర్హులైనటువంటివారిని గుర్తించడానికి సర్వే చేసి, ఏవైతే ట్రాన్స్‌ఫర్సు జరిగాయో ఆ ట్రాన్స్ ఫర్ అనేది చెల్లదు, గవర్నమెంటు రెస్యూమ్ తీసుకుని తిరిగి ఫ్రెష్ పట్టాను అనుభవిస్తున్న వారికి ఇవ్వవచ్చు. దానికి పాసిబిలిటీ ఈవేళ కూడా ఉంది. కరెక్టుగా అధికారులు మీ ప్రభుత్వం గాని, మా ప్రభుత్వం గాని, స్ట్రిక్టుగా చేసి వుంటే, సక్రమంగా జరిగివుండేవి. ఇంతకు ముందు 4 లక్షల మంది రెస్యూమ్‌ను ట్రాన్స్‌ఫర్ చేసు కుని ఉంటున్నారంటే, మనమందరం కూడా ప్రజాస్వామ్యంలో సిగ్గు పడాల్సిన విషయం. అయితే దీనిని రెక్టిఫై చేయడానికి ఈ కొత్త చట్టం అవసరం లేదేమో నని నా అభిప్రాయం. పాత చట్ట ప్రకారమే చేయడానికి అవ కాశం ఉంటుందా అనేది ఒకటి. రెండు, చట్టాన్ని చేయాలని సంకల్పం చేసుకున్నారు కాబట్టి, ఈ 4 లక్షల మందిలోనూ ఎంతమంది అర్హులు? దీనిని కనుక్కోవాలి. తర్వాత మీరు పెట్టిన చట్టం ఏం చేస్తున్నదంటే, నిజంగా కరెక్టుగా మీకు చిత్తశుద్ధి ఉంటే పదేళ్ల క్రితం వరకూ పెట్టి వుంటే బాగుండేది. నిన్న మొన్నటి వరకూ 2007 వరకూ కొనుక్కున్న వారందరికీ కూడా మీరు రెగ్యులరైజు చేయబోతున్నారు. అంటే దీని అర్థమేమి టండీ? పదేళ్ల క్రిందట చట్టాల గురించి తెలియని వాళ్లు అమాయకులు ఉంటే ఉండవచ్చు. ఈ పదేళ్లలో కూడా రకరకాలైనటువంటి ల్యాండు స్కాములు జరుగుతున్నాయని తెలిసి అమ్ముతున్నారు, కొనుక్కుంటు న్నారు. రెగ్యులరైజు చేసుకుంటున్నారు. వీరిని మనం ప్రొటెక్టు చేయాల్సిన అవసరం నాకేమీ కనబడటం లేదు. రెగ్యులరైజు చేయాల్సిన నెసెసిటీ కూడా నాకేమీ కనబడటం లేదు. కాబట్టి దీనిని గురించి కూడా మీరు ఆలోచించి, మీ సిన్సియారిటీ మీద మాకు కొంచెం అనుమానం కలుగుతోంది. అంటే లేటెస్టుగా ఈ ల్యాండ్సుకి సంబంధించి 3 సంవత్సరాలు చూస్తే, వాటి వాల్యూస్ విపరీతంగా పెరిగిపోయాయి. ఇంతకు ముందు కొనుక్కున్నటువంటి వారు ఎంతోమంది ఉన్నారు. ఒక లక్ష రూపాయలుండేది ఇప్పుడు పాతిక లక్ష లైంది. ఈ ట్రాన్స్‌ఫర్స్ అనేవి సబబేనా? నిజంగా కొనుక్కున్న వాళ్లంతా అర్హులేనా? బినామీ లేమైనా ఉన్నాయా? వాళ్ల పేరు చెప్పి, డబ్బున్న వాళ్లెవరైనా కొనుక్కుంటున్నారా? ఇవన్నీ ఎగ్జామిన్ చేస్తే తప్ప ఇది చేయడానికి లేదు. ఇంత ఎక్సర్‌సైజు మీరు చేయగలుగుతారా? చేయడానికి మీరు ఏ విధమైన మెకానిజాన్ని ఫాలో అవుతున్నారు?

రెండవది, ఎసైన్‌మెంటు కమిటీలు ఇచ్చారు. కేవలం అధికారుల మీద వదల కుండా ఎసైన్‌మెంటు కమిటీ మీద పెట్టి, ఈ ప్రపోజల్సు నన్నింటినీ వెరిఫై చేసి, ఎసైన్‌మెంటు కమిటీల ముందు పెడతారా? పెట్టి, వాళ్లకు ఫైనలైజ్ చేసే అధికారాన్ని మీరు కల్పిస్తారా? ఇందులో ఏమీ ఇవ్వలేదు. As per land value ఇచ్చారు తప్ప, రెగ్యులర్ ఎసైన్‌మెంటుకి ఇచ్చే రూల్సు ప్రకారం ఎసైన్‌మెంటు కమిటీకి వెడుతుంది. కాని ఈ ప్రపోజల్సు ఎసైన్‌మెంటు కమిటీకి వెడుతుందా అనే ప్రొవిజన్ ఇందులో మీరు కల్పించలేదు. కాబట్టి, ఆ ప్రొవి జన్ మీరు కల్పించబోతున్నారా?

Finally land is also provided. If you are not eligible, the assigned land will be utilised for public purpose. అంటే అక్కడ ఎవరైనా మిగిలిపోయే పరిస్థితి వస్తే, అక్కడ రెస్యూమ్ చేసు కున్న ల్యాండు ట్రాన్స్‌ఫర్ అనే పరిస్థితి లేకుండా ఉంటే, అక్కడ ఎలిజిబుల్ పర్సన్స్‌కు మీరు ఇవ్వడానికి సంక

ల్పించారా? తర్వాత పబ్లిక్ పర్పస్‌కి ఉపయోగిస్తామంటున్నారు. పబ్లిక్ పర్పస్‌కు కూడా ల్యాండ్సు ఎక్కడా ఉండటం లేదు. నిజంగా ఒక ల్యాండు మిగిలిపోయిన పరిస్థితి ఉంటే, పబ్లిక్ పర్పస్‌కి కావలసిన ల్యాండును విడిచిపెట్టి, మిగిలిన దానిని ఎసైన్‌మెంటుకు ఉపయోగించేలా దీనిని ఎమెండుమెంట్ చేస్తే, కొంచెం బాగుంటుంది. దాని ప్రకారంగా కూడా కొంత మనకు ల్యాండు విలేజ్ కమ్యూనిటీ పర్పస్‌కు ఉపయోగపడే అవకాశం ఉంటుంది కాబట్టి, దానికి సంబంధించిన సవరణలు మీరు తీసుకువస్తారా?

శ్రీ ఆర్. వెంకట్రామరెడ్డి : గౌరవ నీయులు మంత్రి గారు ప్రవేశ పెట్టిన బిల్లు వాస్తవానికి ప్రజలకు చాలా దగ్గరగా ఉంది. ప్రాక్టికల్‌గా గ్రామాలలో ఏముంది? పెద్ద వారు గ్రామాలలో కొన్న వారు అనే దాని కంటే, చాలా మంది ఆ స్థాయి వారే కొన్నారు. అతడు కొన్నట్లే అతని పక్క వాడు కొన్నాడు. ఎవరైతే ఈ భూమి కొన్నారో వారు ఎలిజిబుల్ అయితే రెండున్నర ఎకరాలు, 5 ఎకరాలు ఇస్తున్నామన్నారు. 20 ఏళ్ల క్రితం కొని పట్టాలు తీసుకుని, అనుభవపూర్వకంగా ఉండి, ఇల్లీగల్‌గా రిజిస్ట్రేషను చేసుకున్నా వారికి చెందుతుంది. అంటే ఈ రోజు రెండెకరాలు పట్టాదారు ఉండాలా? లేకపోతే ఆ రోజు కొన్న పట్టాదారు ఉండాలా? ఇది క్లారిఫై చేస్తే బాగుంటుంది మంత్రి గారు. A person who has purchased land ఈ 5 ఎకరాల ల్యాండు ఇప్పుడు కొన్నపుడు స్టాండర్డా? లేక అప్పుడు కొన్నపుడు స్టాండర్డా ఆ విషయాన్ని మంత్రి గారు చెబితే బాగుంటుంది.

శ్రీ బి. కమలాకర రావు : అధ్యక్షా, ఇపుడు పేద వారికి పాస్‌బుక్కు ఇస్తాము. దానితో వారు లోన్సు కడతారు. దానిలో అవకతవకలు జరగకుండా ఐరిష్ ఫొటో సిస్టం పెడితే అవకతవకలు తగ్గుతాయని మంత్రి గారు చెబుతున్నారు. రెండవది, ఎసైన్‌మెంటు కమిటీ ప్రస్తావన మంత్రి గారే తెచ్చారు. దానిలో సభ్యులు చురుకుగా వుంటే బాగుంటుంది అని వారు సెలవిచ్చారు. దానిలో మా పాత్ర ఎలా వుంటుంది? ఆ సిస్టంలో మేము ఎలా ఇముడుతాము? సొసైటీకి, పేదలకు అవకతవకలు జరగకుండా చూసే పర్యవేక్షణలో భాగస్వామ్యం ఉంటే బాగుంటుందని సూచన చేస్తున్నాను.

రా. 7.40

శ్రీ బి. చెంగల్ రాయుడుః అధ్యక్షా, మానవతా దృక్పథంతో బాధపడుతున్న రైతాంగానికి అవసరమైతే ఇంకా కొన్ని రూల్స్ కూడా కలిపి వాళ్లకు న్యాయం చేస్తామని మంత్రిగారు చెప్పినందుకు వారికి నేను మొట్టమొదట ధన్యవాదాలు తెలుపుతున్నాను. తరువాత సెక్షన్-7 of the Act ఏమి చెప్పిందంటే, ఆరు నెలల శిక్షగాని, రెండు వేల రూపాయల ఫైన్‌గాని విధించే అవకాశం ఉంది. ఇంతవరకు ఈ యాక్ట్ పెట్టిన తరువాత ఒక్కళ్లను కూడా అరెస్ట్ చేసిన పాపాన పోలేదు. కాబట్టి, చట్టం వుంది, ఈ మధ్య ప్రతిపక్షనేత మాజీ ముఖ్యమంత్రి, తిరుపతికి వచ్చి ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. అది చెపితే రెచ్చగొట్టినట్లుగా ఉంటది. ఈ భూములు ప్రభుత్వం గుంజుకోవడానికి చేస్తున్న కుట్ర ఈ పి.వో.టి. మేము అధికారలోకి వస్తానే అన్నీ భూములు ఎవరివి వాళ్లకి ఇచ్చేస్తామని చెప్పారు. ఇందులో ఏమి అనుమానం లేదు.

సభ్యులు రఘునాధరెడ్డిగారు చెప్పారు, అనంతపురం జిల్లాకు ప్రత్యేకంగా ఇది ఉపయోగపడుతుంది. ఎందుకంటే, మనకు చిన్న చిన్న కమతాలున్న మన ప్రాంతాలలో, అది లీగల్ హెయిర్ ఇస్తున్నటువంటి దృక్పథం. చిన్న ఇన్సిడెంట్ జరిగింది, బాధతో చెపుతున్నాను. ఒక రైతు భూమిని అమ్మేశాడు, కొన్నతను తోటపెట్టుకున్నాడు, అతను చనిపోయినాడు, వాళ్ల పిల్లలు వచ్చి భూమి నాది, ఇది అసైన్‌మెంట్ ల్యాండ్, కాబట్టి నాది నాకిచ్చేశేయండి, పంట కూడా కోసుకోవడానికి వీల్లేదని గొడవ చేశారు. రోజుకు నాలుగైదు మధ్యవర్తిత్వాలు జరుగుతున్నాయి. మంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ బిల్లు వల్ల మాకు మధ్యవర్తిత్వాలు పని

తగ్గిపోయింది. సామాన్య ప్రజానీకానికి ఉపయోగపడుతుందని, It is nothing but legalization of illegal Transaction అని మరొసారి తెలియజేసుకుంటూ ధన్యవాదాలు తెలియజేస్తూ ముగిస్తున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావుః అధ్యక్షా, ఇది టోటల్ అసైన్డ్ ల్యాండ్స్ 52,00,901 Acre వుంది. Total number of beneficiaries 31,22,752 మంది. Physical verification of assigned lands, ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత రాష్ట్రం అంతా 51,33,264 ఎకరాలను physical verification చేయించాము. Number of beneficiaries on verification. వెరిఫికేషన్ చేసినప్పుడు ఉన్న బెనిఫిషరీస్ 30,67,362 మంది. వైలేషన్స్ పౌండ్, ఎక్స్‌టెంట్ తీసుకుంటే, 4,54,230 ఎకరాలు. వైలేట్ చేసిన వ్యక్తుల సంఖ్య number of persons violated the Act 3,34,691 మంది.

ఇప్పుడు దీనిని వ్యతిరేకించిన వాళ్లకు నేను చెప్పదలచుకున్నది ఏమిటంటే. ఇది తీసుకురాము, అసలు చేద్దాం చట్టాన్ని, చేస్తే, బీద వాడిదగ్గర నుండి భూమి తీసుకుందామా? దీనికి టి.డి.పి అంగీకరిస్తుందా? మామూలుగా వ్యతిరేకించడం కాదుగదా. కాకపోతే ఈ చట్టాన్నే ఎన్‌ఫోర్స్ చేయాలి. అమెండ్ చేయకపోతే, ఎన్‌ఫోర్స్ చేయాలి, ఎన్‌ఫోర్స్ చేస్తే, బహుశా ఇందులో ఒక 3 లక్షల మంది small farmers ఉంటే ఉండవచ్చు. ఈ చట్టంలో అమెండ్‌మెంట్‌లో ఫిట్టెన్ అయిన వాళ్లు. వాళ్లకు మనం తొలగించి ఇస్తామా? ఏమి చెప్పబోతున్నారు మీరు? అందుచేత ఊరకనే వ్యతిరేకించడం కాదు.

తరువాత పెద్దలు వీరభద్రరావుగారు చెప్పింది, ఇది మీరు ఈ డేట్ వరకు తీసుకున్నారు కదా, ఇందులో ఉన్న మోటీవ్స్ ఏదో ఎట్రిబ్యూట్ చేయబోయారు. ఏమంటారంటే, ఇది పెద్ద రైతులకు సంబందించింది కాదు. ఇప్పటికే మెట్టసేద్యం ఒక నాలుగు ఎకరాలు కలిగి ఉంటే అతను ఇంకొక్క యకరానికి మాత్రమే అర్హత ఉంటుంది. సభ్యులు వెంకట రమణారెడ్డిగారి ప్రశ్నకు కూడా ఇదే సమాధానం. నేడు అతనికి రెండెకరాలు పొలము ఉంటే, ఇంకొక అర ఎకరాలనికి మాత్రమే అతనికి అర్హత ఉంటుంది. Even holdings అతనివి తీసుకుంటారు. ఇప్పటికే, అతనికి అయిదు ఎకరాలు మెట్ట ఉండివుంటే, ఇక ఆయన ఏమి తీసుకున్నా అది resume చేసుకొని, మళ్లీ ల్యాండ్‌లెస్ పూర్‌కి అది డిస్ట్రిబ్యూట్ చేయాల్సి ఉంటుంది. ల్యాండ్‌లెస్ పూర్ అనేదాని గురించి మనకు డెఫినిషన్ ఉంది. ఆ పరిధిలో ఉన్నవాళ్లను తీసుకొస్తాము.

ప్రభుత్వానికి సంబంధించి ఒక సూచన ఇక్కడ నుంచి వచ్చింది. ఇట్లాటి భూమి ప్రభుత్వ అవసరాలకు మీరు ఉంచవచ్చుకదా? అని. ఇది ప్రభుత్వానికి ఇష్టం లేదు. ఎక్కడ ప్రభుత్వ భూమి వ్యవసాయానికి యోగ్యమైనది ఉంటె, ఇచ్చేయలనే నిర్ణయం తీసుకున్నాము. ప్రభుత్వానికి అవసరమైతే తిరిగి వాళ్లకి ఎక్స్‌గ్రేషియా చెల్లించి తీసుకుంటాము. దీనివల్ల ప్రభుత్వానికి కూడా మంచి పేరు వచ్చే అవకాశం లేదు, గనుక భూమి ఎక్కడ దొరికినా ఇచ్చేస్తాము. ఎక్కడైనా ఆ రెవెన్యూ విలేజ్‌లో అసలు భూమి పుచ్చుకోవడానికి అర్హత కలిగిన బెనిఫిషరీ లేని పరిస్థితులు ఉన్నప్పుడు. అది పబ్లిక్ పర్పస్ ఉంచుతాము తప్పా, ఒక్కసెంటు భూమి కూడా తీసుకునే ప్రశ్నే లేదు.

అలాగే, మన రాష్ట్రంలో ఈనాడు, బెనిఫిషరీ లేకుండా ఉండే గ్రామం అంటూ ఉండదు, నాలెక్క ప్రకారం. మనం ప్రజా అవసరాల కోసం తీసుకోవాల్సి వచ్చినప్పుడు భయపడాల్సిన అవసరం లేదు. నష్టపరిహారం చెల్లించంగాని, ఎక్స్‌గ్రేషియా on par with private lands ఇప్పుడు చేస్తున్నాం. అదే పద్దతిని అనుసరించి ప్రజా అవసరాలకు భూమి తీసుకోవడం జరుగుతుంది. ఇతర విషయాలు ఈ సెక్షన్‌కి

సంబంధించే ప్రతిపాదనలు తెచ్చాము. ఇది చాలా పెద్ద ఎత్తున ఎక్సర్‌సైజ్ చేశాము. లా డిపార్ట్‌మెంట్‌తో, ఎక్స్‌పర్ట్స్‌తో, కూర్చొని చాలా ఎక్సర్‌సైజ్ చేసిన తరువాత, ఇది ఫిటెన్ అవ్వాలంటే ఈ అమెండ్‌మెంట్ అవసరమని ఒక అభిప్రాయానికి వచ్చిన తరువాత, ఈ చిన్న అమెండ్‌మెంట్‌ని మీముందుకు తీసుకురావడం జరిగింది. ఇది పేదల ప్రయోజనాల కోసం గౌరవ సభ్యులందరూ దీనిని ఆమోదించాలని తమరి ద్వారా కోరుతున్నాను.

MR.CHAIRMAN: The question is:

"That the Andhra Pradesh Assigned Lands (Prohibition of Transfers) (Amendment) Bill, 2008 be taken consideration"

(Pause)

The motion was adopted and the Bill was considered.

**CLAUSE 2, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE**

MR.CHAIRMAN: There are no amendments to the Clause 2, Clause 1, Enacting Formula and Long Title and they are before the House.

Now the question is:

"That the Clause 2, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill"

(Pause)

The motion was adopted and the Clause 2, Clause 1, Enacting Formula and Long Titled were added to the Bill.

SRI D. PRASADA RAO: Mr. Chairman, Sir, I beg to move:

"That the Andhra Pradesh Assigned Lands (Prohibition of Transfers) (Amendment) Bill, 2008 be passed"

(Pause)

MR.CHAIRMAN: Motion moved. The question is:

"That the Andhra Pradesh Assigned Lands (Prohibition of Transfers) (Amendment) Bill, 2008 be passed".

(Pause)

The motion was adopted and the Bill was passed.

**V. 2008, పారిశ్రామిక వివాదాల (ఆంధ్రప్రదేశ్ సవరణ) బిల్లు (శాసన సభ ఆమోదించిన విధంగా)**

Sri G. VINOD: Mr. Chairman, Sir, I beg to move:

"That the Andhra Pradesh Industrial Disputes (Andhra Pradesh Amendment) Bill , 2008 be taken into consideration."

MR.CHAIRMAN: Motion moved.

Now the Hon'ble Minister for Labour will explain the salient features of the Bill.

SRI G. VINOD: Sir, I wish to mention that the Andhra Pradesh Medical Services Representative Unions have requested the Government to amend the Act, 1947 to improve the sales promotion employees under the definition of Workmen. Therefore, it was decided to amend the Section 2 of the Industrial Disputes Act, 1947 to include the Sales Promotion Employees under the definition of workmen as suggested by the Ministry of Labour and Employment, Government of India. This is one such Act which has come for amendment to give an equal opportunity to the people who are connected with the sales promotion basically who have been working in this particular segment i.e. pharmaceutical industry for the last forty to fifty years. They have particularly made a request that they should be included in this particular Act. As a token of courtesy, the Government of India had conceded to the request made by the Hon'ble Chief Minister for the benefit of this particular section where there is a huge following. They are going to be given all the benefits for which the Government of India has also made a request to the Second National Commission of Labour. The Industrial Disputes Act for sales promotion employees and other state governing industrial relations be judiciously consolidated into a single law for the labour managements relations law. The sales promotion employees have been included in this particular bill. In this connection, this particular amendment for this Industrial Disputes Act has been brought forward before this august House.

రా. 7.50

శ్రీ దాడి వీరభద్రరావు: ఇంకా ఏ విధంగా వర్క్‌మెన్ డెఫెనేషన్ లోకి ఎవరెవరిని ఏ వర్గాలను unorganized sectors ను తీసుకురావాలోఇంకా సర్వే చేయాల్సినటువంటి అవసరం వుంది. అంతేగాకుండా ఈ సెక్టార్స్‌లో వాళ్లకు లేబరుకు వర్క్‌మెన్‌కు న్యాయం కలిగేలాగా ప్రభుత్వం చూడాల్సినటువంటి బాధ్యత వుంది. మేనేజ్‌మెంట్, వర్క్‌మెన్ రిలేషన్స్‌లో ఇబ్బందులు కలిగినప్పుడు వాళ్ల యొక్క కన్‌సిడరేషన్ గాని, లేదు అన్నట్లయితే వాళ్లకు రిట్రెన్‌చ్‌మెంట్ గాని, డిస్‌బర్స్‌మెంట్ గాని జరిగినప్పుడు వాళ్లకు తగినటువంటి న్యాయం చేకూర్చేలాగా డిపార్టుమెంట్స్ అన్నిటికి కూడ ప్రభుత్వం డైరెక్షన్స్ ఇచ్చి ఎక్కువ సమయం లేబర్ కోర్ట్సుకు కానివ్వండి, డిపార్టుమెంట్స్‌లో గాని చాలా ఎక్కువ సమయం తీసుకుంటున్నారు. కన్‌సిడరేషన్ అట్లాంటి పేరుతో సంవత్సరాల తరబడి పెండింగ్‌లో పెట్టినటువంటి పరిస్థితులున్నాయి. వర్క్‌మెన్‌కు న్యాయం జరిగేటటువంటి పరిస్థితి కనబడుట లేదు. కాబట్టి అటువంటి పరిస్థితులు లేకుండా ఎక్కడైతే ఇటువంటి డిస్‌ప్యూట్స్ వస్తాయో, ఆ డిస్‌ప్యూట్స్‌ను వెంటనే సెటిల్ చేయడం, అన్యాయం ఎవరికైనా, ఎక్కడైనా జరిగిందని అనిపిస్తే, ఆ వర్క్‌మెన్‌కు త్వరగా న్యాయం జరిగేలాగున చర్యలు తీసుకోవల్సిందిగా డిపార్టుమెంట్స్ వారికి గాని, అదే విధంగా లేబర్ కోర్టు వారిని సంప్రదించి తగినటువంటి చర్యలు తీసుకొవల్సిందిగా చేయాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ టి.జి.వి. కృష్ణా రెడ్డి: అధ్యక్షా, పారిశ్రామిక వివాదాల చట్టం 1947 యాక్టుకు చిన్న సవరణ ఇది. పారిశ్రామిక సంబంధాలలో దాదాపుగా ఇరవై సంవత్సరాల అనుభవం ఉన్నటువంటి నేను ఈ అమెండ్‌మెంట్ ఎప్పుడో తీసుకురావల్సింది అని భావిస్తున్నాను. ఎందుకంటే సేల్స్ ప్రమోషన్స్‌లో పనిచేస్తున్నటవంటి ఉద్యోగస్థులకు సంబంధించినటువంటి అమెండ్‌మెంట్. దీంట్లో పెద్దగా సభ్యులు గానివ్వండి, వేరేవాళ్లుకానివ్వండి ఆలోచించాల్సినటువంటి అంశం లేదు. కాని ఒక చిన్న సూచన మంత్రి గారికి ఇస్తూ, ఎందుకంటే సెకండ్ నేషనల్ లేబర్ క మీషన్ చేసినటువంటి ప్రతిపాదనను కొంత ముందుకు తీసుకురావడానికి వారు కృషి చేయాలని లేబర్ మేనేజ్‌మెంట్ రేషన్ బిల్లు లాగా వస్తే బాగుంటుంద నేటటువంటి ఆలోచనతో ఈ చిన్న అమెండ్‌మెంట్‌ను సభ్యులందరూ కూడ ఆమోదించవలసిందిగా మీ ద్వారా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ షేక్ హుస్సేన్: అధ్యక్షా, ఈ ప్రభుత్వం కార్మికులకైతేనేమి, కర్షకులకైతేనేమి, శ్రామికులకైతేనేమి,వితంతువులకు, వృద్దులకు ఈ విధంగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమాన్ని కలిగించడంలో ఎంతో ముందుకు పోతూ వుంది. మరి ఇప్పుడు ఈ సేల్స్ రెప్రెజంటేటివ్స్, దాదాపు ఇది దీర్ఘకాలిక అపరిష్కృ త సమస్య, నేను కార్మిక నాయకుడిని కాబట్టి నాకు తెలుసు ఈ సమస్య. వీళ్లు చాలా సార్లు పాపం ప్రభుత్వానికి రిక్వెస్టు చేసుకోవడం జరిగింది. అనేక పర్యాయాలు మమ్ములను కూడా పారిశ్రామిక వివాదాల చట్టం 1947 క్రిందకు తీసుకుని రండి అని చెప్పమని, మరి ఈరోజు డాక్టర్ వై.యస్.రాజశేఖరరెడ్డి గారి నాయకత్వంలోని ప్రభుత్వం మన కార్మిక శాఖా మాత్యులు, శ్రీ జి. వినోద్ గారి ఆధ్వర్యంలో ఈ సేల్స్ రెప్రెజెంటేటివ్స్‌ను కూడా పారిశ్రామిక వివాదం చట్టం పరిధిలోనికి తీసుకుని వచ్చి వాళ్లకు కూడా మామూలుగా ప్రతి కార్మికునికి కల్గేటటువంటి అవసరాలను కల్గించడమనేటటువంటి ఎంతైనా ముదావహమైనటువంటి విషయంగా నేను భావిస్తూ ఈ చట్టాన్ని మనస్ఫూర్తిగా సమర్థిస్తున్నాను.

శ్రీ బి. రాధాకృష్ణయ్య: సార్, నేను కార్మిక యూనియన్ లీడర్‌గా ఐయన్‌టియుసి నాయకుడిగా వుంటున్నాను. మరి ఇండస్ట్రియల్ డిస్‌ప్యూట్స్ యాక్ట్ సవరణ అమెండ్‌మెంట్ బిల్లు మీద మాట్లాడే అవకాశం కల్గించినందుకు మీకు కూడా థ్యాంక్స్ చెబుతున్నాను. This is very, very important amendment. వాస్తవంగా వర్క్‌మెన్ డెఫెనేషన్ అమెండ్ చేయడంలో సేల్స్ ప్రమోటర్స్‌ను ఇన్‌క్లూడ్ చేయడం చాలా సంతోషం. వాస్తవంగా అయితే already I.D. Actకు ఇబ్బంది ఏమి లేదు. ఇండస్ట్రీ అనే డెఫెనేషన్ తీసుకున్నా సెక్షన్ 2 (j) ప్రకారం Industry means any business or trade అని కూడా మెన్షన్ చేశారు. But, అదే వర్క్‌మెన్ డెఫెనేషన్‌లో A person employed in an industry అని అన్నారు. కాబట్టి ఆల్‌రెడి ఇది సుప్రీమ్ కోర్టు జడ్జిమెంట్‌లో మన గవర్నమెంట్ యొక్క వాదన వినిపించడం మిగిలిపోయినందున ఈరోజు ఈ అమెండ్‌మెంట్ రావల్సిన అవసరం ఏర్పడ్డది. I don't find fault with the Hon'ble Supreme Court of India. But, ఆరోజు అడ్వకేట్స్ సుప్రీమ్ కోర్టులో సరిగా దానిని ప్రాపర్‌గా రెప్రెజెంట్ చేయకపోవడం వలన జడ్జిమెంట్ వ్యతిరేకంగా వచ్చిందని అనుకున్నాం. అయితే ఏది ఏమైనప్పటికి సుప్రీమ్ కోర్టు జడ్జిమెంట్ హ్యాపీగా వచ్చినందువలన ఇది చాలా కాలంగా ఇబ్బంది కలుగుతున్నది. దీన్ని ఈరోజు మంత్రివర్యులు, వినోద్ గారు రాష్ట్ర ప్రభుత్వం తరుపున ఈ అమెండ్‌మెంట్ తెచ్చినందుకు పూర్తిగా సంతోషిస్తూ, సమర్థిస్తున్నాం. అలాగే మరి ఇంకా కూడా లేబర్ డిపార్టుమెంట్ సైడ్ ఈ కాంట్రాక్ట్ లేబర్ యాక్టులో కూడా కొంత అమెండ్‌మెంట్స్ రావల్సినటువంటి అవసరం వున్నది. అదే ప్రక్కనున్న తమిళనాడు రాష్ట్రంలో ఒక రెగ్యులర్ నేచర్ ఆఫ్ వర్క్‌లో టూ ఇయర్స్ అండ్ మోర్ సర్వీస్ పుట్ అప్ చేస్తే రెగ్యులరైజ్ చేయాలనేటటువంటి చట్టం రెగ్యులర్‌గా అక్కడ తీసుకుని వచ్చారు. ఇక్కడ ప్రక్కనున్నటువంటి తమిళనాడు రాష్ట్రంలో ఆ చట్టం వున్నది.

మన రాష్ట్రంలో లేదు. నెల్లూరు జిల్లా, చిత్తూరు జిల్లా ల్లాంటి బార్డర్స్‌లో తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వర్క్‌ర్స్ ఒకరికొకరు కలిసి అక్కడ పనిచేస్తున్నారు. ముఖ్యంగా తడ తదితర ప్రాంతంలలో పనిచేస్తున్నారు.ఈ విషయాన్ని కూడా ఎగ్జామిన్ చేయాలని మనవిచేస్తున్నాను. అలాగే మరి బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ లేబర్ కమిటీలను కూడా అపాయింట్‌మెంట్ చేశారు. ఆ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్‌లో సెస్‌ను కలెక్టు చేయమంటే బిల్డర్స్ అంటే కాంట్రాక్టర్స్ ద్వారా సెస్ కలెక్టు చేయమనేటటువంటి ఆర్డర్స్ ఇస్తే కొంత మంది కాంట్రాక్టర్స్ కోర్టు కెళ్లి స్టే తీసుకురావడం అనేటటువంటిది జరిగింది. మరి దానికోసం ప్రాపర్‌గా గవర్నమెంట్ రెప్రజెంట్ కోర్టులో చేసి, మరి దానిని తిరిగి ఆ సెస్‌ను కలెక్టు చేయడం, బిల్డర్స్ అండ్ కాంట్రాక్టర్స్ ద్వారానే కలెక్టు చేసే విధానాన్నే కొనసాగించాలని మనవి చేస్తూ మరి ఈ యొక్క అమెండ్‌మెంట్‌ను సేల్స్ ప్రమోటర్స్‌నుకూడ సెక్షన్ (s) క్రింద చేర్చి ఐ.డి.యాక్ట్ క్రింద వర్క్‌మెన్ డెఫినేషన్ క్రిందకు వచ్చేవిషయాన్ని పూర్తిగా సమర్థిస్తూ మంత్రి గారిని అభినందిస్తూ, ఈ బిల్లును పాస్ చేయవలిసిందిగా కోరుతున్నాను.

శ్రీ జి.వినోద్: సార్, పెద్దలు వీరభద్రరావుగారు, కృష్ణా రెడ్డి గారు, రాధాకృష్ణయ్య గారు, షేక్ హుసేన్ గారు వీళ్లందరు ప్రత్యేకంగా ఇచ్చిన సూచనలను నోట్ చేసుకున్నాను. ప్రత్యేకంగా ఏమిటంటే ఇది ఒక టిప్ ఆఫ్ ద ఐస్ బర్గ్ మాదిరి. ఇది సేల్స్ ప్రమోషన్ ఇష్యూ లేబర్ డిపార్టుమెంటు ద్వారా తీసుకున్నందుకు ఇది చాలా పెద్ద సబ్జెక్టు . చాలా టైమ్ మాట్లాడేందుకు పడుతుంది. ఎందుకంటే ఇది అన్ ఆర్గనైజ్డు సెక్టారు. ఈ అన్ ఆర్గనైజ్డు సెక్టారుకు సంబంధించి ప్రత్యేకంగా ప్రధానమంత్రి గారు ఈ సమస్యను టేక్ అప్ చేశారు. పెద్దలు ముఖ్య మంత్రిగారు ఈ విషయమై ఆదేశించగా, మేము ఢిల్లీకి పోయి వారితో మాట్లాడినాము. ఈ అన్ ఆర్గనైజ్డు సెక్టారులో వున్న టోటల్ మన భారత దేశంలోని మన ఆంధ్రరాష్ట్రంలో కూడా ఇవాళ పెద్ద యెత్తున ఒక సపోర్టింగ్ సిస్టమ్ రావాలనేటటువంటి కార్యక్రమాన్ని పెట్టుకున్నాం. ఈ రాష్ట్రంలో ఇప్పుడు తీసుకున్న ఈ ప్రొడెక్టివ్ స్టెప్ ప్రాక్టికల్‌గా వాళ్లకు ఇంప్లిమెంటేషన్ కావాలనే ఈ కార్యక్రమాన్ని పెట్టుకుని అన్ ఆర్గనైజ్డు సెక్టారును, ఈ కన్‌స్ట్రక్షన్ లేబరును దాని కోసం ఒక వెల్ఫేర్ బోర్డును కూడా ప్రిపేర్ చేసిన తరువాత ఈ డెమోక్రటిక్ సిస్టమ్‌లోపల ఏ యాక్టును కూడ మనం అమలు చేయడానికి పోతే కోర్టులో స్టే ఇచ్చిన తరువాత ఇంప్లిమెంట్ చేయడానికి కొంత ఇబ్బందులు క లుగుతున్నాయి. కానీ దీనికి ఇంత పెద్ద యెత్తున సపోర్టు కావాలంటే ప్రజల తరుపున వారు ఇచ్చిన తీర్పును మనం సపోర్టు చేసుకోవాలంటే మరొకసారి ఈ హౌస్‌ను రిక్వెస్టు చేసుకుంటున్నాను. మీరు ఇచ్చినటువంటి యొక్క సూచనలను మా అధికారులతో కూర్చొని ఏ సమస్య వున్నదో లేబర్ కోర్టులో గాని, కనిసిడరేషన్ లోగాని, మేనేజ్‌మెంట్ వారితో మాట్లాడి గాని వారికి ఏ రూపంగా ప్రాక్టికల్‌గా అమలు చేస్తే బాగుంటుందనే కార్యక్రమాన్ని కూడా టేక్ అప్ చేస్తూ ఇక్కడ పెద్దలు ఇచ్చిన సజిషన్స్‌ను అమలు చేసి, ఈ ప్రమోషన్ బిల్లు వున్నటువంటి స్మాల్ టిప్ ఆఫ్ ద ఐస్ ఫర్ కన్వినియెంట్‌కు సమర్పిస్తూ, దీన్ని ఇంకా పెద్ద యెత్తున కార్యక్రమాన్ని అమలు చేయాలని, పెద్దలు, ముఖ్యమంత్రి గారి, ప్రధాన మంత్రి గారి సహకారంతో దీనిని అమలు చేసే కార్యక్రమాన్ని సాగిస్తానని ఈ సభాముఖంగా కోరుకుంటూ ఈ బిల్లును సమర్థించిన ఈ హౌస్ యొక్క ప్రతి మెంబర్‌కు కృతజ్ఞతలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

MR.CHAIRMAN: Now, the question is:

"That the Industrial Disputes (Andhra Pradesh Amendment) Bill, 2008 be taken into consideration"

(Pause)

The motion was adopted and the Bill was considered.

**CLAUSE 2, CLAUSE 1, ENACTING FORMULA & LONG TITLE**

MR.CHAIRMAN: There are no amendments to Clause 2, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is;

"That Clause 2, Clause 1, Enacting Formula and Long title do stand part of the Bill"

(Pause)

The motion was adopted and the Clause 2, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI G. VINOD: Mr. Chairman, Sir, I beg to move:

"That the Industrial Disputes (Andhra Pradesh Amendment) Bill, 2008 be passed"

MR.CHAIRMAN: Motion moved. The question is:

"That the Industrial Disputes Andhra Pradesh (Amendment) Bill, 2008 be passed"

(Pause)

The motion was adopted and the Bill was passed.

**VI. 2008,** హైదరాబాదు మహానగరాభివృద్ధి సంస్థ బిల్లు
(శాసన సభ ఆమోదించిన విధంగా)
**VII. 2008,** హైదరాబాదు నగరపాలక సంస్థల (సవరణ) బిల్లు
(శాసన సభ ఆమోదించిన విధంగా)

SRI K.RANGA RAO: Mr. Chairman, Sir, I beg to move:

"That the Hyderabad Metropolitan Development Authority Bill, 2008 be taken into consideration "and

"That the Hyderabad Municipal Corporations (Amendment) Bill, 2008 be taken into consideration".

MR.CHAIRMAN: Motion moved. Now the salient features of the Bills.

రా. 8.00

శ్రీ కొణతాల రామకృష్ణ: సార్, మునిసిపల్ బిల్లులు రెండు వున్నాయి, దాని తరువాత, నా బిల్లులు రెండు తీసుకోండి సార్. ఇప్పటికే ఆలస్యం అయింది.

(అంతరాయం)

MR.CHAIRMAN:- L.A.Bill No.16 of 2008 and L.A.Bill No.17 of 2008 are clubbed.

శ్రీ కోనేరు రంగారావుః అధ్యక్షా, బిల్లు నెంబరు 16 కు సంబంధించి, హైదరాబాదు మహానగరాన్ని ఈ దేశంలోనే ఉన్న చాలా ఉన్నతమైనటువంటి నగరాలలో అత్యున్నతమైనటువంటి నగరంగా చేయాలనేటటువంటి ఒక ఉన్నతమైన ఉద్దేశంతో గౌరవనీయులైనటువంటి ముఖ్య మంత్రి గారు రూ. 26,000.00 కోట్లతో అభివృద్ధి చేయాలనే ఒక ఆలోచనతో వున్నారు. అందుచేత ఈ మహానగరాన్ని అభివృద్ధి చేయాలంటే అనేక సంస్థల ద్వారా అనేకమైనటువంటి un-authorized, Planning లేనటువంటి, clasification లేనటువంటి ఒక డెవెలప్‌మెంట్ జరుగుతుంది. వాటి వల్ల ఈ మహానగరం అంత ఉన్నతంగా అభివృద్ధి చెందడానికి అవకాశం లేకుండా వుంది. అందుచేతనే ఏంటంటే రాష్ట్రంలో ప్రణాళికా మరియు పట్టణాభివృద్ధికి సంబంధించి ఈ నగరాన్ని హైదరాబాదు మెట్రొపాలిటన్ డెవెలప్‌మెంట్ అథారిటిగా దీనిని ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతోటి ఈ బిల్లును గౌరవ సభ్యులకు ఆమోదానికై ప్రతిపాదించి వారు దానిని సమర్ధించాలని కోరుకుంటున్నాను. ఈ బిల్లు వల్ల అదనంగా ఒక గజం కూడా మెట్రొ డెవెలప్‌మెంట్ అథారిటిలోనికి వచ్చేటటువంటి అవకాశం లేదు. గతంలో హుడా పరిధిలో ఎట్లా వుందో ఇప్పుడు కూడా అట్లాగే ఉంటుంది తప్ప వేరే ఏమి లేదు. అందుచేత దేశంలోని అనేక పట్టణాలల్లో ఈ డెవెలప్‌మెంట్ అథారిటి వుంది. అలాంటి పద్దతిలోనే ఈ నగరాన్ని కూడా అభివృద్ధి చేయాలనేటటువంటి ఉద్దేశం ప్రభుత్వానికి ఉండి, ఈ బిల్లును తీసుకురావడం జరిగిందని చెప్పి నేను మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. హైదరాబాదు మెట్రొపాలిటన్ ఏరియాకు సంబంధించిన ప్రణాళిక, ప్రణాళికాభివృద్ధి మరియు సమన్వయం సాధించడానికి కావల్సిన అధికారాలు మరియు బాధ్యతలతో కూడి వున్న ఒక స్పెషల్ ఎఫెక్ట్స్ ప్లానింగ్ అండ్ డెవెలప్‌మెంటు బాడి అవసరమని భావించడమైనది. అందుచేతనే ఈ బిల్లును తమరి ద్వారా గౌరవ సభ్యుల ముందు ఆమోదానికై పెట్టడం జరిగింది. 2001 వ జనాభా లెక్కల ప్రకారం హైదరాబాద్ మెట్రొపాలిటన్ ఏరియా జనాభా 67 లక్షలు వున్నది. ఇప్పుడు భవిష్యత్తులో 2021 వ సంవత్సరానికి ఈ జనాభా 1,35,00,000 వరకు పెరిగేటటువంటి అవకాశం వుంది. దీని ప్రాతిపధికగా, ఈ పట్టణాన్ని ఒక ప్లాన్‌గా డెవెలప్‌మెంట్ చేసుకునే విధంగా ఆలోచన కనుక చేయకపోయినట్లయితే మనం తలపెట్టినటువంటి అనేకమైనటువంటి అభివృద్ధి కార్యక్రమాల వల్ల పట్టణానికి ఏ విధమైనటువంటి ప్రయోజనం కల్గదనే ఉద్దేశంతోనే దీనిలో వున్నటువంటి కొన్ని అథారిటీస్ వున్నాయి. వాటికి ఏ విధమైనటువంటి విఘాతం కలుగకుండా అవి functional organizations గా వుండే విధంగా ఈ Authority Development and Clearance Authority గా మాత్రమే వుండి వారియొక్క నిర్ణయాలను కేవలం ఎగ్జామిన్ చేసేదిగా, అప్రూవ్ చేసేదిగా మాత్రమే ఉంటుందనేటటువంటి విషయాన్ని నేను తమ ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. ఈ అథారిటికి గౌరవనీయులైనటువంటి ముఖ్య మంత్రి గారు ఛైర్మన్‌గా వుంటారు. concerned Municipal Minister గారు వైస్ ఛైర్మన్‌గా వుంటారు. నలుగురు elected MLA లు గాని, MLC లు గాని సభ్యులుగా ఉంటారు. అదే విధంగా ఆ పరిధిలో ఉన్నటువంటి కార్పొరేటర్స్ గాని, అదే విధంగా కౌన్సిలర్స్ కూడా నలుగురు వుంటారు. అదే విధంగా ఇంకా ఒక మంచి ఉన్నతమైనటువంటి అధికారులు అందరు కూడా ఆ యా డిపార్టుమెంటులకు సంబంధించిన అధికారులు, Chief Secretary గారు కూడా ఒక కమిటికి ఛైర్మన్‌గా ఉంటారు. అనేకమైన కమిటీలతో సబ్ కమిటీల ద్వారా ఈ పట్టణాన్ని ఒక ఉన్నతమైనటువంటి మహానగరంగా దానికి తగిన status ఇవ్వాలనేటటువంటి ఉద్దేశంతోటి ఈ బోర్డును డెవెలప్‌మెంట్ బోర్డును ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పి నేను గౌరవ సభ్యులందరికి తమరి ద్వారా తెలియజేస్తున్నాను. ఇది ఒక మంచి ఉద్దేశంతో పెట్టినటువంటి బోర్డు.

రా. 8.10

ఈ మహా నగరాన్ని భారతదేశంలోను, ప్రపంచంలోనూ అత్యున్నత నగరాల మాదిరిగా తీర్చిదిద్దడా నికి భవిష్యత్తులో ఎటువంటి అవాంతరాలూ లేకుండా ఉండటానికి పెట్టిన మంచి బోర్డు. ఇంకా ఎక్కువ వివ

రాలు ఉన్నాయి. మొత్తం దీని పరిధి ఇప్పుడు 6,857 చ.కి.మీ. అవుతుంది. పాత హుడా ఏరియా ప్రకారం 1865 చ.కి.మీ. మాత్రమే ఉంది. జనాభా ఈ వేళ 67 లక్షలు ఉండగా 2021 వచ్చేసరికి 135 లక్షలు కావడా నికి అవకాశం ఉంది. హుడా పరిధి, సిఎడి, బిపిఎ, హాడా, జిసిఎంసిహెచ్, సంగారెడ్డి మునిసిపాలిటీ, భువనగిరి మునిసిపాలిటీ, శంషాబాద్, అంతర్జాతీయ విమానాశ్రయం, నోటిఫై చేసిన ఏరియా మరియు 625 రెవిన్యూ గ్రామాలు దీని పరిధిలోఉంటాయి. అంటే కొత్తగా మేము తీసుకున్నది కాదు. హుడా పరిధిలో ఉన్నవే ఈ పరిధిలోకి వస్తాయి. హుడా మాత్రమే రద్దు అవుతోంది తప్ప, ఇంక ఏ డెవలప్‌మెంటూ రద్దు కాదు. అవి ఫంక్షనల్ యూనిట్సుగా ఉంటాయి అని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, బాంబేలో ఉంది. బెంగుళూరులో ఉంది. ఢిల్లీలో ఉంది. ఈ బిల్లును పట్టణ భవిష్యత్తు కోసం ఒక చక్కని ప్లాను ఏర్పాటు చేసి, భవిష్యత్తులో ఏ విధమైన ఇబ్బందులూ లేకుండా ఈ పట్టణ మనుగడ కోసం చేస్తున్న, పెరుగుతున్న భవిష్యత్తు కోసం చేస్తున్న బోర్డు కనక దీనిని గౌరవ సభ్యులు ఆమోదించాలని తమ ద్వారా కోరుతున్నాను.

అట్లాగే, రెండవ బిల్లు చాలా చిన్నది. హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషను యాక్టు 1955 సెక్షను 3లో సబ్‌సెక్షను 1 ప్రకారం హైదరాబాదు, సికిందరాబాదు నగరాలు హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషనుగా ఏర్పడ్డాయి. దీనిలో హైదరాబాదు, సికిందరాబాదు నగరాలుగా ఉండేవి. అట్లా కాకుండా హైదరాబాదు గ్రేటర్ మునిసిపల్ కార్పొరేషనుగా మనం దీనిని ఏర్పాటు చేసుకుంటున్నాము. అందుచేత సికిందరాబాదు హైదరా బాదు నగరం అనేది దీనిలో ఉంది కాబట్టి దీనిని హైదరాబాదు గ్రేటర్ మునిసిపల్ కార్పొరేషనుగా మార్చడం కోసం ఈ మార్పు కోసం పెట్టడం జరిగింది. అదీ గాక 12 మునిసిపాలిటీలను ఈ గ్రేటర్ మునిసిపల్ కార్పొరే షనులో కలిపాము. అలా కలిపినందువల్ల సెక్షను మార్చి, గతంలో ఉన్న దానిని తొలగించి, ఈ నగరాన్ని అభివృ ద్ధి చేసుకోడానికి, మంచి పరిపాలనను అందించడానికి చేస్తున్న మార్పు. ఈ 12 నగర శివారు మునిసిపాలి టీలను హైదరాబాదు మునిసిపల్ పరిధిలోనికి తేవడం జరిగింది. ప్రభుత్వ జీవో ఎంఎస్ నెం.1209 ఎంఎ, తేది 4-10-07 లో గ్రేటర్ హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషను యొక్క అవసరాలకు అనుగుణంగా హైదరా బాదు మునిసిపల్ కార్పొరేషను యాక్టు, 1955 కు అవసరమైన సవరణ, సలహాలు ఇవ్వడానికి కమిటీ వేసింది. సదరు కమిటీ ఎలక్షను కమిషనును సంప్రదించి, చాలాసార్లు సమావేశమై హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషను యాక్టు 1955 నిబంధనలను కూలంకషంగా పరిశీలించి, చర్చించిన పిమ్మట జిఎంహెచ్‌ఎస్ ఏర్పాటు కోసం లక్ష్యాలను దృష్టిలో ఉంచుకుని, వివిధ సవరణలను సూచించడం జరిగింది. గ్రేటర్ హైదరా బాదు మునిసిపల్ కార్పొరేషనులోని ఏరియాలను విస్తరించడానికి సెక్షను 1లో సబ్ సెక్షను 2 ను సవరించడం, సదరు చట్టం 2,3,5,8,12 సెక్షన్సు పర్యవసాన సవరణలను, కాన్సెక్వెన్షియల్ ఎమెండుమెంటును చేయడం పై నిబంధనలను నంబర్లకు పరిమితం చేయడానికి వీలుగా సెక్షను 12,2,A సెక్షను 2 ను సవరించడం, ఇతర శాసనాలలో ఈ యాక్టు రిఫరెన్సు కొరకు కొత్త నిబంధనలు చొప్పించుట, కమిటీ చేసిన సలహాలను బట్టి సదరు యాక్టు లోని ప్రొవిజన్సును సవరించాలని నిర్ణయించింది. ఈ బిల్లు చాలా చిన్న బిల్లు . పరిపాలనకు అనుగుణంగా చేసింది. ఇప్పుడు ఏర్పాటు చేసిన గ్రేటర్ హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషనుకు అనుగు ణంగా ఈ బిల్లును, సెక్షన్సును సవరించడానికి ఈ బిల్లును ప్రవేశపెట్టాము. దీనిని సమర్థించాల్సిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ వై.వి. బాబూ రాజేంద్ర ప్రసాద్ : అధ్యక్షా, హైదరాబాదు మెట్రోపాలిటన్ అథారిటీని ఏర్పాటు చేస్తూ, గౌరవ మంత్రి గారు బిల్లు నెం. 16 ను పెట్టడం జరిగింది. దీని ప్రకారం చూస్తే మొత్తం మెదక్ జిల్లాలో 10 మండల పరిషత్తులు, రంగారెడ్డి జిల్లాలో 22 మండల పరిషత్తులు, నల్గొండ జిల్లాలో 4 మండల పరిష

త్తులు, మహబూబునగరు జిల్లాలో 2 మండల పరిషత్తులు, మొత్తం 625 గ్రామాలను కలుపుకుని ఈ గ్రేటర్ హైదరాబాదుతో కలిపి పెట్టామంటున్నారు. ఈ బిల్లును ఒకసారి పరిశీలిస్తే డెవలప్‌మెంటు అథారిటీకి చాలా విస్తృతమైన అధికారాలను కట్టబెట్టడం జరిగింది. రవాణా సంస్థను ఏర్పాటు చేసుకుని, నియంత్రించుకునే అధికారం, భూమి అభివృద్ధి, వినియోగం అధికారాలు ఇచ్చారు. అలాగే లేఅవుట్స్ మంజూరు ఇచ్చారు. అదే విధంగా భూసంస్కరణలు చేసుకునే అధికారం కూడా ఇచ్చారు. అంతేకాకుండా డెవలప్‌మెంటు ఛార్జీలు విధించడమే కాకుండా, యూజర్ ఛార్జీలను విధిస్తామని బిల్లులో పెట్టడం జరిగింది. ఇవన్నీ చూశాక ప్రజలకు మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ అంటే భయపడుతున్నారు. ఆల్‌రెడీ గ్రేటర్ హైదరాబాదు పెట్టారు. మళ్లీ మెట్రోపాలిటన్ సిటీ అన్నారు. ఇవన్నీ కాకుండా కార్పొరేషన్ చట్టం 1955 ని, మునిసిపల్ చట్టం 1965, పంచాయతీరాజ్ చట్టం 1965, 1994 చట్టాలను మొత్తంగా తోసిరాజని డెవలప్‌మెంట్ అథారిటీ రూల్సుకి వాల్యూ ఉంటుందా? చట్టానికి వాల్యూ ఉంటుందని చెప్పడం జరిగింది బిల్లులో. అంటే 73-74 రాజ్యాంగ సవరణల చట్టం ద్వారా వచ్చిన కార్పొరేషను, మునిసిపాలిటీ, పంచాయతీరాజ్ చట్టాలకు విలువ లేకుండా రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందా అని మా అనుమానం. అంటే స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసే పద్ధతి దీనిలో కనిపిస్తోంది.

ఈ డెవలప్‌మెంట్ అథారిటీకి ముఖ్యమంత్రి గారిని ఛైర్మన్‌గా పెట్టడం జరిగింది. అలాగే స్వయంగా మినిస్టరు గారు దీనికి వైస్ ఛైర్మన్. మొత్తం అన్ని శాఖలను సభ్యులుగా పెట్టారు. ముఖ్యమంత్రి గారు రాష్ట్రానికి ముఖ్యమంత్రి. ఆయనను తీసుకువచ్చి కేవలం ఒక మహానగరానికి ఛైర్మన్‌గా వెయ్యడం అంటే, 7.5 కోట్ల ప్రజల ముఖ్యమంత్రిని తీసుకువచ్చి కేవలం 67 లక్షల ప్రజలుండే దానికి వెయ్యడం, ముఖ్య మంత్రి స్థాయిని దిగజారుస్తున్నారా? లేక హైదరాబాదు స్థాయిని పెంచుతున్నారా? అంతేకాకుండా ముఖ్య మంత్రి గారు స్వయంగా ఈ హైదరాబాదు పట్టణాన్ని నియంత్రించుతూ వుంటే, ఇంకో బిల్లు కూడా ఇప్పుడే పెట్టారు. హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషనుకు గ్రేటర్ అని తగిలించారు. గ్రేటర్ మునిసిపల్ కార్పొరేషను ఎందుకు?

రా. 8.20

దానికి మేయర్ ఏమి చేస్తారు? కార్పోరేటర్స్ ఏమి చేస్తారు? వారిని ఎన్నుకొన్న ప్రజలకు ప్రయోజనం ఏమి ఉంది. మొత్తం ఆధికారాలను తీసుకువచ్చి, ఈ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలకు ఇచ్చేస్తే, స్థానిక సంస్థలయొక్క ఉనికి ఏమౌతుంది? ఆల్‌రెడీ స్థానిక సంస్థల, గ్రామ పంచాయతీల యొక్క సర్పంచ్‌లపై పడు తున్నారు. మండల పరిషత్స్‌పై పడుతున్నారు. మొత్తం మీద స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసే పద్ధలో ఈ హైదరాబాద్ మెట్రొ పాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఏర్పడట్లు కనపడుతోంది. ఇంతకు ముందు మంత్రి గారు మాట్లాడుతూ, హైదరాబాద్ నగరం పెరుగుతోంది, దాన్ని ప్రణాళికా బద్ధంగా అభివృద్ధి చేసుకోవాలని ఒక మంచి మాట చెప్పారు. మంచిదే. అదే దాంట్లో 73,74 రాజ్యాంగ సవరణ చట్టంలొ ఆర్టికల్ 243 లో, జిల్లా ప్రణాళికా కమిటి ఏర్పాటు చేయవచ్చని, డి.పి.సి.లకు అవకాశం ఉంది. హైదరాబాద్‌కి అటువంటిది ఏర్పాటు చేసుకొవచ్చుకదా. హైదరాబాద్ మెట్రొ పాలిటన్ అథారిటీలు పెట్టిన తరువాత ఈ డి.పి.సి.లు ఉంటాయా? లేదా? చెప్పాలి. మెట్రో పాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ పరిధిలో వచ్చే 6845 కి.మీ. పరిధిలో వచ్చే ఎమ్.ఎ ల్.ఏ.లు, ఎం.ఎల్.సి.లను కేవలం నలుగురినే పెడతామని అంటున్నారు. ప్రజా ప్రతినిధులు ఎక్కువగా ఉంటే, కాస్త కష్టసుఖాలు ఎక్కువగా చెప్పుకోడానికి అవకాశం ఉంటుంది. మొత్తం అందర్ని పెట్టే అవకాశం చూడా ల్సిందిగా కోరుతున్నాను. స్థానిక సంస్థల నుండి నలుగురు ప్రతినిధులను పెడతామని అంటున్నారు. గ్రామ స్థాయి వరకు కూడా ఈ మెట్రో పాలిట న్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆక్రమించబోతోంది. కాబట్టి, సర్పంచులకు కూడా దీంట్లో అవకాశం ఇచ్చే విధంగా చూడమని కోరుకొంటున్నాను. లే అవుట్స్ వంటివి మొత్తం కూడా ఈ డెవలప్‌మెంట్ అథారిటీకి అప్పగించారు. దాని వల్ల ఇంకా అధికారం కేంద్రీకృతమౌతోంది.

రాజీవ్ గాంధీ గారు 73,74 వ రాజ్యాంగ సవరణ చేసి, అధికార వికేంద్రీకరణ చేయమన్నారు. స్థానిక సుపరి పాలన చేయమన్నారు. కానీ మీరు అధికారం వికేంద్రీకరణ వదిలేసి, అధికారం కేంద్రీకృతం చేస్తున్నారు. ఈ విధంగా చేయడం వల్ల ప్రజలు ఇబ్బందుల పాలౌతారు. మీరు స్పష్టంగా బిల్‌లో యూజర్ ఛార్జీలను పెడతా మని అంటున్నారు. ఇంత కంటే అన్యాయం ఉందా. ఇప్పటికే ఉన్న పన్నులతో ప్రజలు చచ్చిపోతున్నారు. కొత్తగా పేరు పెట్టి, యూజర్ ఛార్జీలు పెడతామంటే ప్రజలేమౌతారని అడుగుతున్నాను. మా అభిప్రాయం ప్రకారం ఉన్న చట్టాలతోనే ఈ హైదరాబాద్‌ని చక్కగా అభివృద్ధి చేసుకోవచ్చని తెలియజేస్తున్నాను. జంటనగ రాల ను కలుపుతూ ఉన్న మునిసిపల్ కార్పోరేషన్నే చక్కగా పరిపాలించలేని పరిస్థితి కనిపిస్తోంది. ఎక్కడ చూసినా, గుంటలు, మురుగునీరు, డ్రైనేజీలు పొరుతున్నాయి. ఒక గంట వర్షం పడితే దారుణమైన పరిస్థితి నెలకొని ఉంటోంది. బెంగుళూరు, కలకత్తా, చెన్నై వంటి నగరాలతో పోల్చుకొంటే, ఈ హైదరాబాద్‌లో దారుణ మైన పరిస్థితులు నెలకొని ఉన్నాయి. కాబట్టి హైదరాబాద్‌లో సౌకర్యాలను మెరుగుపరచండి. ఎక్కువ ఫ్లై ఓవ ర్స్‌ని అత్యతం వేగవంతంగా నిర్మించాలి. ముందు హైదరాబాద్ సిటీని బాగుచేసిన తరువాత, ప్రక్కన ఉన్న గ్రామాలను బాగుచేయండి. మా గ్రామాల్లో ఒక సామెత చెపుతుంటారు, 'అమ్మకి అన్నం పెట్టలేని వాడు పిన్న మ్మకు ముక్కెర చేయిస్తానన్నాడుట' ఆ విధంగా హైదరాబాద్ పరిస్థితి ఉంది. నేను కూడా ఈ బిల్‌ని మా పార్టీ తరఫున వ్యతిరేకిస్తున్నాను. స్థానిక సంస్థల అధికారాలు హరించబడుతున్నాయి. గ్రేటర్ కార్పోరేషన్ హైదరా బాద్ యొక్క మేయర్లు, కార్పోరేటర్స్ ఏమి చేయాలి? దయచేసి ఆలోచించాల్సిందిగా కోరుతున్నాను. ఈ మెట్రో డెవలప్‌మెంట్ అథారిటీని 6845 కి.మీ.లలో పెట్టింది ఎందుకనేది నా కంటే కూడా కాంగ్రెస్ సీనియర్లే చెపుతున్నారు. మా ఇంద్రసేనారెడ్డి గారు ఇక్కడే ఉన్నారు. ఆమోస్‌గారు కూడా బయటకు వెళ్లారు. ఎందుకనే ది వారు చాలా డిస్కస్ చేస్తున్నారు. అందుకోనేమో అనే అనుమానం కూడా మాకందరకు కలుగుతోంది. వాస్తవిక దృక్పధంతో రాష్ట్ర ప్రభుత్వాన్ని ముందుకు వెళ్లాలని కోరుతున్నాను. ఈ బిల్లుని తీవ్రంగా వ్యతిరేకిస్తు న్నాము.

మిస్టర్ ఛైర్మన్ : వీరభద్రరావు గారు ఎప్పటి నుండి కాంగ్రెస్‌తో దోస్తీ చేస్తున్నారు ఆయన.

శ్రీ పై. బాబూ రాజేంద్రప్రసాద్ : మా కాంగ్రెస్ కాదు, అధ్యక్షా, మా కౌన్సిల్ మిత్రులు అన్నాను.

శ్రీ టి.జి.వి. కృష్ణారెడ్డి : అధ్యక్షా, రాష్ట్రంలో పట్టణాభివృద్ధికి సంబంధించిన ప్రస్తుతం రెండు చట్టాలు అమల్లో ఉన్నాయి. పట్టణ ప్రణాళికా చట్టం 1920 , పట్టణాభివృద్ధి చట్టం 1970. దాన్ని అనుసరించే, 'హుడా' వచ్చింది. సభ్యులు రాజేంద్రపసాద్ గారు మాట్లాడుతూ, ఎక్కువ ఫ్లై ఓవర్స్ కట్టాలని చెప్పారు. నాకు తెలిసినంతవరకు సెక్రటేరియట్ ఫ్లై ఓవర్ నిర్మించిడానికి తొమ్మిది సంవత్సరాలు పూర్తి చేశారు. బొంబాయి, బెంగుళూరు, వంటి మహానగరాలలో మెట్రోపొలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీలు వచ్చాయి. సమగ్రమైన పట్ట ణాభివృద్ధి కోసం వీటిని తీసకురావడం ఎంతో ముదావహం. అన్ని విషయాలు సమన్వయంలోకి తీసుకొని, పట్టణాభివృద్ధి చేయడానికి ప్రస్తుతం హైదరాబాద్ జిల్లా మొత్తం, మెదక్ జిల్లాలో ఉన్న పది మండలాలు, రంగా రెడ్డి జిల్లాలో ఉన్న 22 మండలాలు, నల్గొండ జిల్లాలో ఉన్న నాలుగు మండలాలు, ఇవన్నీ కలిసి మహానగరంగా ఏర్పడి, దాదాపు 6465 చ.కి.మీ. విస్తరించి ఉన్న ఈ మహానగరాన్ని మెట్రోపొలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీని ఏర్పాటు చేశారు. ఇప్పటికే చాలా మంది సభ్యులు సూచించారు, నలుగురు ఎమ్.ఎల్.ఏ.లే కాకుండా మరి కొంత మందిని రూల్స్ ప్రకారంగా గానీ, మరేవిధంగా అయినా వారికి ఎక్కువ రిప్రజంటేషన్ వచ్చేట్లు, స్థానిక సంస్థలు నా సొత్తు అనే విధంగా సభ్యులు ఎప్పుడు మాట్లాడుతూ ఉంటారు. ఆయన చెప్పేది కాకుండా నేను చెప్పేదేమంటే, నేను కూడా లోకల్ అథారిటీ నుండే ఎన్నికై వచ్చాను. స్థానిక సంస్థలకు మేము కూడా ప్రాతి నిధ్యం వహిస్తున్నాము. స్థానిక సంస్థలు నా సొత్తు అనే విధంగా ఆ సభ్యులు మాట్లాడడం భావ్యం కాదు.

స్థానిక సంస్థలకు కూడా మరికొంత ప్రాతినిధ్యం లభించేట్లు ఈ బిల్‌లో పొందుపరచాలని కోరుతున్నాను. ఇప్పుడు బిల్ తెచ్చారు, కాబట్టి అమెండ్‌మెంట్ చేసే అధికారం లేదు కాబట్టి రూల్స్ ద్వారా మరి కొంత మందిని చేర్చేట్లు పొందుపరిచే విధంగా చేయాలని కోరుతూ, ఈ బిల్‌ని అమోదించాల్సినదిగా మిగతా సభ్యుల ను మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ బి. కమలాకర్ రావు : అధ్యక్షా, హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటి యాక్ట్ 2008 ఉద్ధేశాలు, ఆబ్జక్టివులను ఆహ్వానిస్తూ, ఇదీ వేరే చోట మంచిగా పనిచేస్తున్నది, కాబట్టి ఆ స్ఫూర్తితొ తీసుకు వచ్చారు కనుక, ముఖ్యమంత్రి గారే అధ్యక్షత వహిస్తున్నారు, కనుక, వాటికి వచ్చే ప్రాముఖ్యతతోబాటు, పర్యవే క్షణ చాలా బాగుంటుందని దాని ద్వారా అభివృద్ధి సమగ్రంగా జరిగే అవకాశం ఉంటుంది కాబట్టి ఈ బిల్లుని నేను ఆహ్వానిస్తున్నాను.

రా. 8.30

కాకపోతే, అక్కడ ఉన్న పార్టీలు రకరకాలుగా మాట్లాడుతున్నాయి కాబట్టి, దానిని దృష్టిలో పెట్టుకుని, ఇలాంటి సంస్థలనే వైజాగ్‌లో కూడా పెడితే బాగుంటుందని, వైజాగ్‌లో గాజువాక, సింహాచలం వంటి ప్రాంతా లను కలిపితే, మా దాడి వీరభద్ర రావు గారు ఆహ్వానిస్తారని, గ్రేటర్ వైజాగ్ ఉంటే దానికి కూడా ముఖ్యమంత్రి గారు అధ్యక్షత వహించి, మంత్రి గారు ఉపాధ్యక్షులుగా ఉండి, ఆ ప్రాంతం కూడా అభివృద్ధి చెంది దీనికి పొలిటికల్ కలర్ లేకుండా రాష్ట్రంలో ఉన్న పట్టణాలన్నీ సమగ్రంగా అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని మీ ద్వారా గవర్నమెంటుకి విన్నవిస్తూ త్వరలోనే ఈ ప్రక్రియ చేస్తే బాగుంటుందని మరొకసారి గుర్తు చేస్తూ ఈ బిల్లును ఆహ్వానిస్తున్నాను. సపోర్టు చేస్తున్నాను. అదే విధంగా ఎలెక్టెడ్ మెంబర్సును ఫంక్షనరీస్‌గా కాకుండా స్పెషల్ ఇన్‌వైటీస్‌గా పిలిస్తే ఇంట్రస్టు ఉన్న వాళ్లను ఆప్షన్ చేస్తే బాగుంటుందనే సూచనను మీ ద్వారా చేస్తు న్నాను.

ఈ బిల్లు హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీకి సంబంధించినది. బిల్లు నెం.17 గ్రేటర్ హైదరాబాదు గురించి దీనిలో 12 మునిసిపాలిటీలు మనం కలుపుకున్నాం. ప్రత్యేకంగా పటాన్‌చెరు అనే ప్రాంతం ఉంది. ఇది ఇండస్ట్రియల్ బెల్టు. ఇందులో కెమికల్, ఐరన్ అండ్ స్టీల్ ఇండస్ట్రీస్, కెమికల్ అండ్ ఫార్మాస్యూటికల్ ఇండస్ట్రీస్ కుత్బుల్లాపూర్, ఇక్కడ ఉన్నాయి. గ్రేటర్ హైదరాబాదులో పొల్యూషను లేకుండా ఈ ఇండస్ట్రీస్‌ను అన్నింటినీ, సైమల్టేనియస్‌గా వేరే చోటుకు తరలిస్తే బాగుంటుంది. ఆ ప్రాంతం నుంచి వెళ్ల డానికి ఆ ఇండస్ట్రీస్ వారు ఇష్టపడకపోతే వారికి ప్రోత్సాహకాలు ఇచ్చి చేస్తే కాలుష్యం పెరుగుతున్నా, రద్దీ పెరు గుతున్న పట్టణాలలో పొల్యూషను లేకుండా ఉంటుందని, ఈ విధంగా గవర్నమెంటు చేస్తే బాగుంటుందని, ఇందుకు ఒక ప్రణాళికను తీసుకువచ్చి, చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. ఇప్పుడే ఈ కొత్త ప్రక్రియ జరుగుతున్నది కాబట్టి I request the Government kindly to come-up with a firm policy in this regard.

శ్రీ పొంగులేటి సుధాకర రెడ్డి : గౌరవ మునిసిపల్ శాఖా మంత్రి గారు ఈ హైదరాబాద్ మెట్రోపాలి టన్ డెవలప్‌మెంట్ అథారిటీ బిల్లు ముసాయిదాను ప్రవేశపెట్టినందుకు దీని అంశాలను పూర్తిగా సమర్థిస్తూ ఈ బిల్లు ప్రవేశ పెట్టిన నేపథ్యంలో మొట్టమొదట ఇది చాలా గర్వకారణం. ఈ కాన్సెప్ట్ తీసుకువచ్చిన ముఖ్య మంత్రి రాజశేఖర రెడ్డి గారికి, ఈ ప్రభుత్వానికి అభినందనలు తెలియజేస్తూ, ఈ రోజు పెరుగుతున్న స్పీడు యుగంలో దేశం మొత్తంలో హైదరాబాదుకు ఎంతో ఇంపార్టెన్సు వస్తున్న నేపథ్యంలో ఎన్నో నానార్థాలు, పెడార్థా లతో మాట్లాడుతూ, దీనికేదో రాజ్యాంగ స్ఫూర్తి పోతుంది, స్థానిక సంస్థల స్ఫూర్తి పోతుంది అని చూడకుండా ఎంతోమంది ఈ రోజు సంతోషంగా ఉన్నారు. మీ కేదైనా అభ్యంతరం ఉందేమో తెలియదు గానీ దీని ద్వారా

రూ.1 కోటి నుంచి రూ.3 కోట్లకు విలువలు పెరుగుతున్నాయి. 625 గ్రామాలు దీనిలోకి వస్తున్న నేపథ్యంలో నేను మీ ద్వారా ఈ బ్రహ్మాండమైన కాన్సెప్టుతో గౌ.మంత్రి గారికి, ప్రభుత్వానికి చెప్పేది, పెరుగుతున్న జనా భాను దృష్టిలో పెట్టుకుని చేయాలి. దీని కాన్సెప్ట్ పారిశుధ్యం, డ్రింకింగ్ వాటర్, ట్రాఫిక్ మేనేజ్మెంట్ పొల్యూ షను కంట్రోల్, రవాణా సేవలు ఒక ప్రణాళికాబద్ధంగా చేయాలి. లేకపోతే ఇబ్బందులు వస్తాయి. ఈ కాన్సె ప్టును ఫుల్ఫిల్ చేయడానికి గౌ.ముఖ్యమంత్రి గారు అథారిటీ ఛైర్మన్గా ఉంటే వారి ఇమేజ్ తగ్గుతుందని, చిన్న దానికి వారు ఛైర్మన్గా ఉండటం ఏమిటని అంటున్నారు. అది కాదండీ, గత ప్రభుత్వంలో జరిగిన అస్తవ్యస్త మైన పరిస్థితులను సవ్యంగా చేసుకుపోబట్టే ఇప్పుడు ఈ పరిస్థితి వచ్చింది. అప్పుడప్పుడు ట్రాఫిక్ జామ్లు, ఇబ్బందులు వస్తున్నాయి. ఉన్న పాపాల ప్రక్షాళన చేసుకోవడం కోసమే ఈ ప్రభుత్వం పోతున్నదని నా ఉద్దేశ్యం. ఇంత మంచి ఉద్దేశ్యంతో ఈ డెవలప్మెంటు అథారిటీ వస్తున్న నేపథ్యంలో దీని కాన్సెప్ట్ను సమ ర్థిస్తూ, ఆహ్వానిస్తూ, సభ్యుల సంఖ్యను కూడా కొంత పెంచినట్లయితే, ఇంకా ఎక్కువ సూచనలు రావడానికి అవకాశం ఉందని కోరుతూ నేను ఈ బిల్లును సమర్థిస్తూ గౌరవ సభ్యులను కూడా సమర్ధించవలసిందిగా కోరుతూ మీ ద్వారా మంత్రి గారికి సభకు నాకు అవకాశం ఇచ్చిన మీకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

శ్రీ బి. మోహనరెడ్డి : అధ్యక్షా, మెట్రోపాలిటన్ హైదరాబాదు సిటీ బిల్లును ప్రవేశ పెట్టిన కోనేరు రంగారావు గారిని అభినందిస్తున్నాను . గౌ. ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారు ఒక మంచి ఉద్దేశ్యంతో ఈ బిల్లును తీసుకురావడం ముదావహం. అయితే ఇక్కడ ముఖ్యమంత్రి గారిని ఛైర్మన్గా పెట్టడంలో ఉద్దేశ్యం దీనికి ఇంపార్టెన్సు ఇవ్వాలన్నదే. ముఖ్యమంత్రి సభకు అధ్యక్షత వహిస్తే, ఎలా వుంటుంది? ఆయన లేనపుడు సభ ఎలా వుంటుందో అందరికీ తెలుసు. ముఖ్యమంత్రి గారు వస్తే, ఫుల్ మెంబర్సు సభలో ఉంటారు. అలాగే అక్కడ మునిసిపాలిటీలో ముఖ్యమంత్రి గారు అధ్యక్షత వహిస్తే, అధికారులు అందరూ ఉంటారని, అటెన్షన్ ఉంటుందన్న ఆలోచనతో వారిని ఛైర్మన్గా పెట్టడం జరిగింది. అది సబబుగానే ఉందని నేను భావిస్తున్నాను. అదే విధంగా నాన్ అఫీషియల్ మెంబర్సు నలుగురు అంటే, స్పెసిఫిక్గా నలుగురు ఎమ్మెల్యేలను, నలుగురు ఎమ్మెల్సీలను ఇస్తే బాగుంటుందని నా అభిప్రాయం. నలుగురే మెంబర్సు ఉంటే నలుగురూ ఎమ్మెల్యేలనే పెడ తారు. అపుడు ఎమ్మెల్సీలకు అవకాశం ఉండదు. బిల్లులో నలుగురు ఎమ్మెల్యేలు, నలుగురు ఎమ్మెల్సీలు అని కేటగరైజు చేస్తే బాగుంటుందని నా ఉద్దేశ్యం. అలా చేస్తే, ఎమ్మెల్సీలకు ఒక ప్రొటెక్షను ఉంటుంది. ఎమ్మెల్సీల పరిస్థితి ఏమిటో మీకు తెలియంది కాదు. ఎప్పుడూ ఎమ్మెల్యేల డామినేషను ఉంటుంది. ప్రొటోకాల్లో ముందు ఉంటారు తప్ప ఎమ్మెల్సీలకు వేరే ఏమీ ఉండదు. అధ్యక్షా, నేను నా గురించి అడగటం లేదు. నేను ప్లెయిన్గా మాట్లాడుతున్నాను. ఎమ్మెల్సీలు ప్రొటోకాల్లో ముందు ఉంటారు తప్ప ఇంక దేనిలోనూ ముందు లేరు. కాబట్టి, ఇందులో అయినా కోనేరు రంగారావు గారు కాస్త మాకు స్థలం ఇస్తే బాగుంటుందని కోరుతు న్నాను. లేదూ, తప్పదూ అంటే నలుగురు సభ్యులే ఉండాలి అంటే అలాగే చేయండి. కాకపోతే ఇద్దరు ఎమ్మె ల్యేలను, ఇద్దరు ఎమ్మెల్సీలు ఉండాలని పెట్టాల్సిందిగా కోరుతున్నాను. ఇది పెద్ద నగరం అయింది. దానితో ట్రాఫిక్, రవాణా చాలా ఎక్కువైంది. ట్రాఫిక్ వల్ల చాలా ఇబ్బందులు కలుగుతున్నాయి. రోడ్ల వెడల్పు చేయా ల్సిన అవసరం ఉంది. హైదరాబాదు సిటీ ఇంటర్నేషనల్ ఫేమస్ అయ్యే అవకాశం ఉంది. ఒక ప్లానింగుతో రోడ్లు, డ్రైనేజి వంటి సౌకర్యాలలో కూడా ఫేమస్ కావాలని నేను కోరుతున్నాను. అలా కావాలంటే కోనేరు రంగా రావు గారు తన శక్తి నంతా వినియోగించాలి. డ్రైనేజి సిస్టం బాగు చేయించాలి. వర్షాలు పడితే డ్రైనేజి విష యంలో చాలా ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుంది. ఇది ఈ ముఖ్యమంత్రి గారు చేసిందో, కోనేరు రంగా రావు గారు చేసిందో కాదు. ఎప్పుడో 40 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన డ్రైనేజి సిస్టం ఇది. దానిని గ్రేటర్ హైదరాబాదు పేరుతో ప్రక్షాళన చేసి, కొత్త సిస్టం తెస్తే తప్ప ఇది బాగు పడదు. ఇందులో 625 గ్రామాలను కలుపుతున్నాము.

ఇక విద్యా విషయంలో చూసినట్లయితే, మునిసిపాలిటీల కింద తెలంగాణాలో పాఠశాలలు లేవు. జిల్లా పరిషత్తు పాఠశాలల్లో 625 గ్రామాలలో ఉన్న ఉపాధ్యాయులు మండల పరిషత్తులో పని చేస్తున్న పాఠశాలల ఉపాధ్యాయులు గ్రేటర్ సిటీకి అడ్మినిస్ట్రేషనులో వస్తారా? వస్తే ఆ అడ్మినిస్ట్రేషను ఎవరు చూస్తారు? ఆ విషయంలో ప్లానింగ్ చేయాల్సిందిగా కోరుతున్నాను.

రా. 8.40

స్కూళ్లు మున్సిపాలిటీల క్రింద ఉంటాయా? ఉండవా? వుంటే 625 గ్రామాలలో వున్న ఉపాధ్యాయులందరినీ కంట్రోల్‌లోకి తీసుకుంటారా? తీసుకుంటే ఎవరు కంట్రోల్ చేస్తారు? మునిసిపాలిటీ అనేది ఒకటి స్పష్టంగా పొందుపరచడం అవసరం వుంటుంది నా భావన.

అంతేగాకుండా క్రొత్త క్రొత్త బిల్డింగులు రావలసిన అవసరముంది, క్రొత్తక్రొత వాణిజ్య సముదాయాలు రావలసిన అవసరంవుంది. వాటన్నింటికీ సరైన ప్రణాళిక మున్సిపాలిటీ చేస్తే, ఇది నిజంగానే మంచి విశాలమైన మహానగరంగా, హైదరాబాద్ పేరు ప్రఖ్యాతులు సంపాదిస్తుంది. సౌకర్యాల పరంగా కూడా బ్రహ్మాండంగా వుందని చెప్పడానికి, ఇక్కడ జీవిస్తున్న పెద్దలు గర్వపడటానికి అవకాశం వుంటుంది. అప్పుడు రాజశేఖర్ రెడ్డి గారి ప్రభుత్వానికి ఇంకా పేరు వస్తుందని తెలియజేస్తున్నాను. ఈ బిల్లును నేను సమర్థిస్తూ, తమరి ద్వారా మంత్రి గారికి తెలియజేస్తున్నాను.

శ్రీ డి.రాజేశ్వరరావు : అధ్యక్షా, ఈ రోజు గౌరవ ముఖ్యమంత్రి గారు హెదరాబాద్ మహానగరం గురించి ప్రవేశపెట్టిన బిల్లు గురించి, సూటిగా మున్సిపల్ వ్యవస్థ మీద నాకున్న అనుభవంతో కొన్ని విషయాలు తెలియజేస్తాను. గ్రేటర్ హైదరాబాద్‌లో రాబోయే రోజుల్లో వాటర్ సమస్య ముఖ్యమైన సమస్యగా ఉంది. ప్రస్తుతం కృష్ణా నది మరియు మంజీరా మీద ఆధారపడిఉన్నాము. కాబట్టి మెట్రో సిటీ అయినప్పుడు ఒక ప్రణాళిక ప్రకారం ఇప్పుడే వాటర్ స్కీంను ప్రపోజ్ చేసుకొని, రోడ్లు విషయంలో గాని, డ్రైనేజ్ విషయంలో గాని సెపరేట్‌గా సర్వే చేసి, ఒక ప్రణాళిక ప్రకారంగా చేసుకుంటే మంచి సిటీగా తయారు కావడానికి అవకాశం ఉంది. ఏదైతే చండీఘడ్ సిటీ వుందో అక్కడకి ఇక్కడ నుండి పర్‌ఫెక్ట్‌గా వున్న ఇంజనీర్లను కొంతమందిని పంపించి, ఒక ప్లానింగ్ సిటీగా తీసుకుని చేస్తే బాగుంటుంది. ఈ రోజు ప్రపంచంలో గ్రేటర్‌గా హైదరాబాదుకు మంచి పేరుంది, వారి ఊహకు అందని రీతిలో రోడ్లు, డ్రైనేజి, ఎలక్ట్రిసిటీ, వాటర్ స్కీములను కూడా అదే పద్ధతిలో అభివృద్ధి చేసుకుంటే, మనకు మంచి పేరు, మంచి అందమైన సిటీగా గుర్తింపు వస్తుంది. బెంగుళూరు సిటి కన్నా హైదరాబాద్ సిటీకి మంచి పేరు వచ్చే అవకాశం వుంది. ఈ సలహాలను తమరి ద్వారా మంత్రి గారికి తెలియజేస్తున్నాను.

శ్రీ పి.సుబ్బారెడ్డి : అధ్యక్షా, హైదరాబాద్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలో వున్న గ్రామాలెన్ని, మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీలో వున్న గ్రామాలెన్ని తెలియజేయాల్సిందిగా తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా, సభ్యులు రాజేంద్ర ప్రసాద్ గారు లేఅవుట్ మంజూరు గురించి ప్రస్తావించారు. లేఅవుట్ మంజూరు అధికారం, భూసేకరణ అధికారాలు ఇప్పటికే హుడాకు వున్నాయి. మేము ప్రత్యేకంగా తీసుకున్నది ఏమీ లేదు. హుడా ఇందులో కలిసిపోతుంది గనుక, ప్రత్యేకంగా మేము దానికి ఒక విధమైన విధానాన్ని రూపొందించవలసిన అవసరం లేదు. అదేవిధంగా స్థానిక సమస్యలను నిర్వీర్యం చేసే ప్రసక్తి లేదు. వీటి గురించి నేను ఇందాకే చెప్పాను. అవి ఫంక్షనల్ యూనిట్స్‌గా వుంటాయి.

స్థానిక సంస్థల మీద మాకు ఏవిధమైన నిర్వీర్యం చేసే అధికారం లేదు, 74 వ అమెండ్‌మెంట్ వల్ల కూడా ఏవిధమైన ఇబ్బంది ఉండదు. అందుచేత సెక్షన్ 8 ప్రకారం మెట్రోపాలిటన్ అథారిటీ, స్థానిక సంస్థల అధికారాలలో జోక్యం చేసుకోదు.

అదేవిధంగా, రాజేంద్ర ప్రసాద్ గారు మాట్లాడుతూ ఈ చట్టం వచ్చిన తరువాత, జిల్లా ప్రణాళికా మండలి వుంటుందా? అని అడిగారు. జిల్లా ప్రణాళికా మండలి యధావిధిగా వుంటుంది. ఇంకా ఆ జిల్లాలలో వుండే ఫంక్షనింగ్ యూనిట్స్, యధావిధిగా వుంటాయి. వాటిపైన మాకు ఏవిధమైన జోక్యం వుండదు. జిల్లా ప్రణాళికా బోర్డుకు, మాకు కూడా ఏవిధమైన సంబంధం వుండదు, వాళ్ల ఫంక్షనింగ్ వాళ్లే చేసుకుంటారు. సభ్యులు రాజేంద్ర ప్రసాద్ గారు యూజర్ ఛార్జెస్ గురించి మాట్లాడారు. మేము ప్రజల మీద యూజర్ ఛార్జెస్ వేసే ప్రసక్తి లేదు. పెద్దపెద్ద సంస్థలు, కోట్లాది రూపాయలతో నిర్మాణాలు చేసే సంస్థలు వచ్చినపుడు, వాటి మీద యూజర్ ఛార్జెస్ అవసరాన్ని బట్టి వేస్తాము. అంతేగాని, యూజర్ ఛార్జీలను ప్రజల మీద వేసే సమస్యలేదు.

అదేవిధంగా రాజేంద్రప్రసాద్ గారు మరొక విషయాన్ని అడిగారు. ఈ అథారిటీ మొత్తం సభ్యుల సంఖ్య 28. వీరిలో 40 శాతం సభ్యులు అనగా 12 మంది ఎన్నికైన సభ్యులుంటారు, సిఎం గారు, సంబంధిత మున్సిపల్ మినిస్టరుగారు, ఎం.ఎల్.ఏలు, ఎం.ఎల్.సిలు, స్థానిక సంస్థలకు సంబంధించిన వారు, మెట్రోపాలిటన్ ప్రతినిధి మొదలైన వారు వుంటారు. మోహన్ రెడ్డి గారుచాలా ప్రత్యేకంగా అవసరమైతే ఈ కమిటీ సభ్యులను పెంచాలని సూచించారు, పెంచాలి లేకపోతే తన పేరు వుండదేమో అనుకున్నారు. ఎప్పుడైనా సరే, ఏ మాత్రం అవకాశం వున్నా మోహన్ రెడ్డిగారిని ఇట్లాంటి వాటిలో సభ్యుడిగా చేర్చటానికి ప్రయత్నం చేస్తాం. వారు మీటింగ్‌లకు బాగా హాజరుకావాలని, వారి అభిప్రాయాలను తెలియజేయాలని అనుకుంటున్నారు. ఇకముందు ఎప్పుడు అవసరమైతే అప్పుడు తప్పకుండా, మీ సూచనలను దృష్టిలో వుంచుకుని గౌరవ ముఖ్యమంత్రి గారు, మేము మా అధికారులతో మాట్లాడి తప్పకుండా సభ్యుల సంఖ్యను పెంచుకునే ఆలోచన చేస్తామని, మీ సూచనలను గౌరవిస్తామని మనవి చేస్తున్నాను.

సభ్యులు కమలాకర్‌రావు గారు మాట్లాడుతూ, ఇలాంటి సంస్థను వైజాగ్‌లో కూడా ఏర్పాటుచేస్తే, బాగుంటుందని అన్నారు. యాభై లక్షల జనాభా దాటితేనే డెవలప్‌మెంట్ అథారిటీని ఏర్పాటుచేయడానికి అవకాశం వుంది. ప్రస్తుతం వైజాగ్‌ని, గ్రేటర్ వైజాగ్‌గా మార్చాము. అందుచేత దానికి చాలా నిధులు రావడానికి అవకాశం ఏర్పడింది. అయితే ఇప్పుడు కేవలం 15 నుండి 16 లక్షల జనాభా మాత్రమే వుంది. అందుచేత ప్రస్తుతం అర్హత లేదు.

సభ్యులు సుధాకర్‌రెడ్డి గారు సభ్యుల సంఖ్య పెంచమన్నారు. దానిని మనం తప్పకుండా ఆలోచిద్దాం, దాని గురించి ఆదోళన చెందవలసిన అవసరం లేదు. మోహన్ రెడ్డి గారు ట్రాఫిక్ సమస్యను ప్రస్తావించారు, ఈ సమస్య పరిష్కరించడానికే ఈ అథారిటీ చట్టంలో యూనిఫై మెట్రోపాలిటన్ ట్రాన్స్‌పోర్టు అథారిటీ, సిఎస్ గారి అధ్య క్షతన ఒక కమిటీని వేస్తున్నాము. సిఎస్ గారు దీనికి అధ్యక్షులుగా వుంటారు. ఈ ట్రాఫిక్ సమస్య మీద మనందరికీ ఆందోళన వుంది, తప్పకుండా దాని గురించి ఆలోచన చేస్తామని, దాని మీద చర్యలు తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

తరువాత, మురుగునీటికి సంబంధించి, మురుగు చాలా ఎక్కువగా వుందని చెప్పడం జరిగింది. మీకు తెలుసు, జె.ఎన్.ఎన్.యూ.ఆర్.ఎం.అనే ఒక సంస్థ రూ.50 వేల కోట్లతో ఏర్పాటు చేయబడింది.

భారతదేశంలో రెండు రాష్ట్రాలు ఆ సంస్థ నుండి ఎక్కువ డబ్బును పొందుతున్నాయి. వాటిలో మనది రెండవ రాష్ట్రంగా వుంది. భవిష్యత్తులో మొదటి రాష్ట్రంగా ఉండబోతుంది. మన అధికారులు కావలసిన ప్రాజెక్టులు తయారుచేసి, అందరికంటే ముందుండి, మన గౌరవ ముఖ్యమంత్రి గారి ప్రోత్సాహంతో, కేంద్రంలో మన మంత్రి గారి సహాయసహకారాలతో మనం రూ.10 వేల కోట్లు తెచ్చుకున్నాము. ఈ పట్టణాన్ని రూ.26 వేల కోట్లతో, ప్రపంచంలో వున్న కొద్ది మహా నగరాలలో దీనిని కూడా ఒక మహా నగరంగా చేయాలనే ఉద్దేశంతో కార్యక్రమాలు ప్రారంభం అయినాయి. దీనిని చేయాలనే విషయంలో గౌరవ ముఖ్యమంత్రి గారు చాలా పట్టుదలతో ఉన్నారు.

ఎప్పుడో నైజాం నవాబుగారి టైంలో ఓల్డ్ సిటీలో ఏర్పాటు చేయబడిన డ్రైనేజ్ సిస్టాన్ని మార్చడానికి గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రత్యేకంగా రెండు వేల కోట్ల రూపాయలతో ఒక ప్యాకేజీని ప్రకటించారు. అది ఓల్డ్ సిటీ కాదు న్యూ సిటీగా చేయాలనే ఉద్దేశంతో, అనేకమైన ప్రాజెక్టులు, కార్యక్రమాలు మొదలుపెట్టి, డ్రైనేజి సిస్టాన్ని మార్చడానికి కావాల్సిన కార్యక్రమాలు ప్రారంభించి అమలు చేస్తున్నాము. అదేవిధంగా మన మహా నగరంలో ఉన్న మిగతా ప్రాంతాలలో కూడా డ్రైనేజికి చాలా ప్రాముఖ్యత నిచ్చి, పూర్వకాలం నుంచి వున్న ఈ డ్రైనేజి సిస్టాన్ని పూర్తిగా మార్చివేయాలనే ఉద్దేశంతో అధికారులు చాలా కష్టపడి బాధ్యతతో పనిచేస్తున్నారు. ఈ విషయంలో ఏమీ ఆందోళన చెందవలసిన అవసరం లేదు.

రా. 8.50

ఇంకా రెండు సంవత్సరాలలో నాలుగు వేల కోట్ల రూపాయలతో ఈ డ్రైనేజి సిస్టాన్ని మార్చడానికి మనం ప్రయత్నం చేస్తున్నాము. అందుచేత ఇంక ఏ విధంగా కూడ ఆందోళన చెందనవసరం లేదు. Government is very particular to change the previous Drainage system. ఆ సిస్టాన్ని మార్చి క్రొత్తగా ఒక ముఖ్యమైన సిస్టాన్ని తీసుకురావడం జరుగుతుంది. అందుకే రోడ్లు వైండింగ్ గాని, లేకపోతే అనేకమైనటువంటి కార్యక్రమాల్ని చేపట్టాం. రాజేంద్రప్రసాద్ గారు చెప్పినట్టు లక్డికాపూల్ నుండి ఇక్కడికి రావడానికి గంట టైమ్ పడుతుందనేది నిజం కాదు కాని, కొన్ని ఇబ్బందులు వున్నాయి. మేము కూడ రావడానికి వర్షాకాలంలో ట్రాఫిక్‌లో ఇబ్బందిగానే వుంటుంది. రాజేంద్ర ప్రసాద్ గారు, బాగా వర్షాలు పడితే మన ఉయ్యూరులో కూడా డ్రైనేజి సమస్య వుంటుంది. నీళ్లు నిలిచి వుంటాయి బజారులో. నేను కూడ అక్కడ బార్ కౌన్సిల్ నాయకుడిగా పనిచేసాను. అందుచేత వర్షాలు పడినప్పుడు అన్ని ప్రాంతాలలోను, అన్ని గ్రామాలలో కూడ ఈ విధమైనటువంటి ఇబ్బందులు వున్నాయి. కనుక ఈ రెండు బిల్లులు కూడా నగర భవిష్యత్తును, నగరం యొక్క అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని ఒక ప్లానింగ్‌గా దీన్ని అభివృద్ధి చేయాలనేటటువంటి ఉద్దేశంతోటి ఈ రెండు బిల్లులను కూడ మేము తయారు చేసి మీ ముందు వుంచడం జరిగింది. అందుచేత ఏకగ్రీవంగా సమర్థించవలిసిందిగా అధ్యక్షా, తమరి ద్వారా గౌరవ సభ్యులనందరిని కూడ కోరుతున్నాను.

MR. CHAIRMAN: Bill :No. 16 of 2008,

(అంతరాయం)

శ్రీ కొణతాల రామకృష్ణ: అధ్యక్షా, ఇప్పుడు ఈ బిల్లు అయిపోయిన తరువాత నా బిల్లు తీసుకుందాం. అందరు సభ్యులు ఆమోదిస్తే రెండు బిల్లులు కలిపి తీసుకోవచ్చు. కాబట్టి మీరు అనుమతిస్తే మా ముగ్గురు మంత్రులు అక్కడికి వెళ్తారు. నేను ఒక్కడిని వుండైనా సరే నేను పూర్తి చేస్తాను.

శ్రీ దాడి వీరభద్రరావు: సార్, రేపు సమయం కష్టం కాబట్టి, ఇప్పుడే రెండు బిల్లులు చిన్నవి కాబట్టి పెద్ద టైమ్ తీసుకోవని అనుకుంటున్నాము.

MR. CHAIRMAN : Let one person from this side and one person from that side speech.

శ్రీ దాడి వీరభద్రరావు: సార్, ఇప్పుడు ఇక్కడ ఒక చిన్న రెఫరెన్సు ఇవ్వాలి. లాస్ట్ టైమ్, తిరుపతికి వాటికన్ సిటి స్టేటస్ యివ్వాలని యన్.టి.రామారావు గారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు ఆయన ప్రపోజ్ చేశారు. చేసినప్పుడు వారు దానికి ట్రస్టు బోర్డుకు ఛైర్మన్‌గా ముఖ్యమంత్రే వుండాలనేది ఆయన ప్రపోజల్ అండి అక్కడ. చేసినప్పుడు జస్టిస్ కోదండ రామయ్య గారు, వారు ఒక సలహా యిచ్చారు. ఇది ముఖ్యమంత్రే ఒక చిన్న వ్యవస్థకు ఛైర్మన్ అయినట్లయితే, who is the appellate authority. రాష్ట్రాన్ని పాలించే వ్యక్తి ముఖ్యమంత్రి, ముఖ్యమంత్రిగానే వుండాలి తప్ప క్రింది స్థాయి సంస్థలకు మీరు ఎప్పుడు కూడ ఛైర్మన్‌గా వుండడానికి వీలు లేదు, అది మంచిది కాదు. ఇక్కడ జరిగేటటువంటి చిన్న తప్పులకు కూడ మీరు బాధ్యత వహిస్తే, మళ్లీ మీరు ఎలాగా వాటిని ముఖ్యమంత్రి హోదాలో సరిదిద్దగలరు అని ఆయన అనడంతో ఆయన కన్విన్స్ అయి, టోటల్‌గా ఆ ప్రపోజల్‌ను విరమించుకోవడం జరిగింది. ఇక్కడ కూడ ఒక స్థానిక సంస్థకు, ఎంత పెద్ద నగరమైనా ఇది ఒక స్థానిక సంస్థ. ఈ సంస్థకు ఛైర్మన్‌గా ముఖ్యమంత్రి గారు వుండేటటువంటిది సరికాదేమో, దానికి మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ మినిష్టరు గారు వున్నారు. ఆయన ఛైర్మన్‌గా వుండొచ్చు. ఆయనను చేసుకోవచ్చు. కాబట్టి ఈ ప్రతిపాదనను ఒకసారి పునరాలోచన చేసుకోవల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాము. తరువాత ఇన్ని కమిటీలు వుండడం అంత కరెక్టుగా కనబడడం లేదు. ఒకటేమో మెట్రోపాలిటి డెవెలప్‌మెంట్ అథారిటి అన్నారు. దానికి ముఖ్యమంత్రి ఛైర్మన్ అన్నారు. తరువాత ఎగ్జి క్యూటివ్ కమిటి అన్నారు. దానికి మంత్రి గారు ఛైర్మన్ అన్నారు. తరువాత ట్రాన్స్‌పోర్టు కమిటి ఛైర్మన్ అన్నారు, దానికి ఛీఫ్ సెక్రటరి ఛైర్మన్ అన్నారు. ఇన్ని ఓవర్‌ల్యాపింగ్ కమిటీస్ అవసరమా. ఏదో ఒక కమిటి వుండి సబ్ కమిటీస్ వుండవచ్చు. ఒక యాక్ట్‌లో ఒక మైన్ కమిటి పెట్టుకుని దానికి సబ్ కమిటీలను as and when required తీసుకోవచ్చు. దానికి యాక్టులో వుండాల్సినటువంటి నెసిసిటి ఉండనక్కర్లేదు. ఇంత ఓవర్‌ల్యాంపింగ్‌గా ఎవరయ్యా ఛైర్మన్ అంటే ముగ్గురు ఛైర్మన్‌లే. కనీసం డిసిగ్నేషన్ కూడ మార్చకుండ అందరూ ఛైర్మన్‌లే కమిటీలకు. దీన్ని కూడ పునరాలోచన చేయాల్సినటువంటి అవసరం వుంది. తరువాత ఇప్పుడు కంట్రిబ్యూషన్, మునిసిపల్ కార్పొరేషన్, మునిసిపాలిటీస్ దగ్గర నుంచి 10% of the total some money credited. వాళ్ల దగ్గర నుంచి ప్రతి సంవత్సరం కూడ 10% వసూలు చేయడానికి ఒక ప్రొవిజన్ పెట్టారు. మీ దగ్గర నుంచి, అంటే ఈ కార్పొరేషన్ దగ్గర నుంచి అక్కడికి మునిసిపాలిటీస్‌కు ఫైనాన్స్ హెల్ప్ చేసేటటువంటి ప్రొవిజన్ వుండాలి తప్ప, వాళ్ల దగ్గరనుంచి మనం కలెక్టు చేసేటటువంటి విధానముంటే అది సరైనటువంటి విధానం కాదు సార్. ఇంకా మీరు చాలా ఫండ్స్‌ను రైజ్ చేయాల్సినటువంటి అవసరం వుంది. కేవలం మళ్లీ వున్నటువంటి స్థానిక సంస్థల నుంచి కార్పొరేషన్స్ నుంచి, మునిసిపాలిటీస్ నుంచి వసూలు చేసేటటువంటి విధానాన్ని దయచేసి అమలుపరచమనేటటువంటిది మంచిది కాదు. దాన్ని విత్‌డ్రా చేసుకోండి. తరువాత యూజర్ ఛార్జ్‌స్ గురించి రాజేంద్రప్రసాద్ గారు చెబితే, మేము పబ్లిక్ నుంచి వసూలు చేసేటటువంటి ప్రసక్తే లేదని అన్నారు. ఇప్పుడు ఇన్స్టిట్యూషన్స్ నుంచే వసూలు చేస్తామని అన్నారు, సంతోషం.కానీ ఇక్కడ మళ్లీ ఏమని ప్రొవిజన్ పెట్టారు. ఇన్స్టిట్యూషన్స్ నుంచి మేము వసూలు చేస్తాం. కాని we will permit them to collect such user charges from such beneficiaries అని అన్నారు మళ్లీ. అంటే ఆ సంస్థలన్ని కలిపి మళ్లీ ప్రజల దగ్గర నుంచి, ఎవరు ultimate beneficiaries, పెద్దలు. కాబట్టి ఏదో రకంగా మళ్లీ వాళ్ల దగ్గర నుంచి డ్రా చేసి వసూలు చేయడానికి మీరు పర్మిషన్ ఇచ్చారు. కాబట్టి

ఇది ఖచ్చితంగా పబ్లిక్ నుంచి యూజర్ ఛార్జస్ వసూలు చేసేటటువంటి విధానం ఇందులో స్పష్టంగా వుంది. ఇది మునిసిపల్ కార్పొరేషన్ తాలుకూ వారి డ్యూటి ఏదైనా ఛార్జస్ వసూలు చేయాలంటే, వాళ్ల దగ్గర నుంచి కూడ వాళ్ల రైట్స్‌ను ప్రక్కన పెట్టేసి ఈ సంస్థకు ఈ రైట్స్ ఇవ్వడమనేటటువంటిది సరైనటువంటి విధానం కాదు. వీటన్నింటిని కూడా సవరించుకుని మళ్లీ మీరు అవసరమనుకుంటే, ఎందుకంటే చాలా ముఖ్యమైనటువంటి బిల్లు ఇది, కాబట్టి ఈ బిల్లును జాయింట్ సెలెక్టు కమిటికి పంపించి మీరు ఆలోచన చేస్తే మంచిదని చెప్పి ప్రభుత్వానికి తమరి ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కె.రంగారావు: అధ్యక్షా, వాటికన్ సిటీగా చేసి తిరుపతిని, తిరుపతి దేవస్థానానికి ఆనాటి ముఖ్యమంత్రి గారు ఛైర్మన్ అనేటటువంటిది చేయాలనుకుంటే కాదన్నారు అన్నారు. అది మతపరమైనటువంటి సంస్థ. ఒక ఉన్నతమైనటువంటి, పవిత్రమైనటువంటి సంస్థ అది. శ్రీ వెంకటేశ్వర స్వామి వారే దానికి అత్యున్నతమైనటువంటి అధినాయకుడు. ఆ తరువాత వేసిన కమిటి చిన్న కమిటి. అందుచేత ఆ విధంగా వాటికన్ సిటి చేసి ఆ సంస్థకు అధ్యక్షునిగా వేయడమనేది ప్రపంచంలో ఎక్కడ లేదు. ఎవరూ ఒప్పుకోలేదు. అందుచేతనే వీటికి సి.యం.లుగా మన రాష్ట్రంలోనే కాదు, బొంబాయిలో వున్నారు. కలకత్తాలో వున్నారు, బెంగుళూరులో వున్నారు. అదే విధంగా ఢిల్లీలో కూడ వున్నారు. ఇది మన రాష్ట్రానికే ఒక ప్రత్యేకంగా పెట్టినటువంటి సంస్థ మాత్రం కాదు ఇది. కొన్ని రాష్ట్రాలల్లో వున్నటువంటి, అక్కడ జరుగుతున్నటువంటి పరిస్థితులను పరిశీలన చేసి, తద్వారా ఇక్కడ కూడ ఆ విధానం పెట్టుకుని ఈ మహా నగరాన్ని ఒక ఉన్నతమైనటువంటి నగరంగా తీర్చిదిద్దాలనేటటువంటి ఉద్దేశం తప్ప మరొకటి కాదని చెప్పి నేను గౌరవ సభ్యులు, మన వీరభద్రరావు గారికి చెబుతున్నాను. అందుచేత యూజర్ ఛార్జీలను మేము ప్రజల మీద వేసేది లేదని ఇదివరకే చెప్పాను నేను. కాని 10% ఏదో వాళ్లను మేము కట్టమంటున్నానుంటే, మిగితా 90% మేము అదనంగా వేసి అభివృద్ధికే ఖర్చు పెడతాం. ఏవైనా కార్యక్రమాలు చేస్తే, ఆ యా ప్రాంతాలలో 90% మేము భరించి ఈ 10% ద్వారా అది మార్జిన్ మనిగా వారి దగ్గర మేము తీసుకుని మేము పని చేస్తాం తప్ప, ఆ పది శాతం మాకు ఫీజులు కట్టండి, మా అధికారులకు జీతాలు ఇచ్చుకుంటామనేటటువంటి పద్ధతి కానేకాదు. అందుచేత యూజర్ ఛార్జీలు capital intensive works మాత్రమే మేము వేస్తామని ఇదివరకే చెప్పాను నేను. సంస్థలకు మాత్రమేనని. అట్లాగే పార్కింగ్ కాంప్లెక్సు ఉంది. పార్కింగ్ కాంప్లెక్సుకు యూజర్ ఛార్జస్ వసూలు చేస్తే మనకు వచ్చిన ఇబ్బంది ఏమిటి. వాళ్లు ఎట్లాగు మీదగ్గర వసూలు చేస్తారు కదా. అందుచేత ఆ వెహికిల్స్ పార్కింగ్ మీద వచ్చేటటువంటి యూజర్ ఛార్జస్‌ను వసూలు చేస్తాము తప్ప వేరే కాదు. ఇవ్వమని వాళ్లకు ఫిక్స్ చేస్తాము. వారే వసూలు చేసి మాకు కడతారు. అంతే తప్ప మేము మా అథారిటి తరుపున మనుషులను పెట్టి వసూలు చేసేది కాదు. కాని వాళ్ల దగ్గర వసూలు చేసి మాకు ఇస్తారు.

శ్రీ దాడి వీరభద్రరావు: అది మునిసిపల్ కార్పొరేషన్ తాలుకూ రైట్ అండి అది. ఆ కార్పొరేషన్ తాలుకూ రైట్స్‌ను ఈ సంస్థ తీసుకున్నట్టే కదా.

శ్రీ కె.రంగారావు: మునిసిపల్ కార్పొరేషన్స్‌లో కూడా మేము చాలా ఏర్పాట్లు చేస్తున్నాం కదా దీని ద్వారా.

రా.9.00

శ్రీ దాడి వీరభద్రరావు: గవర్నమెంటుకు స్థానిక సంస్థల అధికారాలను మీరు నిర్వీర్యం చేస్తున్నారు.

శ్రీ కె. రంగారావు: కాదు. వీరభద్రరావు గారు, అది కాదు. కార్పొరేషన్‌కు కానీ, వారికి సౌకర్యాలు కల్పించడానికి గాను వారి దగ్గర మేము అది వసూలు చేస్తాం. వారికి డ్రైనేజి వేయాలి. వారికి ఎలక్ట్రిసిటీని అక్కడ ఏర్పాటు చేయాలి. వారికి డ్రింకింగ్ వాటర్ ఇవ్వాలి. ఇవన్ని కూడా అక్కడ చేయాల్సిందే కదా. అందుచేత ఏమిటంటే ఈ అభివృద్ధి కార్యక్రమాలు చేయడానికి గాను, వారి దగ్గర కొంత మేము తీసుకుంటాం తప్ప వారి అధికారాలను మేము హరించాలని గాని, వారికి వచ్చే ఆదాయం ద్వారానే మా సంస్థను నడుపుకోవాలనే ఉద్దేశం గాని మాకు లేదు. అందుచేత దీన్ని మనమందరం కూడా సమర్థించవల్సినటువంటి కార్యక్రమాలు ఇవి, బిల్లు ఇది. అందుచేత ఇది ఎవరి ప్రయోజనానికి కాదు. చాలా ఉన్నతమైనటువంటి బిల్లు ఇది. చాలా పెద్ద పట్టణాలల్లో ఉన్నటువంటి ఈ రకమైన బిల్లును ఇక్కడ మనం కూడా పెడదామనేటటువంటి సదుద్దేశంతో ఏర్పాటు చేస్తున్నాం . కనుక దీనిని మరల మీరు వేరే ఆలోచన చేయకుండా తప్పకుండా సమర్థించి ఆమోదించాలని చెప్పి తమరి ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు: ప్రతి మునిసిపాలిటికి ముఖ్యమంత్రి గారినే ఛైర్మన్‌గా పెట్టండి. మాకేమి అభ్యంతరం లేదు.

శ్రీ కె. రంగారావు: (నవ్వులు) వీరభద్రరావు గారు పెట్టం. మేము అట్లా, కాదు కొన్ని సాంప్రదాయాలను అనుసరిస్తున్నాం. అంతేగాని మీరేదో రామారావు గారిని తిరుపతి దేవస్థానం ఛైర్మన్‌గా చేయలేదని అనుకున్నామని, ఆ ఉద్దేశంతో మీరు మాట్లాడతారేంటి.

శ్రీ దాడి వీరభద్రరావు: మీ ముఖ్యమంత్రి గారంటే మీకంటే మాకు ఎక్కువ గౌరవం ఉంది కాబట్టి వద్దంటున్నాం. లేదు మేము చేస్తామంటే చేయండి. మాకేమి అభ్యంతరం లేదు.

శ్రీ కె. రంగారావు: ముఖ్యమంత్రి గారిని పెట్టడం వలన ఈ సంస్థకు, చాలా మంది పెద్దలు చెప్పినట్లు, చాలామంది గౌరవ సభ్యులు చెప్పినట్లు ఒక హుందాతనం వస్తుంది. సంస్థకు ఒక ప్రత్యేకత కల్గుతుంది. ఒక గౌరవం ఏర్పడుతుంది. అందుచేత ఏమిటంటే అందరు కూడా ఎప్పుడైతే ఛైర్మన్‌గా వున్నారో, ఈ డిపార్టుమెంటు అంత కూడా జాగ్రత్తగా పనిచేయడానికి అవకాశం ఏర్పడుతుంది.

శ్రీ దాడి వీరభద్రరావు: అంటే ఇప్పుడు పనిచేయడం లేదని మీరు ఒప్పుకుంటున్నారు.

శ్రీ కె. రంగారావు: ఇంకా ఎక్కువ సమర్థవంతంగా. ఇంకా ఎక్కువగా ఈ సంస్థకు సంబంధించిన కార్యక్రమాలు. ఇప్పుడు పని చేయడం లేదా అని కాదు. పనిచేయకపోతే, వీరభద్రరావు గారు నాలుగు సంవత్సరాలుగా బ్రహ్మాండమైన డెవెలప్‌మెంట్ జరిగింది. The State is an exemplary State in the Country now, because of the ruling, because of the Hon'ble Chief Minister. (చప్పట్లు). పనులు జరుగలేదని ఎట్లా చెబుతారండి. మీ కళ్లతో చూస్తూనే. ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరిగినాయి. ఎంతో ఉన్నతమైన అభివృద్ధి జరిగింది. ఈ భారత దేశంలోనే ఒక ఉన్నతమైన రాష్ట్రంగా ఇప్పటికే బీజాలు పడతున్నాయి. అట్లా మాట్లాడవద్దు. చాలా అభివృద్ధి పనలు జరిగినాయి. అధికారులు చాలా బాగా మంచిగా పనిచేస్తున్నారు ఈ రాష్ట్రంలో.

(అంతరాయం)

MR. CHAIRMAN: Now the Question is:

"That the Hyderabad Metropolitan Development Authority Bill, 2008(as passed by the A.P.L.A) be taken into consideration"

(Pause)

The motion was adopted and the Bill was considered.

**CLAUSES 2 TO 58, CLAUSE 1, ENACTING FORMULA & LONG TITLE**

MR.CHAIRMAN: There are no amendments to the Clauses 2 to 58, Clause 1, Enacting Formula and Long Title and they are before the House.

The question is:

"That the Clauses 2 to 58, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill"

(Pause)

The motion was adopted and the Clauses 2 to 58, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI K. RANGA RAO: Sir, I beg to move:

"That the Hyderabad Metropolitan Development Authority Bill, 2008 be passed"

MR.CHAIRMAN: Motion moved. The question is:

"That the Hyderabad Metropolitan Development Authority Bill, 2008 be passed"

(Pause)

The motion was adopted and the Bill was passed.

MR.CHAIRMAN: Now the Question is:

"That the Hyderabad Municipal Corporations (Amendment) Bill, 2008 be taken into consideration"

(Pause)

The motion was adopted and the Bill was considered.

**CLAUSES 2 TO 8, CLAUSE 1, ENACTING FORMULA & LONG TITLE**

MR.CHAIRMAN: There are no amendments to the Clauses 2 to 8, Clause 1, Enacting Formula and Long Title and they are before the House.

The question is;

"That the Clauses 2 to 8, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill"

(Pause)

The motion was adopted and the Clauses 2 to 8, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI K. RANGA RAO: Sir, I beg to move:

"That the Hyderabad Municipal Corporations (Amendment) Bill, 2008 be passed"

MR.CHAIRMAN: Motion moved. The question is:

"That the Hyderabad Municipal Corporations (Amendment) Bill, 2008 be passed"

(Pause)

The motion was adopted and the Bill was passed.

## VIII. 2008, ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను (సవరణ) బిల్లు (శాసన సభ ఆమోదించిన విధంగా)

SRI K. RAMAKRISHNA: Mr. Chairman, Sir, I beg to move:

"That The Andhra Pradesh Value Added Taxes (Amendment) Bill, 2008 (L.A. Bill No.15 of 2008) (As passed by the Legislative Assembly) be taken into consideration"

MR.CHAIRMAN: Motion moved.

## IX. 2008, ఆంధ్రప్రదేశ్ వృత్తులు, వ్యాపారములు, ఆజీవికలు, ఉద్యోగములపై పన్ను(సవరణ) బిల్లు (శాసన సభ ఆమోదించిన విధంగా)

SRI K. RAMAKRISHNA: Mr. Chairman, Sir, I beg to move:

"That The Andhra Pradesh Tax on Professions, Trades, Callings & Employments (Amendment) Bill, 2008 (As passed by the Legislative Assembly) be taken into consideration"..

MR. CHAIRMAN: Motion moved. Now the Hon'ble Minister will explain the salient features of the bills.

SRI K.RAMAKRISHNA:- Andhra Pradesh Value Added Tax Act, 2005, బిల్లుకు కొన్ని ముఖ్యమైనటువంటి చాలా చిన్న అమెండ్‌మెంట్స్ తీసుకురావడం జరిగింది. ఇందులో ముఖ్యమైనది క్యాంటిన్, స్టోర్స్, డిఫెన్స్‌కు సంబంధించి, దానికి సప్లై చేసేటటువంటి ఐటమ్స్‌కు వారి తాలుకూ రిక్వెస్టు మేరకు ట్యాక్సులు 12.5 శాతం ఉన్నటువంటి కొన్ని నిత్యం వాడేటటువంటి consumable items ఏవైతే వుంటాయో వాటికి సంబంధించి ట్యాక్స్‌లు తగ్గించాలని చెప్పి వాళ్లు ఏమైతే కోరారో వాటి మేరకు గతంలో 20 Food Items పై తగ్గించాం . ఇప్పుడు మరొక 34 items కలిపి, ఇందులో ట్యాక్సు తగ్గించేటటువంటిది ముఖ్యమైనది. ఇది డిఫెన్సుకు సంబంధించిన వాళ్లది కాబట్టి వారికి తక్కువ ధరకు ఇవ్వాలనే ఆలోచనతో ఇటువంటి నిర్ణయం తీసుకోవడం జరిగింది. అంతేగాకుండా, రెండవ అమెండ్‌మెంట్ స్పెషల్ ఎకనామిక్ జోన్స్ (SEZs) లు ఏవైతే ఉన్నాయో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకువచ్చినటువంటి చట్టాలకు అనుగుణంగా అక్కడ జరుగుతున్నటువంటి Manufacturing Industries కు గాని, ఏ ఇండస్ట్రీ కైనా, ఇండస్ట్రీస్ వరకే tax exemption ఉండేది అది. ఇప్పుడైతే వాటికి సంబంధించి ఆ కన్‌స్ట్రక్షన్‌కు వాడినటువంటివి గాని, ఇతరత్రా అక్కడ లోపల జరిగే అన్ని activitiesకు సంబంధించిన ట్యాక్సులు అన్ని కూడా exempt చేసేటటువంటి నిర్ణయుం కూడా ఈ అమెండ్‌మెట్ ద్వారా తీసుకురావడం జరుగుతుంది. ఇంక మూడవది ఆర్‌ఈసి.లకు సంబంధించి, Rural Electrical Cooperative Societies ఈ రాష్ట్రంలో నాలుగు ఉన్నాయి. Andhra Pradesh Genco, Andhra Pradesh Transcoకు సంబంధించి నాలుగు శాతానికి ట్యాక్సు తగ్గించే విధంగా మూడు ఆర్‌ఈసి.లకు గత ఏడాది తగ్గించడం జరిగింది. మరొకటి సిరిసిల్లా సొసైటి ఒకటి వుంది. వాటికి కూడా నాలుగు శాతానికి ట్యాక్సు తగ్గించాలనే ఒక అమెండ్‌మెంట్ ఉంది. ఇంక నాలుగవ

అమెండ్‌మెంట్ కేంద్ర డిఫెన్సుకు సంబంధించి ఏవైతే ఈ రాష్ట్రంలో ఉన్నాయో, Arms అని, లేదంటే Fire Arms అని, Weapons అని, Animator అని spare partsకు సంబంధించి ట్యాక్సు మన రాష్ట్రంలో 12.5 శాతం ఉంటే ప్రక్కనున్నటువంటి మహారాష్ట్ర, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలలో నాలుగు శాతం ఉండడం వలన ఈ రాష్ట్రంలో ఉత్పత్తి చేసినటువంటి ఉత్పత్తులే కాకుండా, ప్రక్క రాష్ట్రాల నుంచి వారు కొనుగోలు చేయడం వల్ల ఇక్కడ ఇండస్ట్రీ దెబ్బతింటుంది. పైగా ఇక్కడ ఎంప్లాయ్‌మెంట్ పోయే పరిస్థితి ఉంది కాబట్టి ప్రక్క రాష్ట్రాల నుంచి తీసుకురాకుండా ట్యాక్సు తగ్గించే ఏర్పాటు నాలుగు శాతానికి తగ్గించేశాం .

రా. 9.10

రెండవది, రీట్రేడింగ్‌కి ఉపయోగించే రబ్బర్ కూడా 12.5% ఉంటే, పక్క రాష్ట్రాలలో 4% ఉండటం వల్ల ఆర్టీసీకి మేలు జరుగుతుందని 4% కి తగ్గించడం జరిగింది. 5వ ఎమెండుమెంటు, ఏర్‌టర్బన్ ఫ్యూయల్ ఏర్‌క్రాఫ్ట్‌కి వాడే ఫ్యూయెల్‌కి గతంలో 33 శాతం టాక్సు ఉంటే అది 4 శాతానికి తగ్గించే కార్యక్రమం చేయడం జరిగింది. దీని వల్ల సుమారు రూ.80-90 కోట్లు ఆదాయం పోతున్నప్పటికీ రాష్ట్రాభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని గ్లోబలైజేషనులో పరిశ్రమలు అభివృద్ధి చెందాలని, మరిన్ని ఏర్‌క్రాఫ్ట్‌లు వచ్చి, కనెక్టివిటీ ప్రపంచ దేశాలతో పెర గాలని, హైదరాబాదుని ఒక హబ్‌గా తయారు చేయాలని, ప్రతి జిల్లాలో ఏర్‌పోర్టు ఏర్పాటు కొరకు అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యంతో చేస్తున్నాము. గతంలో అయితే ప్యాకేజి ఇచ్చి, ఏవైతే ఏర్‌లైన్సు తిప్పుతారో వారికి కన్సె షన్సు ఇచ్చే కార్యక్రమం ఉండేది. ఈ రకంగా తగ్గించడం వల్ల ఎక్కువ ఏర్‌క్రాఫ్ట్స్ వచ్చేందుకు అవకాశం ఉంటుంది. అందువల్ల ఇది తగ్గించే ఏర్పాటు చేస్తూ, ఈ బిల్లు తీసుకురావడం జరిగింది VAT లో. గౌరవ సభ్యులు ఆమోదించాలని కోరుతున్నాను.

బిల్లు నెం. 19 కి సంబంధించినంత వరకూ ప్రొఫెషనల్ టాక్సుకు సంబంధించి గతంలో రూ.1500 నెలసరి ఆదాయం వచ్చేవారికి టాక్సు ఉండేది. ఇప్పుడు ఆ పరిధిని పెంచి, నెలకు రూ.5000 జీతం వచ్చే వారికి ఈ ప్రొఫెషనల్ టాక్సు వేయాలని చేయడం వల్ల 10 లక్షల మందికి ఉపయోగం జరుగుతుంది. సుమారు రూ.18 కోట్లు రాష్ట్ర ఆదాయం తగ్గుతున్నప్పటికీ 10 లక్షల మందికి ఉపయోగకరంగా ఉంటుంది. ఈ 10 లక్షలూ ఆర్గనైజ్డ్ సెక్టారు లోనిది. అనార్గనైజ్డ్ సెక్టారులో ఇంకా ఎక్కువ మందికి మేలు జరుగుతుంది. దీనితో బాటు అపీల్ చేసుకునే అవకాశం కల్పించే విధంగా ఎమెండుమెంటు చేశాము. గతంలో అపీల్ చేయా లనుకుంటే నూటికి నూరు శాతం ప్రొఫెషనల్ టాక్సు కట్టే వెళ్లాలి. ఇప్పుడు ఆ విధంగా కాకుండా 12. 50% కట్టి, అపీల్‌కు వెళ్లే వెసులుబాటు ఇచ్చే కార్యక్రమం తీసుకువచ్చాము. కమిషన్‌కు ఉండే పవర్సు తగ్గించి, ఏవైనా అపీల్సు ఉంటే గవర్నమెంటులోనే ఉండే విధంగా ఇందులో ఎమెండుమెంటు వచ్చింది. ఇటువంటి కొన్ని ముఖ్యమైన ఎమెండుమెంట్సు తీసుకురావడం జరిగిందని మీ ద్వారా గౌ.సభ్యులకు మనవి చేస్తూ, ప్రజ లకు ఉపయోగపడే మంచి కార్యక్రమం కనుక గౌరవ సభ్యులను చర్చ లేకుండానే ఆమోదించాలని కోరుతు న్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు : సార్, బిల్ నెం.19 ద్వారా రూ.18 కోట్లు నష్టం వచ్చినప్పటికీ ప్రొఫెషనల్ టాక్సుని తగ్గించారు. పరిధిని పెంచారు. రూ.5 వేల వరకూ టాక్సు లేకుండా చేశారు. దాని వల్ల రూ.18 కోట్లు నష్టం వస్తోందన్నారు. నిజానికి పెరిగిన రాబడిని దృష్టిలో ఉంచుకుని కాలక్రమేణా ఈ ప్రొఫెషనల్ టాక్సుని టోటల్‌గా తొలగించడానికి చర్యలు తీసుకున్నా మాకు అభ్యంతరం లేదు. ఎందుకంటే, వృత్తి చేసు కునే వాళ్లు, ఉద్యోగులు టాక్సు కడుతున్నారు. కమర్షియల్ టాక్సులు, ఐటి లాంటివి కడుతున్నారు. కాబట్టి

మనకు వచ్చే రూ.5, రూ.10 లకు కూడా ఆశ పడేవాళ్లం. ఇప్పుడు అది రూ. 60 నుంచి రూ.200 వరకూ ఉంది. దీనిని పూర్తిగా తగ్గించడానికి భవిష్యత్తులో చర్యలు తీసుకున్నా మంత్రి గారిని అప్రీషియేట్ చేస్తాము.

రెండవది, బిల్లు నెం.15. సిరిసిల్ల కోఆపరేటివ్ సొసైటీకి అప్పుడు ఎందుకు మిస్ అయిందో తెలియదు. అన్నిటితో బాటు నాల్గింటిలో ఇది కూడా జరగాల్సి ఉండేది. ఈవేళ దానిని ఇన్క్లూడ్ చేసి, 4% టాక్సు చేసినందుకు మంత్రి గారిని అభినందిస్తున్నాను. తర్వాత సివిల్ ఏవియేషన్ టర్బయిన్ ఫ్యూయెల్ 33% నుంచి 4%కి తీసుకువచ్చారు. ఇది కొంచెం వాళ్లకు ఫేవరబుల్గా చేసే చర్యగా కనిపిస్తోంది. దాని వల్ల రేట్సు తగ్గిస్తారా? అలా కనిపించడం లేదు. అంత అడ్వాంటేజ్ ఇవ్వాల్సిన అవసరం లేదు. దీని వల్ల మనకు రూ.90 కోట్లు నష్టం సంవత్సరానికి వస్తుంది. రూ.90 కోట్లు నష్టం భరించి అక్కడ సివిల్ ఏవియేషను వారికి అంత కన్సెషన్ ఇవ్వాల్సిన అవసరం లేదు. ఈ కన్సెషన్తో ఆర్టీసీ నడుపుతున్న బస్సులకు డీసిల్ మీద టాక్సు తగ్గించండి. ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుంది. ఆ విధమైన పరిస్థితి ఉంటే, మీ ప్రభుత్వాన్ని అప్రీషియేట్ చేస్తారు. విజయవాడకి కింగ్ ఫిషర్ వాళ్లు రూ.8 వేలు ఛార్జి చేస్తున్నారు. విశాఖపట్నానికి రూ.4 వేలు ఛార్జి చేస్తున్నారు. చాలా ఎక్స్ప్లాయిట్ చేస్తున్నారు. తక్కువ దూరానికి వాళ్లు ఎక్స్ప్లాయిట్ చేస్తున్నారు పబ్లిక్ని. ఎన్ని కన్సెషన్స్ మీరు ఇచ్చినప్పటికీ వాళ్లు రేట్సు తగ్గించమంటే తగ్గించే పరిస్థితిలో లేరు. కనీసం ఆ మేనేజ్ మెంటుని పిలిపించి మేము కన్సెషన్ ఇస్తున్నాము కాబట్టి ఎక్స్ప్లాయిట్ చేస్తున్నారు కాబట్టి, తగ్గించండి అని, ఆ విధంగా చర్యలు తీసుకుంటే బాగుంటుందని తెలియజేస్తున్నాను. ఈ రెండు సజెషన్సుతో ఈ బిల్లుకు ఏ విధమైన అభ్యంతరం లేదు. ఈ ఒక్క విషయాన్ని గవర్నమెంటు కన్సిడర్ చేసి, యాక్షను తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ బి. మోహనరెడ్డి : అధ్యక్షా, దీనిని సమర్ధిస్తూనే, మంత్రి గారిని ఉపాధ్యాయులకు, లెక్చరర్సుకు ప్రొఫెషనల్ టాక్సు నుంచి మినహాయించాలని రిక్వెస్టు చేస్తున్నాను. రాజశేఖర రెడ్డి గారు మంచి స్కేల్సు ఇవ్వడం వల్ల రూ.5 వేల వరకూ పెరిగింది. జీతాలు పెరిగాయి. జీతాలు పెరగడం వల్ల క్రింది స్థాయి వారికి ఎవరికీ రూ.2 వేలు, 3 వేలు రావు. అందరికీ రూ.5 వేలు పెంచారు. ఇందులో లకునా ఉంది. ఏది ఏమైనా ప్రొఫెషనల్ టాక్సు వసూలు చేయాలి. అది ధర్మం. కాదనడం లేదు. కాని ఉపాధ్యాయులకు, లెక్చరర్సుకు జీతం తప్ప ఏమి ఉంటుంది? కాబట్టి ఎగ్జంప్టు చేయాల్సిందిగా మంత్రి గారిని కోరుతున్నాను. ఎగ్జంప్టు చేయలేని పరిస్థితిలో ప్రొఫెషనల్ టాక్సును రెండు విడతలుగా కట్టడానికి అనుమతించాలి.

శ్రీ కె. లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ : అధ్యక్షా, శబ్దం లోంచి నిశ్శబ్దం లోకి, ఉత్సాహం లోంచి విసుగులోకి, రాత్రి నుంచి అర్ధ రాత్రిలోకి జారుకుంటున్న ఈ సమయంలో విలువ ఆధారిత చట్టానికి చేసిన సవరణలకు సంబంధించిన ప్రత్యేకమైన కార్యక్రమానికి ఒక ప్రత్యేకమైన విలువ ఉందని తెలియజేసుకుంటూ ముఖ్యంగా మినిస్టరు గారు చెప్పినట్లు ప్రధానమైన అం శం మనకు రాష్ట్రంలో పెరుగుతున్న ఈ ఉత్పత్తి ఏదైతే ఉందో రాష్ట్రంలో చేస్తున్న మాన్యుఫేక్చరింగ్ యాక్టివిటీ ఏదైతే ఉందో దానిని ప్రొటెక్టు చేసుకోడానికి ఈ రకమైన ఎగ్జంప్షన్సు అనేవి ప్రధాన కారణం. రెండవది, మనం ఇతర రాష్ట్రాలతో పోటీ పడి వ్యాపారం, వాణిజ్యం జరుపు కునేటప్పుడు టాక్సు బెనిఫిట్ ఇవ్వడం ద్వారా మనకు స్థానికంగా జరిగే ఉత్పత్తిని మరింత ద్విగుణీకృతం చేయడం ద్వారా మన వ్యాపారం, వాణిజ్యం పరిఢవిల్లడానికి ఈ మార్పులు తప్పనిసరిగా ఉపయోగపడతాయి. ఈ మార్పుల ద్వారా తెలుస్తోంది. దీనితో బాటు VAT ఇప్పటికే మనకు మంచి ఫలితాలను ఇస్తోంది. పారదర్శకతతో ముఖ్యంగా దేశంలోనే మన ఈ పన్ను వృద్ధి రేటు కూడా ఎక్కువ ఉంది. ఈ VAT చట్టం, మీరు దానికి ఇచ్చిన ఎగ్జంప్షన్సు అన్నీ దేశభక్తులు, ఎక్స్సర్వీస్మెన్ వంటి వారు ఎవరైతే ఉన్నారో వారి కోసం నడిపే క్యాంటీన్సులో ఉన్న వస్తువుల మీద టాక్సు ఎగ్జంప్షన్సు చేయడం ద్వారా వారి సర్వీసుకు సరైన గుర్తింపు ఇచ్చి

నట్లు అవుతుంది. అదే విధంగా ప్రపంచీకరణ జరిగేక తీవ్రమైన పోటీ ఎదుర్కొంటున్నాము. ఆ పోటీని తట్టు కోడానికి ఈ రకమైన ఉత్సాహాన్ని ఇస్తూ, ప్రోత్సాహాన్ని ఇస్తేనే ఇది పూర్తిగా ముందుకు వెడుతుందని, ఆ ఆలో చనతో చేసిన మార్పులు చట్టానికి తెచ్చిన సవరణలు పూర్తి స్థాయిలో అన్ని రకాలుగా ఆమోదిస్తూ తప్పనిసరిగా దీనిని అందరూ ఆమోదించాలని కోరుతున్నాను.

రా. 9.20

శ్రీమతి మజ్జి శారద : Bill No.15, Value Added Tax, Amendment Bill పై మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ప్రభుత్వం బాగా ఆలోచన చేసి, ఈ ట్యాక్స్ రెడక్షన్ ద్వారా, ఇతర రాష్ట్రాల కాంపెటీషన్‌ను తట్టుకొనే అవకాశం మనకు కలుగుతుంది. మన మ్యాన్యుఫ్యాక్చరర్స్‌కి, ప్రొడ్యూసర్స్‌కి, ఎంకరేజ్‌మెంట్ ఇచ్చినట్లు అవుతుంది. దీని ముఖ్య ఉద్దేశ్యం లోకల్ పర్చేజస్‌ని ఎన్‌కరేజ్ చేసి, అవుట్‌సైడ్ పర్చేజస్‌ని అవాయిడ్ చేసే విధంగా ఈ బిల్‌ని అమెండ్‌మెంట్ చేశారు. మంత్రి గారి విజ్ఞతతో, దీన్ని అభివృద్ధి పథంలో అన్ని రంగాల్లో, గ్లోబలైజేషన్, ఇన్‌వెస్ట్‌మెంట్‌ని అట్రాక్ట్ చేయడానికి, మిలటరీ పర్సనల్స్, సర్వీస్ పర్సనల్స్ కోరికపై, వారి దేశభక్తికి కొంత అవకాశం ఇచ్చినట్లు కూడా దీనివల్లఅవుతుంది. అలాగే ఆర్. టి.సి. సంస్థకు రీట్రేడింగ్ ద్వారా చేయూతని ఇవ్వడం జరిగింది. ఇది చక్కని బిల్. దీన్ని అందరూ ఆమో దించాల్సినదిగా కోరుతున్నాను.

శ్రీ కొణతాల రామకృష్ణ : అధ్యక్షా, గౌరవసభ్యులందరూ ఈ బిల్‌కి ఆమోదం తెలిపినందుకు నా హృ దయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ప్రతిపక్ష నాయకులు, దాడి వీరభద్రరావు గారు మట్లాడుతూ ATF ఒకేసారి తగ్గించడం వల్ల తిరిగి ఫేర్స్‌లో ఏమాత్రం కన్‌సెషన్ ఇచ్చే కార్యక్రమం చేయడం లేదని చెప్పారు. కొనిన సెక్టార్స్‌లో మోనోపోలి ఉండడం వల్ల ఈ పరిస్థితి వస్తోంది. ఈ విధంగా ట్యారిఫ్ తగ్గించడ వల్ల ఇతర ఏర్‌లైన్స్ కూడా ఎక్కువగా ఆపరేట్ చేసే అవకాశం కలుగుతుందని, ఆ మోనోపోలీ లేకుండా చేసేందుకే ఇది చేశాము. ఉదాహరణకు గతంలో రాజమండ్రీ, విజయవాడకు ఆపరేట్ అయ్యేదే కాదు. ఇప్పుడు అక్కడ పని చేస్తున్నాయి. త్వరలొ వరంగల్, కొత్తగూడెం, కడప, నిజామాబాద్, కర్నూల్, రామగుండం ఇటువంటి ప్రాంతాల్లో పెడుతూ,భవిష్యత్తులో ప్రతి జిల్లాలో ఒక ఎయిర్ ట్రిప్ పెట్టాలనే ఆలోచనతో కనెక్టివిటీ పెడితే రాష్ట్రంలోని అన్ని జిల్లాలు సమానంగా అభివృద్ధి చెందుతాయనే ఉద్దేశ్యంతో చేస్తున్నాము. ఈ రోజు చాలా నష్టాలు వస్తాయని తెలిసినా ఈ రాష్ట్ర భవిష్యత్తుని దృష్టిలో పెట్టుకొని చేయడం జరిగింది. అంతర్జాతీయంగా చూస్తే, ఎనిమిది శాతం కంటే ఎకుకవగా ఈ ఎ.టి.ఎఫ్. రేటు మన దేశంలో ఎక్కువగా ఉంది. దాని వల్ల ఇబ్బంది అవుతోంది. దీని వల్ల ఇంటర్నేషనల్ కనెక్టివిటీ పెరిగే అవకాశం ఉంటుంది. మ్యాన్యుఫాక్చరర్ సెక్టార్ ఇండస్ట్రీ డెవప్ అవుతుంది. ఎంప్లాయిమెంట్ జనరేట్ అవుతుంది. కాబట్టి ఇటువంటివి దృష్టిలో పెట్టుకొనే ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది. ముందు 20% అనుకొన్నాము. దాని వల్ల ఎవరూ ముందుకు రావడం లేదు కాబట్టి నాలుగు శాతం అన్నాము. ఎయిర్‌లైన్స్ వారితో మాట్లాడి రేట్లు తగ్గించే విధంగా మా ప్రభుత్వం కార్యక్రమాలు జరుపుతోంది. వారితో సమావేశాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ రూ.90 కోట్లకి ట్రాఫిక్ పెరిగిన తరువాత ఆ రూ.90కోట్ల ఆదాయం వస్తుందనే నమ్మకం ఉంది. ఆర్.టి.సి. సుమారు రూ.180 కోట్ల ట్యాక్స్ తగ్గించాము. రూ.360 కోట్ల విలువగల కన్‌సెషన్స్ ఇచ్చాము. వంద కోట్ల ఇంట్రస్ట్ ఫ్రీ ఋణాలు ఇవ్వడం జరిగింది. గతంలో ఐదారు వందల కోట్ల రూపాయలను ప్రభుత్వం నుండి ఆర్.టి.సి. కి ఇవ్వడం వల్ల, నష్టంలో ఉన్న ఆర్.టి.సి. ఈ ఏడాది రూ.230 కోట్ల లాభాల్లోకి వచ్చింది. LPG తగ్గించాము. దీన్ని పదహారు శాతం నుండి, నాలుగు శాతానికి తగ్గించాము. సిమెంట్, స్టీలు తగ్గించాము. ఈ ఏడాది సి.ఎస్.టి.లో రూ.

480 కోట్లు తగ్గించాము. సి.ఎస్.టి. ఒక శాతం తగ్గించాము. రేపు ఏప్రియల్ ఒకటిన ఢిల్లీలో సమావేశం ఉంది. ట్యాక్స్‌లు తగ్గడం వల్ల మన రాష్ట్ర ఆదాయం కూడా పెరిగింది. రేట్లు పెరగడం అన్నది ట్యాక్సుల వల్ల కాదు. గత సిస్టమే ఉండి ఉంటే ఇంకా రేట్లు పెరిగే అవకాశం ఉండేది. ఇన్‌ఫ్లేషన్‌వల్ల ఇది జరుగుతోంది. ఇది భారతదేశం మొత్తంలో ఉంది. ఇతర రాష్ట్రాల కంటే హయ్యెస్ట్ వ్యాట్ గ్రోత్ ఉంది. 23,24% గ్రోత్‌రేటు ఉంది. ఇది పెద్ద వారికి ఉపయోగకరమైన కార్యక్రమాలు చేసేవే కాకుండా, పేదవారికి ముఖ్యంగా అన్ని ట్యాక్స్‌లు తగ్గించే కార్యక్రమం ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో చేస్తున్నాము. టీచర్స్‌కి సంబంధించిన ప్రొఫెషనల్ ట్యాక్స్ తీసివేయాల్సిందిగా మోహన్‌రెడ్డి గారు సూచించారు. అది సాధ్యపడేది కాదు. అది చాలా నామినల్‌గా ఉంది. గవర్నమెంట్ రన్ కావాలి. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ కావాలి. ఇన్‌స్టాల్‌మెంట్స్ అన్నారు. ప్రతి నెలా ఇన్‌స్టాల్‌మెంట్ ఏ నెలకు ఆ నెల కట్టే అవకాశం ఉంది. టీచర్ అసోసియేషన్స్ వారు ఆ విధంగా కట్టే విధంగా సహకరించాల్సిందిగా కోరుతున్నాను. దుర్గేష్, శారదగారు,కమలాకర్ గారు మాట్లాడారు. సలహాలు ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. గౌరవ సభ్యులు ఈ బిల్‌ని ఆమోదించాలని కోరుతున్నాను.

శ్రీ వై. బాబూ రాజేంద్రప్రసాద్ : మోనోపోలి వల్ల ఎయిర్‌లైన్స్ వారు ఎక్స్‌ప్లాయిట్ చేస్తున్నారు. ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకోవాలి. విజయవాడలో చాలా ఇబ్బంది ఉంది.

శ్రీ కొణతాల రామకృష్ణ : తప్పని సరిగా విజయవాడ విషయం ముఖ్యమంత్రి గారు పెద్ద ప్రాంతంగా అభివృద్ధి చేయాలని అనుకొంటున్నారు. అక్కడ కూడా ఒక సంవత్సరంలో నాలుగైదు ఎయిర్‌లైన్స్ వారు ఆపరేట్ చేసే విధంగా ఉంది. ఆటోమెటిక్‌గా వారు రేట్లు తగ్గిస్తారు. డెక్కన్, కింగ్‌ఫిషర్ రెండు కలిసిపోవడం వల్ల ఈ పరిస్థితి వచ్చింది. మిగతా ఎయిర్‌లైన్స్ వారు ఆపరేట్ చెసే విధంగా ఉన్నారు. ఒక ఆరు నెలలు, సంవత్సరంలో ఈ సమస్య పరిష్కారమౌతుంది.

శ్రీ బి.కమలాకర్ రావు:- నా దగ్గర చాలా ఇస్యూస్ ఉన్నాయి. వాటన్నిటిని మంత్రి గార్కి ఇచ్చాను. మనం సివిల్ ఏవియేషన్ వారికి సహాయం చేశాము కాబట్టి , యూజర్ ఛార్జీల విషయంలో బార్‌గేన్ చేస్తే బాగుంటుందని తెలియజేస్తున్నాను. Whenever there are new demands, a regular review should be done.

శ్రీ వై. బాబూ రాజేంద్రప్రసాద్ : అధ్యక్షా, మన మిత్రులు కోపం తెచ్చుకోవద్దు. ఇందాకన పోటీ లేకపోవడం వల్ల ఎయిర్‌లైన్స్ వారు ఎక్స్‌ప్లాయిట్ చేస్తున్నారని అన్నారు. చిన్న సూచన, మన వై.ఎస్. జగన్‌గారు పేపర్‌లు పెట్టి టీవీలు పెట్టి ఫెయిల్ అయ్యే దానికన్నా, జగన్ ఎయిర్ లైన్స్ అని పెట్టించండి. కాస్త తక్కువలో వెళ్లవచ్చు.

(అంతరాయం)

రా. 9.30

శ్రీ కొణతాల రామకృష్ణ : అధ్యక్షా, రాజేంద్ర ప్రసాద్ గారు చాలా దూరదృష్టితో ఈ సభలో సభ్యులు కాని వారి పేరు ప్రస్తావించారు. అది పద్ధతి కాదు. ఆ పేరును రికార్డుల నుంచి తొలగించండి. ఎవరి పేరైతే వారు తీశారో ఆయన శ్రేయోభిలాషి . ఆయనంత ఎత్తుకు ఎదగాలని, ఇంకా ఇటువంటి మంచి కార్యక్రమాలు చేయాలని కోరుకుంటున్నాను. అలాగే వారి నాయకులు కూడా రాష్ట్రం అంతా చక్కగా డిపార్టుమెంటల్

స్టోర్సు ద్వారా పాలు అందించాలని, మంచి కార్యక్రమాలు చేయాలని, చక్కగా టాక్సులు కట్టాలని కోరుకుంటూ మీ ద్వారా ఇవన్నీ చేయవలసిందని తెలియజేస్తున్నాను.

MR.CHAIRMAN: Now Bill No. 15. The Question is:

"That The Andhra Pradesh Value Added Taxes (Amendment) Bill, 2008 (As passed by the Legislative Assembly) be taken into consideration"

(Pause)

The motion was adopted and the Bill was considered.

**CLAUSES 2 TO 5, CLAUSE 1, ENACTING FORMULA & LONG TITLE**

MR.CHAIRMAN: There are no amendments to the Clauses 2 to 5, Clause 1, Enacting Formula and Long Title and they are before the House.

The question is:

"That the Clauses 2 to 5, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill"

(Pause)

The motion was adopted and the Clauses 2 to 5, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI K. RAMAKRISHNA: Sir, I beg to move:

"That The Andhra Pradesh Value Added Taxes (Amendment) Bill, 2008 (As passed by the Legislative Assembly) be passed"

MR.CHAIRMAN: Motion moved. The question is:

"That The Andhra Pradesh Value Added Taxes (Amendment) Bill, 2008 (As passed by the Legislative Assembly) be passed"

(Pause)

The motion was adopted and the Bill was passed.

MR.CHAIRMAN: Now Bill No. 19. The question is:

"That The Andhra Pradesh Tax on Professions, Trades, Callings and Employments (Amendment) Bill, 2008 (As passed by the Legislative Assembly) be taken into consideration".

(Pause)

The motion was adopted and the Bill was considered.

**CLAUSES 2 TO 4, CLAUSE 1, ENACTING FORMULA & LONG TITLE**

MR.CHAIRMAN: There are no amendments to the Clauses 2 to 4, Clause 1, Enacting Formula and Long Title and they are before the House.

The question is:

"That the Clauses 2 to 4, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill"

(Pause)

The motion was adopted and the Clauses 2 to 4, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI K. RAMAKRISHNA: Mr. Chairman, Sir, I beg to move:

"That The Andhra Pradesh Tax on Professions, Trades, Callings and Employments (Amendment) Bill, 2008 (As passed by the Legislative Assembly) be passed".

MR.CHAIRMAN: Motion moved. The question is:

"That The Andhra Pradesh Tax on Professions, Trades, Callings and Employments (Amendment) Bill, 2008 (As passed by the Legislative Assembly) be passed"

(Pause)

The motion was adopted and the Bill was passed.

MR.CHAIRMAN:-The House is adjourned to meet again at 10.00 a.m. tomorrow i.e. on Saturday, the 29th March, 2008

(The House then adjourned at 9.35 p.m. to meet again at 10.00 a.m. tomorrow on Saturday, the 29th March, 2008)